సాహితీ
గత వారం సంచికలపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
25-6-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 145 పేజీలు: 16 వెల: 6.50

భారీ వర్షాలతో ముంబయి అతలాకుతలం

5లో

నిర్మాణంలోని గోడౌన్ కూలి 8 మంది మృతి

# జొన్నగిరి ఇక స్వర్ణగిరి

## 'బంగారు' చరిత్రకు మళ్లీ ప్రాణంపోసిన సిఎం చంద్రబాబు

రూ. 405 కోట్ల గోల్డ్‌మైన్స్ ప్రాజెక్టును ప్రారంభించిన సిఎం

దేశంలోనే తొలి ప్రైవేటు బంగారు గని

తొలియేడాదే 400 కిలోల బంగారం ఉత్పత్తి



బుధవారం జొన్నగిరి బహిరంగ సభలో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు

**తుగ్గలి,జూన్ 24,ప్రభాతవార్త:** రాయలసీమ నేలలో శతాబ్దాలుగా దాగి ఉన్న బంగారు చరిత్రకు మళ్లీ ప్రాణం పోసే ఘట్టానికి తుగ్గలి మండలం జొన్నగిరి వేదికగా నిలిచింది. ఒకప్పుడు విజయనగర సామ్రాజ్య కాలం నుంచి బంగారు నిల్వలకు ప్రసిద్ధి చెందిన ఈప్రాంతం కాలగర్భంలో తన వైభవాన్ని కోల్పోయినా.. నేడు మళ్లి స్వర్ణగిరిగా పునర్జన్మ పొందిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. జియో మైసూర్ సర్వీసెస్ లిమిటెడ్ డెక్కన్ గోల్డ్ మైన్స్ సంస్థల ఆధ్వర్యంలో రూ.405 కోట్ల వ్యవయంతో నిర్మించిన జొన్నగిరి గోల్డ్ మైన్స్ ప్రాజెక్టును సి.ఎం.చంద్రబాబు నాయుడు, స్థానిక ఎమ్మెల్యే కెఇ శ్యామ్‌కుమార్‌తో పాటు జియో మైసూర్ ప్రాజెక్టు మేనేజింగ్ డైరెక్టర్ ప్రభాకరన్, డెక్కన్ గోల్డ్ మైన్స్‌సంస్థల డైరెక్టర్ కార్తికేయన్‌తో కలిసి ప్రారంభించారు. ముందుగా సి.ఎం.చంద్రబాబు గోల్డ్ మైనింగ్ ప్రాంతాన్ని పరిశీలించారు. మొదటి యూనిట్‌ను ప్రారంభోత్సవం చేసి రెండవ యూనిట్‌ను శంకుస్థాపన చేసి ప్రారంభించారు.

అనంతరం గనుల నుంచి వెలికి తీసిన బంగారాన్ని సిఎం పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సి.ఎం.చంద్రబాబు మాట్లాడుతూ భారతదేశంలోని తొలి ప్రైవేట్ బంగారు గని జియో మైసూర్ జొన్నగిరి గోల్డ్ ప్రాజెక్టు అని అన్నారు. జొన్నగిరి పేరు ఇకపై దేశవ్యాప్తంగా స్వర్ణగిరిగా గుర్తింపు పొందనుంది అన్నారు. చరిత్రను >>2

# 12 మంది కేంద్ర మంత్రులకు ఉద్వాసన?



- ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించే అవకాశం
- ఇద్దరు సీనియర్లకు గవర్నర్ పదవులు
- రేపోమాపో విస్తరణ!

**న్యూఢిల్లీ,జూన్ 24:** ప్రధాని మోడీ 4.0 టార్గెట్‌గా అడుగులు వేస్తున్నారు. ప్రభుత్వం పార్టీలో కీలక మార్పులకు సిద్ధం అయ్యారు. కేంద్ర కేబినెట్ ప్రక్షాళనకు ముహూర్తం ఫిక్స్ అయింది. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలతో పాటుగా ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. 12 మంది మంత్రుల తొలగింపు దాదాపు ఖరారైంది. ఇద్దరుసీనియర్లకు గవర్నర్ పదవులు ఇవ్వనున్నారు. ఇప్పటికే రాష్ట్రపతిని కలిసిన ప్రధాని కేంద్ర కేబినెట్ ప్రక్షాళనపైన సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై కసరత్తు వేగవంతం అయింది. మంగళవారం సాయంత్రం ప్రధాని మోడీ రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలుసుకుని కీలక సమాలోచనలుజరిపారు. మరోవైపు ఇద్దరు కేంద్ర మంత్రుల రాజ్యసభ పదవీకాలం ముగిసినా వారిని తిరిగి ఎంపికచేయలేదు. వీరిలో ఒకరు బుధవారం మంత్రి పదవికి రాజీనామా చేశారు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ ఈ నెల 26 లేదా 27న ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. కేంద్ర క్యాబినెట్ భేటీలో పార్లమెంట్ సమావేశాలపై నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. కేరళకు చెందిన కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి జార్జి కురియన్ బుధవారం తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. రాజ్యసభ పదవీకాలం ఈ నెల 21న ముగిసింది. ఆయనను కేంద్రం తిరిగి నామినేట్ చేయలేదు. మరోవైపు రైల్వే శాఖ సహాయ మంత్రి రవనీత్ >>2

# నెల్లూరు జైలుకు సిఐ నాగరాజు

- 14 రోజుల రిమాండ్
- సాయికృష్ణది లాకప్ డెత్ అనడానికి ఆధారాలు : సిట్

**విజయవాడ,జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో సంచలనం సృష్టించిన గాదె సాయికృష్ణ లాకప్‌డెత్ కేసులో సిఐ నాగరాజుకు 14 రోజుల రిమాండ్‌ను విజయవాడ జ్యూడిషియల్ కోర్టు విధించింది.ఆయనను అదుపులోకి తీసుకుని సిట్ విచారించింది.అతనిపై అభియోగాలకు ఆధారాలుండటంతో అధికారికంగా అరెస్ట్ ప్రకటించారు. అతన్ని న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచేందుకు పోలీసులు >>2



బుధవారం నాగరాజును జైలుకు తరలిస్తున్న పోలీసులు

## రాజధానిలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల పర్యటన

**విజయవాడ,జూన్ 24,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బృందం ప్రజా రాజధాని అమరావతి అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించింది. ప్రపంచ బ్యాంకు దక్షిణాసియా ఉపాధ్యక్షుడు జోహన్నెస్ జుట్, లీడ్ ట్రాన్స్‌పోర్ట్ స్పెషలిస్ట్ అండ్ టీటీఎల్ (అమరావతి ఇంటిగ్రేటెడ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ (ఎఐయుడిపి) గెరాల్డ్ పాల్ ఒలివర్, ఎడ్యుకేషన్ స్పెషలిస్ట్ సౌమ్య బజాజ్‌లతో కూడిన బృందం అమరావతిలో >>2

# లారీని ఢీకొన్న ఆటో



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన ఆటో

పెళ్లి బృందంలోని నలుగురు దుర్మరణం, ఏడుగురికి తీవ్ర గాయాలు

పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం

2లో



# తుంగభద్ర కొత్తగేట్లు నేడు ప్రారంభం

## హాజరుకానున్న ముగ్గురు సిఎంలు చంద్రబాబు, రేవంత్, డికె శివకుమార్



**అనంతపురం, జూన్ 24, (ప్రభాత వార్త బ్యూరో):** ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ ఉమ్మడి ప్రాజెక్టు తుంగభద్ర జలాశయం నూతన గేట్లను గురువారం లాంఛనంగా ప్రారంభించేందుకు సర్వం సిద్ధమైంది. తక్కువ కాలంలోనే అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఎన్నో యేళ్ల పాత గేట్ల స్థానంలో కొత్త గేట్లను అమర్చిన చారిత్రాత్మక ఘట్టాన్ని ఆవిష్కరించేందుకు ముగ్గురు రాష్ట్ర ముఖ్యమంత్రులు హాజరవుతుండడం ప్రాధాన్యత సంతరించుకుంది. దక్షిణ భారత దేశంలోనే అత్యంత కీలకమైన అంతర్రాష్ట్ర సాగునీటి ప్రాజెక్టు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల జీవనాడి అయిన తుంగభద్ర జలాశయం (టిబి డ్యామ్) సరికొత్త రికార్డుకు వేదిక కాబోతోంది. డ్యామ్‌కు కొత్తగా అమర్చిన 33 క్రెస్ట్ గేట్లను (స్పిల్‌వే గేట్లు) ఈ నెల 25న మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సంయుక్తంగా ప్రారంభించనున్నారు. ఈ అరుదైన చారిత్రక ఘట్టానికి కర్ణాటకలోని కొప్పల్ జిల్లా మునిరాబాద్ (డ్యామ్ పరిసర ప్రాంతం) సర్వం సిద్ధమైంది. ఈ నూతన గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కర్ణాటక ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్, తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిలతో పాటు కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్ హాజరవుతున్నారు. ఈ ప్రారంభోత్సవం కార్యక్రమం అనంతరం హుసపేటలో భారీ బహిరంగ సభ కూడా జరగనుంది. ఇందుకు టిబి డ్యాం అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. గతేడాది ఆగస్టు 2024 తేదీన వచ్చిన భారీ వరదలకు డ్యామ్‌కు చెందిన 19వ నంబర్ క్రెస్ట్ గేట్ చైన్ తెగి కొట్టుకుపోయిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో ఎపి ప్రభుత్వ చొరవతో, ప్రముఖ నీటిపారుదల నిపుణుడు కన్నయ్య నాయుడు ఆధ్వర్యంలో యుద్ధప్రాతిపదికన తాత్కాలికంగా 'స్టాప్‌లాక్' గేటును ఏర్పాటు చేసి దాదాపు 80 టిఎంసిల నీరు వృధా కాకుండా కాపాడారు. ఆ తర్వాత నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సిఫార్సుల మేరకు.. 73 ఏళ్ల నాటి పాత గేట్ల స్థానంలో అన్ని గేట్లను మార్చాలని నిర్ణయించారు. రూ. 51 కోట్ల వ్యయంతో కేవలం 6 నెలల స్వల్ప వ్యవధిలోనే మొత్తం 33 క్రెస్ట్ గేట్లను చైన్ లింక్ వ్యవస్థను విజయవంతంగా పునరుద్ధరించి ఇంజనీర్లు సరికొత్త రికార్డు సృష్టించారు. తుంగభద్ర డ్యామ్ భద్రత అనేది ఎపి లోని రాయలసీమకు అత్యంత కీలకం. అనంతపురం జిల్లాకు హెచ్‌ఎల్సీ ద్వారా, కర్నూలు జిల్లాకు ఎల్‌ఎల్సీ ద్వారా తుంగభద్ర జలాశయం నుంచి నీరు తాగునీటికి ,సాగునీటికి అందుతుంది. మంచినీరు పథకాలు ఎన్నో ఈ నీరు ఆధారంగా పనిచేస్తాయి. టిబి డామ్ నూతన గేట్ల ఏర్పాటుతో రాబోయే 55 నుండి 60 ఏళ్ల పాటు డ్యామ్ భద్రతకు ఎటువంటి ఢోకా ఉండదని, వరదల సమయంలో నీటి నిర్వహణ మరింత సులభతరం అవుతుందని అధికారులు, నీటిపారుదల నిపుణులు చెబుతున్నారు. మూడు రాష్ట్రాల మధ్య నీటి పంపకాల సమన్వయానికి ఈ ఉమ్మడి వేదిక ఒక మంచి పరిణామంగా నిలవనుంది అని చెప్పవచ్చు.. ఈ కార్యక్రమానికి ముగ్గురు రాష్ట్ర ముఖ్యమంత్రి లు హాజరవుతున్న నేపథ్యంలో అనంతపురం, బళ్లారి జిల్లాలకు ఎంతో ఉపయోగపడే సమాంతర కాలవ విషయం చర్చిస్తే బాగుంటుంది. తుంగభద్ర జలాశయం పై భాగంలో భారీ వర్షాలు వచ్చి డ్యాం నిండిన తర్వాత వృధాగా వెళ్లే వరద నీటిని వినియోగించుకునేందుకు సమాంతర కాలువ అనే ప్రతిపాదన దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉంది.. సమాంతర కాలవకు భూసేకరణ చేయడం ఇబ్బందిగా ఉంటుందని కొందరు వాదిస్తున్నప్పటికీ వెలుగుబడిన రాయలసీమ జిల్లాలు, కర్ణాటకలోని బళ్లారి, తదితర జిల్లాల కోసం వరద నీటిని ఉపయోగించుకునేందుకు సమాంతర కాలవ ప్రతిపాదనపై ముగ్గురు ముఖ్యమంత్రిలు సమంత అధికారులతో కలిసి ప్రాథమిక చర్చలు జరపాలని, ఈ విషయంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవ తీసుకోవాలని రాయలసీమ జిల్లాల రైతులు ఆశిస్తున్నారు.



బుధవారం విజయనగరంలో గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజును కలిసిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

## గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజును కలిసిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విజయనగరం, జూన్ 24 ప్రభాతవార్త:** గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజును విజయనగరం గవర్నర్ బంగ్లాలో బుధవారం సాయంత్రం రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. 15 నిమిషాల పాటు సమకాలీన రాజకీయాలపై చర్చించారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు విజయనగరం జిల్లా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రులకు ఉద్వాసన?

>> సింగ్ రాజ్యసభ పదవీకాలం కూడా ఈ నెల 21నే ముగియగా ఆమెను కూడా రాజ్యసభకు తిరిగి ఎంపిక చేయలేదు. ఇక కేంద్ర రవాణా, రహదారులు, కార్పొరేట్ వ్యవహారాల సహాయ మంత్రి హర్ష మల్హోత్రాను గత నెలలో ఢిల్లీ బిజెపి అధ్యక్షుడిగా నియమించారు. కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరికి చాలా కాలం క్రితమే ఉత్తరప్రదేశ్ రాష్ట్ర బిజెపి బాధ్యతలు అప్పగించారు. ఈ పరిణామాలన్నింటి నేపథ్యంలో మంత్రివర్గంలో మరికొందరికి ఉద్వాసన తప్పదని, చాలా మంది కొత్తవారికి అవకాశాలు కల్పిస్తారని చర్చ జరుగుతోంది.

నీట్ పరీక్షలో ఆరోపణలు ఎదుర్కొంటున్న మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను సైతం తప్పించనున్నారు. ఆప్ నుంచి బిజెపిలో చేరిన రాఘవ్ చద్దాతో పాటుగా బీహార్ మాజీ సిఎం నితీశ్ కేబినెట్‌లో చేరనున్నారు. పంజాబ్‌లో ఉన్న బిజెపి చీఫ్ నితీన్ నబీన్ హుటా హుటిన ఢిల్లీ చేరుకున్నారు. మిత్రపక్షాలకు ఈ సారి ప్రాధాన్యత పెరిగేలా మార్పులు ఉంటాయని చెబుతున్నారు. దీంతో ఈ రోజు కేంద్ర కేబినెట్ తరువాత కేబినెట్ ప్రక్షాళన పైన పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## నెల్లూరు జైలుకు సిఐ నాగరాజు

>> కోర్టుకు తరలించారు. కోర్టుకు తరలించడానికి ముందు విజయవాడ మాజీ సిఐ నాగరాజుకు వైద్య పరీక్షలు చేశారు. వైద్య పరీక్షల అనంతరం నాగరాజును పోలీసులు కోర్టులో హాజరుపరిచారు. కోర్టు అతన్ని రాజమహేంద్రవరం జైలుకు తరలించాలని ఆదేశించింది. అయితే ఆ జైలులో అదనంగా రిమాండ్ ఖైదీని ఉంచడానికి తగిన అవకాశాలు లేనందున నెల్లూరు జైలుకు తరలింపునకు పోలీసు విజ్ఞప్తి మేరకు కోర్టు ఆదేశించింది. ఆయనను నెల్లూరు జైలుకు తరలించారు. ఇక కోర్టుకు సిట్ సమర్పించిన నాగరాజు రిమాండ్ రిపోర్ట్‌లో సాయికృష్ణను కస్టోడియల్ డెత్ చేసినట్టు భావిస్తున్నామని స్పష్టం చేసింది. సాయి కృష్ణ శవాన్ని మాయం చేసినట్టు గుర్తించామని తెలిపింది. ఈ నెల 2 కంటే ముందే సాయి కృష్ణ మరణించాడని భావిస్తున్నామని పేర్కొంది. సాయి కృష్ణ మృతికి సంబంధించిన అన్ని ఆధారాలు నాగరాజు ధ్వంసం చేశారు. సైంటిఫిక్ ఎవిడెన్స్‌ను చెరిపి వేయటంతో సాయి కృష్ణ చనిపోయాడని గుర్తించామని సిట్ తెలిపింది. కస్టడిలో ఉండగానే సాయి కృష్ణ మరణించాడనే దానికి ఆధారాలు ఉన్నాయని రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు..సిఐ కోర్టు ను కూడా తప్పుదోవ పట్టించారని సిట్ స్పష్టం చేసింది.,సాయికృష్ణది లాకప్‌డెత్ అనే విషయాన్ని దాచేందుకు సాయికృష్ణ శవాన్ని మాయం చేసినట్లు సిట్ తన నివేదికలో పేర్కొంది. శవాన్ని పూడ్చిపెట్టడమో, తగులబెట్టడమో చేసేందుకు యత్నించినట్లు స్పష్టం చేసింది. సాయికృష్ణ శవం ఇంకా లభించలేదన్న సిట్ ఏం చేశారనే దానిపై దర్యాప్తు చేయాల్సి ఉందని తెలిపింది. ఇది చాలా సంక్లిష్టమైన కేసు అని దర్యాప్తునకు మరింత సమయం అవసరమని రిమాండ్ రిపోర్టులో సిట్ స్పష్టం చేసింది. సిఐ నాగరాజు దర్యాప్తునకు సహకరించడం లేదని తెలిపింది.

తప్పుడు సమాధానాలతో దర్యాప్తును నాగరాజు పక్కదారి పట్టిస్తున్నట్లు పేర్కొంది. సాయికృష్ణను మే 6న మార్కాపురంలో పట్టుకుని కృష్ణలంకకు తీసుకొచ్చినట్లు సిట్ తెలిపింది. చట్టవిరుద్ధంగా సాయికృష్ణను పోలీస్ కస్టడీలో ఉంచినట్లు స్పష్టం చేసింది. కస్టడీకి అప్పగించిన తర్వాత సాయికృష్ణ ఆచూకీ తెలియలేదని వెల్లడించింది. సిసి ఫుటేజీలను ఉద్దేశపూర్వకంగా డిలీట్ చేసినట్లు సిట్ స్పష్టం చేసింది. గత నెల 6వ తేదీ నుంచి 8వ తేదీ మధ్య సాయికృష్ణను పిఎస్‌లో చూసినట్లు ఎస్ఐ చెప్పారంది. సాయికృష్ణపై పాత కేసులు, నాన్‌బెయిలబుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపింది. సాయికృష్ణ పిఎస్‌లో అపస్మారక స్థితిలో ఉండటం చూశానని తల్లి తెలిపిందని స్పష్టం చేసింది. మే1 నుంచి జూన్ 1 వరకు కృష్ణలంక పిఎస్‌లో సీసీటీవీ ఫుటేజీ లభించలేదని రిపోర్టులో సిట్ పేర్కొంది.

పిఎస్‌కు వచ్చాక సాయికృష్ణ తన సెల్‌ఫోన్‌ను నాగరాజుకు అప్పగించారంది. సాయికృష్ణను సిఐ నాగరాజు మేజిస్ట్రేట్ ముందు ప్రవేశపెట్టలేదని వివరించింది. సాయికృష్ణ తీవ్రగాయాలతో లాకప్‌లో ఉండటం తల్లి చూసిందని సిట్ తెలిపింది. సిఐ నాగరాజు హైకోర్టుకు తప్పుడు సమాచారం ఇచ్చారంది. సాయికృష్ణ తమ కస్టడీలో ఉన్నాడనే విషయం నాగరాజు దాచిపెట్టారని సిట్ పేర్కొంది. నాగరాజు కావాలనే ఆధారాలను నాశనం చేశాడని స్పష్టమైందని సిట్ వెల్లడించింది. ఈ కేసులో మరి కొందరు పోలీసు సిబ్బందిని అరెస్ట్ చేసే అవకాశం ఉందని సమాచారం.

## ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల పర్యటన

>> పర్యటించింది. ప్రపంచ బ్యాంకు బృందం తొలుత ఏపీసీఆర్‌డీఏ ప్రాజెక్టు కార్యాలయాన్ని సందర్శించింది. అమరావతి సమగ్ర పట్టణాభివృద్ధి ప్రాజెక్టు కింద చేపడుతున్న పనుల పురోగతిపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకుంది. ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు అమరావతిలో చేపడుతున్న ట్రంక్ రోడ్ల నిర్మాణం, గ్రావిటీ కెనాల్ అభివృద్ధి, ఇతర కీలక మౌలిక సదుపాయాల పనులను పరిశీలించారు. సంబంధిత అధికారులు ఆయా సైట్ల వద్ద పనుల పురోగతిని ప్రపంచ బ్యాంకు బృందానికి వివరించారు. అనంతరం ప్రపంచ బ్యాంకు బృందం ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీని సందర్శించింది. ఏపీసీఆర్‌డీఏ సోషల్ డెవలప్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో.. యూనివర్సిటీలో ఉచితంగా నిర్వహిస్తున్న స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను పరిశీలించింది. శిక్షణలో చేరిన అభ్యర్థులతో అమరావతిలో లభించే ఉపాధి అవకాశాలపై ప్రపంచ బ్యాంకు బృందం పరస్పర చర్చ నిర్వహించింది.

## లారీని ఢీకొన్న ఆటో

### పెళ్లి బృందంలోని నలుగురు దుర్మరణం, ఏడుగురికి తీవ్ర గాయాలు

**పాకాల, జూన్ 24 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా పాకాల మండలం పరిధిలోని పూతలపట్టు - నాయుడుపేట జాతీయ రహదారిపై బుధవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. గాదంకి గ్రామం వద్ద గల ఫారెస్ట్ చెక్ పోస్ట్ ముందు జరిగిన ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులు దుర్మరణం పాలవ్వగా, ఆటో డ్రైవర్‌తో సహా మరో ఏడు మంది తీవ్రంగా గాయపడ్డారు. బెంగళూరు నుంచి ప్లైవుడ్ లోడుతో శ్రీకాళహస్తి సమీపంలోని చింపేడు గ్రామంలో గల కట్టెల ఫ్యాక్టరీకి వెళ్తున్న లారీ డ్రైవర్ షేక్ బాజీ బాబా (47 సూర్యాపేట, తెలంగాణ), బుధవారం మధ్యాహ్నం 1 గంటల ప్రాంతంలో ఎలాంటి ఇండికేటర్లు వేయకుండా జాతీయ రహదారిపై ఒక్కసారిగా సడన్ బ్రేక్ వేసి లారీని నిలిపివేశాడు. అదే సమయంలో యాదమర్రి మండలం పెరుమాలపల్లి గ్రామం నుంచి తిరుపతిలో జరుగుతున్న తమ బంధువుల వివాహ వేడుకకు వెళ్లేందుకు ప్రయాణికులతో వస్తున్న ఆటో లారీ సడన్‌గా ఆగడంతో అదుపుతప్పి వెనుక వైపు నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న చిత్తూరు జిల్లా తవణంపల్లి మండలం ఏనుగుంటపల్లి గ్రామానికి చెందిన యనమల మాధవి (40), ఆమె కుమార్తె మేఘన (15) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మిగిలిన ప్రయాణికులను, ఆటో డ్రైవర్‌ను స్థానికులు వెంటనే అంబులెన్స్ ద్వారా తిరుపతిలోని రుయా ఆసుపత్రికి తరలించారు. రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇద్దరు మరణించారు, యాదమర్రి మండలం పెరుమలపల్లి గ్రామానికి చెందిన పులకింటి రాజశేఖర్ (25), పులకింటి బేబీ (50) అనే వారి పరిస్థితి విషమించి కన్నుమూశారు. దీంతో ఈ ప్రమాదంలో మొత్తం మృతుల సంఖ్య నాలుగుకి చేరింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పులకింటి నవీన్ (14), కొమ్ము విష్ణు (19), ఎనుమల సూరి (17), పులకింటి చిన్నబ్బ (50), పులకింటి రఘు (55), చాముండేశ్వరి (30)లతో పాటు ఆటో డ్రైవర్ పులకింటి సుబ్రమణ్యం (50) ప్రస్తుతం రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా, ఎలాంటి ముందస్తు హెచ్చరిక సూచికలు (ఇండికేటర్లు) లేకుండా వాహనాన్ని రోడ్డుపై సడన్‌గా ఆపడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని స్థానికులు తెలిపారు. ఈ ప్రమాద ఘటనపై మృతుల, బాధితుల బంధువుల నుంచి ఫిర్యాదు తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

## మంగళగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ జూన్ 24 ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు జిల్లా మంగళగిరిలోని శ్రీలక్ష్మీ నరసింహస్వామి డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ దర్శించుకున్నారు. బుధవారం ఉదయం ఆలయానికి చేరుకుని స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పానకాన్ని నైవేద్యంగా సమర్పించారు. అనంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. తొలుత ఆలయం వద్దకు చేరుకున్న పవన్‌కు దేవాదాయశాఖ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు మంగళవాయిద్యాలతో స్వాగతం పలికారు.

## సివిల్ సర్వీసు రూల్స్‌లో సవరణలు

### 1991 జీఓలో మార్పులు చేస్తూ ఉత్తర్వులు

**విజయవాడ జూన్ 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ రూల్స్‌లో సంస్కరణలు చేశారు. అందుకు అనుగుణంగా గెజిట్ వెలువడింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 309 నిబంధన ద్వారా ఇవ్వబడిన అధికారాలను మరియు దీనికి వీలు కల్పించే అన్ని ఇతర అధికారాలను వినియోగించుకుంటూ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ నియమాలు 1991కు జి.ఓ.ఎంఎస్. నెం.487, జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్, 1992 సెప్టెంబర్ 14న జారీ చేయబడింది. మరియు జులై 1, 1992 తేదీ నాటి ఆంధ్రప్రదేశ్ గెజిట్ యొక్క పార్ట్-1, నెం.235 అసాధారణ సంచికలో ప్రచురించబడింది. తరువాత కాలానుగుణంగా సవరించబడింది. నిబంధనకు మొదటి మరియు రెండవ నిబంధనల కోసం పేర్కొన్న నియమాలలోని నియమం 9లో, దుర్వినియోగం, లంచం, ద్వివివాహం, అవినీతి, నైతిక అశాంతి, నకిలీ పత్రాలు మహిళలు అణకువను అవమానించడం వంటి నిరూపితమైన అన్ని కేసులలో సేవ నుండి తొలగింపు శిక్ష విధించబడుతుంది.

## ఇంటింటికీ ప్రచారం కార్యక్రమం జులై 10కి వాయిదా: మంత్రి లోకేష్

**విజయవాడ, జూన్ 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రత్యర్థి(గొడ్డలి) పార్టీ తప్పుడు ప్రచారాలను, కువిమర్శలను సమర్ధవంతంగా తిప్పికొట్టాలని తెలుగుదేశం పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పిలుపు ఇచ్చారు. నేతలు, గత ప్రభుత్వంలో బూతు మంత్రులు కృష్ణా జిల్లా పరువు ఎలా తీశారో, ప్రస్తుతం విషప్రచారాలు ఎలా చేస్తున్నారో ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత కేడర్‌పై ఉందని నారా లోకేష్ కార్యకర్తలకు విజ్ఞప్తిచేశారు. మోపిదేవిలో నిర్వహించిన టిడిపి కార్యకర్తల సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ మహనీయులు జన్మించిన ఈ జిల్లాలో గత ప్రభుత్వంలో బూతుల మంత్రి ఉండేవారు, ఒకడు కార్యకర్తలను ఇబ్బంది పెట్టేవాడు. మరొకడు భువనేశ్వరమ్మను అవమానించేవాడు. నేను ఆనాడేచెప్పా, వారి పేర్లు ఎర్ర బుక్కులో రాస్తున్నానని. వారివిషయంలో ఎవరికీ ఎటువంటి అనుమానాలు అవసరం లేదు, రెడ్ బుక్ తన పని తాను చేస్తుందని అన్నారు.

**జులై 10నుంచి ఇంటింటికీ ప్రచారం:**

ఇంటింటికీ ప్రచార కార్యక్రమాన్ని జులై 10వ తేదీ నుంచి ప్రారంభిస్తాం. సర్ ప్రక్రియ కొనసాగుతున్నందున ఈ కార్యక్రమాన్ని వాయిదా వేశాం. సర్ ప్రక్రియపై అలసత్వం వద్దు, ప్రతిఓటు విలువైనది. అవనిగడ్డలో కమిటీలు పెండింగ్‌లో ఉన్నాయి, యుద్ధప్రాతిపదికన పూర్తిచేయండి. కొన్ని విషయాల్లో అధికారులు దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు నా దృష్టికివచ్చింది, 24గంటల్లో సరిచేయాలని ఆదేశించాం. దొంగ కేసులను సహించబోను. మంత్రి, జోనల్ కోఆర్డినేటర్‌తో మాట్లాడాను. కార్యకర్తలను కాపాడుకోవాల్సిన బాధ్యత నాపై ఉంది. త్వరలో నియోజకవర్గానికి అందరికీ ఆమోదయోగ్యమైన ఇన్‌చార్జిని వేస్తామని చెప్పారు.

## సమాజంలో మార్పు తెచ్చేందుకే విద్యాశాఖను ఎంచుకున్నా!: మంత్రి లోకేష్

**విజయవాడ, జూన్ 24 ప్రభాతవార్త ప్రతినిధి:** సమాజంలోమార్పు తెచ్చేందుకే నేను అత్యంత కఠినమైన విద్యాశాఖను ఎంచుకున్నాను. దీనిని నేను ఛాలెంజ్‌గా స్వీకరించాను. విద్యావ్యవస్థలో మార్పు తేవడం ఉపాధ్యాయుల సహకారంతోనే సాధ్యమవుతుంది. దేశంలోనే ఆదర్శవంతంగా ఎపి మోడల్ ఎడ్యుకేషన్ తీసుకురావాలన్నది నా ధ్యేయం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అధికారుల సమష్టి కృషితోనే ఇది సాధ్యమవుతుందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అవనిగడ్డ నియోజకవర్గం మోపిదేవి మండలం కొక్కిలిగడ్డలో పి4 పథకంలో భాగంగా దాతల సహకారంతో రూ.1.4 కోట్లతో నూతనంగా నిర్మించిన జెడ్పీ హైస్కూలు నూతన భవనాలను మంత్రి లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా లోకేష్ కొక్కిలిగడ్డ హైస్కూలు ఉపాధ్యాయులతో మాట్లాడుతూ గత రెండేళ్లలో విద్యావ్యవస్థలో సంస్కరణలన్నీ పూర్తి చేశాం, ఇక ఉపాధ్యాయులంతా పూర్తిగా ఫలితాలపైనే శ్రద్ధ వహించాలని సూచించారు.

# జొన్నగిరి ఇక స్వర్ణగిరి



వెలికితీసిన బంగారాన్ని పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు

>> తిరగ రాస్తున్న స్వర్ణగిరి జొన్నగిరి ప్రాంతానికి బంగారంతో అనుభంధం కొత్తది కాదని సిఎం గుర్తు చేశారు. శతాబ్దాల క్రితమే ఈ ప్రాంతంలో బంగారు ఆనవాలు ఉన్నాయని, పురాతన కాలం నుంచి ఈ నేల ఖనిజ సంపదకు నిలయంగా నిలిచిందన్నారు. అయితే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పెట్టుబడులు, పరిశ్రమల సహకారంతో ఇప్పుడు ఆ చరిత్రను మళ్లీ వెలికి తీసే సమయం వచ్చిందన్నారు. ఒకప్పుడు దేశంలో బంగారు గనులు అంటే కర్ణాటకలోని కెజిఎఫ్ గురుకు వచ్చేది. ఇప్పుడు భారతదేశంలోనే బంగారు ఉత్పత్తి ఎక్కడ జరుగుతుందంటే జొన్నగిరి అంటే మన స్వర్ణగిరి పేరు వినిపించాలి అని సిఎం ఆకాక్షించారు. బంగారు మాత్రమే కాదు....భవిషత్తును వెలికితీసే ప్రాజెక్టు రూ.405 కోట్ల పెట్టుబడితో 1500 ఎకరాలలో ఏర్పాటు చేసిన ఈ ప్రాజెక్టు ద్వారా తొలి యేడాది 400 కిలోలు, రెండవ ఏడాది 900 కిలోల బంగారం ఉత్పత్తి చేయనున్నట్టు ఆయన తెలిపారు. భవిషత్తులో 50 వేల కిలోల వరకు బంగారం ఉత్పత్తి చేసే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఇది కేవలం గనుల ప్రాజెక్టు మాత్రమే కాదని రాయలసీమ ఆర్థిక కొలంబనకు బలమైన పునాది అని సిఎం వివరించారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టులో 800 మందికి ఉపాధి లభించగా, రానున్న కాలంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా మరో 5 వేల మందికి పైగా ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు సిఎం వెల్లడించారు. ఒకప్పుడు రాయలసీమ గురించి మాట్లాడప్పుడు గతంలో కరువు, వలసలు, వెనుకబాటుతనం ప్రాస్థావనకు వచ్చేదని ఇకపై పరిశ్రమలు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు, బంగారు గనులు చర్చకు వస్తాయని సి.ఎం.అన్నారు. స్వర్ణగిరి ప్రాజెక్టు ఆ మార్పుకు ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. స్వర్ణగిరి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పేల జొన్నగిరి గోల్డ్ మైన్స్ ప్రాజెక్టు రాష్ట్రానికే కాకుండా దేశానికి గర్వకారణంగా మారిందని సిఎం తెలిపారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో గనుల నిర్వాహణ జరగాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తునే ఉత్పత్తి పెంచాలని ఆయన సూచించారు. స్వర్ణగిరి పేరు ప్రపంచవ్యాప్తంగా వినిపించాలి. ఈ ప్రాంత యువతకు ఉపాధి, రాష్ట్రానికి అదాయం, దేశానికి బంగారం అంధించే కేంద్రంగా ఇది ఎదగాలి అని సిఎం పిలుపు నిచ్చారు. జొన్నగిరి గోల్డ్ మైన్స్ ప్రారంభంతో రాయలసీమ చరిత్రలో మరో కీలక ఆధ్యాయం ఆరంభమైందని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఒకప్పుడు మట్టిలో దాగిన సంపదగా ఉన్న బంగారం ఇప్పుడు అభివృద్ధి, ఉపాధి, ఆర్థిక ప్రగతికి ప్రతీకగా మారబోతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాటల్లో చెప్పాలంటే, జొన్నగిరి కాదు.. స్వర్ణగిరి అనే నినాదం ఇకపై ఈ ప్రాంత భవిషత్తుకు గుర్తింపుగా నిలువనుందని పేర్కొన్నారు. అనంతరం సి.ఎం.చంద్రబాబు జ్యులరీషాపు యజమానులకు జియో మైసూర్ సర్వీసు ప్రైవేట్ లిమిటెడ్ ఎం.డి.ప్రభాకరన్ చేతుల మీదుగా బంగారు బిస్కెట్లను అందజేశారు. అలాగే సిఎంకు జియో మైసూరు సర్వీసు కంపెనీ యాజామాన్యం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చిత్రపటంతోకూడిన బంగారు చిత్రపటాన్ని సిఎంకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు, పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్, మైనింగ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపి బస్తిపాటి నాగరాజు, కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరి, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వర్‌రెడ్డి, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, ఎమ్మెల్సీ బీటి నాయుడు, జిల్లా కలెక్టర్ డాక్టర్.ఎ.సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ముఖేషకుమార్ మీనా, జియో మైసూరు ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం జనరల్ మేనేజర్ బాలాజి, రాజేష్, పలువరు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మత్స్యకార కుటుంబాలను ఆదుకొంటాం

### పులిగడ్డలో వారి కష్టసుఖాలను తెలుసుకొన్న మంత్రి లోకేష్



పులిగడ్డ పల్లె వేణిపాయలో మత్స్యకారులతో కలిసి వల విసురుతున్న మంత్రి లోకేష్

**విజయవాడ,జూన్ 24, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మత్స్యకార కుటుంబాలకు ప్రజాప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ భరోసా ఇచ్చారు. బుధవారం కృష్ణా జిల్లా పర్యటనలో భాగంగా అవనిగడ్డ మండలం పులిగడ్డ పల్లెపాలెంలోని మత్స్యకార కుటుంబాలతో నారా లోకేష్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పులిగడ్డ పల్లెపాలెంలోని నాయుడు వెంకటేశ్వరరావు, ఆయన సతీమణి మోనిక, సింగోతు సుధీర్, సతీమణి శివపార్వతితో పాటు ఎస్.నరసింహస్వామి, కే.మహేష్ రావులతో మాట్లాడారు.

**వల విసిరి చేపల వేట..**

పులిగడ్డలోని మత్స్యకార కుటుంబాలతో కలిసి వేణిపాయలో మంత్రి నారా లోకేష్ స్వయంగా పడవలోప్రయాణించారు. మత్స్యకారుల జీవనస్థితిగతులను మంత్రి ప్రత్యక్షంగా పరిశీలించారు. బోట్ల తయారీ, వినియోగం, చేపల వేట, అమ్మకం, ఆదాయం, కుటుంబ స్థితిగతులు, సమస్యలు తెలుసుకున్నారు. చేపలవేటనిషేధ సమయంలో ప్రజాప్రభుత్వం అందిస్తున్న మత్స్యకార భరోసాపైనా మంత్రి ఆరా తీశారు.

**పడవ కొనుగోలుకు రూ.2.50 లక్షలు..**

చిన్న పడవల కొనుగోలుకు ఒక్కో పడవకు రూ.2.50 లక్షలు, పెద్ద పడవకు రూ.7.50 లక్షల వరకు వ్యయం అవుతుందని మత్స్యకారులు మంత్రికి వివరించారు. ఇక్కడపెద్ద బోట్లు నడవవని, చిన్న బోట్లను మాత్రమే వినియోగిస్తామని తెలిపారు. నెల్లూరులో బోట్లు తయారీ ఉందని వివరించారు. ఉదయం 2 నుంచి 3 గంటల సమయంలో చేపల వేటకు బయలుదేరి 9 గంటలకు తిరిగివస్తామని తెలిపారు. వలల్లో 15 రకాలు ఉంటాయని, వలలో పడిన చేపలను స్థానిక కంపెనీలకు విక్రయిస్తామన్నారు. కుటుంబానికి నెలకు రూ.20వేల వరకు సంపాదన ఉంటుందని, గ్రామంలో 300 మంది వరకు మత్స్యకారులు ఉన్నారని చెప్పారు. తమ గ్రామంలో ప్రస్తుతం రిజిస్టరైన చిన్నబోట్లు 60,, పెద్దబోట్లు 15 వరకు ఉన్నాయని వివరించారు.

## వారం - వర్జ్యం

25-06-2026, గురువారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
నిజ జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం, ఆరుద్ర కార్తె
ఏకాదశి రా.8.11, స్వాతి సా.4.31
వర్జ్యం : రా.10.45-రా.12.32
ము.ఉ.9.58-ఉ.10.50, 2) మ.3.13-సా.4.05
శుభసమయం : ఉ.8.00-9.00
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** బంధువుల నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. సేవా కార్యక్రమాలలో లాభాలు పొందుతారు. శుభవార్తలు అందుకుంటారు.

**వృషభం:** ఉన్నత పదవులలో ఉన్నవారితో పరిచయాలు ఏర్పడతాయి. స్పెకులేషన్స్ లాభిస్తుంది. ఋణాలు తీరుస్తారు.

**మిథునం:** ఎక్కువ అనుకూల వాతావరణం నెలకొని ఉండటం ఆనందానికి కారణం అవుతుంది. ఆస్తి వివాదాలు తీరుతాయి.

**కర్కాటకం:** నూతన కాంట్రాక్టులు కైవసం చేసుకుంటారు. అనుకున్న పనులు దిగ్విజయంగా నెరవేరుస్తారు.

**సింహం:** దూరపు ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. వాహన సౌఖ్యం.

**కన్య :** శ్రమకు ఓర్చి మీ వంతు సహాయం అందిస్తారు. ఇంటియందు జరిగే శుభకార్యాలలో స్వల్ప విభేదాలు తలెత్తే సూచన.

**తుల:** సంతాన ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవలసి వస్తుంది. ముఖ్యమైన వ్యవహారాలు సాఫీగా పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** ఊహించని రీతిలో అవకాశాలు దగ్గరకు వస్తాయి. సద్వినియోగం చేసుకోండి. స్థలాలు కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు:** ఎవరినీ లెక్కచేయక మీ పనిని సక్రమంగా నిర్వహించి వృత్తిలో లాభపడతారు. మానసిక ప్రశాంతతను కలిగిస్తుంది.

**మకరం:** వ్యవహారాలలో తొందరపాటు వద్దు. ఈ రోజు పాతమిత్రులను కలుసుకొని ఆనందంగా గడుపుతారు. వాహనసౌఖ్యం.

**కుంభం:** విదేశీయానానికి చేసే ప్రయత్నాలు అనూహ్యంగా ముందడుగు వేస్తాయి. వాతావరణాన్ని అనుకూలంగా మలుచుకుంటారు.

**మీనం:** సాంప్రదాయాలకు విలువనిచ్చి పాతకాలపు మనిషిగా ముద్రపడతారు. మధ్యవర్తిగా పేరు గడిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

25-6Pg3exHMNWJQEGT.qxdo/p:25-6Pg3exHMNWJQEGT.qxd 1/1/02 7:29 AM Page 1



# నేషనల్ రేర్ డిసీజెస్ పాలసీ అమలుకు పటిష్ట చర్యలు: మంత్రి సత్యకుమార్

**విజయవాడ, జూన్ 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో "నేషనల్ రేర్ డిసీజెస్ పాలసీ" సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం పటిష్ఠ చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఆర్థిక స్థోమత లేకపోయినా, వ్యాధి అరుదైనదైనా ప్రతి రోగికీ వైద్యం అందాలన్నదే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. అరుదైన వ్యాధులను ముందే గుర్తించేందుకు రాష్ట్రంలో 'యూనివర్సల్ నియోనాటల్ స్క్రీనింగ్' ప్రారంభించినట్లు తెలిపారు. ప్రత్యేక వైద్యం, పరిశోధనల కోసం ఎపిలో మూడు 'సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్' కేంద్రాలను గుర్తించామని, విశాఖ, విజయవాడ (ఎస్ఎంసి), తిరుపతిలో సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పరిశోధనల కోసం పిఎస్‌యు, సిఎస్ఆర్ నిధుల వినియోగంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని డిఎంఇ అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. కేంద్ర జాబితాలో లేని 'హంటింగ్‌టన్స్' వ్యాధిపై కూడా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. పాలసీ అమలులో కేరళ వంటి రాష్ట్రాల ఉత్తమ పద్ధతులను అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. బాధితుల ఆర్థిక భరోసా కోసం ప్రత్యేక నిధుల ఏర్పాటు అంశాన్ని సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

# 'స్పైడర్'లో సైకో విలన్‌గా జగన్ ప్రవర్తన

## ● మదనపల్లెలో ఫైళ్ల దగ్ధం కేసులో సిఐడి దర్యాప్తు ముగిసింది: మంత్రి అనగాని విమర్శలు



**తిరుపతి, జూన్ 24 ప్రభాతవార్త ప్రతినిధి:** అభివృద్ధిలో దూసుకెళుతున్న రాష్ట్రంలో ఏ ఇద్దరు నేతలు కలిసి ఉన్నా వైసిపి నేత జగన్ భరించలేకపోతున్నారని రాష్ట్రమంత్రి, తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ ఘాటైన విమర్శలు చేశారు. కులాలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడమే గొడ్డలి పార్టీ లక్ష్యమని మండిపడ్డారు. మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం ఫైళ్ల దగ్ధం కేసులో సిఐడి దర్యాప్తు పూర్తి కావచ్చిందని వెల్లడించారు. జగన్ ప్రవర్తన చూస్తుంటే మహేశ్ బాబు 'స్పైడర్' సినిమాలో సమాజంలో ఇబ్బందులు చూసి ఆనందించే సైకో విలన్‌లాగా అనిపిస్తోందని అన్నారు. ప్రభుత్వ భూములను, రికార్డులను మాయం చేసేందుకు అప్పట్లో జరిగిన ఈ భారీ కుట్రకు కారకులైన పెద్దల ముసుగులు త్వరలోనే తొలగిపోతాయని, బాధ్యులపై అత్యంత కఠినమైన చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో త్వరలోనే అత్యంత పారదర్శకంగా 'భూముల రీ సర్వే 2.0 ప్రారంభించబోతున్నట్లు మంత్రి అనగాని ప్రకటించారు. వివాదాల్లో ఉన్న ప్రతి భూమిని న్యాయపరంగా పరిష్కరించి రైతులకు భరోసా ఇస్తామన్నారు. ఏడాది కిందట జరిగిన 'దామినేడు భూ వ్యవహారాన్ని వైసీపీ నేతలు ఇప్పుడు ఉద్దేశపూర్వకంగానే తెరపైకి తెచ్చారని మండిపడ్డారు. తిరుపతిలో కూటమి నిర్వహించిన బహిరంగ సభ సూపర్ సక్సెస్ కావడంతో ఓర్వలేక తనపై, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, అక్కడ భూములు కొనుగోలు చేసిన వ్యక్తికి తమకు ఎలాంటి సంబంధం లేదని మంత్రి తేల్చిచెప్పారు. తప్పుడు ప్రచారం చేసిన వారిపై ఇప్పటికే లీగల్ కేసులు పెట్టామని అన్నారు. బుధవారం తిరుచానూరులో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ప్రారంభించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. 2029 నాటికి కాదు కదా 2049 నాటికి కూడా గొడ్డల పార్టీ అధికారంలోకి రాదని సంచలన వ్యాఖ్యలు చేశారు. మాకు మరో మూడేళ్లు అధికారం ఉందన్న విషయం గొడ్డల పార్టీ నేతలు గుర్తుంచుకోవాలని మంత్రి గుర్తుచేశారు. చట్ట ప్రకారం మాత్రమే వెళ్లాలన్న సిఎం చంద్రబాబు వైఖరి కారణంగానే గొడ్డలి పార్టీ నేతలు బతికి పోతున్నారని అనగాని ఘాటుగా స్పందించారు.




# 'మన మిత్ర'తో కాసుల వర్షం

## ● వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఆలయాలకు రూ.22.26 కోట్ల రాబడి ● మే నెలలోనే రూ.12.91 కోట్ల ఆదాయం ● దర్శనం, సేవల టికెట్ల ద్వారానే 10.69 కోట్లు ● 30శాతం టికెట్లను మనమిత్ర ద్వారానే బుక్ చేసుకుంటున్న భక్తులు ● ఆలయాల వద్ద మనమిత్ర కోసం ప్రత్యేక సేవా కేంద్రాలు ● మనమిత్రకు పెరుగుతున్న ఆదరణ

**విజయవాడ, జూన్ 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలకు ఎలాంటి అంతరాయాలు లేకుండా కేవలం వారి మొబైల్ ఫోనులోని వాట్సాప్ ద్వారానే అన్ని సేవలు అందించాలన్న సదాశయంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ఇప్పుడు రాష్ట్రంలోని ప్రధాన ఆలయాలకు కాసుల వర్షం కురిపిస్తోంది. తిరుమల శ్రీవారి ఆలయం మినహా రాష్ట్రంలోని దేవాదాయశాఖ పరిధిలో ఉన్న 21 ప్రధాన ఆలయాలకు మనమిత్ర ద్వారా దర్శనం, సేవల టికెట్ల బుకింగ్ చేసుకునే భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఈ ఆలయాలకు మనమిత్ర ద్వారా ఇప్పటి వరకు రూ.22.26 కోట్ల ఆదాయం సమకూరింది. ఇందులోనూ గత మే 11వ తేదీ నుంచి జూన్ 11వ తేదీ వరకు నెల రోజుల వ్యవధిలోనే వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఈ ఆలయాలకు రూ.12.91 కోట్ల ఆదాయం సమకూరింది. ఆలయాల్లో దర్శన టికెట్లు, ఆర్జిత సేవా టికెట్లు, తలనీలాల సమర్పణ, ఈ హుండీ ద్వారా కానుకలు సమర్పించడం ద్వారా ఆలయాలకు ఈ ఆదాయం సమకూరింది.

**ఆరు ఆలయాలకు అధిక ఆదాయం:** ఈ 21 ఆలయాల్లో ఆరు ప్రధాన ఆలయాలకు మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అధిక ఆదాయం సమకూరింది. శ్రీకాళహస్తిలోని శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆయలానికి భక్తులు మనమిత్ర ద్వారా బుక్ చేసుకున్న దర్శనం, సేవలు, తలనీలాలు, ఈహుండీ కానుకల రూపేణా నెల రోజుల్లో రూ.3.39 కోట్ల మేర ఆదాయం సమకూరింది. అన్నవరం శ్రీవీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం ఆలయానికి రూ.2 కోట్లకుపైగా ఆదాయం సమకూరింది. శ్రీశైలం శ్రీ భ్రమరాంభ మల్లిఖార్జున స్వామి దేవస్థానానికి రూ.1.77కోట్లు, ద్వారకా తిరుమలలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంకు రూ.1.54 కోట్లు, విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివారి దేవస్థానానికి 1.53 కోట్లకుపైగా ఆదాయం సమకూరింది. వీటి తరువాత స్థానంలో సింహాచలం శ్రీ వరాహాలక్ష్మీనరసింహా స్వామి దేవస్థానానికి రూ.1.04 కోట్ల మేర మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సమకూరింది. వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆయలానికి కూడా మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా భారీగానే ఆదాయం సమకూరింది. ఈ ఆలయానికి నెలలో రూ.66.11 లక్షల ఆదాయం మనమిత్ర ద్వారా వచ్చింది.

**30శాతం టికెట్లు మనమిత్ర ద్వారానే..:** రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల్లో 30శాతం మేర దర్శనం, సేవల టికెట్లు మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారానే బుక్ అవుతున్నాయి. ఆలయాలు దర్శించాలనుకుంటున్న ప్రజానీకానికి మనమిత్ర చాలా హాయిగా మారింది. మామూలుగా అయితే ఆలయాల వద్ద రద్దీలో దర్శనం, సేవా టికెట్ల కోసం గంటల కొద్ది నిరీక్షించాల్సి వచ్చేంది. ఇప్పుడు అలా కాకుండా భక్తులు తమ చేతిలోని సెల్‌ఫోన్‌లో మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కేవలం హాయ్ అని మెసేజ్ పంపితే చాలు, వారు వెళ్లాలనుకున్న ఆలయం వివరాలు, అక్కడ దర్శనం, సేవా టికెట్ల అందుబాటు అందులో చూపించేస్తుంది. వాట్సాప్‌లోనే దర్శనం, సేవా, తలనీలాల టికెట్లు బుక్ చేసుకుని వాటి పిడిఎఫ్‌లు కూడా అందులోనూ డౌన్‌లోడు చేసుకుంటున్నారు. దీనివల్ల మనమిత్ర వాడే భక్తులు తాము వెళ్లదలచిన ఆలయం వద్ద పెద్దగా వేచి చూడాల్సిన అవసరం లేకుండా పోతోంది.

**మనమిత్ర సేవా కేంద్రాలు:** రాష్ట్రంలోని కొన్ని ఆలయాల వద్ద మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా టికెట్లు బుక్ చేసుకున్న భక్తుల సౌకర్యార్థం ప్రత్యేకంగా మనమిత్ర సేవా కేంద్రాలు ఏర్పాటు చేశారు. దీంతో మనమిత్ర ద్వారా టికెట్లు బుక్ చేసుకున్న భక్తులు మనమిత్ర సేవా కౌంటర్లకు వద్దకు వెళ్లి అక్కడ మనమిత్ర భక్తుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యూలైన్లలో త్వరితగతిన దర్శనం ముగించుకుని వచ్చేస్తున్నారు. ఆలయాలు సందర్శించాలనుకునే ప్రజలు, భక్తులకు మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ అత్యంత సులభ సాధనంగా మారింది. ఎవ్వరినీ అడగాల్సిన అవసరం లేకుండా తమ మొబైల్ నుంచే కేవలం ఒక్క హాయ్ అన్న సందేశం పంపితే చాలు ఆలయాల సేవలన్నీ వారి చేతిలోని మొబైల్ లోనే తెలుసుకుని అక్కడి నుంచే టికెట్లు బుక్ చేసుకోగలుగుతున్నారు. రాబోయే రోజుల్లో మనమిత్ర ద్వారా ఆలయాలకు మనమిత్ర ద్వారా టికెట్ల బుకింగ్ సంఖ్య మరింత పెరిగే అవకాశాలున్నాయని ఆర్‌టిజిఎస్, దేవాదాయశాఖ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# తిరుమలను తాకిన నీటిఎద్దడి

## ● హోటళ్లకు, స్థానికులకు తప్పని క'న్నీళ్ల' కష్టాలు ● నాలుగురోజులకోసారి సరఫరాతో కటకట


బాలాజీనగర్, తిరుమల

**తిరుమల, జూన్ 24 ప్రభాతవార్త ప్రతినిధి:** తీవ్ర వర్షాభావ పరిస్థితులు... వేసవిసెలవులు ముగిసినా కొనసాగుతున్న భక్తుల తాకిడితో తిరుమలలో నీటి ఎద్దడి అనివార్యమైంది. ఇప్పటికే తిరుమలలోని ఐదు ప్రధాన జలాశయాల్లో ఉన్న నీరు మరో 75రోజులకు సరిపడే మాత్రమే ఉండటంతో వాణిజ్య అవసరాలకు (హోటళ్ళకు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలకు), స్థానికులు నివాసముంటున్న బాలాజీనగర్ వాసులకు, హెచ్‌టి ప్రాంతం, డిబిరోడ్డు, ఆర్‌బి సెంటర్‌లో నివాసముంటున్న వారికి నీటి కష్టాలు మొదలయ్యాయి. చాలావరకు తిరుమలలో నీళ్ల వృధా కాకుండా పరిరక్షించడానికి పబ్లిక్ కొళాయులు కూడా తొలగించేశారు. దానికి బదులు తిరుమల వాసులకు ఇళ్లకే నేరుగా కొళాయి కనెక్షన్స్ ఇచ్చి నీటిని సరఫరా చేస్తున్నారు. గత మూడునెలలుగా తీవ్ర వేసవితో వర్షాభావ పరిస్థితులతో కొండపై నీటికి ఇబ్బందులు తలెత్తాయి. ముందుచూపుతో టిటిడి అధికారులు తిరుమలలో కాపురాలుంటున్న స్థానికులకు, హెచ్‌టి కాంప్లెక్స్, షాపింగ్ కాంప్లెక్స్, టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ మార్గంలోని హోటళ్ళకు కూడా రేషన్ విధానం అమలుచేసి నీటిని నాలుగు రోజుల కోసారి సరఫరా చేస్తున్నారు. ఇలా సరఫరా అవుతున్న నీటిని పట్టుకుని మళ్ళీ నీళ్ళు వచ్చేవరకు వాటినే వినియోగించుకోవాల్సి వస్తోందని స్థానికులు వాపోతున్నారు. 2025లోనే తీవ్రనీటి ఎద్దడి పరిస్థితులు తలెత్తాయి. అప్పట్లోనే టిటిడి అధికారులు ప్రైవేట్ నీళ్ళట్యాంకర్లపై ఆధార పడాలని స్థానికులకు సూచించారు. ఈ విషయంపై "వార్త"ప్రధానంగా నీటి కష్టాలు ప్రచురించడంతో స్పందించిన సిఎం చంద్రబాబునాయుడు తిరుమలకు నీటి ఎద్దడి రాకుండా చూడాలని అదికారులను ఆదేశించారు. మళ్ళీ ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు ఎదురవడంతో స్థానికులు నీటి కష్టాలు చవిచూస్తున్నారు.

**నాలుగు రోజులకోసారి నీళ్ళే శరణ్యం:** తిరుమలలో అనాదికాలం నుండి బాలాజీనగర్, ఆర్‌బి సెంటర్‌లో స్థానికులు నివాసముంటున్నారు. వీరంతా కొండపైనే పలు రకాలుగా వ్యాపారాలు చేసుకుని జీవనం సాగిస్తున్న వారే. సుమారు 1,100వరకు ఇళ్ళు ఉన్నాయి. ఐదువేలమందివరకు జనాభా ఉన్నారు.వీరికి రోజుకు ఒక్కొక్కరికి 10లీటర్ల నీరు అవసరం అనుకున్నా రోజుకు సరాసరి 2లక్షల లీటర్లు నీరు వినియోగమవుతుంది. నెలరోజుల నీటి సరఫరాకు ఇంటికి వందరూపాయలు టిటిడి వసూలుచేస్తోంది. ఇదీ నామమాత్రపు బిల్లు అయినా వేసవిలో మాత్రం నీటికి కష్టాలు పడుతున్నారు. ఈ నేపధ్యంలో ఇప్పుడు నాలుగురోజులకోసారి సరఫరా అవుతున్న నీటిని డ్రమ్ములు, నీటి ట్యాంకర్లులో నింపుకున్నా అరకొరగానే నీటి వినియోగం మారిందని స్థానికుల ఆవేదన. తిరుమలలో రెండువేల వరకు వివిధ రకాల వ్యాపారాలు, దుకాణాలు, టీ దుకాణాలు, 30వరకు పెద్ద హోటళ్ళు, వందవరకు ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలు ఉన్నాయి. వీటికి కూడా నీటి రేషన్‌తో బెంబేలెత్తి పోతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే స్థానికులు, గృహావసరాలకు, వాణిజ్య అవసరాలకు ప్రైవేట్ నీళ్ళట్యాంకర్లపై ఆధారపడక తప్పదనే విషయం స్పష్టమవుతోంది.

**'వార్త'ముందే హెచ్చరించినా!:** తీవ్రవర్షాభావ పరిస్థితులతో తిరుమలలో జలాశయాల్లో నీరు తగ్గిపోతోందని, ఐదు ప్రధాన జలాశయాల్లో ఉన్న నీరు మరో 85రోజుల వరకు సరిపడుతుందని టిటిడి అధికారుల మాటగా "వార్త"మేనెలలోనే ప్రధానంగా ప్రచురించింది. ఈ పరిస్థితి గత నెలరోజులుగా కనిపిస్తున్నా ఇప్పుడు స్థానికులకు రేషన్ విధానం అమలుతో తెలిసింది. ఇప్పటికీ కురవని నైరుతి వానలతో తిరుమలలో అధికారులు తాగునీటి కోసం సతమతమయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. రానున్న జులై మాసంలో కూడా వర్షాలు కురవకపోతే తాగునీటికి ప్రత్యామ్నాయ పరిస్థితులపై ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది.

తిరుమలలో మొత్తం 14,304 లక్షల గ్యాలన్ల నీటిసామర్థ్యంతో గోగర్భం డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 2,894 అడుగులు, పాపవినాశనం 697.14 అడుగులు, ఆకాశగంగ జలాశయం 685లక్షల గ్యాలన్లనీటి సామర్థ్యం. రెండు ప్రధాన పెద్దజలాశయాలు కుమారధార, పసుపుధార తీర్థాలు. ఈ రెండు జలాశయాల్లో పసుపుధార 2,833లక్షల గ్యాలన్లనీటి సామర్థ్యం, కుమారధారతీర్థం 4,258లక్షల గ్యాలన్ల నీటిసామర్థ్యం కలిగివున్నాయి. ఇవన్నీ పూర్తిస్థాయిలో నిండితే ఏడాదిన్నరపాటు నీటికొరత తలెత్తదు. అయితే గత రెండు నెలలుగా జలాశయాలకు నీరుచేరే అవకాశం లేకపోయింది.

వర్షాభావ పరిస్థితులతో జలాశయాల్లో నీరు తగ్గిపోతుండటంతో తిరుమల వాసులకు నీటి కష్టాలు మొదలయ్యాయి. భక్తులకు కూడా కాటేజీలకు, అతిథిగృహాలకు రేషన్ విధానం అమలు చేస్తున్నారు.

# తిరుమల సమాచారం




## భోగశ్రీనివాసుడికి ప్రత్యేక సహస్రకలశాభిషేకం

**తిరుమల, జూన్ 24 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలోని పంచబేరాలలో ఒకటైన భోగశ్రీనివాసమూర్తిని పల్లవరాణి సామవై ప్రతిష్ఠించిన రోజు గుర్తుగా బుధవారం ఉదయం ఆలయంలో భోగశ్రీనివాసమూర్తికి ప్రత్యేక సహస్రకళశాభిషేకం నిర్వహించారు. ఆలయం లోపల గరుడాళ్వార్ సన్నిధిలో శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి, భోగశ్రీనివాసమూర్తిని, విశ్వక్సేనులను కొలువుదీర్చారు. శ్రీనివాసమూర్తికి ముందు గరుడాళ్వార్ సన్నిధిలో అబిముఖంగా కౌతుకమూర్తి భోగశ్రీనివాసమూర్తిని, ఆయనకు అభిముఖంగా విశ్వక్సేనుల వారిని ఉంచారు. అనంతరం మూలమూర్తిని భోగశ్రీనివాస మూర్తికి కలుపుతూ దారంకట్టి అనుసంధానం చేశారు. భోగశ్రీనివాసమూర్తికి నిర్వహించే అభిషేకాది క్రతువులు మూలమూర్తికి నిర్వహించినట్లు అవుతుంది. అనంతరం వేదపండితులు వేదపారాయణం చేయగా, అర్చకులు ప్రత్యేక సహస్రకళశాభిషేకం వైభవంగా జరిపించారు. ఆర్జితసేవలన్నీ యధావిధిగా జరిగాయి. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి దంపతులు, జెఇఒ డాక్టర్ ఎ.శరత్, సివిఎస్ఒ మురళీకృష్ణ, ప్రధాన అర్చకుడు వేణుగోపాల్ దీక్షితులు, డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, పారుపత్తేదార్ హిమత్‌గిరి, ఏవిఎస్ఒ రాజశేఖర్ పాల్గొన్నారు.

## పద్మసరోవరంలో నేటి నుండి పద్మావతి అమ్మవారి తెప్పోత్సవాలు

**తిరుమల, జూన్ 24 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో వార్షిక తెప్పోత్సవాలు నేటి నుండి 29వ తేదీ వరకు ఐదు రోజులపాటు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ప్రతిరోజూ సాయంత్రం 6.30 గంటల నుండి రాత్రి 7.30 గంటల వరకు పద్మసరోవరంలో సుందరంగా అలంకరించిన తెప్పలపై విహరిస్తూ పద్మావతి అమ్మ భక్తులకు దివ్య దర్శనమివ్వనున్నారు. తొలిరోజు గురువారం సాయంత్రం రుక్మిణి, సత్యభామ సమేత కృష్ణస్వామి తెప్పోత్సవంలో మూడు ప్రదక్షిణలు పవిత్ర పుష్కరిణిలో జరుగుతుంది. 26న సుందరరాజస్వామి తెప్పోత్సవంలో మూడు ప్రదక్షిణలు, మూడవరోజు 27 నుండి 29 వరకు పద్మావతి అమ్మవారి తెప్పోత్సవం నిర్వహిస్తారు. 27న మూడు ప్రదక్షిణలు, 28న ఐదు ప్రదక్షిణలు చివరగా 29న ఏడు ప్రదక్షిణలు జరుగుతాయి. 27, 28, 29 తేదీలలో పద్మసరోవరంలోని నీరాడ మండపంలో మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు అమ్మవారికి తిరుమంజనం ఘనంగా నిర్వహించనున్నారు. జూన్ 28వ తేదీ రాత్రి 8.30 గంటలకు గజవాహన సేవ, జూన్ 29వ తేదీ రాత్రి 8.30 గంటలకు గరుడవాహన సేవ వైభవోపేతంగా జరుగనున్నాయి. తెప్పోత్సవం అనంతరం ప్రతిరోజూ ఆలయ మాడవీధుల్లో అమ్మవారి ఉత్సవమూర్తుల ఊరేగింపు నిర్వహించనున్నారు. తెప్పోత్సవాల సందర్భంగా ఐదు రోజుల పాటు నిర్వహించే కల్యాణోత్సవం, ఊంజల్‌సేవలను, జూన్ 26న నిర్వహించే లక్ష్మీపూజ కూడా టిటిడి రద్దు చేసింది.

# శ్రీవాణి దర్శన టికెట్ల సమయం గందరగోళం

## - అయోమయంలో 300 మంది భక్తులకు ఇబ్బందులు



**తిరుమల, జూన్ 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతిరోజూ సాయంత్రం 4గంటలకు అనుమతించే శ్రీవారి ట్రస్ట్ బ్రేక్ దర్శనాల భక్తులకు .జారీచేసిన టిక్కెట్లపై సమయం తప్పుగా ముద్రించడంతో గందరగోళం నెలకొంది. బుధవారం ఈ సంఘటనతో శ్రీవాణి భక్తులు ఇబ్బందులకు గురయ్యారు. ప్రతిరోజూ సాయంత్రం 4 గంటలకు శ్రీవాణి ట్రస్ట్ భక్తులను దర్శనానికి అనుమతినిస్తారు. అయితే కొన్ని టిక్కెట్లపై సాయంత్రానికి బదులుగా ఉదయం 4 గంటలు అని ముద్రించడంతో గందరగోళంగా తయారైంది. దీంతో బుధవారం తెల్లవారుజామునే క్యూ కాంప్లెక్స్‌కు చేరుకున్న 300 మంది భక్తులను వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లో సిబ్బంది ఆపేశారు. సాయంత్రం దర్శనానికి రావాలని సూచించారు. అయితే తెల్లవారుజామునే వచ్చామని, తమకందరికీ దర్శనాలు కల్పించాలని పట్టుబట్టారు. దీంతో టిటిడిలో జరిగిన పొరపాటును సరిదిద్ది భక్తులకు ఉదయం వేళ విఐపి బ్రేక్ దర్శనం టిటిడి అధికారులు కల్పించడంతో పరిస్థితి సద్దుమణిగింది. టిటిడి సిబ్బంది పొరపాటు వల్లే ఈ సమస్య తలెత్తిందని అధికారులు వివరణ ఇచ్చుకునే పరిస్థితి కనిపించింది సిబ్బంది చేసిన చిన్న పొరపాటు కారణంగా తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చిన వందలాది మంది భక్తులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. శ్రీవారి దర్శనం కోసం పలువురు భక్తులు మూడు నెలల ముందే ఆన్‌లైన్‌లో శ్రీవాణి ట్రస్ట్ టికెట్లను కొనుగోలు చేశారు. ఈ టికెట్లపై దర్శన సమయం సాయంత్రం 4 గంటలకు బదులుగా, పొరపాటున ఉదయం 4 గంటలుగా ముద్రితమైంది. టికెట్‌పై ఉన్న సమయాన్నే ప్రామాణికంగా తీసుకున్న దాదాపు 300 మంది భక్తులు బుధవారం తెల్లవారుజామున 3 గంటలకే తిరుమలలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్1 వద్దకు చేరుకున్నారు. దర్శనం కోసం క్యూలో నిల్చున్న భక్తుల టికెట్లను అక్కడి టిటిడి సిబ్బంది తనిఖీ చేయగా అసలు విషయం బయటపడింది. సాయంత్రం జరగాల్సిన దర్శనానికి ఉదయం సమయం వేశారని గుర్తించారు. చివరకు శ్రీవాణి టిక్కెట్ భక్తులందరికీ రెఫరల్ ప్రొటోకాల్ విఐపి బ్రేక్ దర్శనం కింద శ్రీవారి దర్శన భాగ్యం కల్పించారు. మొత్తం మీద టికెట్ల జారీలో జరిగిన సాంకేతిక పొరపాటు భక్తులకు తాత్కాలిక ఇబ్బందులు కలిగించినప్పటికీ, టిటిడి అధికారులు తక్షణం స్పందించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి సమస్యను పరిష్కరించడంతో శ్రీవారిని దర్శించుకుని భక్తులు సంతృప్తితో వెనుదిరిగారు.

# గంగమ్మ లాకప్‌డెత్ కేసు హైకోర్టు కీలక ఆదేశాలు

**విజయవాడ, జూన్ 24 ప్రభాతవార్త ప్రతినిధి:** దళిత మహిళ గంగమ్మ లాకప్ డెత్‌పై దాఖలైన పిల్‌పై బుధారం ఎపి హైకోర్టు విచారణ జరిపింది. దుర్గప్ప ట్రీట్మెంట్‌కి సంబంధించిన అన్ని రిపోర్టులను ప్రభుత్వాసుపత్రి సూపరింటెం డెంట్ సీల్డ్ కవర్‌లో హైకోర్టుకు సమర్పించారు. రిపోర్టులు మొత్తాన్ని ధర్మాసనం క్షుణ్ణంగా పరిశీలించింది. పిటిషనర్ తరఫున న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ గంగమ్మ కుమార్తె లక్ష్మిని పోలీసులు భయపెడుతున్నారు. ఆమె స్వగ్రామంలోకి ఎవరిని వెళ్లనివ్వట్లేదని గంగమ్మ మృతదేహానికి రిపోస్టు మార్టం నిర్వహించాలని పిటిషనర్ తరఫున న్యాయవాది కోరారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
Tender Notice No.11/2026-27/SE(North)/EE (North)/DB/GVMC/ Dt:22-06-2026 (Item-01)
Number of Works : 1 Nos (One)
Value of Works (ECV) : Rs.1,20,97,598/-
Downloading Starting Date : 23-06-2026 @ 10.00 P.M.,
Date of Opening Tenders : 08-07-2026 @ 02.00 P.M.,
Further details at http://www.apeprocurement.gov.in
O/o the Superintending Engineer (North), GVMC For Commissioner, GVMC

# భక్తుల భద్రతే ధ్యేయంగా తిరుమలలో ఆక్టోపస్ మాక్‌డ్రిల్



**తిరుమల, జూన్ 24 ప్రభాతవార్త ప్రతినిధి:** వేసవిసెలవులు ముగిసినా తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఈ నేపధ్యంలో భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ముందుజాగ్రత్తగా బుధవారం ఉదయం ఆక్టోపస్ పోలీసులు, పోలీసులు కొండపై ప్రత్యేక మాక్ డ్రిల్ నిర్వహించింది. ఊహించని విధంగా ఉగ్రవాద దాడులు జరిగినా, ఏదైనా అత్యవసర ఉద్రిక్త పరిస్థితులు తలెత్తినా భక్తులకు ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా ఎలా రక్షించాలి, వ్యూహాత్మకంగా శత్రువులను ఎలా అణచివేయాలి, తక్షణమే ఎలా స్పందించాలనే అంశాలపై ఈ విన్యాసాలు జరిగాయి. అత్యంత అధునాతన ఆయుధాలు, అత్యాధునిక రక్షణ సామాగ్రితో సన్నద్ధమైన దాదాపు 50 మంది కమాండోల ప్రత్యేక సిబ్బంది ఈ ఆపరేషన్‌లో చురుగ్గా పాల్గొని తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. తిరుమల తిరుపతి దేవస్థానం విజిలెన్స్ విభాగం, తిరుమల పోలీసుల సమన్వయంతో ఈ హైప్రొఫైల్ మాక్ డ్రిల్ ప్లాన్ చేశారు. భక్తులు కూడా ఉత్కంఠగా వీటిని తిలకించారు. ఈ మాక్‌డ్రిల్ శ్రీవారి ఆలయ పరిసరాలు, లడ్డూ పోటు, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వంటి అత్యంత రద్దీగా ఉండే ప్రాంతాలలో నిర్వహించారు. ఏదైనా ఊహించని పరిస్థితి ఏర్పడితే బందీల విముక్తి చర్యలు, ఉగ్రవాదులను ఏరివేసే వ్యూహాలను కమాండోలు ఆచరణాత్మకంగా ప్రాక్టీస్ చేశారు. ఈ భద్రతా విన్యాసాలు కేవలం అప్రమత్తతను పరీక్షించుకోవడానికే కాకుండా, తిరుమలకు వచ్చే సామాన్య భక్తులలో ఒక బలమైన ధైర్యాన్ని, నమ్మకాన్ని నింపేలా సాగాయి. ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు భద్రతా బలగాలు సర్వసన్నద్ధంగా ఉన్నాయనే సందేశాన్ని ఈ మాక్ డ్రిల్ ద్వారా స్పష్టం చేశారు. రానున్న బ్రహ్మోత్సవాలను దృష్టిలో ఉంచుకుని కొండపై భద్రతా కవచాన్ని పటిష్టం చేసే వ్యూహం మరోసారి పరీక్షించారు.



# మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సేవలో మంత్రి లోకేష్

**విజయవాడ, జూన్ 24 ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గం మోపిదేవిలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయాన్ని మంత్రి లోకేష్ సందర్శించారు. మంత్రి లోకేష్‌కు వేద పండితులు, ఆలయ అధికారులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం నాగపుట్ట వద్ద పాలుపోసి శ్రీవల్లీ దేవసేనసమేత శ్రీ సుబ్రహ్మణ్యే శ్వర స్వామిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ ఇఒ దాసరి శ్రీరామ వరప్రసాదరావు మంత్రి నారా లోకేష్‌ను ఘనంగా సత్కరించి, తీర్థప్రసాదాలను అందజేశారు.

NOTICE
MAHADHAN
In order to make the Indian Farmers internationally competitive, Mahadhan Agritech Limited, brings to you the following Imported & Indigenous 100% Water Soluble Mixture of Fertilisers as per order dated 24.10.2015, issued by Ministry of Agriculture & Farmers Welfare, Govt. of India, New Delhi.

| Sr. No. | Particulars / Grade | NPK 16-8-34 | NPK 8-52-17 | NPKFe 0-42-47-2.8 | NPKS 30-0-0-5 | NPKS 24-0-12-6 |
|---|---|---|---|---|---|---|
| 1 | Moisture percent by weight, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 2 | Total Nitrogen percent by weight, minimum | 16 | 8 | 0 | 30 | 24 |
| 3 | Total Phosphorous and water soluble phosphorous (as $P_2O_5$) percent by weight, minimum | 8 | 52 | 42 | 0 | 0 |
| 4 | Water Soluble Potassium (as $K_2O$) percent by weight, minimum | 34 | 17 | 47 | 0 | 12 |
| 5 | Sulphur (as S) percent by weight, minimum | 0 | 0 | 0 | 5 | 6 |
| 6 | Ferrous Iron (as Fe) percent by weight, minimum | 0 | 0 | 2.8 | 0 | 0 |
| 7 | Total Chloride per cent by weight, maximum | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 |
| 8 | Matter insoluble in water per cent by weight, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 9 | Sodium as NaCl percent by weight, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 10 | Lead (as Pb) per cent by weight, maximum | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 |
| 11 | Cadmium (as Cd) per cent by weight, maximum | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 |
| 12 | Arsenic (as As) per cent by weight, maximum | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 |

Salient Features:
1. 100% Water Soluble.
2. Improves quality and yield of the produce.
3. Suitable to use through drip irrigation and foliar application.
Supply and sales of above Mahadhan WSF grades will be done after 30-35 days.

Manufactured / Imported & Marketed by -
MAHADHAN AGRITECH LIMITED
Registered Office : Sai Hira, Survey No. 93, Mundhwa Road, Mundhwa, Pune - 411036, Maharashtra.
www.mahadhan.co.in



25-6Pg7exHMNWJQE.qxd:25-6Pg7exHMNWJQE.qxd 1/1/02 6:38 AM Page 1



## ఆర్టీసీ ఉద్యోగులకు ఓపిఎస్ అమలు చేయండి

**విజయవాడ, జూన్ 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆర్టీసీ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఏపి పీటీడి బీసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్వీ. శేషగిరిరావు కోరారు. 2004 సెప్టెంబర్‌కు ముందు నోటిఫికేషన్ ద్వారా నియమితులైన సుమారు 11,000 మంది ఉద్యోగులను (కాంట్రిబ్యూటరీ పెన్షన్స్ కి) సిపిఎస్ నుంచి (ఓల్డ్ పెన్షన్ స్కీమ్) ఓపిఎస్‌కు మార్చే అందుకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు శేషగిరిరావు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు. అదే విధంగా 2020 నుంచి ప్రభుత్వ ఉద్యోగులుగా మారిన ఏపిఎస్ఆర్టీసీ 2004 ముందు ఉద్యోగులను పొందిన వారికి కూడా ఓపిఎస్ (ఓల్డ్ పెన్షన్ స్కీమ్)ను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.



## దుర్గమ్మ ఆలయ నిత్యాన్నదానానికి విరాళం

**ఇంద్రకీలాద్రి, జూన్ 24 ప్రభాతవార్త:** విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి రూ.1లక్ష విరాళాన్ని బుధవారం విజయవాడకు చెందిన కె. కృష్ణకుమార్ అందించారు. అలాగే హైదరాబాద్‌కు చెందిన ఇందుకూరి హేమ శిరీష రూ.1లక్ష విరాళాన్ని బుధవారం అందించారు. దాతలకు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు, వారికి దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.



## విద్యుత్‌ను ఆదా చేయండి

**తిరుమల, జూన్ 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ధార్మిక సంస్థ టిటిడిలో వాటు తిరుమలలోని అనేక విభాగాలు విద్యుత్ పొదుపుచేయాలని, ఇందుకోసం అనవసర సమయాల్లో లైట్లు, ఏసిలు, ఫ్యాన్లు ఆపివేయాలని ప్రత్యేక జీఓ జారీ అయ్యింది. ఇందుకు టిటిడి అధికారులు, సిబ్బంది సహకరించాలని, పొదుపు మంత్రం అమలుచేయాలని పేర్కొన్నారు. టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర పేరుతో వెలువడిన ఉత్తర్వుల్లో స్పష్టమైన ఆదేశాలిచ్చారు. తిరుమలలోని టిటిడి కార్యాలయాలు, ఇతర అనుబంధ ఆలయాలు, కార్యాలయాల్లో విద్యుత్ పొదుపు చేయాలని, దీన్ని అందరూ పాటించాలని కీలక ఆదేశాలు వెలువడ్డాయి. కార్యాలయ పనివేళల్లో కూడా పొదుపు మంత్రం పాటించాలని, అనవసరంగా లైట్లు, ఫ్యాన్లు వాడకూడదని పేర్కొన్నారు. ఉదయం 10,30గంటల నుండి మధ్యాహ్నం 1గంటవరకు, తిరిగి మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు మాత్రమే ప్రత్యేక సమయ పరిమితి ఉంటుందన్నారు. స్విచ్‌బోర్డులకు నంబరింగ్, గుర్తింపు మార్కింగ్ తప్పనిసరి అని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఉద్యోగులు, సిబ్బందికి విద్యుత్ పొదుపుపై అవగాహన కల్పించాలని అన్ని విభాగాధిపతులకు ఆదేశాలిచ్చారు. ఈ ఉత్తర్వులు అమలులో నిబంధనలు ఉల్లంఘిస్తే తీవ్రంగా పరిగణించి చర్యలు తప్పవని హెచ్చరించారు.

## అటవీ ప్రాంతంలో మృతదేహం

### నెల్లూరు జిల్లా ఊటుకూరు వాసిగా గుర్తింపు

**దత్తలూరు (నెల్లూరు), జూన్ 24 ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లా దత్తలూరు మండలంలోని బండకిందపల్లి అటవీ ప్రాంతంలో మృతదేహం ఉన్న సంఘటన బుధవారం కలకలం రేపింది. స్థానిక బస్సులో మృతదేహాన్ని అటవీ అధికారులకు సమాచారం అందించారు. అటవీ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించడంతో ఉదయగిరి సిఐ వెంకట్రావ్ పోలీసు అధికారులు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. గోనె సంచిలో చుట్టి వేసి అందులో మృతదేహాన్ని ఉంచి అనుమానాస్పదంగా మృతి చెందినట్లు గుర్తించారు. క్లూస్ టీం సంఘటనా స్థలానికి చేరుకొని పరిసరప్రాంతాల్లో ఆధారాలు సేకరించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. శవపంచనామా ద్వారా మృతుడు వింజమూరు మండలం ఊటుకూరుకు చెందిన దేవరకొండ గోవిందులు (55)గా నిర్ధారించారు. మృతదేహం పరిస్థితిని బట్టి నాలుగు నుండి 5రోజులు అయి ఉండడం వలన మృతదేహం కుళ్ళిపోయింది. దీంతో పోస్టుమార్టరం ఘటనా స్థలంలోనే నిర్వహించారు. పోస్టుమార్టరం నివేదికందగానే మృతికి గల కారణాలు ఇతర కారణాలను పూర్తి స్థాయిలో దర్యాప్తులో తేలనున్నాయి. దత్తులూరు ఎస్ఐ పి.ఆదిలక్ష్మి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గొడ్డలి పార్టీ నేతలకు దడ పుట్టిస్తాం

**● వైసిపి ప్రభుత్వంలో జరిగిన కబ్జాలను వెలికి తీస్తాం ● రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్**

**తిరుపతి కలెక్టరేట్, జూన్ 24 ప్రభాతవార్త:** రానున్న మూడేళ్ల కాలంలో గొడ్డలి పార్టీ నేతలకు దడ పుట్టిస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తిరుపతి కలెక్టరేట్లో బుధవారం సాయంత్రం 5 గంటలకు జిల్లా అభివృద్ధిపై, ప్రధానంగా తిరుపతి అర్బన్ రూరల్, చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మీడియా మిత్రులను ఉద్దేశించి మాట్లాడుతూ కూటమి అధికారం లోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి ప్రధానంగా జిల్లా, చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధి శరవేగంతో దూసుకుని వెళుతుందన్నారు. ఈ నేపథ్యంలో దామినీడిలో రెండేళ్ల కాలంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిపై విజయోత్సవ బహిరంగ జరిగిందని, ఈ సభ విజయోత్సవాన్ని జీర్ణించుకోలేని గొడ్డలి పార్టీ నేతలు కూటమి ప్రభుత్వంపై బురద జల్లడం జరుగుతుందని తెలియజేశారు. రానున్న మూడేళ్ల కాలంలో గొడ్డలి పార్టీ నేతలకు చుక్కలు చూపిస్తామని, గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన కబ్జాలను వెలికి తీసి, అందుకు బాధ్యులైన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జై లకు పంపుతామని హెచ్చరించారు. తిరుపతి రూరల్ మండలం అవిలాల గ్రామ లెక్కదాఖా ల సర్వేనెంబర్ 416/1 లో ఎ 3.17 సెంట్ల భూమిలో తన అనుచరులు కబ్జా చేసినట్లు వచ్చిన వార్తల్లో నిజం లేదన్నారు. అసలు ఆ భూమికి, సంబంధిత వ్యక్తులకు ఎటువంటి సంబంధం లేదని త్రోచిపుచ్చారు. ఇదంతా గొడ్డలి పార్టీ నేతలు చేస్తున్న ఆరోపణలు మాత్రమేనని, ఇందులో నా పాత్ర కానీ, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పాత్ర గాని లేదన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పేదల సమస్యలను పరిష్క రిస్తూ ముందుకెళుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకొని రావడం తప్ప మరోటి లేదని అన్నారు. ఇందులో భాగంగా శెట్టిపల్లి సమస్యలు పరిష్కరించి బాధితులకు పట్టాలు అందజేశామని, త్వరలో తిరుచానూరు మాస్టర్ ప్లాన్ రోడ్డు రానుందని, తిరుపతిని టూరిజం హబ్ గా మార్చనున్నామని, ప్రతి పేదవానికి ఇంటి స్థలాలు ఇవ్వడానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. జగన్ ప్రభుత్వం 2029 లో రాదని, 2039 లో కూడా రాదని, 2049 అయినా కూడా వైసీపీ ప్రభుత్వ రాదని జోష్యం చెప్పారు. రాష్ట్రంలో, తిరుపతి జిల్లాలో ప్రధానంగా చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని హాథీ రాంజీ మఠానికి సంబంధించిన భూములను సంబంధిత పీఠాధిపతులతో మాట్లాడి బాధితులకు, పేదలకు అందించడం జరుగుతుంద న్నారు. అంతేకాకుండా జర్నలిస్టు సోదరులకు ఇంటి స్థలాలు ఇచ్చే కార్యక్రమానికి త్వరలో శ్రీకారం చుడతామని చెప్పారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత గొడ్డలి పార్టీ రాష్ట్ర ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిపై లేనిపోని ఆరోపణ చేస్తుందని, ఇక మూడేళ్ల కాలం కూటమి ప్రభుత్వానికి ఉందని గొడ్డలి పార్టీ నేతలకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

**కబ్జా భూములను బద్దలు కొడతాం:** చంద్రగిరి నియోజకవర్గంలో వైసీపీ ప్రభుత్వంలో జరిగిన కబ్జాలను వెలికి తీసి, బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేసి జైలకు పంపుతామని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని హెచ్చరించారు. తిరుపతి రూరల్ అవిలాల గ్రామం సర్వే నెంబర్ 416 /1 లోని ఏ 3.17 సెంట్లు భూమి కబ్జా జరగలేదని, అందులో తన పాత్ర కానీ, కూటమి పాత్ర లేదని స్పష్టం చేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధి పథంలో జరిగిందని, తన నియోజకవర్గంలోని ఇంత అభివృద్ధి జరిగితే, రాష్ట్రంలో ఎంత అభివృద్ధి జరుగుతుందో అర్థం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్, తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి పాల్గొన్నారు.




తిరుపతి జిల్లా కలెక్టరేట్లలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అనగాని సత్యప్రసాద్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

# అధికారంలోకొచ్చాక ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం

**● ప్రజల ఆశీస్సులతో మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే ● వైసిపి అధ్యక్షుడు, మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి**

**పులివెందుల, జూన్ 24 ప్రభాతవార్త:** ప్రజల ఆశీస్సులతో మళ్లీ మన ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని రాగానే ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం అని కార్య కర్తల సంక్షేమమే తన తొలి ప్రాధాన్యత అని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. పులివెందుల నియోజకవర్గంలో మూడు రోజుల పర్యటనలో భాగంగా రెండో రోజు వైఎస్ జగన్ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బుధవారం భాకరాపురం నుంచి బయలు దేరిన ఆయన వేముల మండలం భూమయ్యగారిపల్లి గట్టు వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ నరసింహస్వామి ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. జగన్మోహన్ రెడ్డికి మండల నాయకులు, గ్రామస్తులు గజమాలతో స్వాగతం పలికారు. వైఎస్ అవినాష్ రెడ్డితో కలిసి ఆలయ కలశాన్ని ఎత్తుకొని ఆలయ ప్రవేశం చేసిన జగన్ ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం పులివెందుల పట్టణంలోని యర్రగుడిపాలెంలో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాలే తమ లక్ష్యమని తెలిపారు. పార్టీ కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, వారి సంక్షేమానికి భవిష్యత్తులో ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి చొరవతో పట్టణంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను జగన్ ప్రారంభించారు. ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటి పూర్తి అయిన పనులే కాకుండా మరో రూ.110 లక్షల విలువైన అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. చిన్న రంగాపురం, పెద్ద రంగాపురం ప్రాంతాల్లో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. పారిశుద్ధ్య నిర్వహణ కోసం రూ.18 లక్షలతో ట్రాక్టర్ కొనుగోలు, యుజిడి, రోడ్ల మరమ్మతుల కోసం రూ.70 లక్షల ప్రతిపాదనలు ఆమోదం పొందినట్లు తెలిపారు. కార్యకర్తలకు అండగా ఉంటూనే పులివెందుల అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తామని వారు తెలిపారు.



ఆలయ ప్రారంభోత్సవ పూజా కార్యక్రమంలో జగన్

## పొగాకు గిట్టుబాటు ధర కల్పించాలి

**ఒంగోలు (కలెక్టరేట్), జూన్ 24 ప్రభాతవార్త:** పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, పొగాకు కొనుగోళ్ల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రూ.1000 కోట్లు కేటాయించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఒంగోలు కలెక్టర్ కార్యాలయం వద్ద సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షల్లో పాల్గొన్న ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లాలో వేలాది మంది రైతులు పొగాకు సాగుపై ఆధారపడి జీవనం సాగిస్తున్నప్పటికీ గిట్టుబాటు ధరలు లేకపోవడం, కొనుగోళ్లలో జాప్యం, మార్కెట్‌లో నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల కారణంగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతులు అప్పులు చేసి సాగు చేసిన పంటకు సరైన ధర లభించకపోవడంతో అనేక కుటుంబాలు ఆందోళనలో ఉన్నాయని పేర్కొన్నారు. పొగాకు రైతుల వద్ద నిల్వ ఉన్న ఉత్పత్తిని వెంటనే కొనుగోలు చేసి పెట్టుబడులు, శ్రమ వృథా కాకుండా తగిన మద్దతు ధర కల్పించాలని కోరారు. వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉన్న సమయంలో రైతులకు అండగా నిలవడం ప్రభుత్వాల బాధ్యత అని ఆయన అన్నారు.

కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించా లని సూచించారు. రైతుల పరిస్థితిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అర్థం చేసుకుని అత్యవసరం గా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పొగాకు బోర్డు కూడా రైతులకు అనుకూ లంగా వ్యవహరించి కొనుగోళ్లలో పారదర్శకత పాటించాలని కోరారు. ఇదే సందర్భంగా ఒంగోలు కలెక్టర్ కార్యాలయం వద్ద పొగాకు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కిసాన్ మోర్చా అధ్యక్షుడు చుండూరి రంగారావు ఆధ్వర్యంలో రైతులు నిరసన దీక్ష చేపట్టారు.

## పోలీస్‌స్టేషన్‌కు అధిక ఫీజుల పంచాయితీ

**విజయవాడ, జూన్ 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏ కొండూరు మండలం కృష్ణారావు పాలెం గ్రామానికి చెందిన 10వ తరగతి విద్యార్థి మైలవరం ఒక ప్రైవేట్ స్కూల్లో చదువు పూర్తి చేసుకున్నాడు. సర్టిఫికెట్ల కోసం స్కూల్ కి వెళ్లగా ఫీజులు 53000 కడితేనే ఇస్తామని యాజమాన్యం దురుసుగా ప్రవర్తించింది. మొదట 9వ తరగతికి 20000 అని తర్వాత 10000 కడితే సరిపోతుందని చెప్పారు. తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి బాగోకపోవడంతో 10వ తరగతిలో 10000 మాత్రమే చెల్లించారు. 25000 కడతామని బ్రతిమిలాడినా యాజమాన్యం కనికరించలేదు. విద్యాశాఖ నుండి 55000 వసూలు చేసుకోవడానికి పర్మిషన్ ఉందని బెదిరించినట్లు తల్లిదండ్రులు ఆరోపించారు. దీంతో ఆందోళనకు గురై స్థానిక పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించారు. ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దందాపై విద్యాశాఖ అధికారుల నిరక్ష ౼౼ ్యం స్పష్టంగా కనపడుతోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. పుస్తకాలు యూనిఫాం అమ్మకాలు ఏడాదికి 20 నుండి 30 శాతం ఫీజులు పెంచి వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై విద్యాశాఖ మంత్రి లోకేష్ స్పందించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. స్కూల్ యజమాని డబ్బులు ఇచ్చి మేనేజ్ చేస్తామని సవాలు చేస్తున్నా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించడం లేదని వాపోయారు.

## సాయికృష్ణ కేసులో సిట్ విచారణ డొల్ల

### - మాజీ మంత్రి పేర్ని నాని



**విజయవాడ, జూన్ 24 ప్రభాతవార్త ప్రతినిధి:** సాయికృష్ణ కేసులో సిట్ విచారణపై మాజీ మంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పేర్ని నాని తీవ్ర విమర్శలు చేశారు. అమరావతిలో మీడియాతో మాట్లాడిన ఆయన సాయికృష్ణ కస్టోడియల్ డెత్ కేసు విచారణపై తీవ్ర అనుమానలు వ్యక్తం చేశారు. సిట్ దర్యాప్తు పూర్తిగా లోప భూయిష్టంగా ఉందని ఆరోపించిన ఆయన ఈ కేసులో అనేక కీలక అంశాలను అధికారులు విస్మరించారని విమర్శించారు. సాయికృష్ణ ఘటన రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ పరిస్థితిని బయటపెట్టిందని పేర్ని నాని అన్నారు. కస్టోడియల్ డెత్ జరిగిన తర్వాత కూడా శవం ఏమైందో అధికార యంత్రాంగం స్పష్టంగా చెప్పలేకపోవడం విచారకరమని పేర్కొన్నారు. ఈ కేసులో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించిన తర్వాతే ఛార్జ్‌షీట్ దాఖలైందని ఆరోపించారు. సిట్ విచారణపై ప్రశ్నలు లేవనెత్తిన ఆయన . మే 6న సాయికృష్ణను అదుపులోకి తీసుకున్న తర్వాత చట్టపరమైన విధానాలు పాటించలేదని అన్నారు. టాస్క్‌ఫోర్స్ అధికారులు, సంబంధిత ఉన్నతాధికారులు పాత్రపై కూడా దర్యాప్తు జరగాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. సాయికృష్ణను కొట్టి చంపింది ఒక్కరేనా? శవాన్ని ఎలా తరలించారు. సిసిటివి ఫుటేజీ ఎందుకు మాయమైంది? వంటి అనేక ప్రశ్నలకు సమాధానలు లేవని అన్నారు. సాయికృష్ణ తల్లి పలుమార్లు పోలీసులు ఆశ్రయించినా స్పందన రాలేదని, చివరకు హేబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేయాల్సి వచ్చిందని గుర్తుచేశారు. హైకోర్టు ఆదేశాలు వచ్చిన తర్వాత కూడా పోలీసులు తగిన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఈ కేసులో సిపి, డిసిపి, ఎసిపి స్థాయి అధికారులు పాత్రపైనా స్వతంత్ర విచారణ జరపాలని పేర్ని నాని డిమాండ్ చేశారు.

## 10 నూతన గురుకుల పాఠశాలలు ఏర్పాటు

**విజయవాడ, జూన్ 24 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో 10 నూతన మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలు ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఎచ్చెర్ల, నక్కపల్లి, మాచర్ల, గుంతకల్లు, మంత్రాలయంలో బాలికల గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయనున్నారు. గిద్దలూరు, రాయచోటి, పత్తికొండ, పెనుగొండ, కదిరిలో బాలుర గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయనున్నారు.

## అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

**ఒంగోలు(క్రైమ్), జూన్ 24 ప్రభాతవార్త:** ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల దొంగిలించబడిన ఐ10 కారును ఛేధించిన ప్రకాశం జిల్లా పోలీసులు అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేసి మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు సాంకేతిక ఆధారాలు, నిఘా సమాచారంతో దర్యాప్తు చేపట్టి నలుగురు నిందితులను పేర్నమిట్ట సమీపంలో అదుపులోకి తీసుకున్నారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు పర్యవేక్షణలో ప్రత్యేక బృందం నిర్వహించిన ఆపరేషన్‌లో ఈ అరెస్టులు జరిగినట్లు పోలీసులు తెలిపారు. నిందితుల వద్ద నుంచి రూ.4 లక్షల విలువైన 10 కార్లు, నాలుగు ద్విచక్ర వాహనాలు, ఒక మొబైల్ ఫోన్, రూ.50 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఆస్తుల మొత్తం విలువ సుమారు రూ.8 లక్షలు ఉంటుందని వెల్లడించారు. నిందితులు పలు ప్రాంతాల్లో చోరీలకు పాల్పడినట్లు ప్రాథమిక విచారణలో తేలినట్లు సమాచారం. వారి నేర చరిత్రపై పోలీసులు ఆరా తీస్తుండగా, ఇతర జిల్లాలు, రాష్ట్రాల్లో నమోదైన కేసులతో సంబంధాలు ఉన్నాయా అనే కోణంలో కూడా విచారణ కొనసాగుతోంది. దొంగిలించబడిన వాహనాలను గుర్తించి బాధితులకు అప్పగించే ప్రక్రియ చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ముఠాకు మరికొందరు సహకరించిన వ్యక్తులు ఉన్నారా అనే కోణంలో కూడా దర్యాప్తు సాగుతోంది. త్వరలో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని పోలీసులు పేర్కొన్నారు. ఈ కేసును వేగంగా ఛేదించిన పోలీసు అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందిస్తూ వారి సేవలను ప్రశంసించారు. ప్రజలు తమ వాహనాలకు తగిన భద్రతా చర్యలు తీసుకోవడంతో పాటు అనుమానాస్పద వ్యక్తుల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## తక్కువ వర్షపాతంలోనూ పంటలు పండించవచ్చు

**అనంతపురం, జూన్ 24 ప్రభాతవార్త బ్యూరో:** తక్కువ వర్షపాతంలోనైనా విత్తన గుళికలతో పంటలు పండించవచ్చని రైతు సాధికార సంస్థ గౌరవ ఉపాధ్యక్షులు టి.విజయ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలం మిడుతూరులో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను రైతు సాధికార సంస్థ చీఫ్ టెక్నికల్, ఇన్నోవేషన్ అధికారి లక్ష్మా నాయక్‌తో కలసి సందర్శించారు. అనంతరం వారు రైతులు, సిబ్బందితో మాట్లాడుతూ.. గ్రామంలో రైతులందరు విత్తన గుళికలతో పిఎండిఎస్‌ను వేసుకోవాలని సూచించారు. రైతులు సమూహాలుగా ఏర్పడి కాంపాక్ట్ బ్లాక్ పద్ధతిలో సాగు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సూరజ్ కుమార్, జెడిఏ సాల్ రెడ్డి, ఏ.డి.ఏ వెంకట్, రైతులు, రైతు సాధికార సంస్థ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుచానూరులో నూతన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రారంభం

**తిరుపతిరూరల్, జూన్ 24 ప్రభాతవార్త:** తిరుపతి పరిసర ప్రాంత ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలు విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని విభజించి, తిరుచానూరులో నూతన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ప్రారంభించడం ద్వారా ప్రజలకు మరింత చేరువలో సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఎన్నోళ్లుగానో ఎదురుచూస్తున్న నూతన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని శ్రీనివాసపురం గ్రామ పంచాయతీ పరిధిలో బుధవారం జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంపులశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపుల శాఖ కమీషనర్, ఇన్‌స్పెక్టర్ జనరల్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఏంపి దగ్గుమల్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే పులివర్తి నాని, తుడ చైర్మెన్ డాలర్ దివాకర్‌రెడ్డి, తిరుపతిరూరల్ టిడిపి అధ్యక్షుడు ఎ.ఈశ్వర్‌రెడ్డి, జనసేన నాయకులు డాక్టర్ హరిప్రసాద్, స్థానిక ప్రజాప్రతినిధులు గణపతినాయుడు, మునిశేఖర్, బడి సుధాయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి లోకేష్‌ను కలిసిన షట్లర్ సాత్విక్

**విజయవాడ, జూన్ 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు సాత్విక్ సాయిరాజ్ ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధిస్తూ దేశానికి, రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన సాత్విక్ సాయిరాజ్‌ను ఈ సందర్భంగా మంత్రి లోకేష్ అభినందించారు. ఏపీలోని అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురానికి చెందిన సాత్విక్ సాయిరాజ్ అర్జున అవార్డుతో పాటు దేశ అత్యున్నత క్రీడా పురస్కారం మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డు పొందారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తూ ఎన్నో పతకాలు సాధించారు. ప్రస్తుతం పురుషుల డబుల్స్ విభాగంలో ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 4వ స్థానంలో ఉన్నారు. 2023 అక్టోబర్ 10న డబుల్స్ విభాగంలో ప్రపంచ నంబర్1 ర్యాంకును సాధించారు. ఇటీవల జరిగిన థామస్ కప్ లో గోల్డ్ మెడల్ సాధించడం పట్ల మంత్రి లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్ లో సాత్విక్ సాయిరాజ్ మరిన్ని విజయాలు సాధించాలని ఈ సందర్భంగా మంత్రి ఆకాంక్షించారు. ప్రభుత్వపరంగా అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు, ఎండీ ఎస్.భరణి పాల్గొన్నారు.



## ఎపిఎల్ టోర్నీ ఆరంభం

### - ట్రోఫీని ఆవిష్కరించిన సినీనటుడు రామ్ చరణ్

**విజయవాడ, జూన్ 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిఎల్ ట్రోఫీ ఫైనల్స్ మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా టాలీవుడ్ గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ బుధవారం మంగళగిరిలో సందడి చేశారు. ఆంధ్రా ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) చివరి దశ పోటీల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంగళగిరిలోని ఏసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఏపీఎల్ ట్రోఫీని, జట్ల జెర్సీలను ఆయన ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా రామ్ చరణ్ మాట్లాడుతూ, ఏపీఎల్ యువ క్రికెటర్లకు ఒక గొప్ప అవకాశమని ప్రశంసించారు. రాష్ట్రంలో కొత్త ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి లీగ్‌లు ఎంతో దోహదపడతాయని అన్నారు. టోర్నీలో పాల్గొంటున్న క్రీడాకారులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. రామ్ చరణ్ రాకతో స్టేడియంలో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమం అనంతరం భీమవరం బుల్స్, క్యాపిటల్ అమరావతి రాయల్స్ జట్ల మధ్య మ్యాచ్ ప్రారంభమైంది. టాస్ గెలిచిన క్యాపిటల్ అమరావతి రాయల్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ (చిన్ని), ఏసీఏ కార్యదర్శి సానా సతీశ్ (రాజ్యసభ సభ్యుడు), ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తదితరులు పాల్గొన్నారు. ఎపిఎల్ లీగ్ దశ మ్యాచ్‌లు జూన్ 27 వరకు జరుగుతాయి. ఆ తర్వాత ప్లేఆఫ్స్ ప్రారంభమై, జూన్ 30న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ప్రస్తుతం 6 మ్యాచ్‌లలో 8 పాయింట్లతో భీమవరం బుల్స్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది.



## తెలుగు రాష్ట్రాల యాత్రికుల కోసం 3 ప్రత్యేక తీర్థయాత్ర టూరిస్ట్ రైళ్లు


### ఐఆర్‌సిటిసి జాయింట్ జనరల్ మేనేజర్ సోమశేఖర్ నాయుడు

**తిరుపతి, జూన్ 24 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల యాత్రికుల సౌలభ్యం కోసం ఐఆర్‌సీటీసీ జూలై–ఆగస్టు నెలల్లో భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు ద్వారా మూడు ప్రత్యేక తీర్థయాత్ర ప్యాకేజీలను హైదరాబాద్ నుంచి నిర్వహిస్తున్నట్లు ఐఆర్‌సీటీసీ జాయింట్ జనరల్ మేనేజర్ జి. సోమశేఖర్ నాయుడు తెలిపారు. తిరుపతి స్టేషన్ డైరెక్టర్ కుప్పాల సత్యనారాయణతో కలసి మీడియాతో మాట్లాడారు. మొదటి ప్యాకేజీగా అయోధ్య– కాశీ– బైద్యనాథ్ ధామ్ యాత్ర జూలై 4 నుంచి 13 వరకు నిర్వహించనున్నారు. ఈ యాత్రలో గయా, వారణాసి, అయోధ్య, ప్రయాగరాజ్, బైద్యనాథ్ ధామ్ క్షేత్రాలను సందర్శించే అవకాశం ఉంటుంది. ఈ ప్యాకేజీ ప్రారంభ ధర రూ.16,400లుగా నిర్ణ యించారు. రెండో ప్యాకేజీ దివ్య దక్షి ౼౼ ణ యాత్ర జూలై 20 నుంచి 28 వరకు సాగుతుంది. ఈ యాత్రలో అరుణాచలం, చిదంబరం, తిరుచ్చి, తంజావూరు, రామేశ్వరం, మధురై, కన్యాకుమారి తదితర ప్రముఖ పుణ్యక్షేత్రాలను దర్శించ వచ్చు. ఈ ప్యాకేజీ ప్రారంభ ధర రూ.15,600లుగా ఉంది. మూడో ప్యాకేజీ అయోధ్య– కాశీ పుణ్యక్షేత్ర యాత్ర ఆగస్టు 4 నుంచి 13 వరకు నిర్వహించ నున్నారు. పూరి, కోణార్క్, గయా, వారణాసి, అయోధ్య, ప్రయాగరాజ్ ప్రాంతాలను ఈ యాత్రలో సందర్శించవచ్చు. ఈ ప్యాకేజీ ప్రారంభ ధర రూ.16,500లుగా నిర్ణయించారు. ఈ యాత్రలకు స్లీపర్, 3ఏసీ, 2ఏసీ తరగతుల్లో టికెట్లు అందుబాటులో ఉండగా, ధరలు రూ.15,600 నుంచి రూ.33,400 వరకు ఉన్నాయి. ప్రయాణికులకు రైలు, బస్సు, హోటల్ వసతి, అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం, ఉచిత తాగునీరు, ప్రయాణ బీమా, సీసీ కెమెరాలు సెక్యూరిటీ సిబ్బందితో భద్రత, అలాగే దేవాలయాలకు ఉచిత రవాణా సౌకర్యాలు కల్పించనున్నారు. అదనంగా నేపాల్, సింగపూర్–మలేషియా, శ్రీలంక రామాయణ యాత్రలతో పాటు గంగా గయా సంగం, కేరళ, లేహ్, తమిళనాడు, మధ్యప్రదేశ్, గోవా, ఒడిశా, మహారాష్ట్ర, చార్‌ధామ్ యాత్రలకు విమాన పర్యటన ప్యాకేజీలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. టికెట్ బుకింగ్ వివరాలుకోసం 92814 95853, 82879 32313 నంబర్లను సంప్రదించవచ్చు. ఈ కార్యక్రమంలో తిరుపతి స్టేషన్ డైరెక్టర్ కుప్పాల సత్యనారాయణ, ఐఆర్‌సీటీసీ ఏరియా మేనేజర్ ఎన్. అశోక్ కుమార్ పవన్, వీరన్న పాల్గొన్నారు.

25-6Pg5.qxd:25-6Pg5.qxd 1/1/02 6:33 AM Page 1



# సౌరశక్తి విస్తరణతో హరిత ఉద్యోగాలు



## యువ నిపుణులు, సాంకేతిక కార్మికులకు స్థిరమైన ఉపాధి
## కలిసిరానున్న ప్రభుత్వ ప్రోత్సాహకాలు, ఆర్థిక సాయం
## గ్రామీణ ఆర్థిక వ్యవస్థలు బలోపేతమయ్యే అవకాశం

**న్యూఢిల్లీ, జూన్ 24:** ప్రస్తుతం అందుబాటులో ఉన్న విద్యుత్ వనరులలో రూఫ్‌టాప్ సోలార్ ఇప్పటికే అత్యంత చవకైన వాటిలో ఒకటిగా ఉంది. దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో, సౌరశక్తి పెరుగుదల పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో చిన్న తరహా పరిశ్రమల స్థాపనను కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నది. భారతదేశంలో సౌరశక్తి విస్తరణ కొత్త తరం హరిత ఉద్యోగాలను సృష్టిస్తోంది. ఈ రంగానికి శిక్షణ పొందిన టెక్నీషియన్లు, ఇన్‌స్టాలర్లు, ఎలక్ట్రీషియన్లు, నిర్వహణ నిపుణులు, బ్యాటరీ నిర్వహణ నిపుణులు, ఎనర్జీ ఆడిటర్లు అవసరం.
పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో సోలార్ సహకార సంఘాలు విస్తరిస్తున్న కొద్దీ, ప్రత్యేక నైపుణ్యాలకు డిమాండ్ పెరుగుతూనే ఉంటుంది, ఇది యువ నిపుణులకు, సాంకేతిక కార్మికులకు స్థిరమైన ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని తాజాగా ఓ నివేదిక వెల్లడించింది.
జాతీయ సౌరశక్తి హక్కు, దానికి తోడుగా సహాయక ఆర్థిక సహాయం, సామాజిక భాగస్వామ్యం, భారతదేశంలో ఇంధన ఖర్చులను తగ్గించడానికి, ఇంధన భద్రతను బలోపేతం చేయడానికి, లక్షలాది హరిత ఉద్యోగా లను సృష్టించడానికి, స్థితిస్థాపక, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న సమాజాలను నిర్మించడానికి సహాయపడనున్నాయి. స్వచ్ఛ ఇంధన విప్లవం ఇకపై సుదూర దృష్టి కాదు. సోలార్ కమ్యూనిటీల ద్వారా, ఇది భారతదేశంలోని ప్రతి గ్రామంలో, ప్రతి పరిసర ప్రాంతంలో, ప్రతి ఇంటి పైకప్పుపై ప్రారంభం కావచ్చుని అభిప్రాయం ఇంధన రంగ నిపుణులు చెబుతున్నారు.
సరసమైన ధరలో లభించే హరిత విద్యుత్తు అందుబాటులోకి రావడంవల్ల పిండి మిల్లులు, వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్ యూనిట్లు, గ్రైండింగ్ మిల్లులు, ఇతర సూక్ష్మ పరిశ్రమల వంటి సంస్థలు ఆకర్షితులవుతాయి. ఈ అనుసంధానాలను సులభతరం చేయడంలో పంచాయతీలు, స్థానిక సంస్థలు కీలక పాత్ర పోషించగలవు. తద్వారా అదనపు ఉపాధిని సృష్టించి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేయగలవని అభిప్రాయం వ్యక్తమవుతోంది. అనేక నివాస సముదాయాలు అపార్ట్‌మెంట్ భవనాలు, పార్కింగ్ నిర్మాణాలు, ఉమ్మడి సౌకర్యాలపై రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నాయని కూడా ఇంధనరంగ నిపుణులు చెబుతున్నారు.
ఈ విధంగా ఉత్పత్తి అయిన విద్యుత్తు లిఫ్టులు, నీటి పంపులు, లైటింగ్ వ్యవస్థలు, భద్రతా మౌలిక సదుపాయాలకు శక్తిని అందిస్తుంది, తద్వారా నిర్వహణ ఖర్చులను తగ్గించి, నివాసితుల విద్యుత్ బిల్లులను తగ్గిస్తుంది.
శిలాజ ఇంధన ఆధారిత విద్యుత్తు స్థానంలో పునరుత్పాదక సౌరశక్తిని ఉపయోగించడం ద్వారా, సమాజాలు గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను, వాయు కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించగలవని అభిప్రాయం వ్యక్తమవుతోంది. సౌర సమాజాలు స్థానిక పర్యావరణ నాణ్యతను మెరుగుపరుస్తూనే, జాతీయ వాతావరణ లక్ష్యాలకు నేరుగా దోహదం చేస్తాయి.
సామాజిక ప్రయోజనాలు కూడా అంతే ముఖ్యమైనవి. సామాజిక యాజమాన్యంలోని ఇంధన వ్యవస్థలు పౌర భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తాయి, సామాజిక సహకారాన్ని బలోపేతం చేస్తాయి. తక్కువ ఆదాయ వర్గాలకు, వెనుకబడిన వర్గాలకు స్వచ్ఛమైన, సరసమైన ఇంధన లభ్యతను మెరుగుపరుస్తాయని ఇంధనరంగ నిపుణులు పేర్కొంటున్నారు.



# ప్రైవేటు కళాశాలల్లో ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్

## ఫీజుల వ్యవహారంలో జోక్యం చేసుకోం: సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, జూన్ 24:** ప్రైవేట్ వైద్య కళాశాలల్లో ప్రవేశాల విషయంలో ఆర్థికంగా బలహీన వర్గాల (ఇడబ్ల్యుఎస్) నిబంధనను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు బుధవారం కొట్టివేసింది. ప్రైవేట్ వైద్యకళాశాలలు లక్షలరూపాయల ట్యూషన్ ఫీజులు వసూలు చేస్తున్నప్పుడు, ఇడబ్ల్యుఎస్ అభ్యర్థులకుఉన్న రూ.8 లక్షల వార్షిక ఆదాయ పరిమితి అర్థరహితం అవుతుందన్న వాదనను అంగీకరించడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. ప్రైవేట్ వైద్య కళాశాలల ఫీజుల నిర్మాణం, ఆర్థికంగా బలహీన విద్యార్థులకు ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్‌ను కేవలం ఒక భ్రమగా మారుస్తోందని వాదించిన రాజస్థాన్ నివాసి అభ్యర్థి హర్షవర్ధన్ సింగ్ దాఖలు చేసిన సవాలును తిరస్కరించిన రాజస్థాన్ హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోవడానికి జస్టిస్ బి.వి. నాగారత్న, జయమాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం నిరాకరించింది. విచారణ సందర్భంగా, కేవలం ఇడబ్ల్యుఎస్ అభ్యర్థులకు సీట్లు రిజర్వ్ చేయబడ్డాయన్న కారణంతో, స్వయంనిధులు సమకూర్చుకునే ప్రైవేట్ సంస్థలను ప్రభుత్వ వైద్య కళాశాలలతో సమానంగా ఫీజులు వసూలు చేయమని బలవంతం చేయలేమని జస్టిస్ నాగారత్న నేతృత్వంలోని ధర్మాసనం మౌఖికంగా వ్యాఖ్యానించింది. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ప్రభుత్వ కళాశాలలు ప్రభుత్వ ఖజానా నుండి ఆర్థిక సహాయం పొందుతుండగా, ప్రైవేట్ కళాశాలలు స్వీయనిధుల నమూనాపై పనిచేస్తాయని వ్యాఖ్యానించింది.
"ఇవి స్వీయనిధుల సంస్థలు. ప్రభుత్వ సంస్థలు రాష్ట్ర ప్రభుత్వం నుండి గ్రాంట్లు పొందుతాయి. రెండింటి మధ్య కీలకమైన వ్యత్యాసం ఉంద్ని అని జస్టిస్ నాగారత్న నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. క్యాపిటేషన్ ఫీజులు నిషేధించబడినప్పటికీ, వర్తించే నియంత్రణ చట్రంకింద నిర్ణయించిన సాధారణ ట్యూషన్ ఫీజు లను ప్రైవేట్ కళాశాలలు వసూలు చేయలేరని దీని అర్థం కాదనికూడా అది స్పష్టంచేసింది.
ఏటారూ.8 లక్షలకంటే తక్కువసంపాదించే కుటుంబాలకు చెందిన ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (ఇడబ్ల్యుఎస్) అభ్యర్థులు, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో రూ.18 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు ఉండే వార్షిక ట్యూషన్ ఫీజులను వాస్తవంగా భరించలేరని పిటి షనర్ వాదించగా, ఆర్థిక సహాయ యంత్రాంగాలు అందుబాటులో ఉన్నాయని సుప్రీంకోర్టు సూచిం చింది. "మీరుచెల్లించలేకపోతే, స్కాలర్‌షిప్ పొందండ్ని అని జస్టిస్ నాగారత్న నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది.



సిఎం సువేందును కొనియాడిన

## మహువా మొయిత్రా

**కోల్‌కత్తా,జూన్ 24:** పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో మరోసారి ప్రకంపనలు మొదలయ్యాయి. తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) ఎంపి మహువా మొయిత్రా, రాష్ట్ర ముఖ్యమంత్రి, బిజెపి నేత సువేందు అధికారిపై ప్రశంసలు కురిపించడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఆయనతో తనకు ఉన్న వ్యక్తిగత అనుబంధాన్ని ఆమె గుర్తు చేసుకున్నారు. పార్టీలో తిరుగుబాటు, ఎన్నికల్లో ఓటమితో టిఎంసి తీవ్ర సంక్షోభంలో ఉన్న తరుణంలో మహువా చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. బిబిసి ఇంటర్వ్యూలో మహువా మొయిత్రా మాట్లాడుతూ, సువేందు అధికారితో నాకు వ్యక్తిగతంగా మంచి సంబంధాలుఉన్నాయి. మేమిద్దరం టిఎంసిలో ఉన్నప్పుడు ఆయన నాకు ఎంతో మద్దతుగా నిలిచారు. 2016 అసెంబ్లీ ఎన్నికల్లో తాను కరింపూర్ నుంచి పోటీ చేసినప్పుడు, సీనియర్ నేతలెవరూ రాకపోయినా సువేందు తన తొలి ర్యాలీలో పాల్గొన్నారని ఆమె గుర్తు చేసుకున్నారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి చేతిలో టిఎంసి ఓటమి పాలైనవిషయం విదితమే. సువేందు అధికారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టగా, మమతా బెనర్జీ సైతం పరాజయాన్ని చవిచూశారు. ఎన్నికల అనంతరం టిఎంసిలో సంక్షోభం మరింత ముదిరింది. రితబ్రత బెనర్జీ నేతృత్వంలోని తిరుగుబాటు వర్గం తమకు సుమారు 60 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని ప్రకటించింది. పలువురు ఎంపీలుకూడా బిజెపి నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీలో టిఎంసి విలీనంఅవుతుందన్న వార్తల్లోను మహువా మొయిత్రా కొట్టిపారేశారు. మమతా బెనర్జీకి అత్యంత నమ్మకస్తురాలిగా పేరున్న మహువా, ఇప్పుడు ప్రత్యర్థి పార్టీకి చెందిన ముఖ్యమంత్రిని కొనియాడటం పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో సరికొత్త చర్చకు దారితీసింది.

# హార్మూజ్ సుదీర్ఘ మూసివేతతో రూ.10.4 లక్షల కోట్ల సరకు నిలిపివేత



**టెహ్రాన్, వాషింగ్టన్,జూన్ 24:** ప్రపంచంలోనే అత్యంత రద్దీ సముద్ర రవాణా మార్గమైన హార్మూజ్ జలసంధి సుదీర్ఘకాలం మూసివేతతో అంతర్జాతీయ వాణిజ్యం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. పర్షియన్ గల్ఫ్‌లో దాదాపు 125 బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ. 10.4 లక్షల కోట్లు విలువైన సరుకుతో ఉన్న 1,200కి పైగా సరుకు రవాణా నౌకలు అక్కడే నిలిచిపోయినట్లు సముద్ర బీమా సంస్థలు, షిప్పింగ్ డేటా నివేదికలు వెల్లడించాయి. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా ఈ అంతర్జాతీయ జలమార్గం గుండా రవాణా పూర్తిగా నిలిచిపోయింది. ప్రపంచవ్యాప్తంగా సరఫరా అయ్యే ముడి చమురు, ద్రవీకృత సహజ వాయువు (ఎల్‌ఎన్‌జీ)లో ఐదో వంతు వాటా ఈ ఇరుకైన జలసంధి గుండానే సాగుతుంది. ఫిబ్రవరి 2026 చివరలో ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సైనిక దాడులు చేయడంతో ఈ సంక్షోభం ప్రారంభమైంది. జూన్ మధ్యలో అమెరికా ఇరాన్ మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినప్పటికీ కాల్పుల విరమణ ఉల్లంఘనలు జరిగాయంటూ ఇరాన్ చేసిన తాజా ప్రకటనలు మళ్లీ ఆందోళనలను పెంచాయి. అలియాంజ్ కమర్షియల్ సేఫ్టీ అండ్ షిప్పింగ్ నివేదిక ప్రకారం జూన్ మధ్య నాటికి సుమారు 29 మిలియన్ గ్రాస్ టన్నుల బరువున్న 1,150 నుండి 1,200 సరుకు రవాణా నౌకలు నిలిచిపోయాయి. వీటితో పాటు దాదాపు 20,000 మంది నావికులు నెలల తరబడి సముద్రంలోనే చిక్కుకుపోయారు. ఆహార కొరత, మానవీయ సంక్షోభం ఎదుర్కొంటున్న ఈ సిబ్బందిని సురక్షితంగా తరలించేందుకు ఒమన్ దేశం సమన్వయంతో ఒక ప్రత్యేక తరలింపు కారిడార్‌ను ఏర్పాటు చేశారు. ఉద్రిక్తతలు గరిష్ఠ స్థాయికి చేరిన సమయంలో జరిగిన దాడుల్లో 40కి పైగా నౌకలు దెబ్బతినగా, కనీసం 14 మంది నావికులు మరణించారు. ఈ జలసంధి మూసివేత వల్ల ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలు ఒక్కసారిగా పెరిగాయి. ముడి చమురు ధర కొన్ని సందర్భాల్లో బ్యారెల్‌కు 100 డాలర్లు దాటిపోయింది. నౌకలను ఆఫ్రికా చుట్టూ లేదా ప్రత్యామ్నాయ భూమార్గాల ద్వారా మళ్లించాల్సి రావడంతో రవాణా ఖర్చులు భారీగా పెరిగి, సరుకు సరఫరా ఆలస్యమవుతోంది. దాదాపు మూడు లక్షల కంటైనర్ కార్గో ఇంకా అక్కడే చిక్కుకుపోవడంతో ప్రాంతీయ ఓడరేవులపై తీవ్ర ఒత్తిడి పడుతోంది. ఉష్ణోగ్రతలకు దెబ్బతినే వస్తువులు, పాడైపోయే ఆహార పదార్థాల వల్ల బీమా క్లెయిమ్‌లు భారీగా పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. జూన్ చివరి వారంలో గల్ఫ్ నుండి నౌకల రాకపోకలు కొంతవరకు పెరిగినట్లు షిప్పింగ్ డేటా సూచిస్తోంది. లెబనాన్‌లో జరిగిన ఉల్లంఘనల కారణంగా ఈ మార్గాన్ని మళ్లీ మూసివేస్తామని ఇరాన్ ప్రకటించడం అనిశ్చితిని పెంచింది. హార్మూజ్, సూయజ్ కాలువ వంటి కీలక జలమార్గాలపైనే పూర్తిగా ఆధారపడకుండా ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కోవాల్సిన అవసరాన్ని ఈ సంక్షోభం గుర్తుచేస్తోందని షిప్పింగ్ రంగ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

# టెహ్రాన్‌కు ప్రయాణాలు రద్దుచేసుకోండి

## విదేశాంగశాఖ అడ్వయిజరీ జారీ

**టెహ్రాన్,జూన్ 24:** ఇరాన్‌లో భద్రతా పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని భారత ప్రభుత్వం మరోసారి కీలక ట్రావెల్ అడ్వైజరీ జారీ చేసింది. టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం విడుదల చేసిన తాజా సూచనల ప్రకారం, తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు భారత పౌరులు ఇరాన్‌కు అనవసర ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని సూచించింది. ఇటీవల పరిస్థితులు కొంత మెరుగుపడినప్పటికీ, పూర్తిస్థాయిలో సాధారణ స్థితి నెలకొనలేదని రాయబార కార్యాలయం పేర్కొంది. రాయబార కార్యాలయంప్రకారం, అవసరం లేకపోతే ప్రస్తుతం ఇరాన్‌కు ప్రయాణించకపోవడమే మంచిదని సూచించింది.
ప్రాంతీయ భద్రతా పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, పరిస్థితులకు అనుగుణంగా తదుపరి సూచనలు జారీచేస్తామని వెల్లడించింది. ప్రస్తుతం ఇరాన్‌లో నివసిస్తున్న లేదా అక్కడికి అత్యవసరంగా వెళ్లాల్సిన భారతీ యులు అప్రమత్తంగా ఉండాలి. స్థానిక అధికారుల సూచనలను పాటించాలి. తాజా భద్రతా సమా చారం కోసం అధికారిక ప్రకటనలను గమనించాలి. భారత రాయబార కార్యాలయంతో నిరంతర టచ్‌లో ఉండాలి అని సూచించింది. రాయబార కార్యాలయంలో నమోదు తప్పనిసరి అని పేర్కొంది. ఇరాన్‌లో ఉన్న భారత పౌరులు, అలాగే త్వరలో అక్కడికి వెళ్లే వారు తమ వివరాలను టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయంలో నమోదు చేసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో సహాయం అందించడానికి ఈ నమోదు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

# భారీ వర్షాలతో ముంబయి అతలాకుతలం





## మ్యాన్‌హోల్‌లో పడిపోయిన వ్యక్తిని రక్షించిన సిబ్బంది

**ముంబయి,జూన్ 24:** ఆర్థికరాజధాని ముంబయి మహానగరాన్ని భారీ వర్షాలు అతలాకుతలం చేసాయి. ముంబైను పలకరించిన రుతుపవనాలు తొలిరోజే నగరాన్ని అతలాకుతలంచేశాయి. రాత్రంతా కురిసిన కుండపోత వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. దీనికితోడు, ముంబైలో రుతుపవనాల కోసం తాము పూర్తిగా సిద్ధంగా ఉన్నామని, నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తామని మేయర్ రితూ తావడే ప్రకటించిన కొద్ది సేపటికే, అది కూడా ఆమె కళ్లెదుటే ఒక కార్మికుడు మ్యాన్‌హోల్‌లో పడిపోవడం పాలనాయంత్రాంగం వైఫల్యాన్ని ఎత్తిచూపింది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు, పౌర సిబ్బంది సహాయక చర్యలు చేపట్టి అతడిని సురక్షితంగా బయటకు తీయడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనకు కొద్ది నిమిషాల ముందు గాంధీ మార్కెట్ వద్ద మేయర్ రితూ తావడే మాట్లాడుతూ నగరంలో పంపులన్నీ పనిచేస్తున్నాయని, రోడ్లు శుభ్రంగా ఉన్నాయని, అధికారులు క్షేత్ర స్థాయిలో పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. నాలాలు శుభ్రపరిచే పనులు దాదాపు పూర్తయ్యాయని, విమర్శలు చేస్తున్న వారు ఈ రోజు ఇళ్లలో కూర్చున్నారని ఆమె వ్యాఖ్యానించారు. అయితే, ఆమె ప్రకటనకు భిన్నంగా వాస్తవ పరిస్థితి కనిపించింది. సాధారణంగా జూన్ 10న ప్రవేశించాల్సిన రుతుపవనాలు ఈసారి 13 రోజులు ఆలస్యంగా ముంబైకి చేరాయి. రాత్రిపూట కురిసిన భారీ వర్షానికి నగరం గడిచిన 24 గంటల్లో సగటున 195 మిల్లీమీటర్ల వర్షపాతాన్ని నమోదు చేసింది. పశ్చిమ శివారు ప్రాంతాల్లో 208 మి.మీ., తూర్పు శివారు ప్రాంతాల్లో 167 మి.మీ. వర్షపాతం నమోదైంది. దీంతో అంధేరి సబ్‌వే, హింద్‌మాతా, కింగ్స్ సర్కిల్ వంటి ప్రాంతాలు నీటిలో మునిగిపోయాయి. ఉదయం వేళ ట్రాఫిక్ స్తంభించడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. భారీ వర్షాల కారణంగా సబర్బన్ రైలు సర్వీసులకు తీవ్ర అంతరాయం కలిగింది. రైళ్లు ఆలస్యంగా నడవడంతో ప్రయాణికులు కిక్కిరిసిపోయారు.

# సంక్షిప్త వార్తలు

## ఖొమేనీ అంత్యక్రియలకు ప్రధాని మోడీకి ఆహ్వానం



**టెహ్రాన్,జూన్ 24:** ఇరాన్ మాజీ సుప్రీంలీడర్ అలీ ఖొమేనీ అంత్యక్రియలకు హాజరుకావాలని భారత ప్రధాని మోదీకి ఇరాన్ ప్రత్యేక ఆహ్వానం పంపించింది. ఈ మేరకు ఆ దేశ అధ్యక్షుడు పెజెష్కియాన్ స్వయంగా లేఖ రాసినట్లు తెలుస్తోంది. మరి దీనిపై కేంద్రం ఎలా స్పందిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. భారత్ ఇప్పటివరకు ఇరాన్ అమెరికా ఉద్రిక్తతల విషయంలో శాంతి, చర్చల ద్వారానే పరిష్కారం కావాలని తన వైఖరిని కొనసాగిస్తోంది. ఖొమేనీ అంత్యక్రియల కార్యక్రమాలు జులై 4న ప్రారంభం కానున్నాయి. పలు దశల్లో జరిగే నివాళి కార్యక్రమాల అనంతరం జులై 9న ఆయన స్వస్థలమైన మష్హాద్‌లో ఖననం చేయనున్నారు. టెహ్రాన్, ఖోమ్ నగరాల్లో కూడా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

## పాక్ గగనతలంలోకి ఎయిరిండియా విమానం

**న్యూఢిల్లీ,జూన్ 24:** ఎయిర్ ఇండియాకు చెందిన ఎఐ321 ఢిల్లీ అమృత్‌సర్ విమానం పాకిస్థాన్ గగనతలంలోకి ప్రవేశించింది. దీంతో కొంత ఉద్రిక్త క్షణాలు నెలకొన్నాయి. అయితే పెహల్గామ్ ఉగ్రదాడి ఘటన తర్వాత రెండు దేశాల మధ్య సరైన సంబంధాలు లేని విషయం తెలిసిందే. సోమవారం రాత్రి ఎయిర్ ఇండియాకు చెందిన విమానం కొన్ని సెకన్ల పాటు పాక్ గగనతలంలోకి ప్రవేశించినట్లు తెలిసింది. ఈ ఘటనపై దర్యాప్తు చేపడుతున్నట్లు ఎయిర్ ఇండియా చెప్పింది. పాక్ వైమానిక క్షేత్రంలోకి ప్రవేశించిన విషయాన్ని పైలట్ గుర్తించాడని, పాకిస్థాన్ ఎయిర్ ట్రాఫిక్ అథారిటీ నుంచి పైలట్‌కు వార్నింగ్ మెసేజ్‌లు వచ్చినట్లు తెలిసింది.

## ఇరాన్‌పై సైనిక చర్యలు: ట్రంప్ అధికారాల కట్టడి

**వాషింగ్టన్,జూన్ 24:** ఇరాన్‌పై సైనిక చర్యల విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు స్వదేశంలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కాంగ్రెస్ అనుమతి లేకుండా ఇరాన్‌తో ఘర్షణలకు దిగకుండా అమెరికా బలగాలను ఉపసంహరించుకోవాలని ఆదేశిస్తూ యూఎస్ సెనేట్ మంగళవారం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఈ తీర్మానానికి అనుకూలంగా 50 ఓట్లు, వ్యతిరేకంగా 48 ఓట్లు వచ్చాయి. అధికార రిపబ్లికన్ పార్టీకి చెందిన నలుగురు సెనేటర్లు డెమొక్రాట్లతో కలిసి ఈ తీర్మానానికి మద్దతు తెలపడం గమనార్హం. ఇప్పటికే ప్రతినిధుల సభలోనూ ఇదే తరహా తీర్మానం ఆమోదం పొందింది. ఉభయ సభల ఆమోదం లభించిన నేపథ్యంలో, దీనికి అధ్యక్షుడి సంతకం అవసరం లేదు. ఇది చట్టబద్ధంగా ట్రంప్‌ను కట్టడి చేయలేకపోయినప్పటికీ, రాజకీయంగా ఆయనపై తీవ్ర ఒత్తిడి పెంచుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## తమిళనాట నవజాత శిశువులకు బంగారు ఉంగరం

**చెన్నై,జూన్ 24:** తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తాయిమామన్ గోల్డ్ రింగ్ పథకాన్ని త్వరలోనే ప్రారంభించనున్నారు. ఈ పథకం కోసం బడ్జెట్ లో రూ. 755.83 కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 22 నుంచి ప్రభుత్వ ఆస్పత్రిలో పుట్టిన బిడ్డలకు ఈ పథకం వర్తిస్తుందని స్పష్టం చేశారు. తాయిమామన్ గోల్డ్ రింగ్ స్కీమ్‌ను సెప్టెంబర్ 15న పెరియార్ అన్నా జన్మదినం సందర్భంగా ప్రారంభిస్తామని సిఎం విజయ్ పేర్కొన్నారు. ఇదే విషయంపై రాష్ట్ర ఆరోగ్య, మానవవనరుల శాఖ ప్రకటన చేసింది. తమిళనాడులో శాశ్వత నివాసం ఉన్న కుటుంబాలకు మాత్రమే ఈ పథకంవర్తిస్తుందని తెలిపింది.

## ఖతార్‌లో భారతీయుల మృతికి అమీర్ సంతాపం

**న్యూఢిల్లీ, జూన్ 24:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఖతార్ దేశ అమీర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్ థానీ టెలిఫోన్‌లో సంభాషించారు. ఖతార్‌లోని రాస్ లఫాన్ ఇండస్ట్రియల్ సిటీలో ఆదివారం జరిగిన ప్రమాదంలో భారతీయులు మృతి చెందిన ఘటనపై అమీర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. అలాగే గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధిత కుటుంబాల పట్ల సానుభూతి వ్యక్తం చేసినందుకు ప్రధాని మోడీ ఖతార్ అమీర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వారికి ఖతార్ ప్రభుత్వం వెంటనే వైద్య సహాయం అందించినందుకు ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా ఇరు దేశాల నాయకులు తమ దేశ పౌరుల సంక్షేమం, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని పునరుద్ఘాటించారు.



## టివికె ఎమ్మెల్యే బిడ్డకు టివికె పేరుపెట్టిన సిఎం

**చెన్నై,జూన్ 24:** టివికె చీఫ్, సిఎం జోసఫ్ విజయ్, టివికె ఎమ్మెల్యే ఎంఆర్ పల్లవికి పుట్టిన శిశువుకు అధికారికంగా తమిళ్ వెట్రికొండన్ అని నామకరణం చేశారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల మధ్య పండగ వాతావరణంలో సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఆ పసికందును ఆప్యాయంగా ఒడిలోకి తీసుకొని పేరు పెట్టి ముద్దు చేశారు. ఎంఆర్ పల్లవి తిరువికా నగర్ నియోజకవర్గం నుంచి టివికె తరఫున తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. నిండు గర్భిణిగా ఉన్నప్పటికి ఇంటింటికి ప్రచారం చేసి ఆమె వార్తల్లో నిలిచారు. అయితే పల్లవి టివికె పార్టీ మొదటి అక్షరాలు కలిసొచ్చేలా బిడ్డకు పేరు పెట్టాలని బలంగా కోరుకున్నారు. ఇదే విషయాన్ని సిఎం విజయ్ దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన సిఎం టివికె పార్టీ స్ఫురించేలా తమిళ్ వెట్రికొండన్(టివికె) అని పేరు పెట్టారు. అయితే తమిళ వెట్రి కొండన్ అనే పేరు విజయ్ నటించిన రాబోయే జననాయగన్ చిత్రంలో విజయ్ పాత్ర పేరు కావడం విశేషం.

# నిర్మాణంలో ఉన్న గోడౌన్ కూలి ఎనిమిది మంది మృతి



## 45 మందికిపైగా శిథిలాల కిందనే

**కోల్‌కత్తా,జూన్ 24:** కోల్‌కతాలో కనీవినీ ఎరుగని ఘోర విషాదం చోటుచేసుకుంది. నిర్మాణంలో ఉన్న గిడ్డంగి పైకప్పు కూలిపోవడంతో ఘోర ప్రమాదం జరిగింది. 40నుంచి 45 మంది చిక్కుకుపోయినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో 8 మంది చనిపోగా మరికొందరు తీవ్రగాయాల పాలైనట్లుగా తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనాస్థలికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. కోల్‌కతాలోని తారతల పోలీస్ స్టేషన్ పరిధిలోని ట్రాన్స్‌పోర్ట్ డిపోరోడ్డులో నిర్మాణంలోఉన్న ఒకగిడ్డంగి పైకప్పుకూలిపోయింది. పెద్ద సంఖ్యలో కార్మికులు అందులో చిక్కుకుపోయినట్లు భావిస్తున్నారు. ఈ ఘటన గురించి సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, పరిపాలనా బృందాలు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. సహాయక, రెస్క్యూ ఆపరేషన్లు కొనసాగుతున్నాయి. స్థానికుల కథనం ప్రకారం నిర్మాణంలో ఉన్న భవనం పక్కన చాలా మంది పనిచేస్తున్నారు. సహాయక, రెస్క్యూ బృందాలు ఏడుగురిని రక్షించారు. స్థానికులు కూడా సహాయక చర్యలు ప్రారంభించారు. షెడ్లు, శిథిలాలకింద చిక్కుకున్న వారిని రక్షిస్తున్నారు. ఈ ఘటనలో పెద్ద సంఖ్యలో ప్రజలు గాయపడి ఉంటారని భావిస్తున్నారు. రక్షించబడిన వారిని పరిపాలనా బృందాలు ఆసుపత్రులకు తరలించాయి.

25-6Pg6exHMNWJQE.qxd:25-6Pg6exHMNWJQE.qxd 1/1/02 6:34 AM Page 1





## సిఎం చంద్రబాబుకి ఉద్యోగ సంఘాల కృతజ్ఞతలు

**విజయవాడ, జూన్ 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల దీర్ఘకాలిక డిమాండ్లను పరిష్కరిస్తూ రాష్ట్ర మంత్రిమండలి తీసుకున్న కీలక నిర్ణయాల పట్ల ఉద్యోగ సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపినందుకు ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. పలు విభాగాల్లో ఉద్యోగుల పదవీ విరమణ వయసును 62 ఏళ్లకు పెంచడం, పాత పెన్షన్ విధానం (ఓపిఎస్) వర్తింపజేయడం వంటి నిర్ణయాలు వేలాది మంది ఉద్యోగులకు, వారి కుటుంబాలకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తాయని నేతలు పేర్కొన్నారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలకు పరిష్కారం లభించడం పట్ల వారు సంతోషాన్ని వెలిబుచ్చారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) నోటిఫికేషన్‌కు ముందే నియామక ప్రక్రియ పూర్తయి, ఆ తర్వాత విధుల్లో చేరిన వారికి పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలనే ప్రభుత్వ మార్గం సుగమం చేసింది. ప్రభుత్వ నిర్ణయాలు ఉద్యోగ వర్గాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయని నేతలు అభిప్రాయపడ్డారు. సిఎం చంద్రబాబు గత రాత్రి స్వయంగా కలిసి కృతజ్ఞతలు తెలిపామని ఏపి జెఏసి చైర్మన్ విద్యాసాగర్ తెలిపారు. ప్రధాన కార్యదర్శి ప్రసాద్, ఏపి సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నాసా ప్రసాద్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి కోసం ఉద్యోగులందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారికి సూచించారు.

# ప్రకృతి విపత్తుల నియంత్రణపై కొడూరులో అంతర్రాష్ట్ర మాక్ ఎక్సర్‌సైజ్

## దక్షిణాది రాష్ట్రాల విపత్తుల నివారణ ప్రతినిధులు హాజరు



**విజయవాడ, జూన్ 24 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రాల మధ్య విపత్తు సంసిద్ధత, పరస్పర సమన్వయం, అత్యవసర ప్రతిస్పందన సామర్థ్యాలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం ఆధ్వర్యంలో బుధవారం కృష్ణా జిల్లా కొడూరు మండలంలో దక్షిణ భారత స్థాయిలో అంతర్ రాష్ట్ర మాక్ ఎక్సర్‌సైజ్–2026 విజయవంతంగా నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాలను అనుసరించి దక్షిణ ప్రాంతానికి సంబంధించి ఈ విన్యాసాన్ని నిర్వహించాలనే ప్రధాన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ జాతీయ విపత్తుల నియంత్రణ సంస్థ గుర్తించింది. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్‌కుమార్ గుప్తా మార్గ దర్శకత్వంలో ఎస్. మధుసూదన రెడ్డి, అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (లా అండ్ ఆర్డర్), డా. ఫకీరప్ప కాగినెల్లి డిజిజి (లా అండ్ ఆర్డర్), డి. ఉదయ్ భాస్కర్, డిజజి (ఏపీఎస్పీ బెటాలియన్స్), ప్రఖర్ జైన్,మేనేజింగ్ డైరెక్టర్, డి.కె. బాలాజీ, జిల్లా కలెక్టర్, కృష్ణా జిల్లా, వి. విద్యాసాగర్ నాయుడు, పోలీస్ సూపరింటెండెంట్, వి.వి.ఎన్. ప్రసన్న కుమార్, కమాండెంట్, 10వ బెటాలియన్, ఎన్డిఆర్ఎఫ్ వారి సహకారంతో, ఏపిఎస్డిఆర్ఎఫ్ ఆధ్వర్యంలో ఏపిఎస్డిఎంఎ, జిల్లా యంత్రాంగం, ఎన్డిఆర్ఎఫ్, ఇతర భాగస్వామ్య శాఖల సమన్వయంతో దక్షిణ ప్రాంత సంయుక్త విపత్తు నిర్వహణ విన్యాసం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఎపిఎస్‌పి బెటాలియన్స్, ఎపిఎస్‌డిఆర్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. రాజకుమారి, ప్రధాన సమన్వయకర్తగా వ్యవహరించి, విన్యాసానికి సంబంధించిన అన్ని ప్రణాళికలు, సమన్వయ చర్యలు, కార్యాచరణ ఏర్పాట్లను పర్యవేక్షించారు. వివిధ శాఖల మధ్య సమర్థవంతమైన సమన్వయాన్ని నిర్దేశించారు. ఈ విన్యాసానికి ముందస్తు సన్నాహక కార్యక్రమాలలో భాగంగా ఇటీవల సమన్వయ సమావేశం నిర్వహించారు. అనుసరణంగా టేబుల్‌టాప్ ఎక్సర్‌సైజ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఒడిశా రాష్ట్రాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ప్రధాన విపత్తులు, అత్యవసర పరిస్థితుల్లో రాష్ట్రాల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం, విపత్తు సంసిద్ధతను పెంపొందించడం, ఉమ్మడి ప్రతిస్పందన వ్యవస్థలను మెరుగుపరచడం ఈ విన్యాసం ముఖ్య ఉద్దేశ్యం. ఈ మాక్ ఎక్సర్‌సైజ్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఎస్‌డిఆర్‌ఎఫ్ జిల్లా యంత్రాంగం, అగ్నిమాపక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, రెవెన్యూ శాఖ, విద్యుత్ శాఖ, మత్స్యశాఖ, పశు సంవర్ధక శాఖ, నీటిపారుదల శాఖ, సముద్ర శాఖ, స్థానిక పోలీసులు, పంచాయతీ రాజ్ శాఖ, హోం గార్డులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు, ఇతర భాగ స్వామ్య సంస్థలు చురుకుగా పాల్గొన్నాయి. వరద పరిస్థితుల్లో నిర్వహించాల్సిన శోధన, రక్షణ చర్యలు, ప్రభావిత ప్రజల తరలింపు, వైద్య సహాయం, సహాయక శిబిరాల నిర్వహణ, కమ్యూనికేషన్ వ్యవస్థల సమన్వయం, వివిధ శాఖల సమగ్ర ప్రతిస్పందన విధానాలను ఈ విన్యాసంలో ప్రదర్శించారు. ఈ విన్యాసం ద్వారా రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం, వనరుల భాగస్వామ్యం, అత్యవసర ప్రతిస్పందన సామర్థ్యాలు, విపత్తు నిర్వహణలో భాగస్వామ్య సంస్థల మధ్య సమన్వయం మరింత బలోపేతం అవుతుందని అధికారులు తెలిపారు. వాతావరణ మార్పుల ప్రభావంతో వరదలు, తుఫానులు వంటి ప్రకృతి వైపరీత్యాలు తరచుగా సంభవిస్తున్న నేపథ్యంలో, ఇటువంటి మాక్ ఎక్సర్‌సైజ్‌లు విపత్తు సంసిద్ధతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని వారు పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతల వినియోగం, సమర్థ వంతమైన సమన్వయ వ్యవస్థలు, ముందస్తు సంసిద్ధత చర్యల ద్వారా ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విపత్తు నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేయడానికి కట్టుబడి ఉందని డిజిపి హరీష్‌కుమార్ గుప్తా పునరుద్ఘాటించారు.

# శివయ్య సన్నిధిలో నటి హన్సిక పూజలు



**శ్రీకాళహస్తి, జూన్ 24 ప్రభాతవార్త:** సినీ నటి హన్సిక బుధవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. ఆమె తమ బంధువులతో రాగా దక్షిణ గోపురం వద్ద బిజెపి యువ నాయకుడు కటికం చందు స్వాగతం పలికారు. రాహుకేతుదోష పూజల అనంతరం ఆమెకు స్వామి అమ్మ వార్ల ఆలయంలో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. తరువాత మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందించారు.

# ప్రజల సమస్యలన్నింటిని నిర్దిష్ట విధానాల్లో, సంతృప్త స్థాయిలో పరిష్కరిస్తాం

• శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్



**విజయవాడ, జూన్ 24 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రజా సమస్యలను పరిష్కరించడంలో గత ప్రభుత్వ విఫలమైందని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి పయ్యావుల కేశవ్ వ్యాఖ్యానించారు. అన్ని రంగాలను ఆ ప్రభుత్వ తన అనుచిత విధానాలతో నిర్వీర్యం చేసిందన్నారు. తమ ప్రభుత్వం పాలనా వ్యవస్థను సరిదిద్దిందన్నారు. ప్రజల సమస్యలన్నింటిని నిర్దిష్ట విధానాల్లో, సంతృప్త స్థాయిలో పరిష్కరిస్తుందన్నారు. రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కారానికి మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజాదర్బార్' కార్యక్రమంలో మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన ప్రజలను స్వయంగా కలుసుకుని, వారి సమస్యలు, వినతులను విని వారి నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమగ్రంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కారం అందించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడం కూటమి ప్రభుత్వ ప్రధాన బాధ్యతగా భావిస్తున్నామని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సమర్థవంతమైన పాలన, పారదర్శకతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన స్పష్టం చేశారు.



# అదిగదిగో పులి

• పాపికొండల్లో బెబ్బులి భయం • పర్యాటక రంగంపై ప్రభావం.

• పెద్ద పులి సంచారంతో గిరిజన గ్రామాల్లో ఆందోళన



**ఏలూరు, జూన్ 24 ప్రభాతవార్త బ్యూరో:** పాపికొండల అభయారణ్యం నుంచి బయటకు వచ్చిన పెద్దపులి సంచారం మరోసారి ఏలూరు జిల్లా అటవీ ప్రాంతాల్లో సంచరించడంతో పరిసర ప్రాంతాల ప్రజలు ఉలిక్కి పడేలా చేసి ఈ వార్త చర్చనీయాంశంగా మారింది. మంగళవారం బుట్టాయగూడెం మండల పరిధిలో పులి కదలికలు నమోదవడంతో సమీప గిరిజన గ్రామాల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. బుధ వారం బుట్టాయగూడెం మండలం పులిరాముడు గూడెంలో పరిసరాల్లో ఉందని ఏలూరు జిల్లా అటవీ శాఖ అధికారి పీవీ సందీప్ రెడ్డి తెలిపారు. అయితే పులి దాడిలో రెండు ఆవులు మృతి చెందిన ఘటన స్థానికుల్లో మరింత ఆందోళన పెంచింది. మరోవైపు ఈ పరిణామాలు ప్రసిద్ధ పర్యాటక కేంద్రమైన పాపికొండల పర్యాటక రంగంపైనా ప్రభావం చూపుతున్నాయి.

**పశువులపై దాడి:** నిమ్మలగూడెం శివారులోని పాలకుంట చెరువు సమీపంలో మేతకు వెళ్లిన రెండు ఆవులపై పెద్దపులి దాడి చేసి చంపినట్లు సమాచారం. ఘటన స్థలాన్ని పరిశీలించిన అటవీశాఖ అధికారులు పులి అడుగుజాడలను గుర్తించారు. పులి కదలికలను నిర్ధారించేందుకు రేడియో కాలర్ ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

**వెలవెలబోతున్న పాపికొండలు:** ప్రకృతి సౌందర్యం, గోదావరి విహార యాత్రలకు ప్రసిద్ధి చెందిన పాపికొండలకు ప్రతి సంవత్సరం వేలాది మంది పర్యాటకులు వస్తుంటారు. అయితే ఇటీవల పులి సంచారం వార్తలు వెలుగులోకి రావడంతో కొంతమంది పర్యాటకులు పర్యటనలను వాయిదా వేసుకుంటున్నట్లు రాజమండ్రికి చెందిన టూరిజం నిర్వాహకులు చెబుతున్నారు. పులి జాడ తెలుసుకుని తమ భద్రతపై సందేహాల కారణంగా కుటుంబాలతో వచ్చే సందర్శకుల సంఖ్య తగ్గినట్లు తెలుస్తోంది.

**ప్రజల భద్రతపై దృష్టి:** సమీప అటవీ ప్రాంతాల్లో ఒంటరిగా తిరగవద్దని, రాత్రి వేళల్లో అడవుల్లోకి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని అటవీశాఖ అధికారులు సూచించారు. పశువులను అడవి అంచులకు మేతకు పంపే సమయంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ పులి కదలికలపై ఎప్పటికప్పుడు సమాచారం జిల్లా కలెక్టర్‌కు, స్థానిక అధికారులకు అందిస్తున్నారు.

**నిర్వహణపై ప్రశ్నలు:** వన్యప్రాణి మెడకు రేడియో కాలర్ అమర్చినప్పటికీ, అది జనావాసాలకు చేరుకోవడం స్థానికుల్లో పలు ప్రశ్నలను లేవనెత్తుతోంది. పులి కదలికలను ముందుగానే గుర్తించి గ్రామాలకు హెచ్చరికలు ఇవ్వడంలో వ్యవస్థ ఎంతవరకు సమర్థంగా పనిచేస్తోందనే చర్చ జరుగుతోంది. వన్యప్రాణుల సంరక్షణతో పాటు గ్రామీణ ప్రజల భద్రతకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

**మానవ- వన్యప్రాణి సంఘర్షణకు సంకేతమా?:** అటవీ ప్రాంతాల విస్తీర్ణం తగ్గడం, ఆహార లభ్యతలో మార్పులు, వన్యప్రాణుల సహజ సంచార మార్గాల్లో మానవ జోక్యం పెరగడం వంటి కారణాలతో పులులు జనావాసాల వైపు వచ్చే ఘటనలు పెరుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. పాపికొండల పరిసరాల్లో తాజా పరిణామాలు కూడా మానవవన్యప్రాణి సంఘర్షణ సమస్యను మరోసారి తెరపైకి తెచ్చాయి. ప్రజల భద్రత, వన్యప్రాణుల సంరక్షణ రెండింటినీ సమన్వయం చేస్తూ దీర్ఘకాలిక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని పర్యావరణ వర్గాలు సూచిస్తున్నాయి.

**బుట్టాయగూడెంలో పెద్దపులి సంచారం:** పాపికొండలు అభయారణ్యం నుంచి జనావాసాల్లోకి అడుగుపెట్టిన పులి బుధవారం బుట్టాయగూడెం మండలం పులిరాముడు గూడెం ప్రాంతంలో సంచరించినట్లు గురజాడలు గుర్తించామని ఏలూరు జిల్లా ఫారెస్ట్ అధికారి పివి సందీప్ రెడ్డి అన్నారు. ఈ మేరకు బుట్టాయ గూడెం మండలంలోని గుంజవరం, కన్నాపురం, చింతలగూడెం, బుట్టాయగూడెం, దొర మామిడి, కొవ్వాడ, లంకపాకల, వీరన్నపాలెం, మునులూరు, రవ్వారీ గూడెం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అయితే ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ మేరకు అటవీశాఖ అధికారులు అన్ని రకాల ముందస్తు రక్షణ చర్యలను చేపట్టిందన్నారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతాలలోని చేపల వేట, పశువుల మేత, అటవీ ప్రాంతంలో సంచరించుట వంటి చర్యలకు పాల్పడవద్దని స్థానిక ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా పులి రాత్రి వేళల్లో జనావాసాలకు దగ్గరగా వస్తున్నందున పశువులను బహిరంగంగా ఉంచవద్దని సూచించారు. అలాగే గ్రామంలోని లైట్లు వెలిగే ఉండాలని కోరారు. ప్రజలకు ఎటువంటి ప్రమాదం జరగకుండా క్షేత్రస్థాయిలో తమ సిబ్బంది నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక బృందాలను పులి బోనులను ఏర్పాటు చేశారు. నిమ్మలగూడెంలో పులికి ఆహారమైన రెండు పశువుల యజమానులకు అటవీ శాఖ తరపున నష్టపరిహారం అందజేస్తామని హామీ ఇచ్చారు.

# అంతరాష్ట్ర కిడ్నాప్ ముఠా గుట్టురట్టు




**పలమనేరు, జూన్ 24 ప్రభాతవార్త:** కోట్ల రూపాయల డిమాండ్‌తో ఆరితేరిన అంతరాష్ట్ర కిడ్నాప్ ముఠాను చిత్తూరు జిల్లా పలమనేరు పోలీసులు ఛేదించారు. జిల్లా ఎస్పీ తుషార్‌డూడీ ఆదేశాల మేరకు పలమనేరు సిఐ మోహన్‌రెడ్డి తన సిబ్బందితో దాడిచేసి 11 మందిని అరెస్టు చేయగా మరో 11 మంది పరారీ అయ్యారు. బుధవారం డిఎస్పీ దేగల ప్రభాకర్ విలేకర్లకు తెలిపిన వివరాలు. గంగవరం మండలం గంగవరంకు చెందిన ఎంసి రవి (47)ను కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ఈ నెల 7న పలమనేరు గుడియాత్తం రోడ్డులోని టి.వడ్డూరు క్రాస్ వద్ద కిడ్నాప్ చేశారు. కడప జిల్లా పులివెందులకు తీసుకు వెళ్ళి రవి కుటుంబ సభ్యులకు ఫోన్ చేశారు. రూ.2 కోట్లు అందజేయాలని లేదంటే చంపుతామని బెదిరించారు. దీంతో రవి కుటుంబ సభ్యులు ఈ నెల 8న ఉదయం చిక్‌బళ్ళాపూర్ హైవే వద్ద రూ.1 కోటి అందజేశారు. కిడ్నాపర్లు ఈ మొత్తం తీసుకొని బాధితుని వద్ద ఉన్న 900 గ్రాముల బంగారు ఆభరణాలు బలవంతంగా లాక్కొని బాధితుని అక్కడే వదిలి పరారీ అయ్యారు. బాధితుని ఫిర్యాదు మేరకు పలమనేరు సిఐ మోహన్‌రెడ్డి కేసు దర్యాప్తు ప్రారంభించారు. ఇందులో భాగంగా కేరళకి చెందిన రోషన్ గ్యాంగ్ సభ్యులు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలకు చెందిన కొందరు వ్యక్తులు కలసి కుట్రపన్ని ఈ నేరం చేసినట్లు దర్యాప్తులో తేలింది. భానుప్రకాశ్ అనే వ్యక్తి బాధితుడు రవి కదలికలను ఎప్పటికప్పుడు నాగేశ్వరరెడ్డి అనే వ్యక్తి ద్వారా కిడ్నాప్ గ్యాంగ్‌కు తెలియజేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలో రవిని కిడ్నాప్ చేయడానికి అవసరమైన వాహనాలు సమకూర్చుకొని గంగవరంలో ఓ లాడ్జిలో బసచేశారు. ఈ నెల 7న బాధితుని కదలికలు గమనించి టి.వడ్డూరు క్రాస్ వద్ద కిడ్నాప్ చేసి పులివెందులకు తరలించారు. దాంతో పోలీసులు సాంకేతిక ఆధారాలు సిసిటివి పుటేజీలు మొబైల్ కాల్‌డేటా వాహనాల కదలికలు ఇతర శాస్త్రీయ ఆధారాలతోఈ కేసులో వున్న కేరళకు చెందిన 7 మందిని ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన నలుగురిని అరెస్టు చేశారు. కిడ్నాప్‌కు ఉపయోగించిన వాహనాన్ని గంగవరం మండలం గండ్రాజుపల్లె చెక్‌పోస్టు వద్ద సీజ్ చేశారు. నిందితులను అరెస్టు చేసి పలమనేరు కోర్టులో హాజరు పరచి రిమాండుకు తరలించారు. నిందితుల నుండి రూ.22 లక్షలు నగదు, మూడు కార్లు మారుతీ స్విఫ్ట్ డిజైర్, జియా సోనెట్, ఇన్నోవా కారును స్వాధీనం చేసుకున్నారు. రోషన్ వర్గానికి చెందిన గ్యాంగ్‌లీడర్ రోషన్‌నర్గీస్ పరారీలో వున్నాడు. ఇక అరెస్టు అయిన వారిలో అప్పు అరుణ్, ఎడ్విన్ థామస్, దీపు మోస్, నితిన్‌జానీ, కెస్ అభయ్, రతీష్, లిబిన్ ఉన్నారు. అలాగే ఏపి, తెలంగాణాకు చెందిన వారిలో కడపజిల్లా సింహాద్రిపురం ఉప్పలూరుకు చెందిన నాగేశ్వరరెడ్డి, వనపర్తి జిల్లాకు చెందిన మహేష్ నాయుడు, ప్రొద్దుటూరుకు చెందిన పందేళ్ళపల్లెకు చెందిన రామిరెడ్డి, పొద్దుటూరుకు చెందిన గుండ్రా మహేష్‌రెడ్డి అరెస్టు అయిన వారిలో ఉన్నారు. ఇక పరారీలో వున్న వారు సచూ, అనూప్, నికిల్ మోహన్, స్వాజీ (జిత్తు), అరుణ్, సామి, అమీన్, జస్వంత్ (వరప్రసాద్), అనిల్, మరో వ్యక్తి ప్రణీత్ రెడ్డి స్నేహితుడు కృష్ణారెడ్డి పరారీలో వున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు రోషన్‌పై కేరళలోని వివిధ పోలీస్ స్టేషన్లలో హత్యాయత్నం, దాడులు, బెదిరింపులు, పేలుడు పదార్థాలు కలిగి వుండడం మొత్తం 15 క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఈ కేసును ఛేదించిన సిఐ మోహన్‌రెడ్డి, సిబ్బందిని జిల్లా ఎస్పీ, డిఎస్పీ అభినందించారు.

# సుస్థిరత ప్రభావ మదింపులలో పద్మావతి వర్సిటీకి ఇంపాక్ట్ రేటింగ్స్

**తిరుపతి, జూన్ 24 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం (ఎస్‌పిఎంవివి) సుస్థిరత ప్రభావ మదింపులలో 2026 విశ్వవిద్యాలయం ర్యాంక్ బ్యాండ్‌ను సాధించింది. ప్రపంచవ్యాప్తంగా విశ్వవిద్యాలయాలు పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యత, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల సాధన, సమాజానికి అందిస్తున్న సేవలు వంటి అంశాల ఆధారంగా ఈ ర్యాంకింగ్స్‌ను ప్రకటిస్తారు. ఈ సందర్భంగా పద్మావతి మహిళ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య వెన్నం ఉమ,రిజిస్ట్రార్ ఆచార్య ఆర్. ఉషఆనందం వ్యక్తం చేశారు. ఈ ఘనత సాధించడంలో కీలక పాత్ర పోషించిన ర్యాంకింగ్ డైరెక్టర్ ఆచార్య పి. వెంకట కృష్ణతో పాటు ర్యాంకింగ్ బృంద సభ్యులందరినీ అభినందించారు. విశ్వవిద్యాలయం సుస్థిర అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యతల పట్ల చూపుతున్న నిబద్ధతకు ఈ ర్యాంకింగ్ నిదర్శనమని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను సాధించేందుకు విశ్వవిద్యాలయం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ విజయానికి సహకరించిన అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు ఇతర భాగస్వాములందరికీ వారు అభినందనలు తెలియజేశారు.

## బ్రహ్మోత్సవాలకు ఉద్యానవనాలను సుందరంగా తీర్చిదిద్దాలి

- టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల, జూన్ 24 ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న బ్రహ్మోత్సవాలకు తిరుమలలోని ఉద్యానవనాలను అత్యంత సుందరంగా తీర్చిదిద్దడంతో బాటు ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఉన్న మొక్కలను పెంచేలా చర్యలు చేపట్టాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరిచెప్పారు.తిరుమలలో ఆధ్యాత్మిక వనాలను విరివిగా అభివృద్ధి చేయాలని సూచించారు. తిరుమలలో జిఎన్‌సి, గీత పార్క్, నామాల పార్క్ వంటి వివిధ ఉద్యానవనాలను ఆయన బుధవారం పరిశీలించి టిటిడి ఉద్యానవన, అటవీ శాఖల అధికారులతో కలసి తనిఖీ చేశారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట అటవీశాఖ విభాగం డిప్యూటీ సిఎఫ్ ఫణి కుమార్ నాయుడు, ఉద్యానవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, పిఆర్ఒ నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ విధానాలతోనే రూపాయి ఢమాల్!

• రాజ్యాంగాన్ని మార్చడానికి కుట్రలు, కుతంత్రాలు • బిజెపిదంతా మత విద్వేషాలు రెచ్చగొట్టడమే

• రాజధాని పేరుతో ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం • మండిపడ్డ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య




**ఉరవకొండ, జూన్ 24 ప్రభాతవార్త:** దేశాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామని గడిచిన 3 ఎన్నికల్లో వాగ్దానాలు చేస్తూ వస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అభివృద్ధి స్థానంలో ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టే కార్య క్రమాన్ని నూటికి నూరుపాళ్లు విజయవంతంగా అమలు చేస్తున్నారని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య అన్నారు. ఉరవకొండ పట్టణంలోని దేవాంగ కళ్యాణ మండపంలో ఈనెల 22వ తేదీ నుండి జరుగుతున్న సిపిఐ రాజకీయ సైద్ధాంతిక శిక్షణ తరగతుల చివరిరోజు బుధవారం ఆయన హాజరై ప్రసంగించారు.

రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య మాట్లాడుతూ పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక రూపాయి పతనం కాలేదు కాని భారతదేశ రూపాయి విలువ పతనం అవుతోందని రూపాయి విలువ పెంచుతానని అధికారం చేపట్టిన మోదీ 12 సంవత్సరాల పాలనలో 56 రూపాయలుగా ఉన్న రూపాయి విలువను నేడు డాలర్‌తో పోల్చితే 96 రూపాయలకు పడిపోయేలా చేశారని విమర్శించారు. దేశంలో ఆర్ఎస్ఎస్ ఉన్మాదాన్ని పెంచి పోషిస్తున్న బిజెపి నేడు రాజ్యాంగాన్ని మార్చడానికి అనేక కుట్రలకు పాల్పడుతోందన్నారు. దేశంలో ఆదివాసులు, గిరిజనులు, ముస్లిం మైనార్టీలపై దాడులు అధికమయ్యాయని దేశ ప్రజల మధ్య ఐక్యతకు ముప్పు వాటిల్లుతోందన్నారు.

**కేంద్రం నుంచి నిధులు రాబట్టడంతో చంద్రబాబు సర్కార్ విఫలం:** రాష్ట్రంలోని చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి డబుల్ ఇంజన్ సర్కార్ కేంద్రం నుంచి నిధులు రాబట్టడంలో పూర్తిగా విఫలమైందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య విమర్శించారు. ఎన్నికలల్లో ప్రజలకిచ్చిన వాగ్దానాలు అమలు చేయకపోగా గడిచిన రెండేళ్లలో రూ.40 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామని, 20 లక్షల ఉద్యోగాల కల్పన జరుగుతోందని ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తున్న చంద్రబాబు ఎన్ని పరిశ్రమలు తెచ్చారో, ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారో కల్పన కాకుండా కల్పించినవెన్నో వాస్తవాలు చెప్పాలన్నారు. ఎపి అంటే అమరావతి, పోలవరం అంటున్న చంద్రబాబు అమరావతి నిర్మాణానికి కేంద్రం నుండి ఎన్ని నిధులు తెచ్చారని ఆయన ప్రశ్నించారు. అమరావతిను రియల్ ఎస్టేట్ వ్యాపారానికి సిద్ధం చేస్తున్నారని విమర్శించారు. పోలవరం జాతీయ ప్రాజెక్టుగా ఉన్నా పూర్తి మాత్రం కావడంలేదని నిర్వాసితులకు పెండింగ్‌లో ఉన్న రూ.37వేల కోట్ల పరిహారం ఇవ వ్వమంటే ఎత్తు తగ్గిస్తామంటున్నారని ఎత్తు తగ్గించి చేపలు పట్టుకుంటారా అని ఈశ్వరయ్య దుయ్యబట్టారు.

**సంపద పునః పంపిణీ చేయాలి:** కార్పొరేట్ల సంపదను పునః పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో ఆగస్టు 6 నుంచి 15 వరకు దేశవ్యాప్తంగా ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌లోని 28 జిల్లాల్లో ప్రచార కార్యక్రమం చేపడుతున్నామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య తెలిపారు. సెప్టెంబర్ 1వ తేదీన దేశ వ్యాప్తంగా పాలక ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయడానికి ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేస్తున్నామన్నారు.

ఈనెల 30వ తేదీన రైతాంగ సమస్యల పరిష్కారంకోసం ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో ఛలో విజయవాడ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.జాఫర్, జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి, సహాయ కార్యదర్శులు సి.మల్లికార్జున, జె.రాజారెడ్డి, కార్యదర్శివర్గ సభ్యులు బి.కేశవరెడ్డి, రామకృష్ణ, శ్రీరాములు, మల్లికార్జున, నియోజకవర్గ కార్యదర్శి చెన్నరాయుడు, సహాయ కార్యదర్శులు సుల్తాన్, నాగేంద్ర, నాయకులు బసవరాజు, గెన్నే మల్లేసి, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## దారిదోపిడి కేసులో 8మంది అరెస్టు

4 వాహనాలు, రూ.3 లక్షలు స్వాధీనం



**శ్రీకాళహస్తి, జూన్ 24 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి–తిరుపతి జాతీయ రహదారిపై ఈ నెల 15న తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం అంజిమేడు వద్ద రవీంద్రరెడ్డి అనే వేణును బెదిరించి రూ.15 లక్షలు దోచుకున్న కేసులో బుధవారం 8 మందిని అదుపులో తీసుకొని వారి నుంచి నాలుగు వాహనాలను, రూ.3 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎఎస్‌పి అర్లశ్రీనివాసులు మీడియాకు తెలిపారు. రవీంద్ర రెడ్డి రూ.15లక్షలతో తన వాహనంలో పయనిస్తుండగా ముందుగా గుర్తించిన ముఠా దారికాచి కత్తులతో బెదిరించి నగదును అపహరించినట్లు అందిన ఫిర్యాదు మేరకు జిల్లా ఎస్‌పి సుబ్బరాయుడు సంబంధిత అధికారులను కేసుకు సంబంధించి ప్రత్యేక బృందాలను నియమించాలని ఆదేశించారు. ఈ మేరకు రేణిగుంట డియస్‌పి శ్రీనివాస్, ఏర్పేడు సిఐలు శ్రీకాంత్‌రెడ్డిలు సంయుక్తంగా ప్రత్యేక బృందాన్ని నియమించారు. కేసుల ఛేదనలో ఎంతో చాకచక్యం ఉన్న బృందం ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి, రవిప్రకాష్ వారి సిబ్బంది గతంలో నేరాలకు పాల్పడిన వారిని పరిగణలోకి తీసుకొని విచారణ చేపట్టారు. వారి చొరవతో స్వల్ప కాలంలోనే నిందితులను అదుపులో తీసుకున్నారు. ఈ కేసులో మొదటి నిందితులుగా ఓ మహిళ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఆమె కోసం ప్రత్యేక బృందాన్ని నియమించారు. ఈ కేసులు 8మందిని అదుపులో తీసుకున్నట్లు వివరించారు. మొదటి నిందితులు లక్ష్మీకాంతమ్మ పరారిలో ఉండగా అదుపులో తీసుకున్న వారిలో బాలసాల దామోదరం (బంగారుపాళెం), వెంకటరమణ (శ్రీనివాస మంగాపురం), మునియప్ప వెంకటాచలపతి(కోలారు), నారాయణ స్వామి (కోలార్), సయ్యద్ రోషన్ (మొగిలి బంగారుపాళెం), అంజి (గంగవరం చిత్తూరు), గుణశేఖర్ (జీవకోన తిరుపతి), శ్రీనివాసులు (చిల్లకూరు నెల్లూరు జిల్లా) ఉన్నారు. ఈ కేసును ఛేదించటంలో ఏర్పేడు సిఐ శ్రీకాంత్‌రెడ్డి, ఎస్ఐలు శ్రీకాంత్‌రెడ్డి రవి ప్రకాష్, పోలీసులను జిల్లా అధికారులు ప్రశంసించారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
26
గురువారం 25, జూన్ 2026




# ఉర్స్ మహోత్సవాల్లో ఎమ్మెల్యే వంశీకృష్ణ..



**విశాఖపట్నం, జూన్ 24, ప్రభాతవార్త :**

విశాఖ ఓల్డ్‌టౌన్‌లోని హజ్రత్ సయ్యద్ అలీ ఇషాక్ మదనీ ఔలియా (ర.అ) దర్గా 769వ ఉర్స్ మహోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య బుధవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో టిడిపి సౌత్ సమన్వయకర్త సీతంరాజు సుధాకర్, టీడీపీ సీనియర్ నేత నజీర్ తో కలిసి విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

## దర్గా అభివృద్ధికి కీలక హామీలు

రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన వేలాది మంది భక్తుల మధ్య దర్గాలో చాదర్ సమర్పించిన ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రజల శాంతి, సౌభ్రాతృత్వం, సుభిక్షం, అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం దర్గా కమిటీ సభ్యులతో కలిసి ఉర్స్ మహోత్సవాల ఏర్పాట్లను (తరువాయి 8వ పేజీలో)



# రూ. 214 కోట్లతో గేటెడ్ కమ్యూనిటీ, వినోద కేంద్రం

## శంకుస్థాపన చేసిన గంటా, ప్రణవ్ గోపాల్


**మధురవాడ, జూన్ 24, ప్రభాతవార్త:**

పీపీపీ మోడల్ లో రూ. 214 కోట్లతో నిర్మిస్తున్న రెండు ప్రాజెక్టులకు వి.ఎం.ఆర్.డి.ఎ. చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ తో కలసి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఎండాడ లా కాలేజీ రోడ్డులో బుధవా రం శంకుస్థాపన చేశారు. రూ.124 కోట్లతో మిథిలా పురి లే అవుట్, వేపగుంటలలో రెండు గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్మెంట్‌లు, రూ.90 కోట్లతో ఎండాడ లా కాలేజ్ రోడ్డులోని 2.82 ఎకరాల్లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో "వైజాగ్ ఎక్స్ పీరియన్స్ - వర్చువల్ ఎరీనా" పేరుతో వినోద కేంద్రాన్ని నిర్మించనున్నారు. మూడేళ్ల కాలంలో ఈ రెండు ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తాయి. హైదరాబాద్ కు చెందిన గుప్తా ఇన్ ఫ్రా వెంచర్స్ అండ్ కన్ స్ట్రక్షన్స్ సంస్థ ఈ రెండు ప్రాజెక్టులను నిర్మించనుంది. ఈ సందర్భంగా గంటా శ్రీనివాస రావు మీడియాతో మాట్లాడుతూ వర్చువల్ ఎరీనా విశాఖకు తలమాని కం కానుందన్నారు. జులై 8వ తేదీ నుంచి భోగా పురం అంతర్జాతీయ ఎయిర్ పోర్టు అందుబాటులోకి వచ్చాక ఆనందపురం, భీమిలి, మధురవాడ ప్రాంతాల్లో అభివృద్ధి పరుగులు తీస్తుందని చెప్పారు. గూగుల్ డేటా సెంటర్ సహా టీసీఎస్, కాగ్నిజెంట్, ఇన్ఫోసిస్, సిఫీ, వంటి ప్రపంచ ప్రఖ్యాత ఐటీ కంపెనీలు విశాఖకు తరలి వస్తున్నా యని తెలిపారు. హైదరాబాద్, బెంగళూరులకు ధీటు గా విశాఖ ఐటీ హబ్ గా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఐటీసీ, మే ఫెయిర్ వంటి వివిధ 5 స్టార్ హోటళ్లు విశాఖలో ఏర్పాటు కానున్నాయని, వేలాది మంది స్థానిక యువతకు ఉద్యోగ అవకాశా లు వస్తాయ న్నారు. దేశానికొచ్చే పెట్టుబడుల్లో మూడొంతుల పెట్టుబడులు ఆంధ్రప్రదేశ్ కు వస్తుండ గా, అందులో మూడో వంతు విశాఖకు వస్తున్నాయ న్నారు. విశాఖ కు వచ్చే పెట్టుబడుల్లో అత్యధిక శాతం భీమిలికే వస్తున్నాయని పేర్కొన్నారు. వి.ఎం.ఆర్.డి.ఎ. అదనపు కమిషనర్ దాట్ల కీర్తి, కార్యదర్శి మురళీ కృష్ణ, ఓ.ఎస్.డి. కృష్ణ నాయక్, చీఫ్ ఇంజనీర్ వినయ్ కుమార్, సీయూపీ దివ్యలత తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఐటీ హబ్‌గా

# దూసుకుపోతోంది..!

**• రూ.76 వేల కోట్ల పెట్టుబడులు • 1.3 లక్షల ఉద్యోగాల లక్ష్యం**



**(ప్రభాతవార్త -విశాఖపట్నం)**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖపట్నాన్ని దేశంలోనే ప్రముఖ ఐటీ, డేటా సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా భారీ అడుగులు వేస్తోంది. ఏపీఐఐసీ విడుదల చేసిన వివరాల ప్రకారం, జూన్ 2024 నుంచి ఇప్పటివరకు విశాఖలో 28 ఐటీ కంపెనీలకు భూములు కేటాయించగా, మొత్తం రూ.76,424.98 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. వీటి ద్వారా 1,30,948 మందికి ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ప్రాజెక్టులు రూపుదిద్దుకుంటున్నాయి. ఐటీ దిగ్గజ సంస్థలు టీసీఎస్, కాగ్నిజెంట్, ఇన్ఫోసిస్, సత్యా డెవలపర్స్, ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్, సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్, ఐస్ప్రౌట్, ఫెనమ్ పీపుల్ వంటి సంస్థలకు మధురవాడ, కపులుప్పాడ, ఎండాడ, తార్లువాడ ప్రాంతాల్లో భూములు కేటాయించారు. టీసీఎస్‌కు ఐటీ హిల్స్‌లో భారీ క్యాంపస్ కోసం భూములు కేటాయించగా, కాగ్నిజెంట్, ఇన్ఫోసిస్ సంస్థలు కూడా వేలాది ఉద్యోగాల కల్పనకు సిద్ధమవుతున్నాయి.

అదేవిధంగా విజాగ్ మెగా డేటా సెంటర్ పార్క్ మరియు విజాగ్ హైపర్‌స్కేల్ డేటా సెంటర్ పార్క్ ప్రాజెక్టులకు కలిపి రూ.62 వేల కోట్లకు పైగా పెట్టుబడులు రానుండటం విశాఖ ఐటీ రంగానికి కొత్త ఊపును తెచ్చింది. ఈ ప్రాజెక్టులు పూర్తయితే దేశంలోనే అతిపెద్ద డేటా సెంటర్ గమ్యస్థానాల్లో విశాఖ ఒకటిగా నిలిచే అవకాశముంది.

మరోవైపు, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ప్రోత్సాహంగా కృష్ణాపురం ఎంఎస్‌ఎంఈ పార్క్, పెదగంట్యాడ, ముదసర్లోవ, వెంకటాపురం, కంచరపాలెం ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌లు అభివృద్ధి చేస్తున్నారు. ఇప్పటికే కృష్ణాపురం ఎంఎస్‌ఎంఈ పార్క్‌లో 21 సంస్థలకు కేటాయిం పులు జరిగి, రూ.88 కోట్ల పెట్టుబడులతో 1,634 ఉద్యోగాలు సృష్టించనున్నట్లు అధికారులు తెలిపారు.

అలాగే మధురవాడలో కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పీఎం ఏక్తా మాల్ (యూనిటీ మాల్) నిర్మాణానికి రూ.172 కోట్లతో పనులు చేపట్టను న్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే దేశవ్యాప్తంగా ఉన్న హస్తకళలు, స్థానిక ఉత్పత్తులకు విశాఖలో ప్రత్యేక వేదిక లభించనుంది. ఈ భారీ పెట్టుబడులు, పరిశ్రమలు, డేటా సెంటర్లు, ఐటీ సంస్థల రాకతో విశాఖపట్నం దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఐటీ నగరంగా అవతరించబోతోందని పరిశ్రమల వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## సర్ కార్యక్రమం

# విజయవంతం చేయాలి

## విశాఖ పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు చోడే వెంకట పట్టాభిరామ్

**విశాఖపట్నం, జూన్ 24, ప్రభాతవార్త:**

రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ప్రతినెల నాలుగవ బుధవారం పార్లమెంట్ కమిటీ సమావేశం నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ నారా లోకేష్ బాబు గారి ఆదేశాల మేరకు ఈరోజు సాయంత్రం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విశాఖపట్నం పార్లమెంటరీ నియోజకవర్గ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు చోడే వెంకట పట్టాభిరామ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో విశాఖ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు విశాఖ దక్షిణ నియోజకవర్గ ఇన్చార్జ్ సీతమ్మరాజు సుధాకర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముఖ్య ఉద్దేశం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమగ్ర ఓటర్ సర్వే ప్రతి నియోజకవర్గంలో ప్రతి బూత్ స్థాయిలో కార్యకర్తలు అందరూ పాల్గొనాలని తీర్మానించారు. జిల్లా అధ్యక్షుడు పట్టాభిరామ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సర్ కార్యక్రమంలో పాల్గొనాలని ఏ ఒక్క ఓటు అనవసరంగా పోకూడదని కోరారు



అదేవిధంగా ఎన్డీఏ కూటమి 2 ఏళ్ల పాలనలో చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందని కోరారు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ 2002 వాటర్ జాబితా ప్రకారం నేడు సర్ కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఇంటింటికి బిఎల్ఓ తో పాటు పార్టీ నుంచి బిఎల్ఎ కూడా వస్తున్నారని వాళ్ళకి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి లోడగల కృష్ణ, విశాఖ దక్షిణ అసెంబ్లీ ఇంచార్జ్ ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ సీతమరాజు సుధాకర్, బైరెడ్డి పోతన రెడ్డి,ఉపాధ్యక్షులు గోరపల్లి రాము, పొలిమేర సీతారాం, బమ్మిడి ఉమా, బొట్ట వెంకటరమణ, కోట నరేష్, అబ్దుల్ అనీఫ్, అల్తే హేమలత, గరికిన ఎల్లయ్య, అధికార ప్రతినిధులు విల్లూరు భాస్కరరావు, చెట్టుపల్లి గోపి,బుస రాంబాబు, పిడుగు మంగలక్ష్మి, తోట శ్రీదేవి, గుని శెట్టి నాగేశ్వరరావు, కార్యనిర్వహ కార్యదర్శి నక్క చిన్న రాము, గనగల్ల సత్య,దాసరి శివ శంకర్,కని శెట్టి సత్యమ్మ, చుక్క జోగారావు, ఉసిరికాయల డిల్లీశ్వరి,తాడి వేణు కుమారి, బోర అప్పల సూరిబాబు, ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు

# గీతం విద్యార్థికి గాంధీ ఫెలోషిప్



**విశాఖపట్నం, జూన్ 24, ప్రభాతవార్త:**

న్యూఢిల్లీకి చెందిన పిరమల్ ఫౌండేషన్ యువతలో నాయకత్వ లక్షణాలను, సామాజిక బాధ్యతను పెంచడానికి ఏటా ప్రకటించే ప్రతిష్టాత్మక గాంధీ ఫెలోషిప్ ప్రోగ్రామ్‌నకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ హ్యూమా నిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ విద్యార్థిని ఆర్.నివేదిక ఎంపిక య్యారు. గీతంలో ఎమ్.ఏ ఎకనామిక్స్ అభ్యసిస్తున్న నివేదిక ఈ ప్రతిష్టాత్మక ఫెలోషిప్‌నకు నివేదిత ఎంపిక కావడం సామాజిక మార్పు, సమాజ భాగస్వామ్యం, బాధ్యతాయుతమైన నాయకత్వం పట్ల ఆమెకున్న అంకితబావాన్ని ప్రతిభింబిస్తోం దని స్కూల్ (తరువాయి 8వ పేజీలో)

## ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి

# ఫుట్ ఓవర్ బ్రిడ్జి

**ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**



**కొమ్మాది, జూన్ 24, ప్రభాతవార్త:**

చంద్రంపాలెం ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి తీసుకువస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రకటించారు. బ్రిడ్జి పనుల పురోగతిని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ అధికారులు పనుల ప్రగతిని వివరించారు. రూ.3.29 కోట్లతో నిర్మిస్తున్న బ్రిడ్జి వల్ల చంద్రంపాలెం హైస్కూల్ కు వెళ్లే విద్యార్థులతో పాటు జాతీయ రహదారి మధ్య రాకపోకలు సాగించే వేలాది మందికి ప్రజలకు సౌకర్యం చేకూరుతుందని గంటా పేర్కొన్నారు. కార్యక్రమంలో మధురవాడ జోనల్ కమిషనర్ వి.అయ్యప్ప నాయుడు, కూటమి నాయకులు చిక్కాల విజయ్బాబు, గాడు వెంకటప్పడు, నాగోతి సత్యనారాయణ, మాన్యాల సోంబాబు, నాగోతి సూర్యప్రకాష్, కానూరు అచ్యుతరావు, చెట్టుపల్లి గోపీ, బోయి రమాదేవి, పోతిన ప్రసాద్, తమ్మిన సూరిబాబు, ఎస్.ఎం.సి. చైర్మన్ అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాల్లో నిర్లక్ష్యానికి నో ఛాన్స్..

## పెండింగ్ ఫైళ్లపై కమిషనర్ కేతన్ గార్గ్ సీరియస్

**విశాఖపట్నం, జూన్ 24, ప్రభాతవార్త :**

వార్డు సచివాలయాల్లో ప్రజా సేవల విషయంలో నిర్లక్ష్యాన్ని ఏమాత్రం సహించబోమని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ స్పష్టం చేశారు. ఉద్యోగుల లాగిన్‌లలో ఉన్న ఫైళ్లను నిర్ణీత గడువులోనే పరిష్కరించాలని, ఆలస్యం జరిగితే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. బుధవారం మధురవాడ జోన్ పరిధిలోని పరదేశిపాలెంలో ఉన్న 79, 80 నంబర్ల సచివాలయాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్, అక్కడి పరిపాలనా విధానాలు, సిబ్బంది పనితీరు, పెండింగ్ ఫైళ్ల స్థితిగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు, సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, వినతులను నిర్లక్ష్యం చేయకుండా వేగంగా పరిష్కరించాలని, ఈఆర్‌పీ వ్యవస్థలో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పీజీఆర్ఎస్‌లో నమోదయ్యే ఫిర్యాదులను కూడా ఎలాంటి జాప్యం లేకుండా పరిష్కరించాలని అధికారులకు స్పష్టం చేశారు. అదేవిధంగా, సచివాలయ కార్యదర్శులు విధుల నిర్వహణలో క్రమశిక్షణ పాటించాలని, కార్యాలయం వెలుపల విధుల కోసం వెళ్లే సమయంలో డైరీలో పూర్తి వివరాలు నమోదు



చేయాలని ఆదేశించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అన్ని శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం, పారదర్శకత, బాధ్యతాయుతమైన సేవలే ప్రభుత్వ లక్ష్యమని, అధికారులు అదే దిశగా పనిచేయాలని కేతన్ గార్గ్ పేర్కొన్నారు.

# జనతా బజార్ అభివృద్ధికి శ్రీకారం..

## రూ.1.64 కోట్లతో షాపుల పునర్నిర్మాణ పనులకు ఎమ్మెల్యే వంశీకృష్ణ శంకుస్థాపన

**విశాఖపట్నం, జూన్ 24, ప్రభాతవార్త :**

విశాఖ దక్షిణ నియోజకవర్గంలోని జనతా బజార్ ప్రాంత అభివృద్ధికి మరో కీలక ముందడుగు పడింది. 35వ వార్డు పరిధిలోని జనతా బజార్ ఏ-బ్లాక్‌లో ఉన్న దుకాణాల పునర్నిర్మాణ పనులకు రూ.1.64 కోట్ల జీవీఎంసీ నిధులతో దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ బుధవారం శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనతా బజార్‌లో అధిక సంఖ్యలో మధ్యతరగతి, పేద కుటుంబాలకు చెందిన వ్యాపారులు మోటార్ సైకిల్ స్పేర్ పార్ట్స్ వ్యాపారాల ద్వారా జీవనం సాగిస్తున్నారని, వారి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆధునిక సౌకర్యాలతో కూడిన దుకాణాలను నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ పనులు పూర్తయిన తర్వాత వ్యాపారులకు మెరుగైన వసతులు అందడంతో పాటు (తరువాయి 8వ పేజీలో)



# జనతా బజార్ అభివృద్ధికి శ్రీకారం..

(7వ పేజీ తరువాయి)

వ్యాపారాభివృద్ధికి అనుకూల వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. జనతా బజార్‌లో మోటార్ స్పేర్ పార్ట్స్ వ్యాపారాల కోసం 75 దుకాణాలు, స్టేడియం సమీపంలో ఫ్రూట్ మార్కెట్, ఫిష్ మార్కెట్, కూరగాయల మార్కెట్‌ల కోసం మరో 75 దుకాణాలు నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. దీంతో రోడ్లపై జరుగుతున్న వ్యాపారాలు క్రమబద్ధీకరించబడటంతో పాటు ట్రాఫిక్ సమస్యలు కూడా గణనీయంగా తగ్గే అవకాశం ఉందన్నారు. జనతా బజార్‌లోని అన్ని బ్లాకులను దశలవారీగా అభివృద్ధి చేసి ఆధునిక వ్యాపార కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని చెప్పారు. రాబోయే 50 సంవత్సరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా త్వరలోనే నెహ్రూ బజార్‌లో జీవీఎంసీ--వుడా సంయుక్త ఆధ్వర్యంలో నూతన భవనాల నిర్మాణం చేపట్టనున్నట్లు, పూర్ణ మార్కెట్‌ను ఆధునికీకరించనున్నట్లు వెల్లడించారు. దక్షిణ నియోజకవర్గంలో రైతు బజార్ ఏర్పాటుకు ఈ నెలాఖరులో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నామని, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎస్.ఏ. రెహమాన్, 35వ వార్డు అధ్యక్షుడు లెంక త్రినాథ్, దుర్గాలమ్మ గుడి చైర్మన్ కడవల రఘు, నాయకులు అబ్దుల్ సలాం, ఫైజల్, చిన్న రెహమాన్, ఫొంద్రి రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉర్స్ మహోత్సవాల్లో ఎమ్మెల్యే వంశీకృష్ణ..

(7వ పేజీ తరువాయి)

పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మత సామరస్యం, సోదరభావానికి ప్రతీకగా నిలిచిన ఈ దర్గా విశాఖ నగర ఆధ్యాత్మిక వారసత్వంలో ప్రత్యేక స్థానం కలిగి ఉందన్నారు. అన్ని మతాల ప్రజలు కలిసి ఉత్సవాల్లో పాల్గొనడం విశాఖ సంస్కృతికి నిదర్శనమని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని దర్గాలో లిఫ్ట్ సౌకర్యం ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అలాగే ఈ దర్గాను విశాఖలోని ప్రముఖ ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి మరింత ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఉర్స్ మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ హజ్రత్ సయ్యద్ అలీ ఇషాక్ మదనీ ఔలియా (ర.అ) ఆధ్యాత్మిక సందేశాలను భావితరాలకు చేరవేస్తున్న దర్గా కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, ప్రజాప్రతినిధులు, దర్గా కమిటీ సభ్యులు, కూటమి కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకండి

### ఆరిలోవ సీఐ జి ఉమామహేశ్వరరావు

ఆరిలోవ,జూన్ 24, ప్రభాతవార్త



విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాల వల్ల మానసిక, శారీరక ఆరోగ్యం నాశనం అవుతాదని ఆరిలోవ సీఐ ఉమామహేశ్వరరావు అన్నారు. ఈనెల 26న ఇంటర్నేషనల్ డే విగ్నేష్ట డ్రగ్ న్యూస్ అండ్ ఇల్లిసిట్రాస్కింగ్ అనే అంశాన్ని పురస్కరించుకొని బుధవారం తోటగరువు ప్రభుత్వ పాఠశాల మైదానంలో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఐ మాట్లాడుతూ.. మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి.. భవిష్యత్తును కాపాడుకోండి అనే సందేశాన్ని సే నో టు డ్రగ్స్.. అనే సందేశాన్ని యువతకు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ డ్రగ్స్ కు దూరంగా ఉండి చెడు స్నేహాల ప్రభావం డ్రగ్స్ మీద ఎక్కువగా ఉంటుందని కనుక వారికి దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలకు బానిస కాకుండా చదువుపై దృష్టి సారించి మంచి భవిష్యత్తును యువత ఆచరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శాంతిభద్రతల ఎస్సై వై కృష్ణ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎలక్ట్రికల్ స్తంభాన్ని ఢీకొని యువకుడి మృతి

ఆరిలోవ, జూన్ 24, ప్రభాతవార్త:

ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధి డైరీఫారం నుంచి మధురవాడ వైపు బైక్‌పై వెళ్తుండగా జూపార్క్ సమీపంలో ఎలక్ట్రికల్ స్తంభాన్ని ఢీకొట్టి ఓ యువకుడు దుర్మరణం పాలయ్యాడు. ఆరిలోవ శాంతిభద్రతల ఎస్సై వై కృష్ణ తెలిపిన వివరాలు ప్రకారం... చింతపల్లి తాతాజీ (28) అనే యువకుడు నేవల్ క్యాంటీన్ వన్ టౌన్ జాలారిపేటలో నివాసం ఉంటున్నాడు. మంగళవారం రాత్రి హనుమంతువాక జాతీయ రహదారి మీదుగా మధురవాడ వెళ్తుండగా జూ పార్కు వద్ద ఎలక్ట్రికల్ స్తంభాన్ని ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తాతాజీ కి తలకి బలమైన గాయం అవడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ ఆస్పత్రి కు తరలించారు. ఈ కేసు సిఐ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి ఎస్సై వై కృష్ణ దర్యాప్తు చేస్తున్నారు.

## ఒలింపిక్ డే సందరగా సీనియర్ క్రీడా ప్రముఖులకు క్రీడా భారతి ఘన సత్కారం

విశాఖపటరం, జూన్ 24, ప్రభాతవార్త :



ఒలింపిక్ డే సందరంగా క్రీడా భారతి సంఘం ఆధ్వర్యంలో ప్రతేక సనాన కారక్రమం నిర్వహించారు. క్రీడా రంగం, శారీరక దారుఢ్య అభివృద్ధి విశేష సేవలందించిన సీనియర్ క్రీడా ప్రముఖులను ఘనంగా బుధవారం సత్కరించారు. డి. రఘు రామ్ – షటిల్ బ్యాట్మెంటీన్, సిహెచ్.చిన్న బాబు – బాడీ బిల్డింగ్, ఎస్ . దానయ్య ట్రైయాతలాన్ ను సత్కరించారు. ఈ కారక్రమానికి ఆంధప్రదేశ్ రాష క్రీడా భారతి సంఘ అధక్షులు, ఒలింపియన్ ఎం.వి. మాణికాలు ముఖ్య అతిథిగా హాజరై సన్మానితులను సేవలను ప్రశంసించారు. యువతలో క్రీడాస్ఫూర్తి, ఒలింపిక్ విలువలను పెంపొందించవలసిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ఈ కారక్రమంలో క్రీడా భారతి విశాఖపటం జిల్లా కార్యదర్శి ఆర్. వెంకటరావు, జాతీయ క్రికెట్ క్రీడాకారుడు రామకృష్ణ, ఆంధప్రదేశ్ రాష్ట్ర ట్రైయాతలాన్ అసోసియేషన్ కోశాధికారి సిహెచ్ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు. సీనియర్ క్రీడాకారుల విజయాలు యువతకు స్ఫూర్తిదాయకమని, సమాజంలో క్రీడా సంస్కృతి అభివృద్ధి వారి పాత్ర ఎంతో ముఖమని వారు పేర్కొన్నారు.

VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

CHANGE OF NAME

★ WE, JYOTHI KALLA & VEERA VENKATA SATYANARAYANA MURTHY KALLA parents of VANSHIKA VAISHNAVII KALLA previously my daughter name was called VAISHNAVI KALLA R/O 6-17-9, LIG-15,1ST FLOOR, LAKSHMI NIVASAM, EAST POINT COLONY, VISAKHAPATNAM now changed my daughter name from VAISHNAVI KALLA to VANSHIKA VAISHNAVII KALLA. Henceforth my daughter will be called as VANSHIKA VAISHNAVII KALLA for all purposes. (Ro.No. 11973)

★ I, KOLLIMALLA SIVA S/O KOLLIMALLA RAMANA previously called KOLLIMALA SIVA R/O 49-53-11/1, BALAYYA SASTRI LAYOUT, BALAJI HILLS, VISAKHAPATNAM, now changed my name from KOLLIMALA SIVA to KOLLIMALLA SIVA. Henceforth I will be called as KOLLIMALLA SIVA for all purposes. (Ro.No. 11873)

★ I, Barre Sudhakar, S/o Barre Prakash Rao, R/o 1-27, Rajala Village, Near Church, Rambilli Mandalam, PO: Murakada, DIST: Anakapalli, Andhra Pradesh-531061, have changed my name to Barre Sammu Vaelens for all purposes. (Ro.No. 11790)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# కేజీహెచ్ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ దిశగా అడుగులు..

విశాఖపట్నం, జూన్ 24, ప్రభాతవార్త :

ఉత్తరాంధ్ర ప్రజల ఆరోగ్యానికి ప్రధాన కేంద్రంగా ఉన్న కింగ్ జార్జ్ ఆసుపత్రి (కేజీహెచ్)లో సేవల నాణ్యతను మరింత మెరుగుపర్చేందుకు, ఇప్పటికే ఉన్న మౌలిక వసతులను సమర్థవంతంగా వినియోగించేందుకు ప్రత్యేక అధ్యయనం చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశించారు. నైపుణ్యం కలిగిన సంస్థ ద్వారా రెండు వారాల్లో అధ్యయనం పూర్తి చేసి నివేదిక సమర్పించాలని జీవీఎంసీ అధికారులను సూచించారు. బుధవారం కేజీహెచ్‌లో నిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ (హెచ్‌డీఎస్) సమావేశంలో కలెక్టర్, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌తో కలిసి పలు కీలక అంశాలపై సమీక్ష నిర్వహించారు. కేజీహెచ్ అభివృద్ధికి సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించేందుకు ఈ అధ్యయనం ఉపయోగపడుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. సమావేశంలో కేజీహెచ్‌లో గేట్ పాస్ విధానాన్ని

### సేవల నాణ్యత పెంపుపై కలెక్టర్ ఫోకస్

పునరుద్ధరించి సమర్థవంతంగా అమలు చేయాలని, మొదట ప్రధాన వార్డుల్లో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టి తర్వాత అన్ని విభాగాలకు విస్తరించాలని ఆదేశించారు. అలాగే ఫైర్ సేఫ్టీ, ఆక్సిజన్ ప్లాంట్ల వినియోగం, గైనకాలజీ సేవల విస్తరణ, పాథాలజీ విభాగంలో నాణ్యత మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, కేజీహెచ్ ఉత్తరాంధ్ర ప్రజలకు ఆరోగ్య ప్రదాయినిగా గుర్తింపు పొందిందని, వైద్యులు, విభాగాధిపతులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ఆసుపత్రిపై తప్పుడు ప్రచారాలకు తావివ్వకుండా సేవల నాణ్యతను పెంచాలని సూచించారు. సమావేశంలో రూ.43.70 కోట్ల వ్యయంతో 14 అభివృద్ధి ప్రాజెక్టులకు సంబంధించిన ప్రతిపాదనలపై సుదీర్ఘంగా చర్చించారు. యూజీడీ



నెట్‌వర్క్, కొత్త ఓపీ బ్లాక్, ఆర్థో ఐసీయూ, ఎంసీహెచ్ బ్లాక్, లిఫ్టుల ఏర్పాటు, ఆధునిక వైద్య పరికరాలు, అంతర్గత రహదారులు, విద్యుదీకరణ, ఫైర్ సేఫ్టీ, రవాణా సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలు ఇందులో ఉన్నాయి.

కేజీహెచ్‌ను మరింత ఆధునిక వైద్య సేవల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అధికారులు, వైద్యులు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు.

# అల్లూరి మన్యం జిల్లాలో కల్తీ సరుకులు, ఎక్స్పైరీ వంట నూనెలపై ప్రత్యేక నిఘా పెట్టాలి

- వారపు సంతలలోనూ విస్తృత తనిఖీలు నిర్వహించాలి
- ఎమ్మెల్సీ డా.కుంభా రవిబాబు

విశాఖపట్నం జూన్ 24 ప్రభాత వార్త :



అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లాలో గిరిజన ప్రాంతాల్లో కల్తీ ఆహార పదార్థాలు, గడువు ముగిసిన (ఎక్స్పైరీ) వంట నూనెల విక్రయాలు జరుగుతున్నాయనే ఫిర్యాదులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ డాక్టర్ .కుంభా రవిబాబు పేర్కొన్నారు.గిరిజనుల ఆరోగ్యం, ప్రాణాలతో చెలగాటమాడే ఇటువంటి అక్రమ వ్యాపారాలపై ప్రభుత్వం, ఆహార భద్రత శాఖ, సివిల్ సప్లైస్ సంబంధిత అధికారులు వెంటనే దృష్టి సారించి ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.ముఖ్యంగా జిల్లాలో నిర్వహించే వారపు సంతలలో ఎటువంటి నాణ్యత ప్రమాణాలు లేకుండా విక్రయిస్తున్న ఆహార పదార్థాలు, గడువు ముగిసిన వంట నూనెలు, కల్తీ సరుకులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కోరారు. వారపు సంతలు గిరిజనుల ప్రధాన కొనుగోలు కేంద్రాలు కావడంతో అక్కడ విక్రయించే వస్తువుల నాణ్యతను అధికారులు క్రమం తప్పకుండా పరిశీలించాలని అన్నారు.మారుమూల గిరిజన గ్రామాల్లోని కిరాణా దుకాణాలు, హోల్‌సేల్ వ్యాపార కేంద్రాలు, రేషన్ దుకాణాలు, వారపు సంతలలో విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించి కల్తీ సరుకులు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని, ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో ఆహార భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని ఎమ్మెల్సీ కుంభా రవిబాబు అన్నారు.గిరిజనుల ఆరోగ్యం, ప్రాణాల పరిరక్షణ కోసం అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# గాయత్రి మాత ఆశీస్సులతో హరిత విశాఖ కోసం హోమం

### మూడో విడత మొక్కల నాటకం

పిఎం పాలెం, జూన్ 24, ప్రభాతవార్త :

శ్రీ గాయత్రి దేవి జన్మదినోత్సవం సందర్భంగా దాసరి శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో బుధవారం గాయత్రి సేవాపీఠం సభ్యులు ప్రత్యేక గాయత్రి హోమం నిర్వహించారు. విశాఖ మహానగరం హరితభరితంగా, ఆధ్యాత్మిక కాంతులతో వెలుగొందాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. హోమం అనంతరం హరితహారం కార్యక్రమంలో భాగంగా మూడో విడత మొక్కల నాటకం నిర్వహించారు. సర్దార్ గౌతు లచ్చన్న హౌసింగ్ సొసైటీ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో సొసైటీ నిర్వాహక సభ్యులు నారాయణ, కృష్ణయ్య, జేడీ ఫౌండేషన్ ప్రతినిధులు, సాయి జయంతి సేవా సంస్థకు చెందిన డాక్టర్ లచ్చయ్య, జీఐసీఈ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి. రమణ, కొణతాల రమణ



ప్రసాద్, బాబు తదితరులు పాల్గొని పూల మొక్కలను నాటారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. ఆధ్యాత్మికతతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది.

# రొటరీ క్లబ్ ఆఫ్ విజాగ్ డైమండ్స్‌కు జిల్లా 3020 అవార్డుల వేడుకలో 19 అవార్డులు

విశాఖపట్నం జూన్ 24 ప్రభాత వార్త :



రొటరీ క్లబ్ ఆఫ్ విజాగ్ డైమండ్స్ జిల్లా 3020 అవార్డుల కార్యక్రమంలో మొత్తం 19 అవార్డులను (వ్యక్తిగత మరియు క్లబ్ విభాగాలలో) సాధించి విశేష ప్రతిభ కనబరిచింది. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు రొటేరియన్ ఎస్. కామేశ్వర రావు గారు గోల్డ్ కేటగిరీలో ఉత్తమ అధ్యక్షుడు అవార్డును అందుకున్నారు. క్లబ్ నిర్వహించిన రెండు ప్రధాన సేవా కార్యక్రమాలకు జిల్లా స్థాయిలో గుర్తింపు లభించి, వాటికి కూడా ప్రత్యేక అవార్డులు దక్కాయి. అలాగే రొటేరియన్ జి. రాంబాబు గారు మరియు రొటేరియన్ ఎస్. కామేశ్వరరావు గారు ఒక్కొక్కరు రూ.1 లక్ష చొప్పున జూబ్లీ నిధికి విరాళం అందించి, జిల్లా 3020 నుండి ప్రత్యేక సత్కారం మరియు అవార్డులు అందుకున్నారు. రొటేరియన్ కెప్టెన్ ఆర్.ఎస్. కాళీ ప్రసాద్ గారు జిల్లా 3020 అభివృద్ధికి అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా రెండు అవార్డులు అందుకున్నారు. ఈ విజయాలు రొటరీ క్లబ్ ఆఫ్ విజాగ్ డైమండ్స్ సభ్యుల సేవా తపన, అంకితభావం మరియు నాయకత్వానికి నిదర్శనంగా నిలిచాయి.

# టీబీ నిర్మూలనకు అవగాహనే ఆయుధం..

### మధురవాడ పీహెచ్‌సీలో 'టీబీ ముక్త్ భారత్' సదస్సు

పిఎం పాలెం, జూన్ 24, ప్రభాతవార్త :

క్షయవ్యాధి (టీబీ) నిర్మూలన లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'టీబీ ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా మధురవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్‌ఎం విద్యార్థినులు అవగాహన సదస్సు నిర్వహించారు. టీబీ వ్యాధి నివారణ, ముందస్తు గుర్తింపు, చికిత్సపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దీపికా దేవి మాట్లాడుతూ, 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, ధూమపానం, మద్యపానం అలవాట్లు ఉన్నవారు, మధుమేహ వ్యాధిగ్రస్తులు, ఇటుక బట్టీల కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, కాలుష్య ప్రాంతాల్లో నివసించే వారు టీబీ వ్యాధి నిర్ధారణ కోసం తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. త్వరలో మధురవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రభుత్వం హ్యాండ్‌హెల్డ్ ఎక్స్‌రే యంత్రాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పరికరం ద్వారా అర్హులైన వారికి వేగంగా ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించనున్నామని చెప్పారు. అలాగే ఎక్స్‌రే నివేదికలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికత ద్వారా విశ్లేషించి వ్యాధిని ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుందని వివరించారు. టీబీ లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించి



పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధిని పూర్తిగా నయం చేసుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టీబీ ల్యాబ్ సూపర్వైజర్ వీరబ్రహ్మం, రమణ, సురేష్, కృష్ణ, అనూష తదితరులు పాల్గొన్నారు. ప్రజల్లో టీబీపై అపోహలు తొలగించి, ముందస్తు పరీక్షల ప్రాముఖ్యతను తెలియజేశారు.

# ఆంధ్రా యూనివర్సిటీ స్పెషల్ డ్రైవ్ పరీక్షలు వాయిదా

### వివిధ కోర్సుల పరీక్షలకు కొత్త తేదీలు ప్రకటించిన యూనివర్సిటీ

ఆంధ్రా యూనివర్సిటీ, జూన్ 24 ప్రభాతవార్త

ఆంధ్రా యూనివర్సిటీ నిర్వహించనున్న స్పెషల్ డ్రైవ్ పరీక్షలను వాయిదా వేస్తూ కొత్త షెడ్యూల్‌ను విడుదల చేస్తూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ టి. చిట్టిబాబు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రకటన ప్రకారం జూన్ 26, 2026న నిర్వహించాల్సిన పలు కోర్సుల స్పెషల్ డ్రైవ్ పరీక్షలు పరిపాలనా కారణాల రీత్యా వాయిదా పడ్డాయి తెలియ జేశారు . బి.ఆర్క్, బి.టెక్, బి.టెక్ఎం.టెక్, ఎం.టెక్, ఎం.ప్లానింగ్, ఎంఎస్సీ, బి.ఫార్మసీ, ఎం.ఏ., ఎంబీఏ, ఎం.కాం, ఎంహెచ్ఆర్ఎం, ఎంసీఏ, మూడేళ్ల ఎల్.ఎల్.బి, ఐదేళ్ల బి.ఎ. ఎల్.ఎల్.బి, ఎల్.ఎల్.ఎం, బి.ఎడ్ కోర్సులకు సంబంధించిన ప్రత్యేక డ్రైవ్ పరీక్షలు తొలుత జూన్ 26న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించాల్సి ఉండగా, ఇప్పుడు కొత్త తేదీలకు మార్చారు.

**కొత్త పరీక్ష తేదీలు ఇలా.......**

బి.ఆర్క్ -- జూలై 22, 2026
బి.టెక్, బి.టెక్ఎం.టెక్ -- జూలై 22, 2026
ఎంఎస్సీ (అన్ని కోర్సులు) -- జూన్ 30, 2026
బి.ఫార్మసీ -- జూలై 15, 2026
ఎం.ఏ., ఎంబీఏ, ఎం.కాం, ఎంహెచ్ఆర్ఎం – జూలై 6, 2026
ఎంసీఏ -- జూలై 6, 2026
మూడేళ్ల ఎల్.ఎల్.బి, ఐదేళ్ల బి.ఎ. ఎల్.ఎల్.బి, ఎల్.ఎల్.ఎం -- ఆగస్టు 5, 2026
బి.ఎడ్ (ఒక సంవత్సరం), బి.ఎడ్ -- జూలై 3, 2026

పరీక్ష తేదీ మాత్రమే మారిందని, పరీక్ష సమయాల్లో ఎలాంటి మార్పు లేదని అధికారులు తెలిపారు. అన్ని పరీక్షలు యథావిధిగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు . విద్యార్థులు తాజా షెడ్యూల్‌ను గమనించి, కొత్త తేదీలకు అనుగుణంగా పరీక్షలకు సిద్ధం కావాలని ఆంధ్రా యూనివర్సిటీ పరీక్షల విభాగం సూచించింది.

# 'మాటా మంతి'తో ప్రజలకు భరోసా..

విశాఖపట్నం, జూన్ 24, ప్రభాతవార్త :

విశాఖ దక్షిణ నియోజకవర్గ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి వేగవంతమైన పరిష్కారం చూపే లక్ష్యంతో ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం "మన దక్షిణ నియోజకవర్గం -- మాటా మంతి" కార్యక్రమం జగదాంబ సూర్యబాగ్‌లోని సౌత్ జోనల్ కార్యాలయంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలు తమ సమస్యలు, వినతులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత శాఖల అధికారులు వినతులను స్వీకరించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని



పరిష్కరించేందుకు అన్ని శాఖల అధికారులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి వారం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి

### సమస్యల పరిష్కారమే లక్ష్యం: ఎమ్మెల్యే వంశీకృష్ణ

త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు ఒకే చోట అందుబాటులో ఉండటంతో ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం తగ్గుతుందని, సమస్యల పరిష్కార ప్రక్రియ మరింత సులభతరం అవుతుందని ఎమ్మెల్యే వివరించారు. ప్రజల సంక్షేమం, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డీఆర్వో దిలీప్ చక్రవర్తి, ఎంఆర్వో లచ్చపాత్రుడు, ఈస్ట్ ఏసీపీ కె. లక్ష్మణమూర్తి, ఏఎస్ఓ శ్రీహరి, జీవీఎంసీ, విద్యుత్, పారిశుద్ధ్య శాఖల అధికారులు పాల్గొని ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. ప్రజలు పెద్ద ఎత్తున హాజరై తమ సమస్యలకు పరిష్కారం కోరారు.

# గీతం విద్యార్థికి గాంధీ ఫెలోషిప్

(7వ పేజీ తరువాయి)

ఆఫ్ హ్యూమానిటీస్ డైరక్టర్ డాక్టర్ సుష్మారాజ్ పేర్కొన్నారు. గాంధీ ఫెలోషిప్ అనేది 23 నెలల పాటు సాగే ఒక పరివర్తనాత్మక నాయకత్వ ప్రయాణమని, ఇది యువ నాయకులను క్షేత్రస్థాయిలో పనిచేసేలా శక్తివంతం చేయడానికి, భారతదేశం అంతటా ప్రభుత్వ వ్యవస్థలను బోలపేతం చేయడానికి దోహద పడుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా నివేదితను అభినం దించడమే గాక, ఆమె ఈ ఫెలోషిప్ ద్వారా అర్థవంతమైన సేవలు అందిస్తూ, కరుణామయమైన, సమర్థవంతమైన నాయుకురాలిగా ఎదుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఎల్.వీ. నగర్‌లో శివాలయ నిర్మాణానికి శంకుస్థాపన



గాజువాక, జూన్ 24,ప్రభాతవార్త :

జీవీఎంసీ 70వ వార్డు పరిధిలోని ఎల్.వీ. నగర్ కాలనీలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శివాలయ నిర్మాణానికి శంకుస్థాపన మహోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ శంకుస్థాపన చేశారు. కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించే ఆలయ నిర్మాణానికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని ఆయన ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, స్థానిక వైకాపా నేతలు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గాజువాక గ్రంథాలయాన్ని సందర్శించిన పౌర గ్రంథాలయాల డైరెక్టర్ కృష్ణమోహన్



గాజువాక, జూన్ 24, ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయాల సంచాలకులు ఏ. కృష్ణమోహన్ బుధవారం గాజువాక శాఖా గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పుస్తకాలను పరిశీలించిన ఆయన, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో మాట్లాడి వారి అవసరాలను అడిగి తెలుసుకున్నారు. చదువరులు కోరిన పుస్తకాలను త్వరలోనే అందజేస్తామని, పుస్తక పఠనంతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మాట్లాడుతూ.. విద్యార్థులు కోరిన విధంగా అదనపు కుర్చీలను ఏర్పాటు చేస్తామని, వారి ప్రగతికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకుని ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని సంస్థ సెక్రటరీ బుర్రి కుమార్ రాజు పిలుపునిచ్చారు. గ్రంథాలయాన్ని చక్కగా నిర్వహిస్తున్న అధికారిణి బి. సూర్యకళ పనితీరును డైరెక్టర్ కృష్ణమోహన్ ప్రత్యేకంగా ప్రశంసించారు.

## హౌసింగ్ లో అనర్హులను గుర్తించండి: గంటా ఆదేశం



ఆరిలోవ,జూన్ 24, ప్రభాతవార్త

నియోజకవర్గంలో హౌసింగ్ లో అనర్హులను గుర్తించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశించారు. ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో బుధవారం హౌసింగ్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. సైబర్ వ్యాలీ, బక్కన్నపాలెం, ఓజోన్ వ్యాలీ, హుద్ హుద్ తదితర ఇళ్లల్లో లబ్ధిదారులు కాకుండా అనర్హులు ఉంటున్నారని ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. కొందరు వ్యక్తులు సిండికేట్ గా మారి ఒకొక్కరి చేతుల్లో 4 నుంచి 5 ఇళ్లు ఉంచుకోవడం వల్ల ప్రభుత్వ ఆశయం దెబ్బతింటోందని పేర్కొన్నారు. వారం రోజుల సమయంలో తనిఖీ నివేదిక అందజేయాలని, అనంతరం ఆయా ఇళ్లను సందర్శిస్తానని వెల్లడించారు. త్వరితగతిన తనిఖీలు పూర్తి చేయడానికి హౌసింగ్ అధికారులకు సహకరించాలని మధురవాడ జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడిని ఆదేశించారు. తంగుడుబిల్లి, గిడిజాలలో పెద్ద సంఖ్యలో నిర్మించిన ఒక సెంటు ఇళ్లలో మౌలిక సౌకర్యాలు లేని కారణంగా ఎవరూ ఉండే పరిస్థితి లేదన్నారు. భీమిలి ఇంచార్జ్ చిక్కాల విజయ్ బాబు, హౌసింగ్ పీడీ సూరిబాబు, డీఈ రామకృష్ణ, ఏఈలు సూర్యప్రకాష్, శ్యాంసుందర్, శేషబాబు, ఉదయ్ కుమార్, వెంకటేష్ పాల్గొన్నారు.




## అనుమతి లేకుండా పాడి చెత్త కొనుగోలు యత్నం.. ఇద్దరికి జరిమానా



గూడెం కొత్తవీధి, జూన్ 24, (ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని హైస్కూల్ వద్ద అనుమతి లేకుండా పొడి చెత్త (పాత పుస్తకాలు) కొనుగోలు చేయడానికి వచ్చిన ఇద్దరు వ్యక్తులను గ్రామ పంచాయతీ సిబ్బంది బుధవారం గుర్తించి అడ్డుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఎస్.డబ్ల్యు.ఎం నిబంధనలు--2026 ప్రకారం తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా నిర్వహించి, పొడి చెత్తను మండల పరిషత్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న స్వచ్ఛ రథం ద్వారా మాత్రమే విక్రయించాలని అధికారులు తెలిపారు. అయితే చింతపల్లి ప్రాంతం నుంచి బొలెరో వాహనంలో వచ్చిన ఇద్దరు వ్యక్తులు హైస్కూల్‌లో పాత పుస్తకాలు కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తుండగా, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు స్వచ్ఛ రథం ఆపరేటర్ పంద్ర పౌల్ ఆధ్వర్యంలో వారిని పట్టుకున్నారు. వారు ఎలాంటి కొనుగోలు చేయకముందే అధికారులు అడ్డుకోవడం జరిగింది. అనంతరం వారికి జరిమానా విధించి భవిష్యత్తులో పొడి చెత్త కొనుగోలు లేదా విక్రయం తప్పనిసరిగా స్వచ్ఛ రథం ద్వారానే జరగాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించి వారిని విడిచిపెట్టారు.

## మాతృ వందన యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పాడేరు,జూన్24,ప్రభాతవార్త:



భారత ప్రభుత్వం మహిళలు, శిశువుల ఆరోగ్య పరిరక్షణ, పోషకాహార భద్రత మరియు సంక్షేమం కోసం ప్రధాన్ మంత్రి మాతృ వందన యోజన పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, పోషకాహారం, శిశు సంరక్షణను మెరుగుపరచడం ఈ పథకం యొక్క ప్రధాన ఉద్దేశం అని జిల్లా మహిళాశిశు సంక్షేమ, సాధికారత అధికారి(ఎఫ్ఏసి)ఝాన్సీరాం పడాల్ పేర్కొన్నారు.

**పథకం ముఖ్య లక్ష్యాలు:**

-గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం ,ప్రసవానికి ముందు, తర్వాత సరైన పోషకాహారం తీసుకునేలా ప్రోత్సహించడం. - తల్లి ,శిశు మరణాల రేటును తగ్గించడంతో పాటు బరువు తక్కువ పిల్లల శాతాన్ని తగ్గించడం. -ప్రభుత్వ ఆసుపత్రులలో సంస్థాగత ప్రసవాలను ప్రోత్సహించడం. -గర్భధారణ సమయంలో ఉపాధి కోల్పోవడం వల్ల కుటుంబాలపై పడే ఆర్థిక భారాన్ని కొంతవరకు తగ్గించడం. జరుగుతుందన్నారు.అందించే ఆర్థిక సహాయం -- వివరాలు: -ఈ పథకం కింద అర్హులైన మహిళలకు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ విధానంలో నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే నగదు జమ చేయబడుతుందన్నారు

**మొదటి సజీవ శిశువు కోసం:**

- ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని రెండు విడతలలో అందిస్తారు.

-మొదటి విడత: ఏఎన్‌సి పరీక్షల తర్వాత మూడు వేలు, రెండవ విడతలి: బిడ్డ పుట్టిన తర్వాత నమోదు అవసరమైన టీకాలు వేయించిన అనంతరం రెండు వేల రూపాయలు

-రెండవ సంతానంగా ఆడపిల్ల జన్మిస్తే, ఆడపిల్లల సంరక్షణకు ప్రత్యేకంగా ఆరు వేల వరకు ప్రోత్సాహక సహాయం నేరుగా అందుతుందన్నారు.. ఈ నగదును పొందుటకు శిశువు జనన ధృవీకరణ పత్రాన్ని సమీప అంగన్‌వాడీ కేంద్రంలో సమర్పించాల్సి ఉంటుందన్నారు.

**కావలసిన అర్హతలు, సమర్పించాల్సిన పత్రాలు:**

భారత పౌరురాలైన ప్రతి గర్భిణీ స్త్రీ ,పాలిచ్చే తల్లి ఈ పథకానికి అర్హులు. దరఖాస్తుదారులు తమ సమీప అంగన్‌వాడీ కేంద్రం లేదా ఆరోగ్య కేంద్రంలో క్రింది పత్రాలతో నమోదు చేసుకోవాలన్నారు.

-ఆధార్ కార్డు -బ్యాంకు ఖాతా వివరాలు (పాస్ బుక్) -గర్భధారణ నమోదు పత్రం ( ఏంసి పి కార్డ్)

-మొబైల్ నంబర్ -నివాస, ఆదాయ ధృవీకరణ పత్రాలు -శిశు జనన ధృవీకరణ పత్రం (రెండవ సంతానం ఆడపిల్ల అయినప్పుడు / అవసరమైతే) -అంగన్‌వాడీ కేంద్రంలో సమర్పించిన దరఖాస్తులను పత్రాలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో ధృవీకరించిన అనంతరం, ఆర్థిక సహాయం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయబడుతుందన్నారు. కావున, అల్లూరి సీతారామ రాజు జిల్లాలోని అర్హులైన గర్భిణీ స్త్రీలు ,పాలిచ్చే తల్లులందరూ ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ప్రభుత్వం అందించే ఆర్థిక భరోసాను పొందాలని జిల్లా మహిళా, శిశు సంక్షేమ, సాధికారత శాఖ ఝాన్సీరాం పడాల్ తెలిపారు.

## పెదబయలు గురుకుల బాలుర కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తులు

పాడేరు,జూన్24,ప్రభాతవార్త:

పెదబయలు గిరిజన గురుకుల బాలుర కళాశాలలో జూనియర్ ఇంటర్ ప్రవేశాలకు గిరిజన విద్యార్థుల నుంచి దరఖాకస్తులు ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ కేశవరావు బుదవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బైపిసి- 40 ఎంపీసీ-40 సిఇసి-40 హెచ్ఇసి-40,వొకేషనల్ -40 సీట్లు భర్తీ చేయనున్నట్లు ఆసక్తి గల గిరిజన అభ్యర్థులు నేరుగా ఈనెల 29వ తేదీ కళాశాలకు వచ్చి సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు.

## ప్రభుత్వ యాప్‌ను ప్రతి ఒక్కరు డౌన్లోడ్ చేసుకోవాలి



పాడేరు,జూన్24,ప్రభాతవార్త:

రైతన్న మీకోసం" అనే కార్యక్రమంలో భాగంగా పాడేరు మండలం చింతగొంది గ్రామంలో క్షేత్రస్థాయిలో వెళ్ళి రైతులకు డిజిటల్ సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన యాప్ ను ప్రతి ఒక్కరు డౌన్లోడ్ చేసుకోవాల్సిందిగా జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.బి.ఎస్. నందు పిలుపు నిచ్చారు.ఈ యాప్ ద్వారా పంటల నిర్వహణ, తెగుళ్లు నివారణ, ఎరువులు, మార్కెట్ ధరలు, వాతావరణ సమాచారం, ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, పంటల బీమా వివరాలు ఇంటినుంచే తెలుసుకోవచ్చు ఆయన అన్నారు. పంట నమోదు యాప్ లో నమోదు చేసి అధికారులకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో డిడిఏ వైవి రమణ రావు ,మండల వ్యవసాయ అధికారి ఈ.ఆర్.ఏ. శ్రీనివాస్ ఏఈఓ పార్వతి,నాయుడు అగ్రికల్చరల్ అసిస్టెంట్ రంజిత్ కుమార్, అధిక సంఖ్యలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## 'పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసింది రాజశేఖర్ రెడ్డే'



డుంబ్రిగుడ, జూన్ 24, ప్రభాతవార్త:

ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు విప్లవాత్మకమైన మార్పులు చేసి పర్యాటకం అభివృద్ధి చేసిన ఘనత డాక్టర్ వైఎస్ రాజశేఖర్రెడ్డిదే నని ఎమ్మెల్సీ డాక్టర్ కుంభరవిబాబు అన్నారు. బుధవారం పర్యాటక కేంద్రమైన చాపరాయిలో సందర్శించిన ఆయన మాట్లాడుతూ పర్యాటక ప్రదేశాలు అభివృద్ధి చెందితే ఆయా చుట్టుపక్కల గ్రామాలు అభివృద్ధి చెందుతాయని గట్టిగా నమ్మిన గోప్ప నాయకుడు వైఎస్ రాజశేఖర్రెడ్డి అన్నారు. పర్యాటకం ద్వారా వచ్చే ఆదాయంలో 20 శాతం ఆయా పంచాయితీ పరిధిలోని గ్రామాల అభివృద్ధికి కేటాయించేవారు అన్నారు. ఆయన వెంట వైసీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పాంగి చిన్నరావు, పార్టీ ఎస్టీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి అప్పాలు, అరకులోయ ఎంపీటీసీ దురియా ఆనంద్ కుమార్, సీనియార్ నాయకులు ఎస్ భాస్కర్రావు, రాందాస్ పాల్గొన్నారు.

## తండ్రికి అంతిమ వీడ్కోలు పలికిన కుమార్తెలు

### కొడుకు లేని చోట కూతుళ్లే కర్తవ్యాన్ని నిర్వర్తించిన హృదయవిదారక ఘటన

### వీఆర్వో వసుపరి లింగాలకు కన్నీటి నివాళి



గూడెంకొత్త వీధి, జూన్ 24 ,(ప్రభాతవార్త):

మండలంలో వీఆర్వోగా పనిచేస్తున్న వసుపరి లిం గాలు అనారోగ్యంతో గత కొద్ది రోజులుగా బాధపడుతూ విశాఖలోని గీతం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన విషయం తెలిసిందే. అయితే వసుపరి లింగాలు, అన్నపూర్ణ దంపతులకు రమ్య భారతి, రజిని అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. లింగాలు భార్య అన్నపూర్ణ అనారోగ్యంతో 2014 సంవత్సరంలో మరణించారు. అప్పటి నుంచి లింగాలు తన ఇద్దరు కుమార్తెలను ఎంతో ప్రేమగా పెంచి పెద్ద చేశారు. లింగాలకు కుమారుడు లేకపోవడంతో, ఆయన మరణానంతరం కుమార్తెలైన రమ్య భారతి, రజినిలే తండ్రి పాడె మోసి, తలకొరివి పెట్టి అంత్యక్రియల బాధ్యతలను నిర్వర్తించారు. ఈ హృదయవిదారక దృశ్యాన్ని చూసిన గ్రామస్తులు, బంధువులు కన్నీరు మున్నీరయ్యారు. బుధవారం లక్కవరపేట గ్రామంలో నిర్వహించిన అంత్యక్రియలకు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, అభిమానులు, రెవెన్యూ సిబ్బంది, పోలీసు సిబ్బంది హాజరై వసుపరి లింగాలకు ఘనంగా నివాళులర్పించారు.

## స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యంతో జర్రెలలో స్వచ్ఛ పథం కార్యక్రమం



గూడెం కొత్తవీధి, జూన్ 24, (ప్రభాతవార్త):

మండలం జర్రెల పంచాయతీలో బుధవారం ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో ఆధ్వర్యంలో స్వచ్ఛ పథం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పొత్తూరు విష్ణుమూర్తి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ పథం కార్యక్రమం ద్వారా గ్రామాలు, రహదారులు, ప్రజా ప్రదేశాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరిచే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణ ఆంధ్ర లక్ష్య సాధనలో భాగంగా ప్రతి బుధవారాన్ని స్వచ్ఛ పథం దినంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా రోడ్ల పక్కన ఉన్న చెత్త, పిచ్చి మొక్కలు, కంపచెట్లను తొలగించి, డ్రైనేజీలను శుభ్రపరిచారు. సేకరించిన చెత్తను ప్రాసెసింగ్ కేంద్రాలకు తరలించి, ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేసి రీసైక్లింగ్‌కు పంపిస్తున్నట్లు తెలిపారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు వ్యాధుల వ్యాప్తి తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లోవకుమారి, అడపా విష్ణుమూర్తి, సీనియర్ నాయకులు రాజారావు, సంతోష్, పెసా సభ్యులు భగవాన్, ధర్మరాజు, స్వామినాధం, కొండబాబు, సీహెచ్. రవి, ఎంఎన్ఆర్ఈజీఎస్ అధికారులు, టీఏ, వీఆర్పీ రాజేశ్వరి, సంజీవరావు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మెగా జాబ్‌మేళా విజయవంతం



పాడేరు,జూన్ 24,ప్రభాతవార్త:

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ,జెకెసి వారి ఆధ్వర్యంలో బుధవారం జరిగిన మెగా జాబ్ మేళాను జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ యువత శాస్త్ర సాంకేతిక రంగాలలో ముందుండాలని, టెక్నాలజీకి అనుకూలంగా వివిధ నైపుణ్యాలను అలవర్చుకోవాలన్నాపోటీ పరీక్షలలో ప్రతిభ చాటాలని, ఉద్యోగం ఎంత దూరంలో వచ్చిన, తప్పనిసరిగా జాయిన్ అవ్వాలని జేసి సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వనుము చిట్టబ్బాయి మాట్లాడుతూ యువతి యువకులు కమ్యూనికేషన్ స్కిల్స్ ను అభివృద్ధి చేసుకోవాలని, తరచూ వివిధ రకాల ఇంటర్వ్యూలకు హాజరు అవ్వాలని సూచించారు. ఇందులో సుమారు 13 కంపెనీలు హెచ్ఆర్ లు పాల్గొన్నారు. జాబు మేళాకు హాజరైన విద్యార్థినీ విద్యార్థులు: 138 మంది, వివిధ కంపెనీలలో సెలెక్ట్ అయిన విద్యార్థిని విద్యార్థులు 58 మంది. జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి మనోరమ, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జి ప్రశాంత్ కుమార్, నవీన్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.ఎన్.రసూల్ కళాశాల సిబ్బంది ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ ఆఫీసర్ జి. గౌరీశంకర్రావు,జే.కే.సి సమన్వేకర్త జి భాస్కరరావు పాల్గొన్నారు.

## జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)గా శృతి బాధ్యతల స్వీకరణ



పాడేరు,జూన్24,ప్రభాతవార్త:

అల్లూరి సీతారామ రాజు జిల్లా నూతన అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)గా వై. శృతి బుదవారం పాడేరు జిల్లా పోలీసు కార్యాలయంలో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె జిల్లా పోలీసు అధికారులను మర్యాదపూర్వకంగా కలిసి, జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ,నేర నియంత్రణప్రజలకు మెరుగైన పోలీసు సేవల అందజేతకు సంబంధించిన అంశాలపై చర్చించారు.అనంతరం జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది, వివిధ విభాగాల అధికారులు, సీఐలు, ఎస్సైలు, ఇతర పోలీసు సిబ్బంది నూతన అడిషనల్ ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసీ పుష్పగుచ్ఛాలను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.

## బాడీ బిల్డింగ్‌లో పలాసి శ్రీరామ్ నిఖిల్‌కు మొదటి స్థానం

### అభినందించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు



పాడేరు,జూన్24,ప్రభాతవార్త:

నేషనల్ బాడీ బిల్డింగ్ క్లాసిక్ ఫిజిక్ వెయిట్ 55 కేటగిరిలో పెదబయలు మండలం రోడకోట గ్రామానికి చెందిన పలాసి శ్రీరామునికల్ మొదటి స్థానం కైవసం చేసుకున్నారు. అల్లూరి జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ సెక్రటరీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, బడే కేర్‌జిమ్ ప్రోపరేటర్ కొట్టగుల్లి సుబ్బారావు మాట్లాడుతూ మా విద్యార్థి బాడీ బిల్డింగ్ మొదటి స్థానం తెచ్చుకున్నందుకు చాలా సంతోషం అని ఈ సందర్భంగా హర్షం తెలియజేసారు. ప్రతి ఒక్క యువతకు నిఖిల్ ఆదర్శంగా ఉండాలని గెలిచిన నిఖిల్ కి జిమ్ తరపున సన్మానం చేయడం జరిగిందనీ సుబ్బారావు పేర్కొన్నారు. బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్ ఫైర్ స్టేషన్ ఎస్ఐ ,వర్తక సంఘం పెద్దలు వర్మ, జిమ్ కోచ్ ధనరాజ్, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కాపులపై వైసీపీది కపట ప్రేమ : బొందల శ్యామ్

( అచ్యుతాపురం, జూన్ 24, ప్రభాతవార్త ) :



డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కూటమిలో ఉన్న కాపు నాయకులపై విమర్శలు చేసే స్థాయి వైసీపీ నాయకులకు లేదని ఆంధ్రప్రదేశ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బొందల శ్యామ్ విమర్శించారు. కులాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందాలనే వైసీపీ ప్రయత్నాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు.బుధవారం ఆయన మాట్లాడుతూ వైసీపీ నేతలు ఇప్పుడు నిద్రలేచినట్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కాపు సామాజిక వర్గానికి ఏమి చేశారో ప్రజలకు బాగా తెలుసునన్నారు. విధ్వంసక పాలనను ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేదని వ్యాఖ్యానించారు.ఇప్పటంలో కాపుల ఇళ్లను కూల్చివేసిన సమయంలో వైసీపీ నాయకులు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. అలాగే ఈడబ్ల్యూఎస్ (ఇబొ) రిజర్వేషన్లలో 5 శాతం కోటాను గత వైసీపీ ప్రభుత్వం తొలగించినప్పుడు ఎందుకు స్పందించలేదని నిలదీశారు. కాపు కౌలు రైతులకు అందిస్తున్న రైతు భరోసా పథకాన్ని రద్దు చేసినప్పుడు కూడా వైసీపీ నాయకులు మౌనం వహించారని ఆరోపించారు.గత ప్రభుత్వ హయాంలో జిల్లాలకు పేర్లు నిర్ణయించినప్పుడు ఎన్టీఆర్, వైఎస్సార్, సత్యసాయి, అల్లూరి సీతారామరాజు, అంబేద్కర్ వంటి మహనీయుల పేర్లు పెట్టారని, అయితే కాపు సామాజిక వర్గానికి చెందిన ప్రముఖుల పేర్లను ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదని ప్రశ్నించారు. వంగవీటి రంగ, పేర్ని నాని తండ్రి, ముద్రగడ పద్మనాభం వంటి నేతల పేర్లను ప్రతిపాదించేందుకు ఎందుకు ముందుకు రాలేదని నిలదీశారు. పవన్ కళ్యాణ్‌ను విమర్శించే ముందు వైసీపీ నాయకులు తాము ఎవరి బానిసత్వం కోసం పనిచేశారో గుర్తుంచుకోవాలని హితవు పలికారు. కుల, మత భేదాలు లేకుండా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సహాయపడేందుకు డిప్యూటీ సీఎం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అలాంటి నాయకుడిని విమర్శించే నైతిక హక్కు వైసీపీకి లేదని అన్నారు.

## ప్రశాంతంగా సర్వసభ్య సమావేశం

### తాగునీరు, విద్యుత్, రెవెన్యూ అధికారులు సమావేశానికి డుమ్మా.



(ఎస్. రాయవరం,జూన్ 24, ప్రభాతవార్త ):

మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సర్వ సభ్య సమావేశం ప్రశాంతంగా జరిగింది. తాగునీరు, విద్యుత్, రెవిన్యూ శాఖ అధికారులు సమావేశానికి హాజ రు కాలేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తిస్థాయి లో హాజరు కాకపోవడంతో సమస్యల ప్రస్తావన లేకుండా సమావేశం ప్రశాంతంగా ముగిసింది.సర్పంచుపదవి కాలం ముగియడంతో పూర్తిస్థాయిలో సమావేశానికి హాజరు కాలేదు,జడ్పిటిసి కాకర దేవి ప్రోటోకాల్ గుర్తించడం లేదని ఆర్ అండ్ బి జె.ఇ సత్యవాణి ని ప్రశ్నించారు. ఇకపై అటువంటి తప్పు జరగదని సారీ అన్నారు. మీ సారీలు మాకు అవసరం లేదని,ప్రజల్లో గుర్తించే గౌరవం లేకపోతే,పదవులు ఎందుకని అన్నారు.అలాగే పిఎసిఎస్ అధ్యక్షులు తుంపాల నాగేశ్వర రావు ఉప్పరాపల్లి పంచాయతీ కార్యదర్శి పంచాయతీ కార్యాలయంకు రావడంలేదని ప్రజలు చాలా ఇబ్బం దులు పడుతున్నారని సమస్యను లేవనెత్తారు, అనంతరం వైస్ ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు మాట్లాడు తూ.. మండల స్థాయి అధికారులు అయిన డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణకు ప్రతి పంచాయతీ కార్య దర్శి గ్రామ ప్రజలకు సమస్యలు లేకుండా చూసుకునే బాధ్యత పై అధికారులుగా మీకు ఉందని ఆయన అన్నారు. ఎంపీపీ వెంకటలక్ష్మి , ఎంపీటీసీలు బైపా శ్రీనివాస రావు,అప్పన్న ,ఏవో రమేష్ బాబు, ఏపిఎం శివ ప్రసాదు, కొరుప్రోలు పిఎసిఎస్ అధ్యక్షులు గుర్రం రామకృష్ణ,ఆయా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## స్మశానవాటికలో షెడ్డు, మినీ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయండి

### ఎంపీటీసీ సియ్యాధుల వరహాలమ్మ

(ఎస్. రాయవరం, జూన్, 24 ప్రభాత వార్త )



మండలంలో ధర్మాలు గ్రామంలో గల స్మశాన వాటిలో షెడ్డు మినీ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని ఎంపీటీసీ సియ్యా ధుల వరహాలమ్మ మండల పరిషత్ కార్యాలయంలో ఏవో రమేష్ బాబు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ.. స్మశానవాటికలో ముఖ్యమైన సమస్యగా ఉన్నటువంటి... చనిపోయినపుడు ఆ చనిపోయిన వారిని టెంట్ వేసి అక్కడ టెంట్ క్రింద పెట్టి ఆ రాత్రంత వారి బంధువులు అక్కడ ఉండవలసిన పరిస్థితి నెలకొంది. స్మశానంలో బాడీ ఉంచడానికి, బంధువులు ఉండడానికి, దహనం చేయడానికి చనిపోయిన వారిని దహనం చేసిన తరువాత స్నానాలు చేయడానికి సమస్య ఏర్పడుతుందని, షెడ్లు, మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణం, మండల పరిషత్ నిధులు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ప్రెసిడెంట్ సియ్యాధుల అచ్యుత్ కుమార్, బండి నాగేశ్వరావు ,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం (ఓపీఎస్ ) అమలు పై అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం హర్షం



పాడేరు,జూన్ 24, ప్రభాతవార్త;

2003 డీఎస్సీ ద్వారా నియమితులైన ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం (ఓ పీ ఎస్ ) అమలు చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో--57 అమలుకు ఆమోదం తెలిపినందుకు అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మాసాడ ఈశ్వరరావు,ప్రధాన కార్యదర్శి ముఖి శేషాద్రి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి,మంత్రివర్గ సభ్యులకు ఈ నిర్ణయం తీసుకోవడంలో సహకరించిన అధికార యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.2003 డీఎస్సీ ఉపాధ్యాయుల దీర్ఘకాలిక న్యాయమైన డిమాండ్‌ను గుర్తించి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడం ఉద్యోగ ఉపాధ్యాయుల కుటుంబాలకు భద్రతను కల్పించే చారిత్రాత్మక నిర్ణయమని వారు పేర్కొన్నారు.అలాగే రాష్ట్రంలో ఇంకా నూతన పెన్షన్ విధానం (ఎన్ పీఎస్) పరిధిలో ఉన్న మిగతా ఉద్యోగులు, ఉపాధ్యాయులకు కూడా పాత పెన్షన్ విధానాన్ని విస్తరించి అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు కోరారు.ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం మరిన్ని సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని ఆకాంక్షిస్తూ, ఈ నిర్ణయానికి మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలియజేశారు.

## బాక్సైట్ పై రాజకీయ పార్టీలు తమ వైఖరిని వెల్లడించాలి

### మాజీమంత్రి పసుపులేటి బాలరాజు డిమాండ్

అనంతగిరి, జూన్ 24, (ప్రభాతవార్త):



గిరిజనుల సంపద అయినటువంటి బాక్సైట్ను కాజేసేందుకు జరుగుతున్న కుట్ర పై రాజకీయ పార్టీలు ఆ పార్టీల ప్రతినిధులు తమ వైఖరిని బహిర్గతం చేయాలని మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు డిమాండ్ చేశారు. ఆయన అనంతగిరిలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ చింతపల్లి ఏరియాలో బాక్సైడ్ నమూనాలను రహస్యంగా సేకరించిన వైనంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. అటవీ ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా శాంపిళ్ల ను సేకరించే వ్యక్తులు ఎవరనేది గుర్తించి వారిని చట్టం ముందు నిలబెట్టాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అటవీ ప్రాంతంలో గిరిజనులు కట్టెలకు వెళ్తేనే కేసులు నమోదు చేస్తే అధికారం ఉన్న అధికారులు ఇటువంటి అనుమతులు లేకుండా రహస్యంగా నమూనాలను సేకరించడం ప్రభుత్వ తీర్పు అద్దం పడుతుందని ఆయన అన్నారు. ఈ వ్యవహారంపై ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు తమ వైఖరిని బహిర్గతం చేసి ఒకేసారి పోరాటానికి సంసిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.గిరిజన ప్రాంతం లో ప్రాజెక్టు ల పేరిట భినామీ వ్యవస్థలను ఎట్టి పరిస్థితిలో ప్రోత్సహించకూడదన్నారు.

## జనసేన అనకాపల్లి పార్లమెంట్ పార్టీ సమాచార కమిటీలో సమాధుల ప్రసాద్ బాబు



గొలుగొండ ,జూన్ 24, ప్రభాతవార్త:

జనసేన అనకాపల్లి పార్లమెంటు పార్టీ సమాచార కమిటీలో ప్రస్తుత మండల ప్రధాన కార్యదర్శి సలాదుల ప్రసాద్ బాబుకు స్థానం కల్పించడంపై హర్షం వ్యక్తం చేశారు. పార్టీలో తన పనితీరుకుమెచ్చి. జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సమాచార సేకరణ కమిటీలో అనకాపల్లి పార్లమెంట్ అబ్జర్వర్ గా పార్ట నియమించింది ఈయన సేవలను గుర్తించి అధినాయకత్వం నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీకి అహర్నిశలు కష్టపడి పార్టీ గెలుపు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.. ఈ సందర్భంగా జనసేన పార్టీ అధినాయకులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు,శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్‌కి, నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జి రాజన్న వీర సూరి చంద్ర గారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

vsp10:vsp10.qxd 24-06-2026 19:53 Page 1






## నరసాపురం డ్యాం మరమ్మతులకు నిధులు మంజూరు



కసింకోట, జూన్ 24, ప్రభాతవార్త:

నరసాపురం డ్యాం మరమత్తులకు స్థానిక ఎమ్మెల్యే 8 లక్షల రూపాయలు నిధులు స్థానిక ఎమ్మెల్యే కొనతల రామకృష్ణ మంజూరు చేసినట్లు మన టిడిపి అధ్యక్షుడు గొంతుని శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం నిర్మాణ పనులకు డ్యామ్ వద్ద పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ డిఈ ప్రశాంత్ కుమారి, ఏఈ ప్రేమ్ కుమార్, నీటి సంఘం చైర్మన్ ఉప్పులూరి అప్పలనాయుడు, నర్సింగ్ వెల్లి కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మజ్జి నిరంజన్ కుమార్, జనసేన నాయకులు మధ్య సింహాద్రి, మధ్య సూర్యప్రకాష్, జెర్రీ పోతుల నూకి నాయుడు, మలసాల నానాజీ, చిట్టిబాబు, మజ్జి ప్రసాద్, తెరపల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీలు నిర్మించండి .. మహాప్రభో



- ఎన్టీఆర్ కాలనీలో ఇప్పటికీ డ్రైనేజీ వ్యవస్థ లేదు..
- మున్సిపాలిటీలో అధికారులు ఉన్నారా...

ఎలమంచిలి, జూన్ 24, ప్రభాతవార్త:

మున్సిపాలిటీగా ఏర్పడితే ఎంతో అభివృద్ధి చెందుతాదని డ్రైనేజీలు , రోడ్లు,కల్వర్టు లు ,మంచినీటి సదుపాయానికి ఎటువంటి ఇబ్బందులు ఉండవని అప్పటిలో పాలకులు అధికారులు ప్రజలకు హామీ ఇచ్చి మరి మున్సిపాలిటీగా ఏర్పాటు చేశారు. మున్సిపాలిటీగా ఏర్పడి నుండి ఇప్పటివరకు కనీసం కాలవలు ఏర్పాటు చేయలేదని, మంచినీటి సదుపాయం కూడా లేదని, కల్వర్టులు నిర్మాణం కూడా జరగలేదని 24 వ వార్డు ఎన్టీఆర్ కాలనీవాసులు తమ గోడును విలపించుకుంటున్నారు. కనీస అవసరాలు ఏర్పాటు చేయలేని పరిస్థితుల్లో మున్సిపాలిటీ అధికారులు కానీ పాలకులు గాని ఉన్నారని అంటున్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గడిచిన రెండు సంవత్సరాల్లో కాలువలు నిర్మాణం కానీ కల్వర్టు నిర్మాణం కానీ మంచినీటి సదుపాయాన్ని కూడా పూర్తిస్థాయిలో అందజేయలేకపోయారని ఎప్పటికైనా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ దృష్టి సారించి ఎన్టీఆర్ కాలనీ కాలవలు కల్వర్టులు మంచినీటి సదుపాయం పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని అధికారుల ఆదేశించాలని కోరుతున్నారు.

## చెత్తను తగలబెట్టడంతో పొగ, దుర్వాసన

### తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు..



ఎలమంచిలి, జూన్ 24, ప్రభాతవార్త:

పట్టణములోని కోర్టు పేట భాష్యం స్కూల్ రోడ్డులో ప్రైవేట్ స్థలంలో సానిటరీ సిబ్బంది అనధికారికంగా చెత్త గ్రేడింగ్ నిర్వహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆ వీధిలో రోడ్లపై సేకరించిన చెత్తను నిల్వచేసి, పనికిరాని వ్యర్థాలను తగలు పెడుతున్నారని వాపోయారు. దీంతో దుర్వాసన పొగ వ్యాపించి తీవ్ర అసౌకర్యాన్ని గురవుతున్నామని, దీని ద్వారా ఆరోగ్య సమస్యలు కూడా ఉత్పన్నమవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులు తక్షణం ఈ సమస్యను పరిష్కరించాలంటూ వారు కోరుతున్నారు.

## బతికుండగానే చనిపోయినట్లు చూపిస్తున్నారు



### వృద్ధురాలి ఆవేదన

ఎలమంచిలి, జూన్ 24, ప్రభాతవార్త:

పట్టణంలోని ధర్మవరానికి చెందిన నగిరెడ్డి రాజులమ్మకు ప్రతినెల వృద్ధాప్య పెన్షన్ వస్తుంది. కానీ ఆరు నెలలుగా రేషన్ సరుకులు ఇవ్వడం లేదు. దీంతో ఆమె అధికారులను సంప్రదించగా చనిపోయినట్లు నమోదు అయిందని అధికారులు తెలియజేశారని, బతికుండగానే తనను చంపేశారు అంటూ ఆ వృద్ధురాలు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లి తన గోడును విలపించుకున్నారు. తక్షణం విచారణ జరిపి ఆ వృద్ధ మహిళకు న్యాయం చెయ్యాలని మున్సిపల్ అధికారులను ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆదేశించారు.

## నరేంద్రపురంలో మరిడిమాంబ ప్రతిష్ఠా మహోత్సవం



( అచ్చుతాపురం, జూన్ 24, ప్రభాతవార్త )

నరేంద్రపురంలో వైభవంగా నిర్వహించిన మరిడిమాంబ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీ మరిడిమాంబ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందిస్తూ సంప్రదాయాలు, సంస్కృతిని పరిరక్షించే ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు సమాజ ఐక్యతకు, భక్తి భావాల వికాసానికి దోహదపడతాయని పేర్కొన్నారు. మహోత్సవ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తి శ్రద్ధలతో మార్మోగింది. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## త్రినాధ్ కుటుంబానికి అండగా ఉంటాం : ఎమ్మెల్యే



( అచ్యుతాపురం, జూన్ 24, ప్రభాతవార్త )

అనకాపల్లి జిల్లా పరవాడ జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మాసిటీ సమీపంలోని ఇండస్ట్రియల్ పార్క్‌లో ఉన్న దక్షిణ ఎనర్జీ పరిశ్రమలో ఇటీవల జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో మృతి చెందిన కార్మికుడు త్రినాధ్ కుటుంబ సభ్యులను ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా అచ్యుతాపురం మండలం జగ్గన్నపేట గ్రామానికి చెందిన మృతుడు త్రినాధ్ నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే, కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద ఘటన పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. త్రినాధ్ కుటుంబానికి ప్రభుత్వం మరియు సంబంధిత సంస్థల ద్వారా అందాల్సిన అన్ని సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పగలూ, రాత్రీ తేడా లేదు

### వీధిలైట్లు 24 గంటలూ వెలుగుతూనే ఉంటాయి



ఎలమంచిలి, జూన్ 24, ప్రభాతవార్త: మున్సిపాలిటీలోని అధికారులు పనితీరు పట్ల పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అసలు వీధి లేట్లు వెలగటం లేదంటూ మొరపెట్టుకోవాలి కానీ 24 గంటలు వీధిలైట్లు వెలుగుతున్న ఉన్నాయంటూ పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీకి వెళ్లే రహదారిలోని వీధిలైట్ల పరిస్థితి. మున్సిపాలిటీలోని వీధిలైట్లను పర్యవేక్షించే సిబ్బంది తమ విధులు పట్ల ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో ఈ సంఘటనే ఉదాహరణ. గత 15 రోజుల నుండి 24 గంటలు వీధిలైట్లు వెలుగుతూనే ఉన్నాయి, కనీసం సచివాలయ సిబ్బంది కానీ మున్సిపాలిటీ వీధిలైట్లును పర్యవేక్షించే సిబ్బంది గానీ లైట్లు వెలుగుతూనే ఉన్నాయి కదా సరి చేద్దామని ఎవరు ముందుకు రాలేదు. ఇప్పటికైనా మున్సిపాలిటీలోని అధికారులు క్రింద స్థాయి సిబ్బంది తమ విధులను ఎలా నిర్వహిస్తున్నారో పర్యవేక్షించాలి అంటూ పలువురు కోరుతున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యంగా 'జనవాణి'.

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సుందరపు విజయ్



ఎలమంచిలి, జూన్ 24, ప్రభాతవార్త:

పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జనవాని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ పాల్గొని,ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని నలుమూలల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను ఎమ్మెల్యే స్వయంగా అడిగి తెలుసుకుని, వారి వద్ద నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. పార్టీలకు అతీతంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఏ సమస్యనైనా తన దృష్టికి తీసుకువస్తే, తక్షణమే సంబంధిత అధికారులతో సమన్వయం చేసి పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. ప్రజలకు న్యాయం చేయడమే తన ప్రధాన ధ్యేయమన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిపత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, సానుకూలంగా స్పందించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని అక్కడే ఉన్న వివిధ శాఖల అధికారులను ఆయన ఆదేశించారు. జనవాణి కార్యక్రమం అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. నియోజకవర్గానికి చెందిన మొత్తం ఏడుగురు లబ్ధిదారులకు రూ. 3,52,901/- విలువైన చెక్కులను అందజేశారు. కష్టకాలంలో ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కారం చూపడంతో పాటు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యేకు లబ్ధిదారులు, ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజాన శేషు, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బోద్ధపు శ్రీనివాసరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు అన్నం బాబ్జి, మాజీ సర్పంచ్ లవుడు లోవరాజు, జనసేన నాయకులు లాలం సోమినాయుడు, నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన వివిధ శాఖల అధికారులు, కూటమి పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## వీధి వ్యాపారులకు ఆర్థిక భరోసా

### పీఎం స్వానిధి మెగా క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి : రమేష్ కుమార్



ఎలమంచిలి, జూన్ 24, ప్రభాతవార్త:

వీధి వ్యాపారులకు ఆర్థిక చేయూతనిచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ప్రధానమంత్రి స్వానిధి' ప్రత్యేక శిబిరాలను వీధి వ్యాపారులంతా సద్వినియోగం చేసుకోవాలని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) పథక సంచాలకులు రమేష్ కుమార్ కోరారు. జూన్ 30 తేదీ వరకు నిర్వహించే 'స్వానిధి మహోత్సవ్'లో భాగంగా వీధి వ్యాపారులకు అవగాహన కల్పించేందుకు పలు కీలక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా వీధి వ్యాపారులకు ప్రత్యేక రుణాలు అందించడంతో పాటు, రెండో విడత రుణం తీసుకున్న వారికి అదనపు రుణ సదుపాయాలకు సంబంధించిన పత్రాలు జారీ చేయనున్నారు. నగదు రహిత చెల్లింపులు, చరవాణుల ద్వారా సాంకేతిక చెల్లింపుల వినియోగంపై వారికి అవగాహన కల్పించి ఆర్థిక అక్షరాస్యతను పెంపొందిస్తారు. వీరికి కేవలం రుణాలు మాత్రమే కాకుండా ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన, ప్రధానమంత్రి శ్రమయోగి మాన్‌ధన్ యోజన, ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన, ఒకే దేశం ఒకే ఆహార భద్రతా పత్రిక, జననీ సురక్ష యోజన, భవన నిర్మాణ కార్మికుల చట్టం కింద నమోదు, ప్రధానమంత్రి మాతృ వందన యోజన వంటి ఎనిమిది కీలక కేంద్ర పథకాలు అందేలా ఇతర ప్రభుత్వ శాఖల సహకారంతో తమ సిబ్బంది కృషిచేయాలని సూచించారు. వీధి వ్యాపారులకు సక్రమంగా రుణాలు అందేలా చూడాలని, ఇందుకు ఆర్థిక సంస్థల అధికారులు పూర్తి సహకారం అందించాలని పథక సంచాలకులు కోరారు. యలమంచిలి మెప్మా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా, భారతీయ స్టేట్ బ్యాంక్, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ శాఖల నిర్వాహకులు, జిల్లా పథక నిర్వహణ విభాగం అధికారులు, మెప్మా పిఎంఎం పద్మావతి, సిబ్బంది పాల్గొన్నారు.

## దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఉత్తీర్ణత పత్రాలు అందజేత



అగనంపూడి , ప్రభాత వార్త:

ఇస్లాంపేట జడ్పీ హై స్కూల్ లో ఇటీవల నిర్వహించిన ప్రాథమిక, పరిచయ, మధ్యమ, ఉత్తమ పరీక్షలల్లో ఉత్తీర్ణత సాధించిన 89 మందికి పాస్ సర్టిఫికెట్లు అందించారు. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో వీరందరికి ఉత్తీర్ణతా పత్రాలు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ఎవీ గేదెల ప్రమీల మాట్లాడుతూ రాజభాష పై పట్టు సాధించేందుకు ఇటువంటి పరీక్షలకు హాజరుకావడం ఆవశ్యమన్నారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు ముజాహిల్ హక్, నిర్వాహకులు రాజేష్, రిజ్వాన్, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ప్రయాణికుల భద్రత ఆర్పీఎఫ్‌కు అప్పగింత



అగనంపూడి, ప్రభాతవార్త :

రైల్వే ప్రయాణికుల భద్రతను కల్పించేందుకు రైల్వే చట్టంలో కొన్ని మార్పులు తీసుకొచ్చి ఆర్పిఎఫ్ అప్పగించారని, రైల్వే దువ్వాడ ఇన్స్పెక్టర్ ముడుమూరు వెంకటరమణ తెలిపారు. కొత్త నిబంధన ప్రకారం రైల్వేలో ప్రయాణికులకు కొంతమంది టికెట్లు తీసుకోకుండా ఇబ్బంది కలిగించడం, టీటీలు ఫైనలు వేసే వారిని నేడు ఆర్పిఎఫ్ సిబ్బందికి అప్పగించడం జరిగింది అన్నారు. మద్యం సేవించి ప్రయాణించడం, తోటి ప్రయాణికులు ఇబ్బంది కలిగించడం, నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేని సరుకులు రవాణా చేయడం పట్ల ఆర్పిఎఫ్ కేసులు నమోదు చేస్తుందన్నారు. రైల్వే ఆస్తులు, స్థలాలు ఆక్రమించిన, రిజర్వేషన్ బోగీలో టికెట్ లేకుండా ప్రయాణించిన, ఆర్పిఎఫ్ సిబ్బంది ఫైన్లు వేస్తుందని ప్రజలకు అవగాహన కల్పించే విధంగా సిబ్బందితో రైల్వే ప్లాట్ఫారంపై మైక్‌లో అనౌన్స్మెంట్ చేయించారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు సమిష్టి కృషి అవసరం



( అచ్యుతాపురం, జూన్ 24, ప్రభాతవార్త ) :

యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా ఎలమం చిలి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం పూడిమడక గ్రామంలోని ఎంఎస్ఎంఈ టెక్నాలజీ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై వివరించారు. డి. రామచంద్ర మూర్తి, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) అనకాపల్లి కె. రాజారావు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎలమంచిలి, ఇ.సోమయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియో గం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని తెలిపారు. మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టడంలో ప్రతిఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. యువతలో చైతన్యం పెంపొందించేందుకు తల్లిదం డ్రులు, ఉపాధ్యాయులు, ప్రజలు సమిష్టిగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యకరమైన, మాదకద్రవ్యాల రహిత జీవనశైలిని అలవాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన వారందరితో మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సుమారు 300 మంది, తదితరులు పాల్గొన్నారు. ఎలమంచిలి ఎస్‌హెచ్‌వోతో పాటు సిబ్బంది హాజరయ్యారు.

## వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



(అచ్యుతాపురం, జూన్ 24, ప్రభాతవార్త ) :

విశాఖపట్నం జిల్లా షీలానగర్‌లోని శ్రీ తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో జరుగుతున్న మూడవ వారోత్సవాల్లో ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని శ్రీ వెంకటేశ్వర స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, ఎస్‌టిబిఎల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వరాహ వెంకటాద్రి స్వామి ఆలయ శంకుస్థాపన



అనకాపల్లి , జూన్ 24,(ప్రభాత వార్త):

బవులువాడ గ్రామంలోని కొండపై నిర్మించనున్న శ్రీ వరహా వెంకటాద్రి వెంకటేశ్వర స్వామి వారి ఆలయ శంకుస్థాపన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ బీమరశెట్టి రామ్కీ ముఖ్య అతిథిగా పాల్గొని శంకుపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు రామ్కీని శాలువాతో సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు : ట్రాఫిక్ సీఐ



అనకాపల్లి , జూన్ 24, (ప్రభాత వార్త):

పట్టణంలోని ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవని ట్రాఫిక్ సిఐ వెంకటనారాయణ అన్నారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో, జిల్లా పోలీసు అధికారి తుహిన్ సిన్హా వారి ఆదేశాల మేరకు బుధవారం అనకాపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం. వెంకట నారాయణ అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ట్రాఫిక్ నియమాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో అనకాపల్లి ట్రాఫిక్ పోలీసు సిబ్బంది, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత ముఖ్యం గా ఆర్టీసీ బస్సులు, ఆటో లును ఎక్కడ పడితే అక్కడ నిలిపివేయరాదు అని, శ్రీ శక్తి పథకం కారణంగా ఎక్కువ మహిలు ప్రయణిశీడం జరుగుతుంది అన్నారు. వారు ఎక్కి దిగే సమయంలో డ్రైవరు కండక్టర్ లు వారి రక్షణను భాధ్యత గా భావిచాలని తెలియజేశారు. అతివేగం వల్ల కలిగే ప్రమాదాలు, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగించరాదని, ట్రాఫిక్ సంకేతాలను తప్పనిసరిగా పాటించాలని అవగాహన కల్పించారు. చిన్న నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదాలకు కారణమవుతుందని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా, యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా చైతన్యపరిచే ఉద్దేశంతో ఆర్టీసీ బస్సులపై మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రచార పోస్టర్లు అతికించారు. మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తి, కుటుంబం , సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరచుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, ఆటో డ్రైవర్లు , ప్రయాణికులు ఉత్సాహంగా పాల్గొని ట్రాఫిక్ నియమాలు పాటించడం , మాదకద్రవ్యాల నిర్మూలనకు సహకరిస్తామని హామీ ఇచ్చారు.

## రెగ్యులర్ ఉద్యోగుల పదవీ విరమణ వయసును పెంచేందుకు ఆమోదం



అనకాపల్లి, జూన్ 24,(ప్రభాత వార్త):

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్యాబినెట్ మీటింగ్‌లో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలకు మేలు జరిగే విధంగా నిర్ణయాలు చేయడం వల్ల, ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్లు, సొసైటీలు, షెడ్యూల్ తొమ్మిది పది సంవత్సరాల్లో పనిచేస్తున్న రెగ్యులర్ ఉద్యోగుల పదవీ విరమణ వయసును 60 సంవత్సరాల నుంచి 62 కు సంవత్సరాలకు పెంచేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ కు ముందు సెప్టెంబర్ కంటే ముందు జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగాలు పొందిన వివిధ కారణాలతో కాంట్రిబ్యూటరీ పెన్షన్ అమల్లోకి వచ్చిన తర్వాత విధుల్లో చేరిన ఉద్యోగులకు పాత పెన్షన్ అమలకు తాజాగా మంత్రి వర్గం ఆమోదం తెలపడం వల్ల 11 వేల మంది ఉద్యోగులకు సిపిఎస్ నుంచి ఓపిఎస్‌కు లబ్ది పొందారని ఈ నిర్ణయం వల్ల ఉద్యోగ సంఘాల్లో ఆనందోత్సవాలు వెలుపడ్డాయని హర్షం వెలబుచ్చారు. నాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి ఏపీలో సి పి ఎస్ ను అమల్లోకి తేగా, ఆ తరువాత సుమారు 10715 మంది ఉద్యోగులను ఓపిఎస్‌లోకి చేర్చి అర్హత ఉన్న జగన్ రెడ్డి పట్టించుకోకుండా వదిలేశారని, 2023లో మరోసారి కేంద్ర ప్రభుత్వం ఇదే అంశంపై స్పష్టత ఇచ్చిందని, అయినా జగన్ రెడ్డి పట్టించుకోలేదని, ఓపిఎస్‌కి అర్హులైనప్పటికి సిపిఎస్‌లో ఉన్న వేలాది మంది ఉద్యోగులను మానసిక శోభకు గురి చేశారని ఆయన ఆరోపించారు. నాడు జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తామని 2019 ఎన్నికల కు ముందు ఊరూరా తిరిగి ఇచ్చిన హామీ జగన్ రెడ్డి రద్దు చేయలేదు సరి కదా ఓపిఎస్ ను పట్టించుకోలేదని, నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నుంచి ఉద్యోగ సంఘాల పట్ల ఫ్రెండ్లీ ప్రభుత్వంగా, ఉద్యోగ సంఘాలతో ఉన్నారని, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు దాచుకున్న సుమారు 30 వేల కోట్ల రూపాయలు జగన్ రెడ్డి దారి మళ్లించి, ఉద్యోగ సంఘాలకు ద్రోహం చేసి, వారిపై అక్రమ కేసులు బనాయించి, మద్యం షాపుల దగ్గర, డ్యూటీలు వేయించి వేధించారని, నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్యోగ సంఘాలతో సమావేశమై వారు ఇబ్బందులు సమస్యలు సావధానంగా విని జగన్ రెడ్డి ప్రభుత్వంలో నష్టపోయిన విషయాలపై చర్యలు తీసుకొని వారి దాచుకున్న సొమ్ములో ఇప్పటివరకు 27 వేల కోట్ల రూపాయలు చెల్లించారని, నేడు ఉద్యోగ సంఘాలు పదవీ విరమణ వయసును పెంచి, 11,000 మంది సీపీఎస్ నుండి ఓ పి ఎస్ కి మార్చడం వల్ల ఉద్యోగ సంఘాల్లో వారి కుటుంబాల్లో హర్షాత్రేఖాలు వస్తున్నాయని, చంద్రబాబు పాలన అంటే విశ్వసనీయతకు మారుపేరని నాగ జగదీష్, బుద్ధ కాశీ విశ్వేశ్వర రావు, కాంద్రేగుల సత్యనారాయణ అన్నారు.

## ఇప్పటంలో ఇళ్లు కూల్చినప్పుడు ఏమయ్యారు..?

### పవన్ కళ్యాణ్‌ను విమర్శించే హక్కు మీకు లేదు!

### వైఎస్సార్ కాంగ్రెస్ నాయకుల తీరుపై రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు ధ్వజం



ఎలమంచిలి, జూన్ 24, ప్రభాతవార్త:

నియోజకవర్గం రాంబిల్లి మండలంలోని హరిపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కులాల మధ్య చిచ్చుపెట్టేందుకు వారు చేస్తున్న విష ప్రచారాన్ని రాష్ట్ర ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఆయన స్పష్టం చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను, కూటమిలోని కాపు నాయకులను విమర్శించే స్థాయి వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులకు లేదని ఆయన తేల్చి చెప్పారు. గడచిన ఐదేళ్ల విధ్వంసక పాలనను రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని ఆయన గుర్తు చేశారు. గడచిన ఐదేళ్ల పాలనలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కాపులకు చేసిందేమీ లేదని ఆయన విమర్శించారు. ఇప్పటం గ్రామంలో కాపుల ఇళ్లు కూల్చినప్పుడు, గత ప్రభుత్వం అమలు చేసిన ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ఐదు శాతం కేటాయింపులను రద్దు చేసినప్పుడు, కాపు కౌలు రైతులకు వ్యవసాయ సాయం ఆపేసినప్పుడు ఈ నాయకులంతా ఏమయ్యారని ఆయన సూటిగా ప్రశ్నించారు. కొత్త జిల్లాల ఏర్పాటు సమయంలో ఎందరో మహానుభావుల పేర్లు పెట్టిన గత ప్రభుత్వం, కనీసం ఒక్క జిల్లాకైనా వంగవీటి రంగా, ముద్రగడ పద్మనాభం వంటి కాపు నాయకుల పేర్లు ఎందుకు పెట్టలేదని, అప్పుడు ఈ నాయకులు ఎందుకు నోరు మెదపలేదని నిలదీశారు. ఈ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే మంచిదని హితవు పలికారు. పవన్ కళ్యాణ్ ను బానిస అని విమర్శించే ముందు వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు తాము ఎవరి బానిసత్వం కింద పనిచేస్తున్నారో ఆత్మవిమర్శ చేసుకోవాలని చురకలంటించారు. కుల, మతాలకు అతీతంగా ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తున్న ఉప ముఖ్యమంత్రిని విమర్శించడం తగదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యూనిట్ ఇంచార్జి అందుకూరి ప్రసాద్, కాలువ సంఘం ఉపాధ్యక్షులు అల్లవరపు నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలి

### ఆర్టీసీ డ్రైవర్లకు ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ సూచన



ఎలమంచిలి, జూన్ 24, ప్రభాతవార్త:

పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో బుధవారం ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో బస్ డ్రైవర్లకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన బస్సు డ్రైవర్లతో మాట్లాడుతూ ప్రమాదాల నివారణపై పలు కీలక సూచనలు చేశారు. ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చే బాధ్యత ఆర్టీసీ డ్రైవర్ల భుజాలపైనే ఉందని, అందుకే ఎప్పుడూ ప్రయాణికుల భద్రతకే తొలి ప్రాధాన్యత ఇవ్వాలని ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ స్పష్టం చేశారు. బస్సులు నడిపేటప్పుడు డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ముఖ్యంగా ఓవర్ స్పీడ్‌తో వెళ్లకూడదని, వేగాన్ని కంట్రోల్‌లో ఉంచుకోవడం ద్వారా చాలా వరకు రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. డ్రైవింగ్ చేసే సమయంలో ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా అనర్థాలు తప్పవని, ఎల్లప్పుడూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌లో ఎంతో ముఖ్యమైన పాత్ర పోషించే ఆర్టీసీ డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను వంద శాతం పాటిస్తూ మిగతా వాహనదారులకు ఆదర్శంగా నిలవాలని ఆయన కోరారు. ముఖ్యంగా విద్యార్థులు బస్సులో ప్రయాణించేటప్పుడు ఫుట్పాత్ పై నిలబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్థానిక ఆర్టీసీ అధికారులు, బస్ డ్రైవర్లతో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల మత్తులో పడి విద్యార్థులు భవిష్యత్ నాశనం చేసుకోవద్దు




(ఎస్.రాయవరం ,జూన్ 24, ప్రభాతవార్త):

మండలంలోని అడ్డురోడ్డులో శ్రీ ప్రజ్ఞ జూనియర్ కళాశాల విద్యార్థులతో అడ్డురోడ్డు సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం సే నో టూ డ్రగ్స్ పేరిట విద్యార్థుల చే ర్యాలీ నిర్వహించారు. అడ్డురోడ్డులో ఆంజనేయ స్వామి ఆలయ ప్రధాన కూడలి వద్ద మానవహారం చేపట్టారు. కళాశాల విద్యార్థులు డ్రగ్స్ వద్దు చదువే ముద్దు అనే నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ..డి.ఐ. జి గోపినాద్ జెట్టి సంకల్పంతో ఎస్.పి ఆదేశాల మేరకు డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాలు, గంజాయి మహమ్మారి బారిన పడకుండా ఉండేందుకు వీలుగా విద్యార్థులు అవగాహన కార్యక్రమం నిర్వహించామని, మాదకద్రవ్యాల వల్ల ఆరోగ్యానికి హానికరమని, అనారోగ్యం పాలై కుటుంబాలు ఎన్నో రోడ్డున పడ్డాయని ఆయన అన్నారు . విద్యార్థులు విద్యపై శ్రద్ధ చూపి ఉన్నత చదువులు చదివి, మంచి భవిష్యత్తుకు మీరే పునాదులు వేసుకోవాలన్నారు. ఈ ర్యాలీ కి సహకారాన్ని అందజేసిన ప్రజ్ఞ కళాశాల యాజమాన్యం రాపర్తి రాముని అభినందించారు. ఎస్. రాయవరం ఎస్ఐ రమేష్,సిబ్బంది,కళాశాల ఉపాధ్యాయులు ,అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్న భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



ఆనందపురం, జూన్ 24, ప్రభాతవార్త: ఆనందపురం మండలంలో బుధవారం నిర్వహించిన రెండు ప్రముఖ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వెల్లంకి గ్రామపంచాయతీ పరిధిలోని బొడ్డపాలెం గ్రామంలో జరిగిన శ్రీ సంపత్ వినాయక ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని వినాయక స్వామి ఆశీస్సులు పొందారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య జరిగిన ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఐశ్వర్యం కలగాలని ప్రార్థించారు. అనంతరం గొల్లల కనమాం గ్రామంలో జరిగిన శ్రీ హనుమత్ సహిత శ్రీ సీతారామ స్వామి వారి ఆలయ శిఖర ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ శిఖర ప్రతిష్ట సందర్భంగా వేదపండితులు నిర్వహించిన వైదిక క్రతువుల్లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక అర్చనలు సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఆలయాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సత్సంకల్పాలు, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ ధర్మ పరిరక్షణకు, దేవాలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో భీమిలి నియోజకవర్గ ఇంచార్జ్ చిక్కాల విజయబాబు, ఆనందపురం మండల పార్టీ అధ్యక్షుడు తాట్రాజు అప్పారావు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

కేర్ లో విజయవంతంగా

## 500 రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు

ఆరిలోవ, జూన్ 24, ప్రభాతవార్త

ఉత్తరాంధ్రలో రోబోటిక్ ఆర్థోపెడిక్ వైద్య సేవల్లో కేర్ హాస్పిటల్స్ ముందంజలో నిలిచింది.గత ఏడాది కాలంలో 500 రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసి మరో కీలక మైలురాయిని సాధించింది. తీవ్రమైన మోకాలి ఆర్థరైటిస్, కీళ్ల నొప్పులతో బాధపడుతున్న రోగులకు అత్యాధునిక చికిత్సలను అందించాలనే కేర్ హాస్పిటల్స్ నిబద్ధతకు ఈ ఘనత నిదర్శనంగా నిలిచింది.ఆర్థోపెడిక్ సర్జన్, చీఫ్ రోబోటిక్ నీ రీప్లేస్మెంట్ సర్జన్ డా. రవి చంద్ర వట్టిపల్లి నాయకత్వంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా ఎన్నో సంవత్సరాలుగా నొప్పులు, వికలాంగతతో బాధపడుతున్న వందలాది మంది రోగులు మళ్లీ నడవగలుగుతూ సాధారణ జీవితాన్ని గడుపుతున్నారు. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, తూర్పుగోదావరి జిల్లాలతో పాటు ఒడిశాలోని సమీప ప్రాంతాల నుంచి కూడా రోగులు రోబోటిక్ మోకాలి మార్పిడి కోసం కేర్ హాస్పిటల్స్ ను ఆశ్రయిస్తున్నారు. ఈ సందర్భంగా డా. రవి చంద్ర వట్టిపల్లి, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ జి . సుఖేష్ రెడ్డి మాట్లాడుతూ... రోబోటిక్ సాంకేతికత మోకాలి మార్పిడి శస్త్రచికిత్సల్లో ఖచ్చితత్వాన్ని గణనీయంగా పెంచిందని, అయితే ప్రతి రోగికి తగిన చికిత్సను అందించడంలో వైద్యుడి అనుభవం, క్లినికల్ నైపుణ్యం కూడా అంతే ముఖ్యమైనదన్నారు. ఒకప్పుడు స్వయంగా నడవలేని స్థితిలో ఉన్న అనేక మంది రోగులు ఇప్పుడు మళ్లీ చురుకైన జీవితం గడుపుతున్నారని, తమ ఉద్యోగాలు, వ్యవసాయ పనులు, రోజువారీ కార్యకలాపాలను తిరిగి ప్రారంభిస్తున్నారని, ఈ మైలురాయి కేవలం శస్త్రచికిత్సల సంఖ్య మాత్రమే కాదు, వందలాది మందికి తిరిగి స్వాతంత్ర్యం, ఆత్మవిశ్వాసం, జీవనోపాధిని అందించడమే" అని అన్నారు. ఇటీవల రోబోటిక్ సాంకేతికతతో అధునాతన మెడియల్ స్టెబిలైజ్డ్ (మెడియల్ పివట్) మోకాలి డిజైన్ను ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్లో తొలి కేంద్రంగా కేర్ హాస్పిటల్స్ నిలిచిందని, దీంతో రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ రంగంలో తన నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసుకుందన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించిన ఎంపిటీసీ సూరప్పడు



పద్మనాభం, జూన్ 24, ప్రభాతవార్త : మండలంలో రేవిడి వైసీపీ ఎంపిటీసీ సీర సూరప్పడు తమ కుమారుడు ఇతేంద్ర కుమార్ అన్నం పేట గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఆర్ వి పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలహెచ్ ఎం శంకరరావు,గ్రామ నాయకులు సమక్షంలో ఒకటవ తరగతిలో చేర్పించారు. దీంతో మండలంలో ఉన్న ప్రజాప్రతి నిధులు, ఉపాధ్యాయులకు సూరప్పడు ఆద ర్శంగా నిలిచారని శంకరరావు అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలను కాపా డుకోవాల్సిన భాద్యత అందరిపైన ఉందని అన్నారు.పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయరాలు కమలాదేవిని అభినందించారు. నాయకులు గంగరాజు, మరగడ అప్పారావు మాట్లాడుతూ తాము పార్టీలకు అతీతంగా పాఠశాలలో పిల్లల ను చేర్పించే భాద్యతను తీసుకుంటారని అన్నారు. చేరిన విద్యార్థికి బ్యాగు, పుస్తకాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటరమణ,సీనియర్ ఉపాధ్యాయులు కృష్ణారావు, రవి పాల్గొన్నారు.

# విశాఖలో తొలి స్పోర్ట్స్ ఆర్థోపెడిక్ క్లినిక్

- ప్రారంభించనున్న పోలీస్ కమిషనర్
- కిమ్స్ హాస్పిటల్స్ సీతమ్మధారలో సేవలు



విశాఖపట్నం, జూన్ 24, ప్రభాతవార్త: క్రీడల సమయంలో గాయపడిన వారికి ప్రత్యేక వైద్య సేవలు అందించేందుకు కిమ్స్ హాస్పిటల్స్ (సీతమ్మధార)లో స్పోర్ట్స్ ఆర్థోపెడిక్ క్లినిక్ను ప్రారంభించనున్నట్లు ఆసుపత్రి కన్సల్టెంట్ స్పోర్ట్స్ ఆర్థోపెడిక్ సర్జన్, ఆర్థోస్కోపిక్ స్పెషలిస్ట్ డా. శ్రీనివాస్ గొల్లంగి తెలిపారు. ఈ క్లినిక్ను విశాఖపట్నం పోలీస్ కమిషనర్ డా. శంఖ బ్రత బాగ్చి ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

ఇటీవలి కాలంలో విశాఖపట్నంలో క్రీడలు, ఫిట్నెస్ కార్యకలాపాల పై ఆసక్తి పెరిగిందని ఆయన పేర్కొన్నారు. సంప్రదాయ క్రీడలతో పాటు బాక్స్ క్రికెట్, బ్యాడ్మింటన్, జిమ్ వ్యాయామాలు వంటి వాటిలో యువతతో పాటు మధ్యవయస్కులు కూడా ఎక్కువగా పాల్గొంటున్నారని చెప్పారు. దీంతో మోకాళ్లు, భుజాలు, కండరాలు, లిగమెంట్లకు సంబంధించిన గాయాలు పెరుగుతున్నాయని వివరించారు. ఈ నేపథ్యంలో క్రీడా గాయాల నిర్ధారణ, చికిత్స, పునరావాస సేవలను ఒకే చోట అందించే ఉద్దేశంతో ఈ ప్రత్యేక క్లినిక్ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఆధునిక వైద్య సాంకేతికతతో కూడిన చికిత్సలు, నిపుణుల సలహాలు, ఫిజియోథెరపీ మరియు పునరుద్ధరణ సేవలు ఇక్కడ అందుబాటులో ఉంటాయని చెప్పారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా కిమ్స్ హాస్పిటల్స్ సీతమ్మధారలో ఇప్పటికే పలు మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తున్నామని, ఇప్పుడు స్పోర్ట్స్ ఆర్థోపెడిక్ క్లినిక్తో క్రీడాకారులు, ఫిట్నెస్ ప్రేమికులకు మరింత మెరుగైన వైద్య సహాయం లభించనుందని ఆయన తెలిపారు. క్రీడా గాయాల బాధితులకు ఈ క్లినిక్ కొత్త ఆశగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## ఆరిలోవ ఎఫ్ ఆర్ యు ఆసుపత్రిని జీవీఎంసీ నిర్వహించాలి

మాజీ కార్పొరేటర్ బి.గంగారావు



ఆరిలోవ, జూన్ 24, ప్రభాతవార్త : ఆరిలోవ ఫస్ట్ రిఫలర్ ఆసుపత్రిని మాజీ సిపిఎం పార్టీ కార్పొరేటర్ బి.గంగారావు ఆధ్వర్యంలో బుధవారం ఆరిలోవ సిపిఐ(ఎం) పార్టీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా గంగారావు మాట్లాడుతూ... ఆరిలోవ లోని లక్ష మంది ప్రజలకు ఈ ఆసుపత్రి వైద్య సేవలు అందిస్తూ ఎంతో ఉపయోగంగా ఉందన్నారు. దీనిని జీవీఎంసీ నిర్వహించకుండా స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పడం వలన అనాధ సత్రంగా మారిందని సరైన మందులు, వైద్య పరీక్షలు జరగటం లేదని విమర్శించారు. ఇక్కడ పనిచేసే డాక్టర్లకు, ఇతర స్టాఫ్ కు ప్రతినెల జీతాలు ఇవ్వకుండా రెండు మూడు నెలలకు ఇస్తున్నారని, తక్షణమే బకాయి జీతాలు చెల్లించి ప్రస్తుత ధరలకు అనుగుణంగా వారి జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. సుమారు 4500/- కోట్లు జీవీఎంసీ ప్రతి సంవత్సరం బడ్జెట్ ప్రవేశపెడుతుందని దానిలో ఆరిలోవ ఫస్ట్ రిఫరల్ ఆసుపత్రి కి తగిన నిధులు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. 24 గంటలు వైద్యం అందించవలసిన ఆరిలోవ ఆసుపత్రిని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదని, ఇక్కడ పనిచేసే డాక్టర్లను, ఇతర వైద్య సిబ్బందిని పర్మినెంట్ చేయాలని కోరారు. నాలుగు సార్లు గెలిచిన ఎమ్మెల్యే ఆరిలోవ ఆసుపత్రి అభివృద్ధికి ఎందుకు కృషి చేయలేదని ప్రశ్నించారు. ప్రభుత్వము,ఎమ్మెల్యే నిధులతో ఈ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రి గా అభివృద్ధి చేయాలని అన్నారు. ఆరిలోవ ప్రజలకు అందుబాటులో ఉన్న ఫస్ట్ రిఫరల్ ఆసుపత్రిని జీవీఎంసీ నిర్వహించాలని, ఆరిలోవ ఆసుపత్రిని అభివృద్ధి చేయకుండా నిర్వీర్యం చేస్తే ఈ ప్రాంత ప్రజల సహకారంతో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు విస్తరించడానికి తగిన నిధులు కేటాయించి మందులతో పాటు డాక్టర్లు ఇతర సిబ్బందిని నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరిలోవ సిపిఎం నాయకులు వి.నరేంద్ర కుమార్, పి. శంకర్రావు, గణపతి తదితర నాయకులు పాల్గొన్నారు.

## విత్తనాల బంతులతో విశాఖను హరిత మయం చేద్దాం

- ప్రతి ఒక్కరూ విత్తనాల బంతులు తయారు చేయాలి
- పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత
- దేశీయ విత్తన సంపత్తిని కాపాడుకోవాలి
- జెవి రత్నం, వ్యవస్థాపక కార్యదర్శి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ



విశాఖపట్నం, జూన్ 24, ప్రభాతవార్త: విత్తనాల బంతులతో విశాఖ ను హరిత మయం చేద్దాం అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం విశాఖపట్నం లోని పెద్ద వాల్తేరు కెడిపిఎం ఉన్నత పాఠశాల హెచ్ ఎం సుమతీబాయ్ అధ్యక్షతన గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ నేతృత్వంలో విత్తనాల బంతులు తయారు చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ విత్తనాల బంతులు తయారు చేయాలి అని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విత్తనాల బంతులు తయారు చేయడం జరుగుతోందని వివరించారు. గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ నలబై ఏళ్లుగా విత్తనాల బంతులు విద్యార్థులతో, అధికారులతో తయారు చేయించడం జరుగుతుంది అన్నారు. అంతే కాక పలుమార్లు భారత నావికా దళ హెలికాప్టర్లు ద్వారా జల్లడం జరుగుతోంది అని వివరించారు.

హెచ్ ఎం సుమతీబాయ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. దేశీయ విత్తన సంపత్తిని కాపాడుకోవాలి అని కోరారు. విత్తనాల బంతులతో సామాజిక వనాలు పెంచుదాం అని పేర్కొన్నారు. ప్రకృతి వనరుల పరిరక్షణ మానవాళి బాధ్యత అని పేర్కొన్నారు. తాను చాలా కాలంగా గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ తొ కలిసి విత్తనాల బంతులు తయారు చేయడం జరిగుతోంది అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏక్షన్ ఎయిడ్ సంస్థ ప్రతినిధి ఐ కృష్ణ కుమారి, హిందీ టిచర్ సుజాత మాట్లాడారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విత్తనాల బంతులు తయారు చేయడం జరిగింది.

## విశాఖ సెంట్రల్ జైలును సందర్శించిన పోలీస్ కమిషనర్ బాగ్చీ



ఆరిలోవ, జూన్ 24, ప్రభాతవార్త: విశాఖ సెంట్రల్ జైలును నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ బుధవారం సందర్శించారు. అనంతరం ఆయన సెంట్రల్ జైలులో నిర్వహించిన భద్రతా సమీక్ష కమిటీ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన కారాగారం లోని భద్రతా ఏర్పాట్లు, నిఘా వ్యవస్థలు, అత్యవసర పరిస్థితుల నిర్వహణ చర్యలు, వివిధ భద్రతా సంస్థల మధ్య సమన్వయాన్ని సమీక్షించారు. కారాగారంలో నిర్వహిస్తున్న పరిశుభ్రత, పారిశుధ్య చర్యల పట్ల కమిషనర్ సంతృప్తి వ్యక్తం చేసి, ఖైదీలు, సిబ్బందికి పరిశుభ్రమైన, సురక్షితమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడంలో కారాగార అధికారుల కృషిని అభినందించారు. అలాగే కారాగారం లో అమలు చేస్తున్న వివిధ సంస్కరణాత్మక కార్యక్రమాలు, ముఖ్యంగా ఆఫీస్ అసిస్టెంట్ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం, ఖైదీల సంక్షేమం, పునరావాసానికి సంబంధించిన కార్యక్రమాలను ప్రశంసించారు. ఖైదీల ఉపాధి అవకాశాలను పెంపొందించి, సమాజంలో విజ యవంతమైన పునఃస్థాపనకు దోహదపడే చర్యలను కొనియాడారు. భద్రతను మరింత బలోపేతం చేస్తూనే ఖైదీల సంస్కరణ, పునరావాసానికి కారాగార అధికారులు తీసుకుంటున్న చర్యలను అభినందించిన కమిషనర్ కారాగార నిర్వహణలో నిరంతర అప్రమత్తత, సమర్ధ వంతమైన సమన్వయం, ఉత్తమ విధానాల అమలుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో కేంద్ర కారాగారం సూపరింటెండెంట్ ఎం. మహేష్ బాబు, డిప్యూటీ సూపరింటెండెంట్ చి. సూర్యకుమార్, ఇతర కారాగార, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## అమ్మవారి చెంత గాజువాక వైకాపా సమన్వయకర్త



గాజువాక, జూన్ 24,ప్రభాతవార్త : జీవీఎంసీ 76వ వార్డు పరిధిలోని హెచ్బీ కాలనీలో వెలసిన శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి పంచా యతన దేవాలయ చతుర్థి వార్షికోత్సవం బుధవా రం వైభవంగా జరిగింది. ఉత్సవాల్లో భాగంగా వైకాపా గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్రెడ్డి ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. నియోజకవర్గ ప్రజ లంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతో షాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు దేవన్రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతిని ధులు, పార్టీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# పక్కా ప్రణాళికలతో గిరి పౌర్ణమి ఏర్పాట్లు

అధికారులుతో సమన్వయ సమావేశం



సింహాచలం, జూన్ 24, ప్రభాత వార్త: సింహాద్రినాథుని క్షేత్రంలో జులై 28, 29 తేదీలలో అత్యంత వైభవంగాజరగనున్న గిరి పౌర్ణమి మహోత్సవాల ఏర్పాట్లపై బుధవారం దేవస్థాన కార్యనిర్వహణాధికారి వెంకటరావు అధ్యక్షతన సమన్వయ సమావేశం నిర్వహించారు. గిరి ప్రదక్షిణలో పాల్గొనే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కార్యనిర్వహణాధికారి అధికారులకు సూచించారు.

గిరి ప్రదక్షిణ మార్గమంతా భక్తులకు తాగునీరు, వైద్య సేవలు, పారిశుద్ధ్య నిర్వహణ, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు, విశ్రాంతి కేంద్రాలు, అన్నప్రసాద పంపిణీ, మొబైల్ టాయిలెట్లు, అత్యవసర సేవలు తదితర అంశాలపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. ప్రత్యేకంగా గిరి ప్రదక్షిణ మార్గంలో ఏర్పాటు చేయనున్న వైద్య శిబిరాలు, అంబులెన్స్ సేవలు, తాత్కాలిక మరుగుదొడ్లు, పారిశుద్ధ్య బృందాలు, తాగునీటి కేంద్రాలు, లైటింగ్ వ్యవస్థ, ట్రాఫిక్ మళ్లింపులు, భక్తుల భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు వంటి అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. భక్తులు సౌకర్యవంతంగా గిరి ప్రదక్షిణ నిర్వహించుకునేలా అన్ని శాఖలు ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని, ప్రతి విభాగం తమకు కేటాయించిన పనులను సమయానుకూలంగా పూర్తి చేయాలని కార్యనిర్వహణాధికారి ఆదేశిం చారు. ఈ సమావేశంలో దేవస్థాన అధికారులు, ఇంజినీరింగ్, ఆరోగ్య, విద్యుత్, ట్రాఫిక్, పోలీసు, అగ్నిమాపక, రెవెన్యూ, పంచాయతీ రాజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు..

## మెగా జాబ్ మేళాను విజయవంతం చేయాలి



పద్మనాభం, జూన్ 24, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఈ నెల 30 వ తేదీన పిఎం పాలెంలో ప్రైవేటు కళా శాలలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను విజయవంతం చేయాలని మండల టీడీపీ అధ్యక్షుడు కోరాడ రమణ కోరారు.పద్మనాభం జిల్లా పరిషత్ రహదారి బంగ్లాలో బుధవారం టీడీపీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఈ జాబ్ మేళాపై విస్తృతంగా ప్రచారం చేసి గ్రామానికి పది మంది నిరుద్యోగ యువతీ,యువకులను పంపించాలని ఆయన కోరారు. అలాగే మండలంలో రేడియో ద్వారా ప్రచారం చేయాలని మాజీ జెడ్పీటీసీ దాము అన్నారు. ఓటర్ల సవరణ,నమోదులో ప్రతి ఓటు తప్పిపోకుండా చూడాలని ఆయన అన్నారు. దీనిపై పలువురు నాయకులు మాట్లాడుతూ గ్రామాలలో పార్టీపని విజయవంతంగా చేసినప్పటికీ గంటా పిఎలు తమను ఖాతర చేయకపోవడమే కాకుం డా గంటా దగ్గరకు వెళ్లకుండా పడ్డుపడున్నారని వారు తీవ్రంగా మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో రామరాజు, నందీష్,ఎర్రినాయుడు, పావని, కృష్ణంరాజు, గణేష,మహేష్,ఆర్ సూర్యనారా యణ, పైడినాయుడు, సుమంత్, పాల్గొన్నారు.

## నార్కోటిక్ డ్రగ్స్ నివారణపై విద్యార్థులకు అవగాహన

'నషా ముక్త్ భారత్' కార్యక్రమంలో 300 మంది విద్యార్థుల భాగస్వామ్యం



ఆనందపురం, జూన్ 24, ప్రభాతవార్త: నగర పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు "నషా ముక్త్ భారత్" (మాదకద్రవ్య రహిత భారత్) కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల వినియోగం నివారణ, అక్రమ రవాణాపై అవగాహన సదస్సును బుధవారం ఆనందపురం పోలీసులు నిర్వహించారు. ఆనందపురం మండలంలోని గిడిజాలలో ఉన్న నారాయణ డిఫెన్స్ అకాడమీలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ ఐ హరీష్ మాట్లాడుతూ విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే చట్టపరమైన, ఆరోగ్యపరమైన, సామాజిక దుష్పరిణామాలపై సమగ్రంగా వివరించారు. అలాగే ఈవ్ టీజింగ్ నిరోధం, వ్యక్తిగత భద్రత, బాధ్యతాయుతమైన జీవన విధానం, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాల్సిన అవసరం గురించి అవగాహన కల్పించారు. యువత తమ లక్ష్యాలపై దృష్టి సారించి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, సమాజంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

## బూత్ స్థాయి వరకు డిజిటల్ శిక్షణ: కరణంరెడ్డి నరసింగరావు



గాజువాక,జూన్ 24, ప్రభాతవార్త : విశాఖ జిల్లా బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన 'డిజిటల్ ప్రశిక్షణ కార్యశాల'లో గాజువాక నియోజకవర్గం కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ ఆదేశాల మేరకు పోలింగ్ బూత్ స్థాయి వరకు ఈ డిజిటల్ శిక్షణ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆన్లైన్ క్విజ్లో పాల్గొని వంద శాతం మార్కులతో సర్టిఫికెట్ సాధించిన ఆయన.. కార్యకర్తలంతా ఇదే విధంగా క్విజ్లో పాల్గొని సర్టిఫికెట్లు సాధించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మహేష్ వేమూరి, దాడి రమేష్ నాయుడు, బొత్స సురేష్, ప్రసాద్, బొత్స దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం-530001, ఆంధ్రప్రదేశ్. ఫోన్ నెంబర్: 0891-2537782, మొబైల్ నెంబర్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank.in

APPENDIX-II-A [See Proviso to Rule 6 (2)]

చరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002లో రూల్ 6 (2) ప్రొవిజన్తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం చరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన చరాస్తులు దిగువ తెలిపిన ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత/ తనఖాదారు/హామీదారుల నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది.14-07-2026 న విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత/ తనఖాదారు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు దిగువ వివరించబడినవి.

ఇ-వేలం తేది & సమయం: 14-07-2026, మ|| 12.00 గం.ల నుండి సా|| 5.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో) ఆన్లైన్ ఇ-వేలం అమ్మకం వెబ్పోర్టల్ / వెబ్సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును.

ఋణగ్రహీత(లు)/హామీదారు(లు): 1) మెస్సర్స్ ఆర్ జి వాటర్ ఇండస్ట్రీస్, ప్రొప్రయిటర్: శ్రీమతి కోరాడ దీపమణి, ఆఫీసు: షాపు నెం. 311 & 305, 3వ అంతస్తు, సాయి షాపింగ్ సెంటర్, ఆర్టిసి క్రాస్ రోడ్స్, ద్వారకానగర్, విశాఖపట్నం-530016. 2) మెస్సర్స్ ఆర్ జి వాటర్ ఇండస్ట్రీస్, ప్రొప్రయిటర్: శ్రీమతి కోరాడ దీపమణి, యూనిట్ నెం: 17/1, చెరుకుపల్లి గ్రామం, అవంతి ఇంజనీరింగ్ కాలేజీ వెనుకవైపు, భోగాపురం మండలం, విజయనగరం-535216. 3) శ్రీమతి కోరాడ దీపమణి, భర్త: కోరాడ రామ గోపాల్, డోర్ నెం. 8-52-2, పాత సిబిఐ ఆఫీసు డౌన్, చిన వాల్తేరు, విశాఖపట్నం-530017. 4) శ్రీ కోరాడ రామగోపాల్, తండ్రి: కోరాడ రామారావు, డి.నెం.8-52-2, పాత సిబిఐ ఆఫీసు డౌన్, చిన వాల్తేరు, విశాఖపట్నం-530017.

బకాయి మొత్తం : తేది. 31-03-2026 నాటికి బకాయి రూ.84,71,618.24/- (అక్షరాల ఎనభై నాలుగు లక్షల డెబ్బై ఒక్క వేల ఆరు వందల పద్దెనిమిది రూపాయల ఇరవై నాలుగు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ చరాస్తి వివరములు

బ్యాంక్ వద్ద భౌతిక స్వాధీనంలో ఉన్న వేలం ఐటమ్ల వివరాలు @ చిరునామా: విజయనగరం జిల్లా-535216, భోగాపురం మండలం, అవంతి ఇంజనీరింగ్ కళాశాల వెనుక, చెరుకుపల్లి గ్రామం, యూనిట్ నెం.17/1, M/s. R G వాటర్ ఇండస్ట్రీస్, ప్రొప్రయిటర్: శ్రీమతి కోరాడ దీపామణి పేరున కలదు.

| S.No | Description of the plant, machinery etc. In the physical possession | Make / Supplier | Qty | Year |
|---|---|---|---|---|
| 1 | Blow Moulding Machine | - | 1 Set | 2014 |
| 2 | Water Treatment Plant (with accessories) | Yercaud Electronics | 1 Set | 2014 |
| 3 | Automatic Bottle Equipment – EVATS-1000 with Shrink Tunnel | Canada Pure Fillets Pvt. Ltd | 1 Set | 2014 |
| 4 | Sachet Filling Machine – CR-L-500 | Crown Industries | 2 Nos | 2010 |
| 5 | Bag Closer | Revo Make | 1 No | 2014 |
| 6 | Deep Freezer | - | 2 Nos | 2014 |
| 7 | Bottle Shape Pouch Packing Machine | Shree Ashapura Tech | 2 Nos | 2014 |
| 8 | Manual Cup Sealing Machine | Topchances | 1 No | 2014 |
| 9 | Computer with Printer & CCTV cameras | - | 1set | 2014 |
| 10 | Air Compressor with 11 kW Motor | - | 1 Set | 2014 |
| 11 | Bore Well Pump with Accessories | - | 1 No | 2014 |
| 12 | Sump Pump with Accessories | - | 2 Nos | 2014 |
| 13 | Computer table | - | 1 No | 2014 |
| 14 | Office Tables | - | 4 Nos | 2014 |
| 15 | Cushion Chairs | - | 5 Nos | 2014 |
| 16 | Executive Office Table | - | 1 No | 2014 |
| 17 | Executive Chair | - | 1 No | 2014 |
| 18 | Wooden Cupboard | - | 1 No | 2014 |
| 19 | Air Conditioners | - | 2 Nos | 2014 |
| 20 | Ceiling Fans | - | 2 Nos | 2014 |
| 21 | Revolving Chairs | - | 2 Nos | 2014 |
| 22 | Digital Spectrophotometer | - | 1 No | 2014 |
| 23 | Centrifuge | - | 1 No | 2014 |
| 24 | Digital pH Meter | - | 1 No | 2014 |
| 25 | Digital Turbidity Meter | - | 1 No | 2014 |
| 26 | Heating Mantle | SISCO | 1 No | 2014 |
| 27 | Water Bath | SISCO | 1 No | 2014 |
| 28 | Magnetic Stirrer (without hot plate) | SISCO | 1 No | 2014 |
| 29 | Laminar Flow | -- | 1 No | 2014 |
| 30 | BOD Incubator | SISCO | 1 No | 2014 |
| 31 | Fridge | Electrolux | 1 No | 2014 |

రిజర్వు ధర: రూ. 5,15,000/- ధరావత్తు సొమ్ము: రూ. 51,500/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 5,200/-

బిడ్ను సమర్పించే ముందు మరియు ఇ-వేలం అమ్మకపు ప్రక్రియలలో పాల్గొనే ముందు, వేలం అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం సర్వీస్ ప్రొవైడర్ వెబ్సైట్: https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్సైట్: https://www.unionbankofindia.bank.in/auction-property/view-auction-property.aspx లను పూర్తిగా పరిశీలించాలని బిడ్డర్లకు సూచించడమైనది. ఆస్తిపై బ్యాంకుకు తెలిసిన మేరకు ఎటువంటి ఎన్కంబ్రెన్స్ లేవు. ఆసక్తి గల బిడ్డర్లు వేలం వివరాలు మరియు ఆస్తి తనిఖీకి సంబంధించిన వివరాలను తెలుసుకోవడానికి అధీకృత అధికారిని సంప్రదించవచ్చు. ఇమెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank.in, సంప్రదింపు ఫోన్ నంబర్: 93245 17291

తేది : 22-06.2026, స్థలం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# హమాలీలకు పెండింగ్ బకాయిలు , ఉద్యోగ భద్రత కల్పించాలి



గూడెం కొత్త వీధి, జూన్ 24, (ప్రభాతవార్త):

హమాలీలకు ఉన్నత ఉద్యోగ భద్రత కల్పించి, పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని ఏ.ఐ.టీ.యూ.సీ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు జీకేవీధిలో సివిల్ సప్లైస్ ఎం.డి.కి వినతిపత్రం సమర్పించారు. యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా సివిల్ సప్లైస్ లో హమాలీలకు పలుమాసాలుగా బకాయిలు చెల్లించకుండా ఉన్నారని ఆరోపించారు. 23-06-2026 నాటికి రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఎన్ని నెలల బకాయిలు ఉన్నాయనే వివరాలను అందజేయాలని కోరినా, ఇప్పటివరకు స్పష్టమైన సమాచారం ఇవ్వలేదన్నారు. ప్రత్యేకంగా జీకేవీధి బ్రాంచ్‌లో కూడా హమాలీలకు పలుమాసాలుగా బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. సివిల్ సప్లైస్ అధికారులు వెంటనే స్పందించి బకాయిలు విడుదల చేసి, ఉద్యోగ భద్రతపై స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బకాయిలు పూర్తిగా చెల్లించి సమస్య పరిష్కరించే వరకు జిల్లా కేంద్రాలు, ఎం.ఎల్ ఎస్ పాయింట్ల వద్ద ఆందోళనలు కొనసాగిస్తామని ఏ.ఐ.టీ.యూ.సీ యూనియన్ హెచ్చరించింది.

# సరియా గ్రామాల్లో జేసీ క్షేత్రస్థాయి పరిశీలన

అనంతగిరి, జూన్ 24, ప్రభాతవార్త :



అల్లూరి జిల్లాలోని అనంతగిరి మండలం జినాబడు పంచాయితి సరియా మారుమూల ప్రాంతాలలో ద్విచక్ర వాహనంలో విస్తృతంగా పర్యటించారు ఆమె క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు తీరును పరిశీలించడంతో పాటు, స్థానిక ప్రజల జీవన ప్రమాణాలు, మౌలిక వసతుల లభ్యతను స్వయంగా అడిగి తెలుసుకునేందుకు ఆమె ద్విచక్ర వాహనంలో ఈ పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ స్థానిక మహిళలు, రైతులు గ్రామస్తులతో ముఖాముఖి మాట్లాడారు. గ్రామంలో తాగునీటి సరఫరా, రోడ్డు భూ సమస్యలు, రేషన్ పంపిణీ,ఉపాధి హామీ పనుల పురోగతిపై ఆమె వివరాలు సేకరించారు. ప్రజలు తమకు ఎదురవుతున్న పలు సమస్యలను జేసీ దృష్టికి తీసుకురాగా ఆమె వాటిని సానుకూలంగా వింటూ అక్కడికక్కడే అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో పారదర్శకంగా అందడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పనిచేస్తోందని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై నివేదికలు సిద్ధం చేసి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, అలాంటి అధికారులు ఎవరైనా ఉంటే వారిపై చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. మండల తహసీల్దార్ వీరభద్రా చారి, మండల అభివృద్ధి అధికారి ప్రకాష్ రావు పలువురు జిల్లా, మండల స్థాయి అధికారులు, స్థానిక గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ముంచింగిపుట్టు గిరిజన యువతికి జాతీయ స్థాయిలో ఘన విజయం

## పుదుచ్చేరిలో ఎం.డి గైనకాలజీ సీటు సాధించిన డాక్టర్ చిట్టపులి శ్రావ్య దీప్తి ప్రియా పదాల్

పాడేరు,జూన్24, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా, ముంచింగిపుట్టు మండలం,కిలగడ గ్రామానికి చెందిన గిరిజన యువతి డాక్టర్ చిట్టపులి శ్రావ్య దీప్తి ప్రియా పదాల్ జాతీయ స్థాయిలో విశేష ప్రతిభ కనబరిచి జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. న్యూఢిల్లీ ఎయిమ్స్ నిర్వహించిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నేషనల్ ఇంపార్టెన్స్ కంబైన్డ్ ఎంట్రన్స్ టెస్ట్ జులై-2026 సెషన్ ఫలితాలలో ఆమె అఖిల భారత స్థాయిలో 6,436వ ర్యాంకు, కేటగిరీ ర్యాంకులో 38వ స్థానం సాధించారు.ఈ ప్రతిభతో దేశంలోని అత్యంత ప్రతిష్ఠాత్మక వైద్య విద్యాసంస్థలలో ఒకటైన జవహర్‌లాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ పుదుచ్చేరిలో ప్రసూతి మరియు స్త్రీరోగ విభాగం (ఎం.డి గైనకాలజీ)లో సీటును మొదటి ప్రయత్నంలోనే కైవసం చేసుకొని అరుదైన ఘనతను సాధించారు.

**విద్యాభ్యాసం నేపథ్యం:**

డాక్టర్ శ్రావ్య దీప్తి ప్రియా పదాల్, ఉపాధ్యాయులు, చిట్టపులి శ్రీనివాస్ పదాల్ మరియు శ్రీమతి పూజారి కృష్ణకుమారి దంపతుల ద్వితీయ కుమార్తె.

పదో తరగతి: పాయకరావుపేటలోని శ్రీ ప్రకాష్ విద్యానికేతన్.

ఇంటర్మీడియట్: శ్రీ చైతన్య జూనియర్ కళాశాల, విశాఖపట్నం.

ఎం.బీ.బీ.ఎస్: 2019లో నీట్-యూజీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి, ఆంధ్రా మెడికల్ కళాశాల ( ఏ ఎం సి ), విశాఖపట్నంలో ప్రవేశం పొంది 2025లో వైద్య విద్యను విజయవంతంగా పూర్తి చేశారు.

గిరిజన ప్రాంతానికి చెందిన ఈమె ఒక సాధారణ కుటుంబం నుంచి వచ్చి కఠోర శ్రమ, పట్టుదల, అంకితభావంతో ఆమె ఈ స్థాయికి చేరుకోవడం యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. ముఖ్యంగా వైద్య రంగంలో ఉన్నత విద్యను అభ్యసించాలనే లక్ష్యంతో ఉన్న గిరిజన విద్యార్థులకు ఆమె విజయం ఒక ఆదర్శం అని విద్యావేత్తలు కొనియాడారు.

**విశిష్ట సేవలలో కుటుంబం::**

డాక్టర్ శ్రావ్య దీప్తి ప్రియా పదాల్ కుటుంబ సభ్యులు కూడా విద్యా, వైద్య మరియు పరిపాలనా రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్నారు. ఆమె పెద్దనాన్న కుమార్తె చిట్టపులి ఝాన్సీ భాయ్ ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లా ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆమె అక్క లిడాక్టర్ సింధూరాణి పదాల్ ఎం.డి ఆర్థోపెడిక్స్‌లో ఉన్నత వైద్య విద్యను అభ్యసిస్తున్నారు. ఆమె మరో సోదరి చిట్టపులి ప్రతిభ (ఎల్.ఎల్.బి) న్యాయ విద్యను అభ్యసించి,బార్ కౌన్సిల్ మెంబర్ గా న్యాయ శాఖ, విశాఖపట్నంలో సేవలను అందిస్తున్నారు. వీరందరూ ఆమె ప్రతిభకు అంతులేని ఆనందంతో

**అభినందనల జల్లులు**

ఈ అద్భుత విజయం సాధించిన సందర్భంగా కిలగడ గ్రామ ప్రజలు, పదాల్ కుటుంబ సభ్యులు, చిట్టపులి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, జిల్లావాసులు డాక్టర్ శ్రావ్య దీప్తి ప్రియా పదాల్‌కు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఆమె భవిష్యత్తులో వైద్య సేవా రంగంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి సమాజానికి విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు. గిరిజన ప్రాంతం నుంచి జాతీయ స్థాయిలో వెలుగొంది, అల్లూరి సీతారామరాజు జిల్లా పేరును దేశవ్యాప్తంగా చాటిచెప్పిన ఈ యువ వైద్యురాలిపై పలువురు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

# చిన్నయ్యపాలెంలో స్వచ్ఛ పదం



గొలుగొండ ,జూన్ 24, ప్రభాతవార్త:

గ్రామాల స్వచ్ఛతకు ప్రధాన రహదారులు పరిశుభ్రతకు స్వచ్ఛ పదం ద్వారా ప్రతి బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఉలాల శ్రీనివాసరావు అన్నారు. చిన్నయ్యపాలెం పంచాయతీలో నిర్వహించిన స్వచ్ఛ పదం కార్యక్రమంలో ప్రధాన రహదారులు వెంట ఉన్న వ్యర్థాలను తుప్పలు, పిచ్చి మొక్కలను తొలగించారు. అలాగే గ్రామ వీధి రోడ్ల వెంట అమ్మ పరిసరాలు శుభ్రం చేసేందుకు పారిశుధ్య కార్మికులతో కలిసి సిబ్బంది కూడా పనిచేశారు. ప్రజలు కూడా అవగాహనతో మెలగాలని నిర్దేశించిన ప్రదేశాల్లో చెత్తను వేసే విధంగా ప్రతి ఒక్కరూ చైతన్యం కావాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయడం ద్వారా కాలుష్యం పెరిగి, రహదారులు చంద్రబాబు గా మారుతున్నాయని ఎందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. పంచాయతీ పరిధిలో ప్రతినిత్యం పరిశుభ్రతకు సహకరించాలని ఈ సందర్భంగా సూచించారు.పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ కార్మికులు,సర్పంచ్ అవార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశాంతంగా సర్వసభ్య సమావేశం

## త్రాగునీరు, విద్యుత్, రెవెన్యూ అధికారులు సమావేశానికి డుమ్మా

(ఎస్.రాయవరం,జూన్, 24 (ప్రభాతవార్త ):



మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సర్వసభ్య సమావేశం ప్రశాంతంగా జరిగింది. త్రాగునీరు, విద్యుత్, రెవెన్యూ శాఖ అధికారులు సమావేశానికి హాజరు కాలేదు . అధికారులు ప్రజాప్రతినిధులు పూర్తి స్థాయిలో హాజరు కాకపోవడంతో సమస్యల ప్రస్తావన లేకుండా సమావేశం ముగిసింది.సర్పంచుపదవి కాలం ముగియడంతో పూర్తిస్థాయిలో సమావేశానికి హాజరు కాలేదు,ఇద్దేటిని కళరా దేవి ప్రోటోకాల్ గుర్తించడం లేదని ఆర్ అండ్ బి ఏ.ఇ సత్యవాణి ని ప్రశ్నించారు. ఇకపై అటువంటి తప్పు జరగదని సారీ అన్నారు. మీ సారీలు మాకు అవసరం లేదని,ప్రజల్లో గుర్తింపే గౌరవం లేకపోతే,పదవులు ఎందుకని అన్నారు.అలాగే పిఎసిఎస్ అధ్యక్షులు తుంపాల నాగేశ్వరరావు ఉప్పరాపల్లి పంచాయతీ కార్యదర్శి పంచాయతీ కార్యాలయంకు రావడంలేదని ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని సమస్యను లేవనెత్తారు, అనంతరం వైస్ ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు మాట్లాడుతూ.. మండల స్థాయి అధికారులు అయిన డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణకు ప్రతి పంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలకు సమస్యలు లేకుండా చూసుకునే బాధ్యత పై అధికారులుగా మీకు ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెంకటలక్ష్మి , ఎంపీటీసీలు బైపా శ్రీనివాస రావు,అప్పన్న ,ఏవో రమేష్ బాబు, ఏపిఎం శివ ప్రసాద్, కొరుప్రోలు పిఎసిఎస్ అధ్యక్షులు గుర్రం రామకృష్ణ,ఆయా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# గురుకులంలో మొక్కల పెంపకానికి జీవామృతం తయారీ



గొలుగొండ , జూన్ 24, ప్రభాతవార్త:

స్థానిక గురుకుల పాఠశాలలో మొక్కలు పెంచేందుకు జీవామృత తయారీకి శ్రీకారం చుట్టారు. కళాశాల ప్రాంగణంలో ఉన్న మొక్కలన్నిటికీ సరిపడా జీవామృతం తయారుచేసి మొక్కలకు అందించేందుకు బుధవారం సిద్ధం చేశారు. తద్వారా మొక్కలు ఎదుగుదల ప్రత్యేక పరిపుష్టిగా ఉంటుందని రైతు సాధికారత సంస్థ ట్రైనర్ వరలక్ష్మి అన్నారు. కళాశాల, హాస్టల్ ప్రాంగణంలో సుమారు 4,800 లీటర్ల జీవామృతాన్ని తయారు చేస్తున్నామని తెలిపారు. జీవామృత వినియోగం ద్వారా మొక్కలు దృఢంగా, ఆరోగ్యంగా పెరిగి మంచి ఫలితాలు ఇస్తాయని చెప్పారు.పాఠశాల ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రకృతి ఆధారిత సేంద్రియ ఎరువులతో మొక్కలను పెంచడం అభినందనీయమైన అన్నారు. పాఠశాల అభివృద్ధి, పచ్చదనం పెంపుదలకు అవసరమైన సహకారాన్ని అందించేందుకు యాజమాన్యం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకట్రావు, మండల ఇన్‌చార్జి కృష్ణ, టీఈసీ ఓవర్ శివగణేష్, ఐసీఆర్‌పీలు భవాని, శాంతికుమారి, బుచ్చమ్మ, సరస్వతి, లక్ష్మి, సునీత, కృష్ణవేణి, సత్యవేణి పాల్గొన్నారు.

# ఓటర్ల వెరిఫికేషన్‌లో కార్యకర్తలు భాగస్వాములు కావాలి



అనకాపల్లి,జూన్ 24, ( ప్రభాత వార్త):

ఓటర్ల వెరిఫికేషన్ కార్యక్రమంలో కార్యకర్తల భాగస్వామ్యం పెరగాలని బుధవారం స్థానికంగా జరిగిన అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ ముఖ్యనేతల సమావేశం అభిప్రాయపడింది. జిల్లా పార్టీ అధ్యక్షులు తాతయ్య బాబు అధ్యక్షతన ఇక్కడి పార్టీ కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. తొలుత నేతలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు,మాజీ ఎమ్మెల్యేలు గండి బాబ్జీ, గవిరెడ్డి రామనాయుడు,యలమంచిలి ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వర రావు, పివిజి కుమార్ , దాడి రత్నాకర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొణతాల రత్నకుమారి, తదితరులు సమావేశంలో ప్రసంగించారు.

# ఫార్మసిస్టుల ఆత్మీయ సమావేశం

నర్సీపట్నం,జూన్ 24,ప్రభాతవార్త



నర్సీపట్నంలోని సమ్మక్ కా7 అత్యుత్తమ ఆసుపత్రిగా మరియు అగ్రశ్రేణి మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిగా విస్తృతంగా పరిగణించబడుతుంది, బుధవారం స్థానిక ఫార్మసీ ఎజెన్సీతో మాట్లాడుతూ డా. మహారాజ మరియు, డా. సాధిమ వ్యక్తిగతీకరించిన రోగి సంరక్షణపై బలమైన దృష్టితో మండలం స్థాయి ఆరోగ్య సంరక్షణ అందిస్తుంది అని తెలిపారు. అత్యాధునిక వైద్య మౌలిక సదుపాయాలు మరియు అత్యంత అనుభవజ్ఞులైన వైద్యుసేవలు బహుళ విభాగ బృందం మద్దతుతో, వ్యక్తిగత ఆరోగ్య అవసరాలకు అనుగుణంగా సమగ్ర చికిత్స పరిష్కారాలను అందిస్తూ, నివారణ ఆరోగ్య తనిఖీలు మరియు అధునాతన రోగనిర్ధారణ నుండి ప్రత్యేక చికిత్సలు మరియు సంక్లిష్ట శస్త్రచికిత్సల వరకు, సమ్మక్ కా7 హాస్పిటల్స్ నర్సీపట్నం స్థిరంగా అధిక క్లినికల్ ఫలితాలు, భద్రత మరియు రోగి-కేంద్రీకృత శ్రేష్ఠత కోసం నర్సీపట్నంలో ఉత్తమ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిగా నిలుస్తుంది అని కొనియాడారు.నర్సీపట్నం మరియు పరిసర ప్రాంతాల యొక్క విభిన్న ఆరోగ్య సంరక్షణ అవసరాలను తీర్చడానికి సమ్మక్ కా7 మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో దయాబెటిస్,న్యూరో,ఆర్థోపెడిక్ ,థైరాయిడ్,స్పోర్ట్స్ రిహాబిలిటేషన్ ,శ్వాసకోశ సమస్యలు,జీర్ణకోశ మరియు లివర్ వ్యాధులు,న్యూరో సమస్యలు,యూరిన్ ఇన్ఫెక్షన్స్ ,కిడ్నీ , ప్రోస్టేట్,ఫిజియోథెరపీ సమస్యల చికిత్సల వరకు, గత 21 సంవత్సరాల నుండి ఫిజియోథెరపీ మరియు యోగా సెంటర్ సేవలు అందిస్తున్న నర్సీపట్నం సమ్మక్ కా7 హాస్పిటల్ లో లేటెస్ట్ టెక్నాలజీ తో ల్యాబ్ చికిత్స అందించబడుతుంది అని పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రతి బుధవారం ఉచిత కన్సల్టేషన్ అని డా.మహారాజ్ లాలమ్ (కన్సల్టెంట్ ఫిజిసియన్ & డయాబెటాలజిస్ట్) మరియు డా. సాధిమ (ఫిజియోథెరపిస్ట్) తెలిపారు.కార్యక్రమంలో సీనియర్ ఫార్మసిస్ట్ బాబురావు తో పాటుగా మరికొంతమంది సీనియర్ ఫార్మసిస్ట్ లు అభినందనలు తెలిపారు.

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి

నర్సీపట్నం, జూన్ 24,ప్రభాతవార్త:



మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, విద్యార్థులు వాటికి పూర్తిగా దూరంగా ఉండి విద్య, క్రీడలపై దృష్టి సారించాలని నర్సీపట్నం టౌన్ సీఐ ఎస్ కే.గపూర్ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన నషా ముక్త్ భారత్ అభియాన్, విజసిత్ భారత్ మహాసన్ కార్యక్రమంలో భాగంగా నర్సీపట్నం ప్రభుత్వ గిరిజన సంక్షేమ కళాశాల బాలుర వసతి గృహం-2, బీసీ వెల్ఫేర్ హాస్టల్లో బుధవారం సాయంత్రం మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వసతి గృహాధికారి టి.మల్లేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నక్కపల్లిలో బీసీ గురుకుల పాఠశాల మంజూరు

## సీఎం చంద్రబాబు, మంత్రి సవితకు హోం మంత్రి అనిత కృతజ్ఞతలు

(నక్కపల్లి , ప్రభాతవార్త), జూన్ 24:



అనకపల్లి జిల్లాలోని నక్కపల్లిలో మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. నక్కపల్లిలో ప్రత్యేక బీసీ గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలని స్థానిక మత్స్య కారులు, బీసీ సంఘాల ప్రతినిధులు, ప్రజలు పలుమార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వారి అభ్యర్థనను పరిశీలించిన ప్రభుత్వం పాఠశాల మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితకు హోం మంత్రి వంగలపూడి అనిత ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే స్పందించి పాఠశాల మంజూరు చేసినందుకు వారిద్దరికీ ధన్యవాదాలు తెలియజేశారు. నక్కపల్లికి బీసీ గురుకుల పాఠశాల మంజూరు విషయంలో హోం మంత్రి అనిత ప్రత్యేకంగా కృషి చేశారు. బీసీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అనిత అన్నారు. గురుకుల పాఠశాల ద్వారా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు లభిస్తాయని తెలిపారు. మత్స్యకార కుటుంబాల విద్యార్థుల విద్యాభివృద్ధికి గురుకుల పాఠశాల ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే నా లక్ష్యం అని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు. బీసీ గురుకుల పాఠశాల మంజూరు కావడంతో పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలు, బీసీ సంఘాల నాయకులు, మత్స్యకార సంఘాల ప్రతినిధులు హోం మంత్రి వంగలపూడి అనితకు కృతజ్ఞతలు తెలిపారు. సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ ఎన్నడు ఊహించిన విధంగా ఒక పథకం వెనుక మరో పథకం ఈ విధంగా అభివృద్ధి లక్ష్యంగా హోంమంత్రి అనిత కష్టపడుతున్నారని అన్నారు. రెండు సంవత్సరాల కాలంలో కూటమి ప్రభుత్వ విజయోత్సవాలు జరుపుకుంటున్న తరుణంలో ఇంతటి గొప్ప కార్యక్రమం మంజూరు కావడం సంతోషంగా ఉందని హోం మంత్రి అనిత రుణం తీర్చుకోలేమని అన్నారు.

# పాఠశాల రహదారి బురదమయం

## సీసీ రోడ్డు మంజూరు చేయాలని వైసిపి నేత అంజి అధికారులకు విజ్ఞప్తి



గూడెం కొత్తవీధి, జూన్ 24, (ప్రభాతవార్త):

మండలంలోని ఆర్వీనగర్‌లో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిని బురదమయంగా మారింది. దీంతో పాఠశాలకు విద్యార్థులను తీసుకువెళ్లే తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బురదతో నిండిన ఈ రహదారి కారణంగా విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రజలు కూడా రాకపోకల్లో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యపై వైసీపీ నాయకుడు అరికెల ఆంజనేయులు (అంజి) స్పందిస్తూ, అధికారులు వెంటనే స్పందించి సుమారు 50 మీటర్ల సీసీ రోడ్డు నిర్మించాలని కోరారు. వర్షాకాలంలో ఈ మట్టి రహదారి పూర్తిగా బురదమయంగా మారడంతో విద్యార్థులు, రైతులు, వృద్ధులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో పాఠశాలకు సీసీ రోడ్డు మంజూరు చేసి వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని అధికారులను కోరారు. పాఠశాల అభివృద్ధికి మెరుగైన రవాణా సౌకర్యాలు ఎంతో అవసరమని, ప్రజల సమస్యలను గుర్తించి అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఏబులం కట్టువీధిలో సీడ్ బాల్స్ నాటిన అటవీ శాఖ



గూడెంకొత్తవీధి, జూన్ 24, (ప్రభాతవార్త):

మండలంలోని గిరిజన గ్రామాల్లో అటవీ విస్తరణ,పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా గిరిజనులు సీడ్ బాల్స్‌ను వినియోగిస్తున్నారు. రింతాడ పంచాయతీ ఏబులం కట్టువీధిలో ఫారెస్ట్ సెక్షన్ అధికారి మహేష్ గిరి, బీట్ అధికారి ఈశ్వరరావు, స్థానిక యువకులు, రైతులతో కలిసి ఖాళీ ప్రదేశాలు, కొండ ప్రాంతాలు, అటవీ అంచుల్లో సీడ్ బాల్స్‌ను నాటారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా మొక్కల పెంపకం, పచ్చదనం విస్తరణకు తోడ్పాటు అందుతుందని వారు తెలిపారు. ప్రకృతి సంరక్షణలో భాగస్వామ్యం కావాలని గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల రైతులు ఖాళీప్రదేశాలలో విత్తనాలు వేసేందుకు అటవీశాఖ ఫారెస్ట్ అధికారులను సంప్రదించాలని కోరారు.

# గంజాయి నిర్మూలనకు అధిక విలువ కలిగిన ఉద్యాన పంటల ప్రోత్సాహం

## జిల్లా ఉద్యాన శాఖ అధికారి బి.కర్ణ



పాడేరు, జూన్ 24, ప్రభాతవార్త:

ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి సాగు నిర్మూలనకు రైతులను అధిక ఆదాయం అందించే ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించేందుకు ఉద్యాన శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని జిల్లా ఉద్యాన శాఖ అధికారి బి కర్ణ పేర్కొన్నారు.ఇందులో భాగంగా గంజాయి సాగుకు గురయ్యే అవకాశం ఉన్న రైతులను గుర్తించి, అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పాడేరు, పెదబయలు, ముంచింగిపుట్టు.జి. మాడుగుల మండలాల రైతులకు అవకాడో , రాంబుటాన్ మొక్కలను పంపిణీ చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులు అక్రమ పంటల సాగును విడిచిపెట్టి, అధిక విలువ కలిగిన ఉద్యాన పంటల సాగు ద్వారా స్థిరమైన ఆదాయాన్ని పొందేలా ప్రోత్సహించబడుతున్నారని స్పష్టం చేశారు. తోటల స్థాపన, నిర్వహణ మరియు సాంకేతిక మార్గదర్శకాలు ఉద్యాన శాఖ అందిస్తూ రైతుల జీవనోపాధి మెరుగుదలకు కృషి చేస్తోందన్నారుగంజాయి రహిత సమాజ నిర్మాణంతో పాటు రైతులకు స్థిరమైన ఆదాయ వనరులు కల్పించడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. కార్యక్రమంలో ఉద్యాన అధికారి బి. శర్మ్య మాధురి, సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్ (సి.ఐ.) , ఈగిల్ టీమ్ సిబ్బంది, ఆర్‌ఎస్‌కే సిబ్బంది రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రణాళిక పై ఒక్కరోజు శిక్షణ తరగతులు

గొలుగొండ జూన్ 24 ప్రభాతవార్త

2026 27 ఆర్థిక సంవత్సరం గాను పంచాయతీలు మండల పరిషత్ అభివృద్ధి ప్రణాళిక పై శిక్షణా కార్యక్రమం మండల పరిషత్ లో ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జెపిడిపి, ప్లాన్ తయారీ 16 ఫైనాన్స్ ప్రణాళిక రూపకల్పనపై శిక్షణలో వివరించారు. సమగ్రమైన ప్రణాళిక రూపొందిస్తే తద్వారా మండల పరిషత్ ద్వారా అన్ని గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందుతాయని ఎంపీడీవో ఉలాల శ్రీనివాసరావు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి అన్నారు. గ్రామాల్లో మెరుగైన వసతులు సమర్థవంతమైన తాగునీరు వ్యవస్థ, ప్రతిష్టమైన పారిశుద్ధ్య నిర్వహణ, ఆదాయ వనరులు తగిన ప్రణాళిక రూపకల్పన చేసేందుకు ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు జెడ్పిటిసి, ఎంపీటీసీలు, మండల పరిధిలో ఉన్న అన్ని శాఖల అధికారులు, పంచాయతీ అభివృద్ధి అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు డ్వాక్రా సంఘాల సభ్యులు, శిక్షణ తరగతుల్లో పాల్గొన్నారు.

25skl13:25skl13.qxd 24-06-2026 21:38 Page 1



# శ్రీకాకుళం జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి జట్టు ఎంపిక

## ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన



**ఆముదాలవలస, జూన్ 24, (ప్రభాతవార్త):**

జూన్ 28న ఆదివారం ఉదయం 8 గంటల నుంచి ఆర్ట్స్ కాలేజ్ క్రికెట్ నెట్స్ నందు జరుగు నూతన విధి విధానంలో ఈ జట్టు ఎంపిక జరగనున్నట్లు ఎమ్మెల్యే కూన రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, జిల్లా క్రికెట్ అధ్యక్షులు కూన రవికుమార్ మాట్లాడుతూ ఈ ఎంపికలో పాల్గొనదలచిన వారు 01-09-2007 తరువాత జన్మించిన వారు అర్హులని తెలిపారు. శ్రీకాకుళం జిల్లా క్రీడాకారులు మాత్రమే ఇందులో పాల్గొనడానికి అర్హులు ఇతర జిల్లాల అభ్యర్థులకు ఎటువంటి అవకాశం ఇవ్వబడదనీ అన్నారు. ఎంపిక లో పాల్గొనదలచిన క్రీడాకారులు 23వ తేదీ నుంచి 27వ తేదీ వరకు ప్రతి రోజు సాయంత్రం 4 నుంచి 7 వరకు జిల్లా క్రికెట్ సంఘం కార్యాలయం నందు తమ యొక్క సర్టిఫికెట్‌లు వెరిఫికేషన్ చేయించుకొని ఎంపికల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ నంబర్ పొందిన క్రీడాకారులు మాత్రమే ఎంపికలో పాల్గొనడానికి అర్హులని తెలిపారు. రిజిస్ట్రేషన్ కోసం అభ్యర్థులు తమ ఆధార్ మరియు ఫారం 5 డిఓబి క్యూఆర్ కోడ్ ఉండి, ఒరిజినల్ మరియు ఒకటి జిరాక్స్ తీసుకొని రావాలన్నారు. ఆధార్ అప్డేటెడ్ హిస్టరీ చెక్ చేయడం కోసం అభ్యర్థులు తమ ఆధార్‌తో లింక్ అయిన ఫోన్ నెంబర్‌తో హాజరు కావాలని రవికుమార్ పేర్కొన్నారు.

**మున్సిపాలిటీలో కాలువల నిర్మాణాలకు నిధులు విడుదల**

ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 23 వార్డుల్లో కాలువల నిర్మాణం కోసం ప్రభుత్వం నుంచి నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే, రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ బుధవారం ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీలో 19 పనులకు గాను రూ.2.27 కోట్లు నిధులు విడుదలైనట్లు తెలిపారు. ఈ నిధులతో సీసీ కాలువల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని వివరించారు. ఈ నిధులతో కాలువల నిర్మాణాలు త్వరితగతిన చేపట్టి, వార్డుల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ 23 వార్డుల్లో నాణ్యత ప్రమాణాలతో పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులకు కోరారు. ఈ నిధులు మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారాయణకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు.

# శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం కృషిచేయాలి



**కోటబొమ్మాళి, జూన్ 24 ప్రభాతవార్త:**

శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి కె.కామేశ్వరరావు కోరారు. బుధవారం ఆయన స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఎంఈవో డి.గోవిందరావుతో కలిసి జనవిజ్ఞాన వేదిక గోడపత్రికను అవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ గత 37 సంవత్సరాల గా సంస్థ వివిధ జాగృతి కార్యక్రమాలను నిర్వహించటం, కళాజాతరలు ప్రదర్శించటం, డాక్యుమెంటరీ చిత్రంలు నిర్మించటం ద్వారా ప్రజలలోని మూఢ నమ్మకాలను పారద్రోలుటకు ప్రయత్నిస్తుందని, అలాగే చెకుముకి ప్రతిభ పరీక్ష నిర్వహిస్తూ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథంను పెంపొందిస్తున్నామని తెలిపారు. సంస్థలో విద్యావంతులు, ఉపాధ్యాయులు సభ్యులుగా చేరుతూ మరింత మందిని చేర్పించాలని కోరుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పాఠశాలలో నిర్వహించారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు సామ సంజీవరావు, ఉపాధ్యాయులు ఉన్నారు.

# జన విజ్ఞాన వేదిక గోడ పత్రిక ఆవిష్కరణ

**సంతబొమ్మాళి, జూన్ 24 ప్రభాతవార్త:**



మండలం లోని దండుగోపాల పురం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ప్రజలలో శాస్త్రీయ దృక్పథంను పెంపొందించుటకై ఏర్పడిన సంస్థ జనవిజ్ఞానవేదిక గోడపత్రికను బుధవారం ఆవిషరించారు. ఆ సంస్థ జిల్లాశాఖ ప్రధానకార్యదర్శి కె.కామేశ్వరరావు, ఉపాధ్యక్షులు బస్.సంజీవరావు ఆధ్వర్యములో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు జామి శ్రీనివాసరావులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంస్థ జిల్లా అధ్యక్షులు కామేశ్వరరావు మాట్లాడుతూ గత 37 సంవత్సరాలుగా సంస్థ వివిధ జాగృతి కార్యక్రమాలను కరపత్రాలను ప్రచురించటం, సమావేశాలు నిర్వహించటము, కళాజాతరలు ప్రదర్శించటము, డాక్యుమెంటరీ చిత్రములు నిర్మించటము ద్వారా ప్రజలలోని మూఢనమ్మకాలను పారద్రోలుటకు ప్రయత్నిస్తుందని, చెకుముకి ప్రతిభపరీక్ష నిర్వహిస్తూ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథమును పెంపొందిస్తున్నామని తెలిపారు. సంస్థలో విద్యావంతులు, ఉపాధ్యాయులు సభ్యులుగా చేరుతూ మరింత మందిని చేర్పించాలని కోరుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పాఠశాలలో ప్రారంభించారు. ఉపాధ్యాయులు భాస్కరరావు, లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, బి.శ్రీనివాసరావు, శారదాంబ, అన్నాజీ, మురళీధరరాజు, రాము, సూర్యప్రకాష్, పి.శ్రీధర్, విజయలక్ష్మి, కె.శ్రీనివాసరావు, లక్ష్మన్నునాయుడు, డి.శ్రీనివాసరావు, దయాసాగర్, కె.శ్రీధర్, మార్కండేయులు, తదితరులు పాల్గొన్నారు.

# బాసుబంజిరి గ్రామానికి రహదారి నిర్మించండి



**కంచిలి, జూన్ 24, ప్రభాతవార్త :**

బాసుబంజిరి గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు. దశాబ్దాల కాలంగా బొగాబేణి పంచాయతీ బాసుబంజరి గ్రామానికి రహదారి లేక ప్రజలు నానా ఇబ్బందులతో రాకపోకలు సాగిస్తున్నారు. సుమారు 200 కుటుంబాల నివసిస్తున్న ఈ గ్రామానికి రహదారి సౌకర్యం ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం కల్పించలేదు. ప్రతినిత్యం ద్విచక్ర వాహనాలు, త్రిచక్ర వాహనాలు ఈ రహదారిలో ప్రయాణాలు సాగిస్తుంటారు. గొల్ల కంచిలి గ్రామం నుంచి సుమారు కిలోమీటరు మట్టి రహదారిలో భారీ గోతులు ఏర్పడ్డాయి. అన్ని గ్రామాలకు కూటమి ప్రభుత్వం రహదారి సౌకర్యం కల్పిస్తున్నప్పటికీ తమ గ్రామానికి రహదారి నిర్మించకుండా చిన్నచూపు ఎలా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఎప్పటికైనా స్పందించి తమ గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని ప్రజలంతా కోరుతున్నారు.

# డిప్యుటేషన్‌పై హెల్త్ అసిస్టెంట్ల నియామకం : డీఎంహెచ్‌వో

**సీతంపేట, జూన్ 24, ప్రభాతవార్త:**



ఎపిడిమిక్ సీజన్ దృష్టిలో పెట్టుకొని మలేరియా కేసులను అదుపు చేయడానికి, హెల్త్ అసిస్టెంట్లను డిప్యుటేష పద్ధతిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.భాస్కర రావు స్పష్టం చేశారు. బుధవారం కుసిమి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్త్ అసిస్టెంట్లను మలేరియా హై-రిస్క్ ఉన్న పీహెచ్‌సీలకు డిప్యుటేషన్‌పై పంపడం జరుగుతుందన్నారు. దీనికి సంబంధించిన వివరాలను వెంటనే అందజేయాలని సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికాలను ఆదేశించారు. అన్ని గ్రామాల్లో వైద్య సిబ్బంది హెల్త్ అసిస్టెంట్లు ఖచ్చితంగా వారంతపు పర్యవేక్షణ చేయాలి. ఇప్పటివరకు నెలలో రెండుసార్లు మాత్రమే గ్రామాలను సందర్శించిన సిబ్బంది, ఇకపై నెలలో నాలుగుసార్లు వారానికి ఒకసారి తప్పనిసరిగా సందర్శించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచఓ డాక్టర్ విజయ పార్వతి, పీఓ కౌశిక్, డీఎంఓ పి.వి.సత్యనారాయణ, కుసుమి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్, ఎన్‌వీబీడీసీపీ కన్సల్టెంట్ శ్రీకాంత్ పీహెచ్‌సీ ఫీల్డ్ స్టాఫ్ పాల్గొన్నారు.

# సకాలంలో రోగులకు వైద్యసేవలు అందించాలి



**కోటబొమ్మాళి, జూన్ 24, ప్రభాతవార్త:**

అసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో వైద్య సేవలు అందించాలని అసుపత్రి సేవల జిల్లా సమన్వయకర్త (డీసీహెచఎస్) కె.ఎస్. విజయలక్ష్మి అన్నారు. అమె బుధవారం స్థానిక సామాజిక అసుపత్రిని అకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చే రోగుల వివరాలు, మందులు, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసుపత్రిలో ఓపిని ఇంకా పెంచాలని ఇక్కడ వైద్యులకు, సిబ్బందికి సూచించారు. వైద్యులు, సిబ్బంది సకాలంలో తమ విధులు నిర్వహించి రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. కార్యక్రమంలో అసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పొన్నాడ గణేష్, వైద్యులు, సిబ్బంది ఉన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సత్కారం



**శ్రీకాకుళం, జూన్ 24 ప్రభాతవార్త**

కోటబొమ్మాళి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫలితాల్లో ప్రభంజనం సాధించిన విద్యార్థులకు రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు క్యాంపు కార్యాలయంలో సత్కరించారు. ఎంపీసీ విద్యార్థి జోగి నరేష్, ఉడికలపాడు విఐటి అమరావతిలోల ఇంజనీరింగ్ ఫ్రీసీట్ వచ్చింది. ఒకేషనల్ విద్యార్థి ఆవాల చందు జిల్లా టాపర్‌గా ఆఫీస్ అసిస్టెంట్ షిప్ కోర్సు విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. ప్రిన్సిపాల్ ఆరంగి అప్పన్న, సీనియర్ ఒకేషనల్ అధ్యాపకులు పట్నాయకుని రాజా సురేష్, దుంప గణేష్ విద్యార్థులను అభినందించారు.

# 22వ వార్డులో కుటుంబ సర్వే జాబితా ప్రదర్శన

**ఇచ్ఛాపురం, జూన్ 24, ప్రభాతవార్త:**



ఇచ్ఛాపురం మున్సిపాలిటీ పరిధిలో 22వ వార్డులో గల కొత్త వీధి అంగన్వాడీ సెంటర్‌లో 'అంగన్వాడీ పిలుస్తుంది' అనే కార్యక్రమం వార్డు ప్రజల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కుండల సురేఖ 'అంగన్వాడీ పిలుస్తుంది' పోస్టర్ ప్రదర్శిస్తూ వాటి ఆవశ్యకతను వార్డు ప్రజలకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్ కాళ్ళ దిలీప్ కుమార్, స్వర్ణ వార్డు సిబ్బంది వార్డు ప్రజలు పాల్గొన్నారు. అంతకుముందు ఫకీరుపేట స్వర్ణ వార్డులో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేకి సంబంధించిన హౌస్ హోల్డ్ డేటా లిస్ట్ ప్రదర్శించారు. సదరు సర్వేకి సంబంధించిన హౌస్ హోల్డ్ జాబితాపై వార్డు ప్రజలతో గ్రామ సభ నిర్వహించారు.

# అండర్ 19 క్రికెట్ పోటీలు ప్రారంభం



**కంచిలి, జూన్ 24, ప్రభాతవార్త:**

కంచిలి పంచాయతీ పరిధిలో గొల్ల కంచిలి గ్రామంలో అండర్ 19 క్రికెట్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను తెలుగుదేశం పార్టీ నాయకులు మద్దిల భాస్కరరావు ప్రారంభించారు. మొదటిగా ఇరు జట్టు క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు స్నేహభావంతో క్రీడ పోటీల్లో మెలగాలని కోరారు. మొదటగా ఎలమంచిపుట్టుగ కత్తివరం జట్లు మధ్య పోటీ జరిగింది.

# ఎస్ఐఆర్ పరిశీలన



**ఇచ్ఛాపురం, జూన్ 24 ప్రభాతవార్త:**

అరకభద్రలో ఎస్ఐఆర్ కార్యక్రమం పై గ్రామస్తులకు బిఎల్ఓల సమక్షంలో వైస్సార్సీపీ నియోజకవర్గ సమనవ్యకర్త సాడి శ్యాంప్రసాద్ రెడ్డి పరిశీలించారు. ప్రతీ ఓటరుకు రెండు ఏన్యుమరేషన్ ఫార్మ్స్ ఖచ్చితంగా ఇవ్వాలని అదే విధంగా ఫారం 6, 7, 8 ఎవరికి అవసరం కలదో వారికి అందజేయాలని విజ్ఞప్తి చేశారు.

# గురుకులంలో సీట్లకు దరఖాస్తులు

**కంచిలి, జూన్ 24, ప్రభాతవార్త :**

కంచిలి అంబేద్కర్ గురుకులంలో 5, 6, 7, 8, 9, 10 తరగతులతో పాటు ఇంటర్మీడియట్ బైపిసిలో కూడా ఎస్సీ కేటగిరిలో కొన్ని సీట్లు ఖాళీలు ఉన్నాయని అర్హులు ఎవరైనా ఉన్నా దరఖాస్తు శుక్రవారంలోగా చేసుకోవాలని గురుకుల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో కోరారు.

# ఎం .రాజపురంలో పీఎండీఎస్ కిట్లు పంపిణీ

**వీరఘట్టం, జూన్ 24, ప్రభాతవార్త :**



మండలంలోని ఎం.రాజపురం గ్రామంలో బుధవారం వ్యవసాయ శాఖ ఏడి కే.రత్నకుమారి ఆధ్వర్యంలో పి ఎమ్ డి ఎస్ కిట్లను పంపిణీ చేశారు. రైతన్న మీ కోసం కార్యక్రమంలో భాగంగా వీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం వల్ల వ్యవసాయంపై కలిగే ప్రభావాలు, వాటిని ఎదుర్కొనే చర్యలు మరియు సహజ వ్యవసాయ పద్ధతుల ప్రోత్సాహంపై రైతులకు వివరించారు. స్థిరమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని రైతులకు అవగాహన కల్పించారు. అలాగే ఎరువుల పంపిణీలో విధి విధానాలను రైతులతో చర్చించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి జక్కు సౌజన్య, ఏఈఓ రాజేష్ వి ఏ ఏ లు సింధుజ, సౌజన్య, కమల మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# హమాలీల సమస్యలు పరిష్కరించాలి



**కంచిలి, జూన్ 24, ప్రభాతవార్త :**

సివిల్ సప్లై గోదాంలో పనులు చేస్తున్న హమాలీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఎంఎలఎస్ గోదాముల వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. వారూ మాట్లాడుతూ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు తాము ధర్నా కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. తమ సమస్యలు ఆరు నెలల క్రితం కూలీ రేట్లు పెంచి అగ్రిమెంట్ చేసి ఇంతవరకు పెంచిన ధర చెల్లించుటలేదని, ప్రతి నెల 10, 15వ తేదీ కల్లా కూలి రేట్లు ఎకౌంట్లో జమ చేయడం జరిగిందని ప్రస్తుతం నెల ఆఖరైనా కూలి రేట్లు జమ అవ్వలేదని, నూతనంగా పనిలో చేరిన పేర్లు సంవత్సరాలు గడిచిన పీఎఫ్ అకౌంట్లో జమ కావడం లేదని దీనివల్ల హమాలీలు నష్టపోతున్నారని అన్నారు. సంవత్సరం తరబడి రిటైర్ అయిన కార్మికులకు రెండు మూడు సంవత్సరాలు అయినా ఇవ్వడం లేదని, దీనివల్ల తమ ఇంట్లో కుటుంబ సభ్యులు పస్తులు ఉండడం జరుగుతుంది అన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు కె ఎస్ నారాయణ, చిక్కాల గోవిందరావు కంచిలి మండలం హమాలీలు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియపై నిర్లక్ష్యం వద్దు పార్టీ శ్రేణులు అప్రమత్తంగా వ్యవహరించాలి

## -రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

**కోటబొమ్మాళి, జూన్ 24 ,ప్రభాతవార్త:**



ఓటర్ల జాబితా పరిశీలన, సవరణలకు సంబంధించిన 'సర' ప్రక్రియ అత్యంత కీలకమైనదని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వొద్దని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గాల పరిధిలో పార్టీ యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, బూత్ స్థాయి కార్యకర్తలు ఈ ప్రక్రియపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. బుధవారం నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి, అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో పలు కీలక అంశాలపై చర్చించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి కార్యకర్త బూత్ స్థాయిలో ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో పార్టీ రాజకీయ విజయాలు కూడా ఈ ప్రక్రియ సమర్థవంతమైన అమలుపైనే ఆధారపడి ఉంటాయని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో నాలుగు మండలాల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పార్వతీ మాత మందిర నిర్మాణ ప్రతిష్ట



**కంచిలి, జూన్ 24, ప్రభాతవార్త:**

కంచిలి పంచాయతీ బలియాపుట్టుగలో నూతనంగా నిర్మించిన పార్వతి మాత మందిర నిర్మాణం ప్రతిష్ట, యజ్ఞంలో ఇచ్ఛాపురం నియోజక వర్గం ఎమ్మెల్సీ నర్తు రామారావు, సమన్వయకర్త సాడి శ్యాంప్రసాద్ రెడ్డి, వైస్సార్సీపీ బీసీ విభాగం రాష్ట్ర కార్యదర్శి నర్తు నరేంద్ర యాదవ్, కొల్లి ఈశ్వరరావు గుమ్మిడి రామదాసు బలియాపుట్టుగ గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# అనారోగ్య బాధితులకు ముఖ్యమంత్రి భరోసా



**కంచిలి, జూన్ 24, ప్రభాతవార్త:**

అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి భరోసా కల్పిస్తుందని తెలుగుదేశం పార్టీ విప్ ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ బాబు అన్నారు. బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో కంచిలి మండలంకు చెందిన పెద్ద శ్రీరాంపురం లమ్మత అప్పలరాజు 1,24,258, ఎంఎస్ పల్లి గోలియా మహాలక్ష్మి 75000, దొలైపుట్టుగ భూదేవి దొలై 71833, కత్తివరం గ్రామానికి చెందిన నెమ్మన రాకేష్ 30000 చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాదిన రామారావు, కిషోర్ పాడి, మద్దిల ఆనంద్, కొత్తకోట శ్రీకాంత్, బొడ్డ హరిబాబు, బి.శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



# డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన

**ఇచ్ఛాపురం, జూన్ 24, ప్రభాతవార్త:**

ఇచ్ఛాపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ బి.మధుకుమార్ ఆధ్వర్యంలో సబ్ ఇన్‌స్పెక్టర్ ఎన్.కృష్ణారావు, సిబ్బందితో కలిసి మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం తోటూరు ఆదిత్య డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎస్.వి.రమణ మరియు ఓఎస్‌డి టి.కామేశ్వరరావు, కాలేజీ విద్యార్థులతో డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలు వివరించారు. డ్రగ్స్‌కు బానిసైతే చదువులో వెనుకబాటుతనం, ఆరోగ్యం క్షీణించడం, కుటుంబ కలహాలు, విబేధాలు, నేరాల వైపు మొగ్గు చూపడం, డ్రగ్స్‌పై అనర్థాలు వివరిస్తూ విద్యార్థులకు, యువతకు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని అన్నారు. క్రమశిక్షణగా చదువుపై శ్రద్ధ చూపాలని, డ్రగ్స్‌పై సమాచారం తెలిస్తే టోల్‌ఫ్రీ 1972 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# విద్యార్థులకు 'గుడ్ టచ్- బ్యాడ్ టచ్' అవగాహన

**సంతకవిటి, జూన్ 24, ప్రభాతవార్త:**



సంతకవిటి మండలం బొద్దూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 'గుడ్ టచ్-బ్యాడ్ టచ' ప్రోక్సో చట్టాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మాదకద్రవ్యాల వలన కలిగే అనర్థాలు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ.ఆర్. గోపాల్‌రావు పోలీసులు, జిల్లా ఎస్పీపీ దామోదర్ ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు, సిబ్బంది బుధవారం పాఠశాల విద్యార్థులకు 'గుడ్ టచ్-బ్యాడ్ టచ', ప్రోక్సో చట్టాలు, సైబర్ నేరాలు మాదిక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, డయల్ 100/112 సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులు, అధ్యాపక బృందాన్ని అభినందించిన కింజరాపు



**కోటబొమ్మాళి, జూన్ 24, ప్రభాతవార్త:**

ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో కోటబొమ్మాళి మండల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరి తమ సత్తాని చాటారు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. బుధవారం నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో కళాశాల విద్యార్థులు మంత్రి వర్యులను కలిసారు, ఈ సందర్భంగా విద్యార్థులను మంత్రి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారధ్యంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్య అందించేందుకు అనేక సంస్కరణలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలోనే ఉత్తమ ప్రతిభ కనబరచడం గర్వకారణమని పేర్కొన్నారు. కోటబొమ్మాళి మండలం అక్కయ్యవలస గ్రామానికి చెందిన డా. ఐ. జయరాం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు నుండి పీహెచ్.డి. పట్టా పొందిన సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ప్రస్తుతం కోటబొమ్మాళి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చరిత్ర ఉపన్యాసకుడిగా విధులు నిర్వహిస్తున్న డా. జయరాం ఉన్నత విద్యలో డాక్టరేట్ పట్టా సాధించడం జిల్లాకు, ముఖ్యంగా కోటబొమ్మాళి మండలానికి గర్వకారణమని మంత్రి పేర్కొన్నారు

# జనసేనలో అశోక్‌కు జిల్లా స్థాయి ప్రమోషన్

**కొత్తూరు, జూన్ 24 (ప్రభాతవార్త) :**



మారుమూల గ్రామం నుంచి జిల్లా స్థాయి బాధ్యతల వరకు... జనసేనలో కష్టపడే కార్యకర్తకు పట్టం కట్టిన తీరు ఇది. కొత్తూరు మండలం గురండి గ్రామానికి చెందిన అదపాక అశోక్‌కు జనసేన పార్టీ వరుసగా కీలక బాధ్యతలు అప్పగిస్తోంది. పార్టీ ఆవిర్భావం నుంచి పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలతో పనిచేస్తున్న అశోక్, మొదట మండల ఉపాధ్యక్షుడిగా, తర్వాత మండల అధ్యక్షుడిగా పనిచేశారు. యువతను పెద్ద సంఖ్యలో పార్టీ వైపు ఆకర్షించడంలో ఆయన పాత్ర చెప్పుకోదగ్గది. 2024లో కూటమి ప్రభుత్వం కొలువుదీరాక అశోక్‌కు మొదట హీరమండలం ఏఎంసీ డైరెక్టర్ పదవి దక్కింది. ఇప్పుడు తాజాగా శ్రీకాకుళం జిల్లా జనసేన నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీలో సభ్యుడిగా నియమితులయ్యారు.

**సామాన్య కార్యకర్తకు దక్కిన గౌరవం...**

పదవి దక్కడంపై స్పందించిన అశోక్, "పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నా సేవలకు గుర్తింపు ఇచ్చారు. పాతపట్నం నాయకులు కొరికాన రవికుమార్, భవాని నన్ను ప్రోత్సహించారు. ఇది నాలాంటి సామాన్య కార్యకర్తలకు దక్కిన గౌరవం" అని వ్యాఖ్యానించారు. రానున్న రోజుల్లో పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడంతో పాటు కూటమి ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికీ చేర్చే బాధ్యత తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. అశోక్‌కు జిల్లా స్థాయి పదవి రావడంతో గురండి గ్రామంతో పాటు పాతపట్నం నియోజకవర్గ జనసేన శ్రేణుల్లో సంతోషం వెల్లివిరిసింది. పలువురు నాయకులు, యువకులు ఆయనను అభినందించారు.

# జనసేన పార్టీ విజయనగరం పార్లమెంట్ పరిశీలన కమిటీలో ఎచ్చెర్ల నుంచి ముగ్గురికి అవకాశం



**రణస్థలం, జూన్ 24 , ప్రభాతవార్త**

జనసేన పార్టీ విజయనగరం పార్లమెంట్ పరిశీలన కమిటీలో ఎచ్చెర్ల నియోజకవర్గం నుంచి కాకర్ల బాబాజీ (లావేరు మండలం), వడ్డాది శ్రీను (రణస్థలం మండలం), సూరాడ ఎర్రయ్య (రణస్థలం మండలం) లకు అవకాశం దక్కింది. జనసేన పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తున్న వీరికి విజయనగరం పార్లమెంట్ ఎచ్చెర్ల నియోజకవర్గం పరిశీలన కమిటీ సభ్యులుగా నియమించిన పట్ల వారు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నియామకాలు ఎచ్చెర్ల నియోజకవర్గంలోని జనసేన శ్రేణులకు మరింత ఉత్సాహాన్ని నింపడమే కాకుండా, పార్టీ అభివృద్ధి మరియు ప్రజా సమస్యల పరిష్కారంలో మరింత బాధ్యతతో పనిచేయడానికి ప్రేరణగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు.


**ఆమదాలవలస పురపాలక సంఘం**

**ఇ-ప్రొక్యూరుమెంటు టెండరు నోటీసు (రెండవ పిలుపు)**

రేఖా నెం. 320/2024/E1, తే 25-06-2026 దీ

ఆమదాలవలస పురపాలక సంఘం పరిధిలో ఈ దిగువ తెలిపిన పనులకు ఇ-ప్రొక్యూరుమెంటు ద్వారా టెండర్లు కోరబడుచున్నవి.

General Fund : 1 అంచనా కాంట్రాక్ట్ విలువ : 1,63,522/-

| | | |
|---|---|---|
| 1 | బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ చేయుటకు ప్రారంభ తేది: | 25.06.2026, ఉ॥ 11.00 గం॥లకు |
| 2 | బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ చేయుటకు ఆఖరు తేది: | 29.06.2026, మ.గం.1.00 లకు |
| 3 | బిడ్ స్వీకరించుటకు ఆఖరు తేది : | 29.06.2026, మ.గం.3.00 లకు |
| 4 | బిడ్ తెరుచు తేది: | 29.06.2026, సా.గం.4.00 లకు |

ఇతర వివరములకు ఆఫీసు పనివేళల్లో సంబంధిత విభాగ అధికారులను సంప్రదించి తెలుసుకోవచ్చును.

సం/- కమీషనరు
ఆమదాలవలస పురపాలక సంఘం

# ఎవరేమనుకున్నా... అంతే..?



ఫలానా సెలబ్రిటీకి పెళ్లెప్పుడు? ఎవరితో? సెలబ్రిటీల విషయంలో ఇలాంటి ఊహాగానాలన్నీ సర్వసాధారణం. కానీ సోషల్ మీడియా వచ్చాక అర్థం పర్థం లేని, ఒకవేళ అర్థమున్నా సామాన్యులకేమీ అక్కర్లేని విషయాలు ఊళ్లన్నీ తిరిగొచ్చేస్తున్నాయి. అదేనండీ! డిజిటల్ వేదికల మీద వైరల్ అవుతున్నాయి. సీనియర్ బాలీవుడ్ నటి ఫోటోకి పీచా క్యాప్షా నటీమణి నీనాగుప్తా క్యారీయింగ్ కాబోలు? సమంత నిర్లోనుకుందా? అవిప్పుడు. ఆమెకు సారి కూడా అందిందా! అదేరా సోషల్ మీడియాలో ఇలాంటి వార్తలు ఎంతో అనుచితమైనా ఉచితంగా దేశమంతా చుట్టేస్తున్నాయి. మాకూ రాయడానికి ఒ పద్ధతుంటుం దని సాదా నీనా జర్నలిస్టులుంటుంటే? మాకలాంటివేమీ లేవని సోషల్ మీడియా వాళ్ళెబ్బాస. వాటిలో ఎంత మేరకు నిజాలుంటాయో తెలియని విషయం కాదు. అదేమీ కాకుండా ఉబుసుపోక విషయాలను అనుచితంగా వ్యాపింపచేయడంలో మాకు మేమే సాటి! అని సోషల్ మీడియా కాలరెత్తుకు తిరిగేస్తుంటే ఏమనుకోవాలి? ప్రజాజీవితంలో కొస్తే ఏమైనా అంటారా.. అనే ధోరణిలో సినీ జీవితంలో ఉంటే ఏదైనా అంటారు.., అనుకుంటున్నట్లుంది. వివిధ సామాజిక మాధ్యమాల్లో 'మా యింటి బంగారం' సినిమా సక్సెస్ సెలెబ్రేషన్స్ సంబంధించిన ఫోటో ఒకటి వైరల్ అయింది. అందులో సమంత బేబీ బంప్'తో కనిపించారని ఆ మధ్య ఒకటే గోల. అదేమైనా అంత అవసరం భ్రమలను సమాజానికి చెప్పేద్దాం.. అనే లేక జాతి జనులంతా పండగ చేసుకునే విషయమా? ఇలాంటివేమీ తెలకుండానే సోషల్ మీడియా తమకనవసరంలేని భ్రమలను ఆగ మేఘాలమీద సమాజానికి చెప్పేద్దాం.. అనే ధోరణిలో అంతులేని చేసి చూపించేస్తున్నాయి. ఆ మధ్య నటీమణి 'నీనాగుప్తా' విషయంలో ఇలాగే ఊహించేశారు. అయినా ఆమె ఎంతో మర్యాదగా స్పందించారు. ఇప్పుడూ ఇలాగే అనవసర, అనుచిత స్పందనతో సామాజిక మాధ్యమాలు నవ్వుల పాలవుతున్నాయి. ఒకప్పుడు సెలబ్రిటీల సినిమాలు, అవార్డులు, ఫ్యాషన్ మాత్రమే వార్తల్లో ఉండేవి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సోషల్ మీడియా, వర్చువల్ రియాలిటీ, డిజిటల్ గాసిప్ ఎకానమీ కలిసి 'బేబీ బంప్'ను ఒక వ్యక్తిగత అనుభవం నుంచి ప్రపంచ, వినోదంగా మార్చేశాయి. మొన్నా ఈ మధ్య విజయ్ దేవరకొండ రష్మిక మందన్న వివాహ రిసెప్షన్‌కు హాజరైన నటి నీనా గుప్తాకు సంబంధించిన ఒక వీడియో వైరల్ అవ్వడం వల్ల ఆమెకు బేబీ బంప్ ఉందని సోషల్ మీడియాలో పుకార్లు వచ్చాయి. తాను ఆమె ధరించిన చీర, దాని వస్త్రశైలి వల్ల కెమెరా యాంగిల్‌లో అలా కడుపు ఉబ్బినట్లుగా కనిపించిందేమోనని అంటూనే. ఈ విషయంపై నీనా గుప్తా 66 ఏళ్ల వయసులో, నేనా గర్భవతినా.. అని నవ్వుకుంటూనే కోపంగా స్పందించకుండా హాస్యంగా పరిస్థితిని హ్యాండిల్ చేశారు.

నీనా గుప్తా స్పందన మాత్రం 'బదాయి హో' సినిమా సందర్భాన్ని గుర్తుచేసుకుంటూ, వయసు పైబడిన తర్వాత కూడా ఇలాంటి రూమర్స్ రావడంపై ఆమె సరదాగా నవ్వుకున్నారు. బాడీ షేమింగ్ లేదా శరీర ఆకృతి ఆధారంగా గర్భధారణ అని భ్రమసి కథ అల్లేయడం ఎంత మర్యాదకరం. ఈ ట్రెండ్ మొత్తం సరదాగా మాత్రమే ఉండదు. సెలబ్రిటీల వ్యక్తిగత జీవితాలపై అతిగా దృష్టి పెట్టడం గోప్యతకు సవాలుగా మారింది. ఫన్నీ మీమ్స్, సిల్లీ ఊహాగానాలు, వివాదాస్పద చర్చలు ... ఇవి సెలబ్రిటీ సంస్కృతిలో భాగమే. కానీ అవి వ్యక్తిగత గోప్యత, గౌరవం, బాధ్యత వంటి విలువలతో సమతుల్యం కావడం ప్రస్తుత సమాజంలో అవసరం ఒక పెద్ద డిజిటల్ వ్యాపారానికి ప్రధాన వస్తువుగా పోవడం ఆశ్చర్యకరం. అవి కొన్నిసార్లు నవ్విస్తాయి, కొన్నిసార్లు ఆశ్చర్యపరుస్తాయి, మరికొన్నిసార్లు వివాదాలకు దారి తీస్తాయి. మరికొన్ని సార్లు జుగుప్సాకరం గానూ అనిపిస్తాయి. ఫ్యాషన్ బ్రాండ్స్, మాతృత్వ ఉత్పత్తుల కంపెనీలు, ఆరోగ్య యాప్‌లు, బేబీ ప్రొడక్ట్ స్టార్టప్‌లు కలిసి ఈ ట్రెండ్‌ను మార్కెటింగ్ అవకాశంగా ఉపయోగించు కుంటున్నాయి. తమిళనాడు ముఖ్యమంత్రి దళపతి విజయ్‌కు నటి త్రిష పుట్టిన రోజు అభినందనలు చెప్పారా ? లేక కచ్చి కొట్టేసారా.. అదో చర్చ, చివరకి వారిద్దరూ విందు భోజనం ఆరగిస్తున్న వార్త చేస్తే తప్పమనవాళ్లు కాస్తంత స్థిమిత పడలేదండోయ్!

# వ్యథ: మాటలు ఔషధం లాంటివే!



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

**ప్రశ్న:** నేను ఎంబీఏ తరువాత పి హెచ్ డి చేస్తున్నాను.అక్కడ ఒత్తిడికి తట్టుకోలేక డిప్రెషన్‌కు గురయ్యాను. అన్నం తినలేకపోయాను, నిద్ర పట్టలేదు, దుఃఖం ఎక్కువైంది. ఇంటర్‌లో ఉన్నప్పుడు ఒకసారి ఆత్మహత్యా ప్రయత్నం చేశాను. భయపడి సైకియాట్రిస్ట్‌ను కలిస్తే యాంటీడిప్రెసెంట్ మందులు ఇచ్చారు. వారం రోజులైనా పెద్ద మార్పు కనిపించలేదు. తరువాత మా నాన్న ఒక సైకాలజిస్ట్ వద్దకు తీసుకెళ్లారు. ఆయన నాతో మాట్లాడుతూ రెండు కిలోమీటర్లు నడిపించారు. ఎలాంటి ప్రత్యక్ష సలహాలు ఇవ్వకుండా కథలు చెబుతూ పరోక్షంగా ప్రేరణ కలిగించారు. ఆ రోజు నాకు ఆకలి వేసింది, బాగా నిద్రపోయాను. మరుసటి రోజు నా మెతక స్వభావం, భయపడే తత్వం, ఉద్వేగ నియంత్రణ లోపం, విటమిన్ డి లోపం కారణాలు అని చెప్పారు. మరి డిప్రెషన్ హార్మోన్ల లోపం వల్లే వస్తుందని అంటారు. అయితే ఆలోచనల వల్ల కూడా వస్తుందా? కౌన్సెలింగ్ వల్ల ఎలా తగ్గింది? శాస్త్రీయంగా వివరించండి. **- ఒక సోదరి, విజయవాడ**



**జవాబు:** అమ్మా, చాలామంది డిప్రెషన్‌ను కేవలం 'హార్మోన్ల లోపం" లేదా 'మెదడులో రసాయనాల అసమతుల్యత' వల్ల వచ్చే సమస్యగా భావిస్తారు. కానీ ఆధునిక మనోవిజ్ఞాన శాస్త్రం ప్రకారం డిప్రెషన్ జీవసంబంధ, ఆలోచనా విధానం, జీవన పరిస్థితుల పరస్పర ప్రభావం వల్ల ఏర్పడే మానసిక స్థితి.మన మెదడులో సెరోటోనిన్, డోపమైన్, నోరెపినెఫ్రిన్ వంటి రసాయనాలు మన భావోద్వేగాలను నియంత్రిస్తాయి. వీటి అసమతుల్యత వల్ల నిరాశ, నిద్రలేమి, ఆకలి తగ్గడం, జీవితంపై ఆసక్తి తగ్గడం జరుగుతుంది. యాంటీడిప్రెసెంట్ మందులు ఈ రసాయన సమతుల్యతను సరిచేయడానికి ఉపయోగపడ˘తాయి. అయితే వాటి ప్రభావం చాలాసార్లు 2-6 వారాల తరువాత స్పష్టంగా కనిపిస్తుంది.సున్నిత స్వభావం వల్ల చిన్న అపజయాన్ని కూడా పెద్ద ప్రమాదంగా ఊహించడం జరుగుతుంది. దీని వల్ల కార్టిసోల్ అనే స్ట్రెస్ హార్మోన్ ఎక్కువగా విడుదలై డిప్రెషన్‌ను మరింత పెంచుతుంది. అంటే˘ఆలోచనలు" కూడా మెదడు రసాయనాలపై ప్రభావం చూపుతాయి.మీ బాధలు పంచుకోవడం వల్ల మెదడులో ఒత్తిడి తగ్గింది.నడక వల్ల మెదడులో ఎండార్ఫిన్స్ విడుదలై సహజ ప్రశాంతత కలిగింది. ప్రత్యక్షంగా సలహాలు ఇవ్వకుండా కథలు చెప్పడం ద్వారా మీ ఆలోచనా విధానాన్ని పరోక్షంగా మార్చారు. దీనిని సైకాలజీలో కాగ్నిటివ్ రీఫ్రేమింగ్ అంటారు. ఒక సమస్యను కొత్త కోణంలో చూడగలిగితే భయం తగ్గుతుంది. అలాగే విటమిన్ డి లోపం కూడా డిప్రెషన్ ను పెంచుతుంది.డిప్రెషన్ అనేది శరీరం, మెదడు, మనసు, జీవనశైలి అన్నీ కలిపి ప్రభావితం చేసే పరిస్థితి. మందులు, కౌన్సెలింగ్, వ్యాయామం మనసును ప్రభావితం చేస్తాయి.మెదడులో రసాయనాలు మన ఆలోచనలను ప్రభావితం చేస్తాయి.మన ఆలోచనలు కూడా తిరిగి ఆ రసాయనాలను ప్రభావితం చేస్తాయి. అందుకే సరైన కౌన్సెలింగ్ చాలా సార్లు మందులతో సమానంగా ప్రభావం చూపుతుంది. ◻

# పనీర్ చమన్



ఒక్కో ప్రాంతానికి ఒక్కో సంస్కృతి ఉన్నట్టే. వంటల్లోనూ ఎవరి ప్రత్యేకతలు వారికున్నాయి. కశ్మీర్ వాసుల సంప్రదాయక వంటకం కశ్మీరీ పనీర్ చమన్. ఆకర్షణీయంగా ఉండే కశ్మీర్ ఆపిల్ పండ్లు చూస్తే.. ఎప్పుడెప్పుడు తినాలా అనిపి స్తుందో.. ఈ వంటకం కూడా అలాగే నోరూరిస్తుంది. ఇంతకీ దీన్నెలా చేస్తారంటే.. పనీర్‌ను చిన్న ముక్కలుగా కోసి.. ఒక పాత్రలో వేయాలి. కప్పు పాలల్లో చిటికెడు కుంకుమ పువ్వు వేసి, వేడిచేయాలి. లేత పసుపు రంగులోకి మారాక.. ఆ పాలను పనీర్ ఉన్న పాత్రలో పోయాలి. వాటినలా పక్కనుంచి కడాయిలో చెంచా నూనె వేసి రెండు బిర్యానీ ఆకులు, నాలుగు యాలకులు, ఐదు లవంగాలు, కొంచెం పుదీనా, ఉల్లి తరుగు, అల్లం వెల్లుల్లి పేస్టు పసుపు వేసి వేయించాలి. అవి వేగాక కప్పు పాలు పోసి.. మూడు నిమిషాలు మరిగించాలి. ఇందులో పనీర్ ముక్కలున్న పాలను జతచేసి.. మధ్య మధ్యలో కలియ తిప్పుతూ మరిగించాలి. చిక్కబడ్డాక తగినంత ఉప్పు వేసి దించేస్తే సరిపోతుంది. పాలూ, పనీర్, మసాలా కలిసిన ఈ కశ్మీరీ పనీర్ చమన్ ప్రత్యేక రుచితో ఆకట్టుకుంటుంది. ఇది బలాన్నిచ్చే మంచి పోషకాహారం కూడా.

# తరచూ సమస్యా?



తరచూ మూత్ర విసర్జన చేయాల్సి వస్తుందా.. కారణం ఎక్కువసేపు మూత్రాన్ని నిలిపి ఉంచడం వల్ల మూత్రనాళంలో బ్యాక్టీరియా చేరి ఇన్ఫెక్షన్‌కు కారణం కావచ్చు. కొన్ని రకాల ఆహార నియమాలుపాటిస్తే అధిగమించవచ్చు.

**దానిమ్మ:** పదే పదే మంటలతో కూడిన మూత్ర విసర్జన అవుతుంటే.. యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్-సి పుష్కలంగా ఉండే దానిమ్మరసం తీసు కోవాలి. దీనివల్ల రోగనిరోధక శక్తి పెరిగి బ్యాక్టీరియా దాడిచేయకుండా కాపాడుతుంది.

**ఉలవలు..** కాల్షియం, యాంటీ ఆక్సిడెంట్లు అధిక మొత్తంలో ఉండి ట్యాక్సిన్లను తొలగిస్తాయి. వేయించిన ఉలవలను పొడి చేసి నేరుగా తీసుకున్నా, నీటిలో కలిపి తాగినామేలే. ఇలా రెండు వారాలు చేస్తే ఫలితం ఉంటుంది.

**మెంతులు...** ఇందులోని యాంటీ ఆక్సి డెంట్లు మూత్రపిండాలకు ఎంతో మేలు చేస్తాయి. చెంచా మెంతిపొడిని గ్లాసు గోరువెచ్చని నీటిలో వేసి, దంచిన చిన్నఅల్లం ముక్క చెంచా తేనె కలిపి రోజు రెండుసార్లు తీసుకుంటే ఉపశమనం ఉంటుంది.

**బచ్చలికూర..** ఎక్కువ పోషకాలుండే ఈ కూర మూత్రాశయ సమస్యతో బాధపడుతున్న వారికీ, మూత్రపిండాల ఆరోగ్యానికీ ఎంతో మేలు. ప్రొటీన్లు, ఐరన్, విటమిన్-ఎ మెండుగా ఉండే దీన్ని పావుకప్పు నీటిలో ఐదునిమిషాలు ఉడికించాలి. ఆపై ఆ నీళ్లను వడకట్టి గోరు వెచ్చగా తాగితే మంచిది.

# ఓం వినయంతో విద్య

విద్య వినయంతో రాణిస్తుంది. మన సారస్వతంలో ఇలా మెరుగులు దిద్దుకున్న వజ్రాల్లాంటి విద్యార్థులందరో! బృహస్పతి పుత్రుడు కచుడు. అతడు వినయశీలుడై శుక్రాచార్యుడి వద్ద శిష్యుడిగా చేరి 'మృత సంజీవని' విద్యను ఆర్జించగలిగాడు. కచుడు తన ప్రత్యర్థి బృహస్పతి కుమారుడని తెలిసి కూడా శుక్రా చార్యులు అతని వినయవిధేయతలకు ముగ్ధుడై శిష్యుడిగా స్వీకరించాడు. ప్రత్యక్షంగా గురువుకు, పరోక్షంగా పరమాత్మకు చేరువ చేసే లక్షణం అణకువ అని ప్రహ్లాదుడు, కచుడు సాధించాడు. భగవంతుడి ఉనికి స్పష్టమయ్యేది సహృదయంలోనే. మనసును కఠినం చేస్తే.. అలాంటి దసలు చదువే అనిపించుకోదు. మనలో లాలిత పెంచే పాఠశాల దేవాలయంతో సమానం. అందుకే తన వద్దకు వచ్చిన ఓ నిరక్షరాస్యుడైన భక్తుడితో 'చదువుతో పనేముంది, హృదయముంటే చాలు' అన్నారు. రమణ మహర్షి. నువ్వు శరీరం కాదు, ఆత్మస్వరూపుడివి అని తెలుసుకోవటమే అసలైన విద్య అన్నారాయన. ఆధ్యాత్మిక జ్ఞానం స్థైర్యాన్నిస్తుంది. భవిష్యత్తులో ఎలాంటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా మానసిక ఒత్తిడి, కుంగుబాటులకు తావుండదు. అందుకే అన్నమాచార్యులు 'చదివి. బతుకరో సర్వజనులు మీరు' అన్న కీర్తనలో ప్రహ్లాదుడు చదివినట్టి చదువు చదవడ హితవు పలికారు. నరసింహస్వామి ప్రత్యక్షమైన తర్వాత ప్రహ్లాదుడు ఆధ్యాత్మిక సాధనలకే పరిమితం కాలేదు. గృహస్థ ధర్మాన్ని, రాజ్యపాలన బాధ్యతల్ని కూడా సమర్థంగా నిర్వహించాడు. గొప్ప చక్రవర్తిగా పేరుతెచ్చుకున్నాడు. మొదట అన్ని జ్ఞానాల కు మూలమైన పారమార్థిక జ్ఞానాన్ని ఆర్జించాలని నిరూపించాడు. ఆధ్యాత్మిక జ్ఞానం, అంతర్యామికి సంబంధించిన చదువు అన్ని విద్యలకు మూలమై నిలుస్తుంది. విద్యల్లో నేను ఆధ్యాత్మిక విద్యను అన్నాడు. గీతలో శ్రీకృష్ణభగవానుడు. మన ధర్మం లౌకిక, పారలౌకిక జ్ఞానాలను భిన్నంగడా చూడలేదు. పరమాత్మకు సంబంధించిన జ్ఞానం ప్రాపంచిక జ్ఞానానికి కూడా ఆధారమై నిలుస్తుందని స్పష్టమవుతుంది. ◻

# తెర

## 'మెగా బంగారం' మూమెంట్..'మా ఇంటి బంగారం' టీమ్



జూన్ 19న విడుదలై బ్లాక్ బస్టర్ సాధించిన 'మా ఇంటి బంగారం' సినిమా నాలుగు రోజుల్లోనే రూ.50 కోట్ల గ్రాస్ కలెక్షన్స్‌ను వసూలు చేసింది. ఇప్పుడు ఈ సెన్సే షనల్ సక్సెస్‌ను టీమ్ ఎంజాయ్ చేస్తోంది. ఈ క్రమంలో వారికి వారి ఎనర్జీని, ఉత్సాహాన్ని పెంచే సంఘటన జరిగింది... అదే మెగా బంగారం మూమెంట్. సూపర్ డూపర్ హిట్ టాక్‌తో బాక్సాఫీస్ దగ్గర కలెక్షన్స్ రాబడుతూ దూసుకెళ్తోన్న 'మా ఇంటి బంగారం' ఘన విజయాన్ని అభినందిస్తూ మెగాస్టార్ ట్వీట్ చేశారు. 'మా ఇంటి బంగారం' సినిమాను చూస్తున్నంత సేపు చాలా ఆసక్తికరంగా అని పించింది. జాయింట్ ఫ్యామిలీ బ్యాక్‌డ్రాప్‌లో యాక్షన్, ఎమోషన్స్‌ని చాలా బాగా మిక్స్ చేస్తూ డైరెక్టర్ నందినీ రెడ్డి తన స్టైల్లో సినిమాను ఎంటర్‌టైనింగ్‌గా రూపొందించారు. సమంత నటన గురించి ప్రత్యేకంగా చెప్పాలి. ముఖ్యంగా ఆమె చీరలో చేసిన యాక్షన్ సీన్స్ చాలా ఆకట్టుకున్నాయి. ట్వీట్ చేయటంతో పాటు చిత్ర యూనిట్‌ను మెగాస్టార్ చిరంజీవి, ఆయన సతీమణి శ్రీమతి సురేఖ ప్రత్యేకంగా ఇంటికి పిలిచి అభినందించారు. మంచి సినిమాలకు తన వంతు సపోర్ట్‌ను అందించే మెగాస్టార్ 'మా ఇంటి బంగారం' సినిమా టీమ్‌ను అభినందించటం ఎంతో ప్రత్యేకం. సమంత ప్రధాన పాత్రలో నటిస్తూ ట్రాలాలా పిక్చర్స్ బ్యానర్ మీద రాజ్‌నిడిమోరు, హిమాంక్ దువ్వూరుతో కలిసి ఈ సినిమాను నిర్మించారు. నందినీ రెడ్డి దర్శకత్వం వహించారు. సినిమా తొలి ఆట నుంచే ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలు అందుకుంటూ దూసుకెళ్తోంది.

## 'సర్దార్ 2' సెప్టెంబర్ 10న రిలీజ్



హీరో కార్తి తమిళం, తెలుగు భాషల్లో బ్లాక్ బస్టర్ హిట్ అయిన˘సర్దార్‌కి సీక్వెల్˘సర్దార్ 2తో ప్రేక్షకులు ముందుకు రానున్నారు. ప్రీక్వెల్‌కి దర్శకత్వం వహించిన పిఎస్ మిత్రన్ సర్దార్2 కి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రిన్స్ పిక్చర్స్, ఐవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ గ్రాండ్‌గా నిర్మిస్తోంది. తాజాగా చిత్రబృందం విడుదల తేదీని ప్రకటించింది. ఈ చిత్రం సెప్టెంబర్ 10న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ పోస్టర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అగ్ని పర్వతంలా ఎగిసిపడుతున్న పేలుడు నేపథ్యంలో, చేతిలో తుపాకీతో ధైర్యంగా నిలబడ్డ హీరో లుక్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది. స్టైలిష్‌గా, ఇంటెన్స్‌గా డిజైన్ చేసిన ఈ పోస్టర్ కథలోని యాక్షన్ సూచిస్తూ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని రేకెత్తిస్తోంది. ఈ చిత్రంలో మాళవిక మోహన్, ఆషికా రంగనాథ్, రజిషా విజయన్ ఫిమేల్ లీడ్స్‌గా నటిస్తుండగా ఎస్ జె సూర్య ఓ పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు.సర్దార్ 2 భారీ బడ్జెట్‌తో హ్యూజ్ స్కేల్ లోతెరకెక్కుతోంది. ఈ సినిమాకి టాప్ టెక్నీషియన్స్‌పని చేస్తున్నారు. సామ్ సిఎస్ సంగీతం అందించనున్నారు. జార్జ్ సి విలియమ్స్ ఫోటోగ్రఫీ డైరెక్టర్, దిలీప్ సుబ్బరాయన్ స్టంట్ డైరెక్టర్. రాజీవ్ నంబియార్ ప్రొడక్షన్ డిజైనర్. విజయ్ వేలుకుట్టి ఎడిటర్. తిశ పాల్ పాండి ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్.

## 'పెద్ది' బ్లాక్ బస్టర్ ఈవెంట్



పెద్ది విజయం నా జీవితాన్ని మార్చేసింది. పెద్ది రిలీజ్ అయ్యే వరకు మా పాప క్లీంకార నన్ను నాన్న అని పిలిచేది. విడుదలైన తర్వాత 'పెద్ది' అని పిలుస్తోంది. ఇప్పుడు అందరికీ పెద్ది పేరే గుర్తుంది. పెద్ది ఇంత అందమైన జ్ఞాపకాన్ని ఇచ్చింది: మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ లేటెస్ట్ సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ 'పెద్ది'. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలు అందుకుని రికార్డ్ బ్రేకింగ్ కలెక్షన్లతో సంచలన విజయాన్ని సాధించింది. పెద్ది మెగా బ్లాక్‌బస్టర్ ఈవెంట్‌లో మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ.. మా అభిమానుల్లో ఆనాటి నుంచి ఈనాటి వరకు క్రమశిక్షణలో ఎలాంటి మార్పు లేదు. అదే ఉత్సాహం, అదే ప్రేమతో ఆదరిస్తూ వస్తున్న అభిమానులందరికీ నా హృదయపూర్వక అభివాదాలు. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మాట్లాడుతూ.. ముందుగా నాన్నగారు మెగాస్టార్ చిరంజీవి కి, అనిల్ రావిపూడికి, సాహుకి, ఇక్కడికి విచ్చేసిన పెద్దలందరికీ, అభిమానులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. కొన్ని విజయాలు మనల్ని ఆనందపరుస్తాయి. కొన్ని విజయాల గురించి ఆలోచిస్తే మనసుకు చాలా తృప్తిని ఇస్తాయి. పెద్ది విజయం మాత్రం నా జీవితాన్నే మార్చేసింది. డైరెక్టర్ సుకుమార్ మాట్లాడుతూ.. ముందుగా చిరంజీవికి థాంక్యూ. ఆయన పక్కన కూర్చోవాలన్నా ఇప్పటికీ నాకు టెన్షన్‌గానే ఉంటుంది. చిన్నప్పుడు ఆయన సినిమాలు చూస్తూ పెరిగాం. ఏదైనా సినిమా ఫ్లాప్ అయితే మాకు నిద్ర పట్టేది కాదు. ఆయన మరో సినిమా చేసి హిట్ కొట్టే వరకు ఎదురుచూసేవాళ్లం. అలాంటి చిరంజీవి మాకు రామ్ చరణ్ లాంటి హీరోను ఇచ్చినందుకు థాంక్యూ సో మచ్. నిర్మాత వెంకట సతీష్ కిలారు మాట్లాడుతూ.. . పెద్ది సినిమాను తెలుగు ప్రేక్షకులు తమ భుజాలపై మోసుకుంటూ విజయపథంలో ముందుకు తీసుకెళ్లారు. విడుదలై 19 రోజులు అవుతున్నా ఇప్పటికీ థియేటర్లు ప్రేక్షకులతో కళకళలాడుతున్నాయి. పెద్ది డైరెక్టర్ బుచ్చిబాబు సానా మాట్లాడుతూ.. "నేను పిఠాపురంలో ఉన్న రోజుల్లో చిరంజీవికి లెటర్లు రాసేవాడిని. అయితే ఆయన నుంచి ఎప్పుడూ జవాబు రాలేదు. కానీ నా మొదటి కథ చెప్పే అవకాశం మాత్రం ఆయనకే వచ్చింది. నా రెండో సినిమా పెద్ది కూడా ఆయన వెళ్ళింది. ఒక మనిషికి సంకల్పం ఉంటే ఎంత సాధించగలడో చెప్పే కథే పెద్ది. అలాంటి కథతో ఈరోజు మీ ముందుకు రావడం చాలా ఆనందంగా ఉంది

## ఆల్ఫా' ఆటిట్యూడ్‌కు ఒక ప్రతీకలా ఉంటుంది: అలియా భట్..



యష్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌లో రాబోతోన్న భారీ బడ్జెట్ చిత్రం'ఆల్ఫా'. ఇండియాలో ఇది వరకెన్నడూ రానట్టుగా అలియా భట్, షర్వారిలతో భారీ బడ్జెట్ యాక్షన్ మూవీని రూపొందించారు. ఆల్ఫా చిత్రం ఆటిట్యూడ్‌కు ఒక వేడుకగా, ప్రతీకగా నిలిచే ఓ యాక్షన్ ఎంటర్టైనర్‌గా ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. ఈ మూవీ షూటింగ్, అందులోని క్షణాల్ని తాను ఎప్పటికీ మర్చిపోలేను అని అలియా భట్ అన్నారు. అలియా భట్ మాట్లాడుతూ.. ఆల్ఫా'. చిత్రానికి పని చేయడం నాకెంతో ఆనందంగా ఉంది. నేను ఎంజాయ్ చేస్తూ షూటింగ్ చేసిన సినిమాల్లో ఇది కూడా ఒకటిగా నిలుస్తుంది. యాక్షన్, గ్రాండియర్, అడ్వెంచర్‌లతో కూడిన ఈ ప్రపంచంలోకి అడుగు పెట్టడం సంతోషంగా ఉంది. ఇది నేను మునుపెన్నడూ అనుభవించని ఓ కొత్త ఎక్స్‌పీరియెన్స్. షూటింగ్‌లోని ప్రతీ క్షణాన్ని నేను ఎంతో ప్రేమించాను, ఆస్వాధించాను.˘ఈ చిత్రంలోని కథ ఇద్దరు మహిళ కథా నాయికల చుట్టే తిరుగుతుంది. అదే నాకు ఎక్కువగా నచ్చిన అంశం. ఇలాంటి గొప్ప స్క్రిప్ట్‌లు మనం అరుదుగా చూస్తుంటాం. ఈ ప్రయాణంలో భాగం అవ్వడం నాకెంతో సంతోషానిచ్చింది.˘ఆల్ఫా అనేది ఆటిట్యూడ్‌కి, సెలెబ్రేషన్‌కి కేరాఫ్‌గా నిలుస్తుంది. ఇలాంటి ఓ అద్భుతమైన బృందంతో కలిసి పని చేయడం నాకు మరింత ప్రత్యేకంగా అనిపించింది.మా దర్శకుడు, నటీనటులు, యాక్షన్ టీమ్, తెర వెనుక సిబ్బంది ఇలా అందరం కలిసి ఎంతో కష్టపడి ఉత్సాహంతో పని చేశాం. మా ఉత్సాహం అంతా కూడా తెరపై ప్రతిబింబిస్తుందని ఆశిస్తున్నాను. ప్రతి ఉదయం సెట్‌కు వెళ్లడానికి మనస్ఫూర్తిగా ఎదురుచూసేదాన్ని, చిత్రీకరణలోని ప్రతి నిమిషాన్ని ఆస్వాదించాను˘ అని అన్నారు.ఆదిత్య చోప్రా నిర్మాణంలో ది రైల్వే మెన్ ఫేమ్ శివ్ రావైల్ దర్శకత్వం వహించిన 'ఆల్ఫా' చిత్రం జూలై 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

## 'దీవాన' పాజిటివ్ మౌత్ టాక్ స్ప్రెడ్



'దీవాన' సినిమా క్రియేటివ్‌గా సంతృప్తినిచ్చింది, ఈ వీకెండ్ కు ఆర్థికంగా కూడా సంతృప్తిని ఇస్తుందని నమ్ముతున్నాం ప్రొడ్యూసర్ శ్రీదేవి కార్యంపూడియంగ్ టాలెంటెడ్ హీరో హర్షిత్ రెడ్డి నటించిన కొత్త సినిమా 'దీవాన'. ఈ చిత్రాన్ని అర్హ మీడియా, వీ స్టూడియోస్ బ్యానర్‌పై వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యంపూడి నిర్మించారు. ఈ బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో హీరోయిన్ స్మేహ మణిమేగలై, దర్శకుడు శ్రీకాంత్ సంగిశెట్టి పరిచయయ్యారు. ప్రొడ్యూసర్ శ్రీదేవి కార్యంపూడి మాట్లాడుతూదీవాన సినిమాకు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. సినిమా కథ సెకండాఫ్ నుంచే టేకాఫ్ అవుతుంది. ఇంటర్వెల్, సెకండాఫ్ బాగా ఇంప్రెస్ అయ్యే ఈ మూవీని స్టార్ట్ చేశాం. సరదాగా ఉండే హీరో మారిపోవడం వంటివన్నీ సెకండాఫ్‌లోనే చూపించాం. మేము మూవీ ప్రమోషన్స్, మార్కెటింగ్ లో బిజీగా ఉన్నాం. అదే టైమ్ లో సెన్సార్ నుంచి ఇలా ఇబ్బందులు ఎదురయ్యాయి. మేము రివిజన్ కు వెళ్లే టైమ్ కూడా దొరకలేదు. ఒక విజువల్ కట్ తో పాటు కొన్ని ఆడియో కట్స్ ఇచ్చారు. మా సినిమా చూసిన ఆడియెన్స్ రివ్యూయర్స్ ఇంటర్వెల్ ట్విస్ట్ మాత్రం రివీల్ చేయలేదు. మొదట్లో ఆ ట్విస్ట్ గురించి చెబుతారని కొంత భయం ఉండేది. కొన్ని సినిమాలు కథలోని ట్విస్ట్ మీదే ఆధారపడి ఉంటాయి. ప్రొడ్యూసర్ వాసుదేవ్ కొప్పినేని మాట్లాడుతూ మా మూవీ రిలీజ్‌కు ముందు అన్నీ పక్కాగా ప్లాన్ చేసుకున్నాం. విశాఖ, విజయవాడ, హైదరాబాద్..ఇలా ప్రీమియర్స్ కోసం ఏర్పాట్లు చేశాం. సెన్సార్ అనుకున్న సమయానికి రాకపోవడం వల్ల అనుకున్నవి చేయలేకపోయాం. చిన్న సినిమాకు రిలీజ్ డేట్ మార్చడం ఎంత క్లిష్టమైన పనో మీకు తెలుసు. మా సినిమా యూత్ ఫుల్ మూవీ అనే ఇంప్రెషన్ ఆడియెన్స్ లో మొదట కలిగింది. అయితే మాది హోల్ సమ్ ఫ్యామిలీ మూవీ. ఇందులో లవ్ తో పాటు ఫ్రెండ్షిప్, ఫ్యామిలీ ఎమోషన్స్ ఉన్నాయి. మంచి డెప్త్ ఉన్న డైలాగ్స్ ఉన్నాయి.

## 'స్టూడెంట్' ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్



స్వర్గీయ రియల్ స్టార్ శ్రీహరి తనయుడు మేఘాంశ్ శ్రీహరి హీరోగా నటిస్తున్న కొత్త సినిమా 'స్టూడెంట్'. ఈ సినిమాలో విజేత పరీక్ హీరోయిన్‌గా నటిస్తోంది. జోవికా సినిమాస్, చెరిష్ మీడియా వర్క్స్ బ్యానర్స్ పై బెల్లం సిద్ధారెడ్డి నిర్మిస్తున్నారు. బాలు తత్వమసి దర్శకత్వం వహిస్తున్నారు. బెల్లం సంగీత, బెల్లం బయ్యారెడ్డి కో ప్రొడ్యూసర్స్‌గా వ్యవహరిస్తు న్నారు.ఈ రోజు 'స్టూడెంట్' సినిమా నుంచి పవర్ ఫుల్ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ లో మేఘాంశ్ శ్రీహరి ఇంటెన్స్ లుక్ లో కనిపిస్తున్నారు. పవర్ స్టార్ సినిమాకు బ్యానర్స్ కట్టడం, జామెట్రీ బాక్స్ లోని డివైడర్ ను క్లాస్ లో కాకుండా ఫైట్స్ కు ఉపయోగిం చడం, కాల్చిన సిగరెట్, అందంగా లవ్ లెటర్స్ రాయడం..ఇలా స్టూడెంట్ లో లైఫ్ లో భాగమైనవన్నీ ఈ పోస్టర్ లో కనిపించి 'స్టూడెంట్' సినిమా మేఘాంశ్ శ్రీహరి కెరీర్ కు ల్యాండ్ మార్క్ మూవీగా రాబోతుందనే అంచనాలు ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ తో ఏర్పడుతున్నాయి. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని అప్డేట్స్ మేకర్స్ త్వరలో వెల్లడించనున్నారు.

# వైసీపీని వీడి టిడిపిలోకి 300 మంది మంత్రి సమక్షంలో చేరిక



విజయనగరం, జూన్ 24, ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీపై ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసా నికి నిదర్శనంగా, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు గౌరవ అతిథిగా విజయన గరం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పార్టీ చేరిక కార్య క్రమం విజయవంతంగా జరిగింది.వైఎస్సార్‌సీపీ తరపున గెలిచిన గజపతినగరం వైస్ ఎంపీపీ కర్రి శ్రీదేవి, మాజీ సర్పంచ్ నరవ ఆదిలక్ష్మితో పాటు పలువురు వాలంటీర్లు 300 కుటుంబాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై తాము తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు కర్రి శ్రీదేవి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ , ఎంపీ శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు పార్టీలో చేరిన వారందరికీ కండువాలు కప్పి ఆహ్వానిస్తూ, సీనియర్ నాయకులతో సమన్వయం చేసుకుంటూ క్రమశిక్షణతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

# విజయనగరం జిల్లా అభివృద్ధి కమిటీ సమీక్ష సమావేశం

విజయనగరం, జూన్ 24 ప్రభాతవార్త:

విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు గౌరవ చైర్మన్‌గా, జిల్లా మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా, గౌరవ పార్లమెంటరీ ప్రజాప్రతినిధులు గౌరవ మెంబర్లుగా, జిల్లా కలక్టర్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా విజయనగ రం జిల్లా కలెక్టరేట్ లో డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ కోఆర్డినేషన్ మోనిటరింగ్ కమిటీ మీటింగ్ గౌరవ ఎంపీ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కమిటీ మీటింగ్ లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ,అభివృద్ధి పథకాలను జిల్లా స్థాయిలో సమర్థవంతంగా అమలు చేసేలా సంబంధిత అధికారులతో చర్చలు జరిపి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ మీటింగ్ లో ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగే 41 స్కీమ్స్ పై రివ్యూ జరగడంతో పాటు ప్రధానమంత్రి ఆవాస్ యోజన, జలజీవన్ మిషన్, నేషనల్ హెల్త్ మిషన్, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన, ప్రధానమంత్రి ఉజ్వల యోజన, ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్గార్ యోజన,వీబీజీరాంజీ, ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన, హౌసింగ్, అగ్రికల్చర్, ఇండస్ట్రీస్, ఉమెన్ డెవలప్మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్,స్వామిత్వ వంటి కేంద్ర ప్రయోజిత సంక్షేమ పథకాలు మరియు జాతీయ రహదారులు, రైల్వే ఓవర్ బ్రిడ్జిలు పురోగతిపై సమీక్షించడం జరిగింది. కార్యక్రమంలో గౌరవ మంత్రి, ఎంపీ గారితో పాటు విజయనగరం నియోజకవర్గం శాసన సభ్యురాలు అదితి విజయలక్ష్మి గజపతి రాజుగారు, శాసనమండలి సభ్యులు జూజజం రాజు జిల్లా కలెక్టర్ ఎస్. రామసుందర్ రెడ్డి, నాగలక్ష్మి సంబంధిత ఉన్నత అధికారులు,ఎజూజా సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అభిమానుల మధ్య బేబీ నాయన జన్మదిన వేడుకలు

బొబ్బిలి, జూన్ 24, ప్రభాతవార్త:



బొబ్బిలి రాజా సాహెబ్, శాసనసభ్యులు ఆర్ వి ఎస్ కే కే రంగారావు (బేబీ నాయన) జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. 46వ జన్మదిన వేడుకలు బొబ్బిలి కోటలో అభిమానుల ఆనందోత్స వాల మధ్య ఘనంగా నిర్వహించారు. నాయనా ముందుగా చెప్పిన విధంగా పుష్ప గుచ్ఛాలు. పూల దండలు తేకండి. పేద విద్యార్థులు ఉపయోగపడే పుస్తకాలు పెన్నులు పెన్సిల్లు పేదలకు ఆహారం పొట్లాలు అందజేయాలని ఆయన కోరిక మేరకు అభిమానులు తెచ్చిన పుస్తకాలు వస్తువులు పేదలకు అందజేశారు.

# ఏపీఆర్జేసీ కళాశాలలో ఉద్యోగుల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలి



శృంగవరపుకోట,జూన్24,ప్రభాతవార్త:

మండలంలోని తాటిపూడి ఏపీఆర్జేసీ కళాశాలలో తాత్కాలికంగా గణితం బోధించడం అలాగే స్టాప్ నర్స్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శారదా బాయి చౌదరి ఒక ప్రకటనలో తెలిపారు.గణితం భోదించడానికి డిగ్రీ చదువు పూర్తి చేసుకుని 50శాతం మించి మార్కులు అర్హత కలిగి ఉండాలని తెలిపారు.అలాగే స్టాఫ్ నర్స్ గా పనిచేయుటకు జీఎన్ ఎం సర్టిఫికేట్ పొంది ఉండాలని ఆమె తెలిపారు.ఆశక్తి గల అభ్యర్థులు ఈనెల 26వ తేదీ సాయంత్రం లోగా దరఖాస్తులను నేరుగా కళాశాలకు అందజేయాలని ఇంకా వివరాలు కోసం 8712625071 మొబైల్ నెంబర్ కు సంప్రదించాలని ప్రిన్సిపాల్ శారదా బాయి తెలిపారు.

# ఏఐ స్క్రినింగ్ పై అవగాహన కార్యక్రమం



శృంగవరపుకోట,జూన్24, ప్రభాతవార్త :

పెదఖండేపల్లి అంగన్వాడీ సెక్టార్ పరిధిలో బుధవారం దబ్బగుంట, కేఎస్.పురంలో నవచేతన ఏఐ స్క్రినింగ్ పై అంగన్వాడీ పిల్లల తల్లుల కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సూపర్ వైజర్ నాగరత్నం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్ర మంలో ఆమె మాట్లాడుతూ 0 నుంచి 6 సంవత్సరాల పిల్లలకు నవచేతన యాప్ ద్వారా చిన్న వయసులో అభివృద్ధి, లోపాలను గురించి ఆమె వివరించారు.అలాగే వారికి అవసరమైన వైద్య చికిత్సలను పూర్తిగా ఉచితంగా అందించే అవకాశం ఉందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# వైసిపి కండువా వేసుకున్న మాజీ సర్పంచ్ గురునాయుడు



దత్తిరాజేరు, జూన్ 24, ప్రభాతవార్త:

మండలంలోని భూపాలరాజపురంగ్రామ మాజీ సర్పంచ్ నేరడబిల్లి గురునాయుడు వైయస్సార్ పార్టీలో చేరారు నియోజకవర్గ వైసీపీ కన్వీనర్ మాజీ శాసనసభ్యులు బొత్స అప్పల నరసయ్య ఆదేశాలతో మండల బూత్ కమిటీ అధ్యక్షులు మహదేవ్.ఫణీంద్ర ఇంటి వద్ద జడ్పిటిసి సభ్యురాలు రౌతు రాజేశ్వరి వైసిపి సీనియర్ నాయకులు జిల్లా రైతు విభాగ అధ్యక్షులు మంత్రి అప్పలనాయుడు వైస్ ఎంపీపీ మిత్తిరెడ్డి రమేష్ నాయుడు పార్టీ కండువా వేసి బుధవారంపార్టీలోకి ఆహ్వానించారు .ఈ సందర్భంగా మంత్రి అప్పలనాయుడు మాట్లాడుతూ మాజీ సర్పంచ్ గురునాయుడు వారి తాత తండ్రులు నుంచి రాజకీయ వారసత్వంగా వచ్చిన కుటుంబం అన్నారు. మొదట కాంగ్రెస్ పార్టీలో పనిచేసి తర్వాత వైయస్సార్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోసర్పంచ్ పదవి చేశా రన్నారు.2005 నుంచి ఆ గ్రామానికి వాళ్ల నాన్న రెండుసార్లు సర్పంచ్. చేశారని ఆ తర్వాత ఈయన రెండు పర్యాయాలు సర్పంచ్ గా గెలిచారన్నారు. వారి కుటుంబం వైయస్సార్ పార్టీ మరియు బొత్స అప్పల నరసయ్యవెంట నిలబడి పార్టీకి సేవ చేసారన్నారు. కొన్ని అనివార్య కారణాలవల్ల పార్టీకి ఆరు నెలలు దూరంగా ఉండి మళ్లీ సొంతగూటికి చేరారు అన్నారు. మాజీ సర్పంచ్ గురునాయుడు మాట్లాడుతూ నా రక్తంలోనే వైయస్సార్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి మా నాయకుడు మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అయినా నాకెంతోఅభిమానం అన్నారు. వైసిపి ఇష్టం లేక మారలేదని ఆ పార్టీలో కొంతమంది నాయకులు ఇబ్బంది పెట్టడం చేత కోపంతో పార్టీకీ రాజీనామా చేసిన తప్ప పార్టీ మీద ఏ రోజు నాకు కోపం లేదన్నారు. పార్టీ కోసం ఎప్పుడు కష్టపడి పని చేస్తాను అన్నారు పార్టీపెద్దలు ఏ పని అప్పజెప్పిన పార్టీకి సేవ చేస్తానన్నారు. కార్యక్రమంలో ఆ గ్రామ వైసిపి నాయకులు కృష్ణ వార్డు మెంబర్లు , తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పిలి వివాహ మహోత్సవ వేడుకల్లో విపక్ష నేత బొత్స

చీపురుపల్లి ,జూన్ 24, ప్రభాతవార్త :



చీపురుపల్లి పట్టణంలోని శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయం ప్రాంగణంలో బుధవారంనాడు జరిగిన జిల్లా వైసీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇప్పిలి అనంతం.. ఎంపీపీ ఇప్పిలి వెంకట నరసమ్మ నా కుమార్తె వింధ్యవాహిని.. రాజేష్ ల వివాహ వేడుకల్లో విపక్ష నేత మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ పాల్గొని దంపతులను ఆశీర్వదించారు. అదేవిధంగా ప్రస్తుత చీపురుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు, తెలుగుదేశం పార్టీ నేతలు పలువురు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, మాజీ మంత్రి పీడిక రాజన్నదొర , శాసన మండలి సభ్యులు విక్రాంత్ ,మాజీ ఎమ్మెల్యే చిన్న అప్పల నాయుడు ,యువ నాయకులు రామ్ మనోహర్ నాయుడు గారు , స్వరూప్ వైసీపీ జిల్లా ప్రచార అధ్యక్షులు వలి రెడ్డి శ్రీనివాస నాయుడు, వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు మీసాల వరహాల నాయుడు, ,విజయనగరం జిల్లా మాజీ శాసన సభ్యులు,ముఖ్య నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఇప్పిలి అనంత్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

# కే.కొత్తవలసలో ఏఐ స్కీనింగ్ పై అవగాహన



దత్తిరాజేరు, జూన్ 24, ప్రభాతవార్త :

మండలంలోని కే కొత్తవలస అంగన్వాడి 1 అంగన్వాడీ 2కేంద్రాల్లో నవ చేతన్ ఏ ఐ స్క్రీనింగ్ పై బుధవారం అంగన్వాడీ పిల్లలకు తల్లులకు సూపర్వైజర్ శ్యామలత అవగాహన కల్పించారుఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 0 నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు నవ చేతన్ యాప్ ద్వారా చిన్న వయసులో అభివృద్ధి లోపాలను గురించి ఆమె వివరించారు సాంకేతిక పరిజ్ఞానం ద్వారా చిన్నారులు అభివృద్ధి దశలను గుర్తించడంపై అవగాహన కల్పించారు అలాగే వారికి అవసరమైన వైద్య చికిత్సలను పూర్తిగా ఉచితంగా అందించే అవకాశం ఉందని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఏఎన్ఎం ఆశ తల్లులు పిల్లలు పాల్గొన్నారు

# అంబేద్కర్ గురుకులంలో ఇంటర్ స్పాట్ అడ్మిషన్లు

నెల్లిమర్ల, జూన్ 24, ప్రభాతవార్త:

స్థానిక వేణుగోపాలపురంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల కళాశాలలో ప్రథమ సంవత్సరం ఇంటర్మీడియట్ తరగతిలో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి తక్షణ ప్రవేశాలు (స్పాట్ అడ్మిషన్లు) నిర్వహిస్తున్నట్లు ఆ పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు డి.వి. రమాదేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి వివిధ సామాజిక వర్గాలకు చెందిన మొత్తం 48 సీట్లు అందుబాటులో ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. అందులో షెడ్యూల్డ్ కులాల విభాగం-1లో 2, విభాగం-2లో 24, విభాగం-3లో 9, వెనుకబడిన తరగతుల విభాగంలో 3, బి.సి.సి (బి.సి-సి) విభాగంలో 9, ఓపెన్ కేటగిరీలో 1 సీటు వంతున ఖాళీగా ఉన్నాయని వివరించారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం నేరుగా పాఠశాల కార్యాలయాన్ని సంప్రదించాలని రమాదేవి సూచించారు.

# గిరిజన గ్రామాల అభివృద్ధే టిడిపి ధ్యేయం

పాచిపెంట, జూన్ 24, ప్రభాత వార్త:



గిరిజన గ్రామాలు అభివృద్ధి చేయడంలో కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు ధ్యాయమని కేశలి పంచాయితీ టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన గ్రామాల సమస్యలను తెలుసుకునీ గిరిజన శిశు సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి కి తీసుకెళ్లి ఆమె ప్రత్యేక శ్రద్ధ వహించి మౌలిక సదుపాయాలకు నిధులు మంజూరు చేస్తారని శ్రీనివాసరావు తెలిపారు.పింఛన్లు, మౌలిక కేసలి పంచాయతీ పరిధిలోని మూలపాడు గ్రామంలో విద్యుత్ లైట్ల సమస్య పరిష్కరించిన గ్రామస్తులతో కొంతసేపు మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు."రానున్న రోజుల్లో మూలపాడు ప్రజలకు మంత్రి ఆశీస్సులు ఉంటాయని ఎవరు ఆ ధైర్య పడవద్దని ఏ సమస్య వచ్చినా మంత్రి నేరుగా కలవచ్చని తక్షణమే మీ సమస్యలు మంత్రి పరిష్కరిస్తారని తెలిపారు. "లంచాలు లేని పారదర్శక పరిపాలన కూటమి ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు. ఈయన వెంట యువ నాయకులు ఆకులు సాయి పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బేబి నాయనకు బర్తడే విషెస్ చెప్పిన జనసేన నాయకులు

సాలూరు, జూన్ 24, ప్రభాతవార్త :



ప్రజాసేవ పరమావధిగా భావిస్తూ రాజకీయాల్లో కొచ్చిన బొబ్బిలి సంస్థ 13 రాజు వారసుడు,శాసనసభ సభ్యులు ఆర్.వి.ఎస్. కె.రంగారావు (బేబి నాయన) పుట్టినరోజు సందర్భంగా జనసేన నాయకులు, మాజీకౌన్సిలర్ గుమ్మా.నాగర్జున శుభాకాంక్షలు తెలిపారు.బుధవారం జరిగిన ఈ వేడుకల్లో బేబీ నాయనకు పుట్టినరోజు విషెస్ చెప్పడానికి జనాలు వెలువెత్తారు.అలాగే వృధా ఖర్చులకు దూరంగా పేదలకు ఇంకా విద్యార్థులకు ఉపయోగపడే వస్తువులు అందించాలని బేబీ నాయన సూచన మేరకు నోట్ బుక్స్ అలాగే పెన్నులను గుమ్మా.నాగార్జున అందజేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు, 4వ వార్డు మాజీ కౌన్సిలర్ గొల్లపల్లి.వరప్రసాద్,5 వార్డు టీడీపీ లీడర్ నిమ్మకాయల విజయ్కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌డిఎస్ జాబ్‌మేళాకు 210 నిరుద్యోగులు హాజరు




గరివిడి, జూన్ 24, ప్రభాత వార్త:

శ్రీరామ్ నగర్(గరివిడి) ఎస్ డి ఎస్ స్వయం ప్రతిపత్తి కళాశాలలో కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన జాబ్ మేళా కు 210 మంది నిరుద్యోగ యువత హాజరయ్యారు. ఇన్ఫోటెక్, వోల్టాస్,బాండ్ మాక్,ఎం ఎస్ ఎన్ లాబరేటరీ,ఫాక్స్ కన్, ఇన్ఫోటెక్, అపోలో టైర్స్, టాటా ఎలక్ట్రానిక్స్ సంస్థ ప్రతినిధులు నిరుద్యోగ యువత కు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఉద్యోగాలకు అర్హత సాధించిన వారికి ఆయా సంస్థల ప్రతినిధులు నియామక పత్రాలు పంపిణీ చేశారు.కార్యక్రమంలో శ్రీరాం విద్యాపీఠ్ కార్యదర్శి బి.రవి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణ ,ప్లేస్ మెంట్ అధికారి,అధ్యాపకులు పాల్గొన్నారు.

# హై వోల్టేజీతో వ్యక్తి మృతి

సాలూరు, జూన్ 24, ప్రభాతవార్త :



సాలూరు పట్టణ అఫీషియల్ కాలనీలో ప్రమాదవసత్తు విద్యుత్ ఘాతానికి వ్యక్తి మృతి చెందిన ఘటన చోటు చేసుకుందని రూరల ఎస్ఐ రవీంద్ర రాజ్ స్థానిక విలేకరులకు తెలిపారు.ఆయన అందించిన వివరాల ప్రకారం వెలగల సూరెడ్డి(52) నెలిపర్తి రెవెన్యూ పరిధిలో ఉన్న అఫీషియల్ కాలనీలో నూతన గృహాన్ని నిర్మించుకున్నారని తెలిపారు.అలాగే బుధవారం తన కుటుంబ సభ్యులతో కొత్త ఇంటిని పరిశీలిస్తుండగా ప్రమాదవసత్తు హై వోల్టేజ్ విద్యుత్ వైర్లు తగలడంతో కరెంట్ షాక్ తో కింద ఉన్న సిసి రోడ్డుపై పడి మృతి చెందినట్లుగా తెలిపారు.దీనిపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని రూరల్ ఎస్ఐ తెలియజేశారు.

# రక్షిత నీటి పథకం పనులు తక్షణమే ప్రారంభించాలి



నెల్లిమర్ల, జూన్ 24, ప్రభాతవార్త:

నెల్లిమర్ల నగర పంచాయతీ లో ఏఐఐబి నిధులతో తలపెట్టిన మెగా రక్షిత నీటి పథకం పనులను తక్షణమే ప్రారంభించాలని ఎమ్మెల్సీ డాక్టర్ పి. వి. వి. సూర్యనారాయణ రాజు (సురేష్ బాబు) కోరారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్ రామ సుందర్ రెడ్డి అని కలిసి బుధవారం ఆయన లిఖితపూర్వక వినతిపత్రం అందజేశారు. రక్షిత నీటి పథకం పనులను తక్షణమే ప్రారంభించడంతోపాటు సకాలంలో పూర్తి చేయాలని, నగర పంచాయతీలోని నెల్లిమర్ల, జరజాపు పేట గ్రామ ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆయన కలెక్టర్ ను కోరారు. వచ్చే ఏడాది మేలో జరజా పుపేట గ్రామ దేవత పండుగ నిర్వహణకు గ్రామస్తుల నిర్ణయించుకున్న దృష్ట్యా నీటి పథకం పనులపై అధికారులు దృష్టి సారించాలని సురేష్ బాబు కోరారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
25
వార్త

# అంతర్జాతీయ చదరంగం పోటీల్లో జ్వాలాముఖికి బహుమతి

విజయనగరం, జూన్ 24, ప్రభాతవార్త :



హైదరాబాదులో మూడు రోజులుగా నిర్వహించిన 2 డేనిస్ ఇంటర్నేషనల్ ఫీడ్ రేటెడ్ చెస్ టోర్నమెంట్ లో విజయనగరం చెందిన కె.వి జ్వాలాముఖి పీహెచ్ సి విభాగంలో ద్వితీయ బహుమతి సాధించి 6000 రూపాయలు నగదు తో పాటు ట్రోఫీని గెలుచుకున్నారు. ఈ టోర్నమెంట్లో 680 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. నాలుగు దేశాల నుండి అమెరికా, స్వీడన్, జపాన్, భారతదేశం నుండి క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా హైదరాబాద్ ఎల్బీనగర్ సరోవర్ ఇండోర్ స్టేడియం లో జరిగాయి. ఈ పోటీల్లో జిల్లాలో ఉన్న ప్రముఖ చదరంగం క్రీడాకారులు పాల్గొని మన జిల్లాకి ఎంతో పేరు తీసుకుని వచ్చారని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కేకే జగన్నాథ, ఏడిఎన్ఎస్ వి ప్రసాద్ అభినందించారు.

# కందివలస వారి పెళ్లి కార్యక్రమంలో సిరమ్మ



విజయనగరం, జూన్ 24, ప్రభాతవార్త:

విజయనగరం నియోజకవర్గం, విజయన గరం టౌన్, పరిణయ ఫంక్షన్ హాల్, ఎయిమ్ స్కూల్ దగ్గర, తోట పాలెంలో కందివలస రామకృష్ణ, అన్నపూర్ణ, దంపతుల ఏకైక పుత్రుడు వంశీ వివాహ వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. వారి ఆహ్వానం మేరకు ఉమ్మడి విజయనగరం జిల్లాపరిషత్ ఛైర్పర్సన్, వైస్సార్ సీపి జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త గౌ!!శ్రీ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను )కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ, వారి వివాహ కార్యక్రమంలో పాల్గొని పెండ్లి కుమారుడు చి!! వంశీని,పెండ్లి కుమార్తె చి.లావణ్యని ఆశీర్వదిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీప్రజాప్రతినిధులు, చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షులు తోటవాసు,పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బంధుమిత్రులు, చిన్న సోల్జర్స్ సభ్యులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

# ఆపరేషన్ గరుడ .. మెడికల్ షాపుల తనిఖీ

బొబ్బిలి, జూన్ 24, ప్రభాతవార్త:



ఆపరేషన్ గరుడలో భాగంగా డ్రగ్ ఇన్స్పెక్టర్ లావణ్య గారు, బొబ్బిలి పోలీస్ స్టేషన్ సిబ్బంది , ఈగల్ టీం ఆధ్వర్యంలో బొబ్బిలి పట్టణం పరిధిలో గల లక్ష్మి గణేష్ మెడికల్ స్టోర్ , ఖ. ా. మెడికల్ షాప్, లక్ష్మి మెడికల్ హాల్ లపై తనిఖీలు నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా హెచ్ వన్ రిజిస్టర్ తనిఖీ చేయడం, మందుల అమ్మకాలు, కొనుగోలు బిల్లును పరిశీలించడం, సంబంధిత మెడికల్ షాపు సిబ్బందికి వీటి దుర్వినియోగం గురించి అవగాహన కలిగించడం జరిగింది.

# గ్రామాలను పరిశుభ్రంగా తయారు చేయాలి



దత్తిరాజేరు ,జూన్ 24, ప్రభాతవార్త:

గ్రామాలను పరిశుభ్రంగా తయారు చేసే బాధ్యత కార్యదర్శులపై ఉందని ఎంపీడీవో వై.వి రాజేంద్రప్రసాద్ తెలిపారు మండల పరిషత్ కార్యాలయ సమావేశ రూమ్‌లో స్వచ్ఛ భారత్ మిషన్ పై పంచాయతీ కార్యదర్శులకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు బుధవారం శిక్షణ తరగతులపై అవగాహన కల్పించారు. ఎంపిడివో మాట్లాడుతూ గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయాలన్నారు. చెత్త లేని గ్రామాలుగా తయారు చేయాలన్నారు. డిప్యూటీ ఎంపీడీవోలు తాత రవి ట్రైనింగ్ శిక్షకులు శివరామకృష్ణ మహేష్ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# భగవంతుడా .. ఇంకా ఎన్నో జన్మదినాలు జరుపుకోవాలి



రామభద్రపురం, జూన్ 24, ప్రభాతవార్త:

బొబ్బిలి నియోజవర్గ శాసన సభ్యులు, మన ప్రియతమ నాయకులు బేబీనాయన జన్మదిన సందర్భంగా రామభద్రపురం గ్రామ ఇలవేల్పు చిన్నమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన రామభద్రపురం మండల ,గ్రామ టీడీపీ నాయకులు , కార్యకర్తలు, టిడిపి మాజీ రాష్ట్ర నిర్వాహకా కార్యదర్శి నాయకులు చింతల రామకృష్ణ, టీడీపీ మండల అధ్యక్షులు కర్ణం భాస్కరరావు, కానీ మేరక శంకర్రావు సిరిపురం శ్రీనివాసరావు తాడి శ్రీనివాసరావు పత్తి గొల్ల యోగి నాయుడు, పెదిరెడ్ల మహేష్ రవ ఈశ్వరరావు, మచ్చ లక్ష్మణ,కన్నిమెరక వెంకటి, గనివాడ సత్యనారాయణ, మజ్జి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

VIZIANAGARAM MUNICIPAL CORPORATION
e-Proc.short NIT No.948/11/E/TO/2026-27, Dt.23-06-2026
Digging of plantation pits & transporting of plants, S/D of compact Photometer, New M.S.tree guards, CC Drain, Culvert, Repairing of Walking Track & Curb Wall, Pumproom & Providing Water Supply arrangement to Dhobi Khana under General funds Est Cost Rs. 55.25 Lakhs.

| | |
|---|---|
| Download start date & time | Dt.24-06-2026 from 3.30 P.M. |
| Download end date & time | Dt.02-07-2026 upto 3.30 P.M. |
| Bid Submission Closing Date&Time | Dt.02-07-2026 upto 4.00 P.M. |
| Bid opening date & time | Dt.02-07-2026 upto 4.30 P.M. |

Contact Nos. 9849908295, 9849907020.
Further details can be seen at www.apeprocurement.gov.in
For COMMISSIONER




# వన్డే ర్యాంకుల్లో తీన్‌మార్

**దుబాయ్, జూన్24:** వన్డే క్రికెట్ ర్యాంకింగులను ఐసీసీ విడుదల చేసింది. ఆఫ్ఘనిస్థాన్‌పై పరుగుల వరద పారించిన టీమిండియా కెప్టెన్ శుభమన్ గిల్ రెండో ర్యాంకులో నిలిచాడు. ఆఫ్ఘనిస్థాన్‌పై తొలి రెండు వన్డేల్లో 84, 154 రన్స్ సాధించిన గిల్‌కు మూడో వన్డేలో ఆడే అవకాశం రాలేదు. ఈ పరుగులతో గిల్ వన్డే ర్యాంకును మెరుగుపర్చుకున్నాడు. కాగా టాప్-4 ర్యాంకుల్లో మూడు టీమిండియా ఆటగాళ్లవే. గాయంతో ఆఫ్ఘనిస్థాన్‌తో సిరీస్‌కు దూరమైన విరాట్ కోహ్లీ 768 పాయింట్లతో మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. ఇక రోహిత్ శర్మ నాలుగో స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. న్యూజిలాండ్ ప్లేయర్ డారిల్ మిచెల్ 815 పాయింట్లతో టాప్ ర్యాంకులో ఉన్నాడు. గిల్, మిచెల్ మధ్య కేవలం 24 రేటింగ్ పాయింట్స్ తేడా ఉన్నది. ఇతర భారత బ్యాట్స్‌మెన్లలో ఇషాన్ కిషన్ 21 స్థానాలు మెరుగుపర్చుకుని 43వ ర్యాంకుకు చేరుకున్నాడు. శ్రేయస్ అయ్యర్ 14వ ర్యాంకులో, కేఎల్ రాహుల్ 11వ ర్యాంకు దక్కించుకున్నారు.

బౌలింగ్ విభాగంలోనూ జస్ ప్రీత్ బుమ్రా టాప్ ప్లేస్‌లో ఉన్నాడు. వన్డే బౌలర్లలో అర్షదీప్ సింగ్ 22, ప్రసిద్ధ కృష్ణ 58, వాషింగ్టన్ సుందర్ 71వ స్థానంలో ఉన్నారు. ఇక టెస్టుల్లో కివీస్ బౌలర్ మ్యాట్ హెన్రీ దూసుకొచ్చాడు. బుమ్రాతో కలిసి అతను నెంబర్ వన్ స్థానాన్ని ఆక్రమించాడు. ఇంగ్లండ్‌తో జరిగిన రెండో టెస్టులో మ్యాట్ హెన్రీ 11 వికెట్లు తీసుకున్నాడు.

# టీటీ సమాఖ్యకు మనికా బాత్రా హెచ్చరిక

**న్యూఢిల్లీ, జూన్ 24:** కామన్‌వెల్త్ క్రీడల గోల్డ్ మెడలిస్ట్, రెండుసార్లు ఒలింపియన్ మనికా బాత్రా... భారత టేబుల్ టెన్నిస్ సమాఖ్యపై లీగల్ ఫైట్‌కు సిద్ధమవుతోంది. ఆసియా క్రీడల్లో పాల్గొనే టేబుల్ టెన్నిస్ జట్టు నుంచి తనను తీసివేయడంపై అసహనం వ్యక్తం చేసింది. జట్టు నుంచి తొలగించడంపై సరైన కారణం చెప్పాలని, లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటానని సమాఖ్యను హెచ్చరించింది. ఈ విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు కేంద్ర క్రీడల మంత్రి మన్సుక్ మాండవీయ జోక్యం చేసుకోవాలని బాత్రా మరోసారి కోరింది. ఎంపిక ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం కావాలన్నారు.

ఏ ప్రాతిపదికన జట్టులో నుంచి తీసేశారో తనకు లిఖిత పూర్వక సమాధానం ఇవ్వాలని మాత్రమే కోరుతున్నట్లు బాత్రా చెప్పారు. నన్ను సెలక్ట్ చేయకపోవడానికి గల కారణాలను ఫెడరేషన్ తెలియజేయలేదు. టాప్50లో ఉన్న ప్లేయర్ ఒకటి, రెండు వారాల్లో 51వ ర్యాంకుకు పడిపోతే.. ఆసియా క్రీడలకు అర్హత కోల్పోయినట్టేనా? అని ప్రశ్నించారు. తనపై వేటు నిర్ణయానికి గల కారణాలపై సంతృప్తికర సమాధానాలు రాకపోతే టీటీ సమాఖ్యపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని మానికా బాత్రా స్పష్టం చేశారు. కాగా జపాన్ వేదికగా సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 4 వరకు ఆసియా క్రీడలు జరగనున్నాయి.



# ఇంగ్లండ్‌కు ఘనా షాక్ : నాకౌట్‌లో కొలంబియా

**ఫిలడెల్ఫియా, జూన్ 24:** ఫిఫా ప్రపంచ కప్‌లో కొలంబియా నాకౌట్ స్టేజ్‌కు చేరుకుంది. టైటిల్ ఫేవరెట్లలో ఒకటైన ఇంగ్లాండ్‌ను ఘనా నిలువరించగా...పనామాపై ఏకైక గోల్‌తో నెగ్గి క్రొయేషియా నాకౌట్ అవకాశాలను సజీవంగా ఉంచుకుంది. క్రొయేషియా మిడ్ ఫీల్డర్ లుకా మోడ్రిక్ తన 200వ అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు.

### ఇంగ్లండ్‌కు ఘనా అడ్డుకట్ట

సాకర్ ప్రపంచకప్ హాట్ ఫేవరెట్లలో ఒకటైన ఇంగ్లాండ్‌ను ఫుట్‌బాల్ కూన ఘనా చక్కగా నిలువరించింది. తొలి మ్యాచ్‌లో గెలిచి దూకుడు మీదున్న ఇంగ్లాండ్‌ను ఒక్క గోల్ కూడా చేసే అవకాశం ఇవ్వకుండా గోల్ లెస్ డ్రాగా ముగించింది. ఈ మ్యాచ్‌లో గెలిచి నాకౌట్ బెర్త్ ఖాయం చేసుకుందామనుకున్న ఇంగ్లాండ్ ఆశలకు బ్రేక్ పడింది. గోల్ కోసం ఇరు జట్లూ తీవ్రంగా శ్రమించాయి. నాలుగు సార్లు గోల్ పోస్ట్ వైపు టార్గెట్ చేసినా ఇంగ్లాండ్‌కు కలిసి రాలేదు. ఘనా కేవలం ఒక్కసారి మాత్రమే గోల్ పోస్టును టార్గెట్ చేసింది. చివరికి 0-0తో మ్యాచ్ డ్రాగా ముగిసింది. అయితే, మ్యాచ్ రిఫరీ ఎడ్రి కోన్సా తీరుపై ఘనా ఆగ్రహం వ్యక్తం చేసింది. పెనాల్టీ ఇవ్వకపోవడం వల్ల తాము నష్టపోయామని ఆ జట్టు మేనేజ్‌మెంట్ విమర్శించింది.

### పనామాపై క్రొయేషియా విజయం

గ్రూప్-ఎల్‌లో భాగంగా పనామాతో జరిగిన మ్యాచ్‌లో క్రొయేషియా విజయం సాధించింది. తొలి అర్ధభాగంలో ఇరు జట్లు గోల్స్ చేయడంలో విఫలమయ్యాయి. రెండో అర్ధభాగం 54వ నిమిషంలో యాంటే బుదిమిర్ అందించిన గోల్‌తో క్రొయేషియా 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఆ తర్వాత ఇరు జట్లూ గోల్స్ కోసం తీవ్రంగా శ్రమించాయి. ఓ దశలో పనామా గోల్ చేసినంత పనిచేసింది. అయితే క్రొయేషియా గోల్ కీపర్ దాన్ని అద్భుతంగా అడ్డుకోగలిగాడు. చివరికి క్రొయేషియా ఏకైక గోల్ తేడాతో పనామాపై విజయం సాధించింది. ఈ ఓటమితో పనామా ఇంటి ముఖం పట్టగా...ఇంగ్లాండ్, ఘనా, క్రొయేషియా మధ్య నాకౌట్ రేసు ఆసక్తిగా మారింది.


గోల్ కొట్టడంలో ఇంగ్లండ్ విఫలం


కొలంబియాకు గోల్ కొట్టిన డానిల్

### టాప్ ప్లేస్‌తో కొలంబియా

గ్రూప్-కేలో భాగంగా డీఆర్ కాంగోను 1-0 గోల్స్ తేడాతో కొలంబియా గెలుపొంది నాకౌట్‌కు చేరుకుంది. పోర్చుగల్‌కు కూడా రెండో స్థానంతో నాకౌట్ బెర్త్ ఖరారైంది. తొలి మ్యాచ్‌లో పోర్చుగల్‌ను నిలువరించిన డీఆర్ కాంగో జట్టు ఆటగాళ్లు ఈ మ్యాచ్‌లోనూ అద్భుత ఆట ప్రదర్శించారు. తొలి అర్ధభాగం ముగిసేవరకు కొలంబియాకు గోల్ చేసే అవకాశాన్ని ఇవ్వలేదు.

చివరకు 76వ నిమిషంలో గానీ కాంగో డిఫెన్స్‌ను ఛేధించలేకపోయింది. సహచరుడు ఇచ్చిన పాస్‌ను సర్కిల్‌లో ఉన్న డానిల్ మునోజ్ అందుకుని గోల్‌గా మలిచాడు. ఈ గోల్‌తోనే కొలంబియాకు విజయం దక్కింది. ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ గెలుపొందిన కొలంబియా.. ఆరు పాయింట్లతో గ్రూప్-కే నుంచి నాకౌట్ చేరిన తొలి జట్టుగా నిలిచింది.

# టిజి20లో వరంగల్ ఘనవిజయం

**హైదరాబాద్, జూన్ 24(వార్త క్రీడా ప్రతినిధి):** ఉప్పల్ స్టేడియంలో జరుగుతున్న తెలంగాణ 20 లీగ్‌లో సెంచరీల మోత మోగుతోంది. హార్షిత్ చౌదరనీ(62బంతుల్లో 121 నాటౌట్; 11 ఫోర్లు, 7 సిక్స్‌లు) మెరుపు సెంచరీతో అన్విత ఖమ్మం ఏస్‌పై వరంగల్ వారియర్స్ 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 203 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన వరంగల్.. 18.5 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి అందుకుంది. అమన్ రావు వికెట్ తొందరగానే కోల్పోయినా మరో ఎండ్‌లో హార్షిత్ చౌదరీ అదరగొట్టాడు. ఒంటిచేత్తో వరంగల్‌కు గెలుపందించాడు. మిగతా వారిలో సిసోదియా 27 రన్స్ చేశాడు. ఖమ్మం బౌలర్లలో మహేష్, మిలింద్, వేద్ రెడ్డి తలా ఓ వికెట్ తీశారు.



అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన ఖమ్మం ఏస్ 19.2 ఓవర్లలో 202 పరుగులకు ఆలౌటైంది. మయాంక్ గుప్తా (54), మిక్కిల్ జైస్వాల్ (54) హాఫ్ సెంచరీలతో రాణించారు. కచ్చి (17), హిమతేజ (23), వేద్ రెడ్డి (20), మిలింద్ (11), విద్యానంద రెడ్డి (6) పరుగులు చేశారు. వరంగల్ వారియర్స్ బౌలర్లలో అబ్దుల్ మాలిక్ 3, అభిషేక్ 3, పల్లెపాటి 2, హుస్సేన్ ఒక వికెట్ తీశారు.

# పోర్చుగల్‌కు బోణీ కొట్టిన క్రిస్టియానో రొనాల్డో

**హ్యూస్టన్ :** స్టార్ ప్లేయర్ క్రిస్టియానో రొనాల్డో రెండు గోల్స్‌తో మెరిసి సాకర్ ప్రపంచకప్‌లో పోర్చుగల్‌కు గెలుపు బోణీ చేశాడు. కాంగోతో మ్యాచ్ డ్రా చేసిన పోర్చుగల్.. రెండో మ్యాచ్‌లో ఉజ్బెకిస్థాన్‌పై 5-0 గోల్స్‌తో గెలుపొందింది. ఆరో నిమిషంలోనే గోల్ అందించి పోర్చుగల్‌ను ఆధిక్యంలో నిలిపిన క్రిస్టియానో రొనాల్డో మరో గోల్‌ను 39వ నిమిషంలో అందించాడు. ఈ రెండు గోల్స్‌తో ఫిఫా వరల్డ్‌కప్‌లో అరుదైన ఘనత సాధించాడు. 2006 నుంచి ఇప్పటివరకు ఆడిన ఆరు ఫిఫా ప్రపంచకప్‌లలోనూ గోల్స్ చేసిన ఏకైక ప్లేయర్‌గా రొనాల్డో నిలిచాడు. అర్జెంటీనా స్టార్ మెస్సీ కూడా ఆరు వరల్డ్ కప్స్ ఆడినా..2010టోర్నీలో గోల్ చేయలేకపోయాడు. ఈ మ్యాచ్‌లో రెండు గోల్స్ సాధించడం ద్వారా ప్రపంచకప్ చరిత్రలోనే అత్యధిక వయసులో ఒకే మ్యాచ్‌లో రెండు గోల్స్ చేసిన ఆటగాడిగా రొనాల్డో సరికొత్త ప్రపంచ రికార్డును తన పేరిట లిఖించాడు. తనలోని సత్తా ఇంకా తగ్గలేదని ఈ ప్రదర్శనతో ఆయన మరోసారి నిరూపించాడు. ప్రస్తుతం రొనాల్డో వయసు 41 సంవత్సరాల 138 రోజులు. అలాగే, ఉజ్బెకిస్థాన్‌పై చేసిన ఈ రెండు గోల్స్ ద్వారా రొనాల్డో... పోర్చుగల్ తరఫున మరో ఆల్‌టైమ్ రికార్డును సొంతం చేసుకున్నాడు. ప్రపంచకప్ చరిత్రలో పోర్చుగల్ తరఫున అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడిగా నిలిచాడు. రొనాల్డో ఇప్పటివరకు ఆడిన 24 ప్రపంచకప్ మ్యాచ్‌ల్లో మొత్తం 10 గోల్స్ సాధించాడు.



# భారీ లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

## ఐటి, ప్రైవేటు బ్యాంకింగ్ రంగాల మద్దతు



**ముంబై, జూన్ 24:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ లాభాలతో ముగిశాయి. ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్‌మల్హోత్రా వడ్డీ రేట్ల పెంపుచర్చలు ఇప్పుడే అవసరం లేదని చెప్పడం, ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 77 డాలర్ల దిగువకు రావడం, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల కొనుగోళ్లు, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై ఆశావహ సంకేతాలు మార్కెట్ సెంటిమెంట్‌కు బలాన్నిచ్చాయి. ఐటీ, ప్రైవేట్ బ్యాంకింగ్ రంగాల షేర్లు ప్రధానంగా ర్యాలీకి మద్దతిచ్చాయి. బీఎస్‌ఈ సెన్సెక్స్ 790.54 పాయింట్లు పెరిగి 76,991.22 వద్ద ముగిసింది. ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ 197.55 పాయింట్లు లేదా 0.83 శాతం లాభపడి 24,021.65 స్థాయికి చేరుకుంది. దీంతో నిఫ్టీ మళ్లీ 24,000 మార్క్‌ను అధిగమించింది.

నిఫ్టీ పెరుగుదలకు ఐసీఐసీఐ బ్యాంక్ 2.59, ఇన్ఫోసిస్ 2.59, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్2.34శాం పెరిగి మద్దతిచ్చాయి. బీఎస్‌ఈ మిడ్ క్యాప్ సూచీ 0.13 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 0.20 శాతం మేర పెరిగాయి. ఎన్‌ఎస్‌ఈలో 1,735 షేర్లు లాభపడగా, 1,566 షేర్లు నష్టాల్లో ముగిశాయి. 95 షేర్లలో ఎలాంటి మార్పు లేదు. మార్కెట్ అస్థిరతను సూచించే ఇండియా విక్స్ సూచీ 3.99 శాతం తగ్గి 13.39కు చేరుకుంది. భారత్ 10 ఏళ్ల ప్రభుత్వ బాండ్ రాబడి 6.840 శాతం నుంచి 6.805 శాతానికి తగ్గింది. రూపాయి డాలర్‌తో పోలిస్తే స్వల్పంగా బలపడింది. బంగారం ఆగస్టు ఫ్యూచర్స్ ధర 1.44 శాతం తగ్గి రూ.1,44,416 వద్దకు చేరింది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు 1.38 శాతం తగ్గి 76.02 డాలర్లకు చేరింది.

ఆసియా మార్కెట్లు మిశ్రమ ధోరణిలో ముగిశాయి. టెక్నాలజీ, సెమీకండక్టర్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి కొనసాగడంతో పెట్టుబడిదారుల్లో ఆందోళనలు నెలకొన్నాయి. యూరప్ మార్కెట్లు స్వల్ప లాభాల్లో ట్రేడయ్యాయి. అమెరికా మార్కెట్లు నష్టాలతో ముగిశాయి. ఎస్ అండ్ పీ 500 సూచీ 1.44 శాతం, నాస్‌డాక్ 2.21 శాతం పడిపోయాయి. డౌ జోన్స్ సూచీ కూడా స్వల్పంగా బలహీనపడింది. ప్రతి ఏటా 50 వెస్ట్ సైడ్, 200-250 జూడియో స్టోర్లను ప్రారంభించాలని యోచిస్తోంది. ఇదే సమయంలో చైర్మన్ నోయెల్ టాటా పదవి నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. టాటామోటార్స్ 3.21 శాతం లాభపడింది.

**ఐఆర్‌ఎఫ్‌సీ:** కేంద్ర ప్రభుత్వం 2 శాతం వాటాను విక్రయించేందుకు ఆఫర్ ఫర్ సేల్ ప్రకటించడంతో షేరు 6.83 శాతం క్షీణించింది. **టాన్‌ఫాక్ ఇండస్ట్రీస్:** క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్‌కు బోర్డు ఆమోదం తెలపడంతో షేరు 3.04 శాతం పెరిగింది. **ఇన్ఫోసిస్:** గ్లోబల్‌ఫౌండ్రీస్‌తో బహువార్షిక భాగస్వామ్యాన్ని విస్తరించినట్లు ప్రకటించడంతో షేరు 2.59 శాతం ఎగిసింది. హిందుస్తాన్ ఏరోనాటిక్స్ నుంచి రూ.1,347.71 కోట్ల ఆర్డర్లు పొందినట్లు ప్రకటించినప్పటికీ షేరు స్వల్పంగా 0.58 శాతం తగ్గింది. మొత్తంగా, వడ్డీ రేట్ల పెంపుపై భయాలు తగ్గడం, చమురు ధరల పతనం, విదేశీ పెట్టుబడుల ప్రవాహం కారణంగా దేశీయ ఈక్విటీ మార్కెట్లు బలంగా కోలుకుని పెట్టుబడిదారుల్లో నూతన ఉత్సాహాన్ని నింపాయి.

# అదానీ గ్రూప్‌లో 'త్రిసూత్ర' ప్రణాళిక!

## ఎజిఎంలో గౌతమ్ అదానీ వెల్లడి

**ముంబయి, జూన్ 24:** దేశ నిర్మాణానికి దోహదపడే మౌలిక సదుపాయాలను నిర్మించడం, సమాజంలోని ప్రతి స్థాయిలో మానవ గౌరవాన్ని కాపాడే సంస్థలను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ స్పష్టం చేశారు. కంపెనీ 34వ వార్షిక సర్వసభ్య సమావేశంలో ప్రసంగించిన ఆయన, వచ్చే దశాబ్ద కాలంలో సంస్థ విజన్‌ను అమలు చేసేందుకు మూడు కీలకమైన పునాది సూత్రాలను ఆవిష్కరించారు.

భవిష్యత్తులో మరింత ప్రతిష్ఠ, క్రమశిక్షణ, కార్యదక్షత అవసరమని అదాని పేర్కొన్నారు. పని విధానాన్ని సరళతరం చేస్తున్నామని, అధికార యంత్రాంగాన్ని తగ్గించి, జవాబుదారీతనాన్ని పదును పెట్టడానికి, నిర్ణయాలను అమలుకు మరింత చేరువ చేయడానికి మా ప్రధాన కార్యాలయాలు, సైట్‌లలో మూడుస్థాయిల నిర్మాణాన్ని అమలు చేస్తున్నామని, సంస్థలో ప్రతి పాత్ర, ప్రతి ప్రక్రియ విలువను జోడించేలా ఉండాలి. ప్రధానం కాని కార్యకలాపాలను మా గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లకు లేదా నామినేటెడ్ భాగస్వాములకు బదిలీ చేస్తామఆయన వివరించారు.

కాంట్రాక్టర్లతో తమ పని విధానాన్ని మార్చుకుంటున్నట్లు అదానీ వెల్లడించారు. వారిని దేశ నిర్మాణంలో దీర్ఘకాలిక భాగస్వాములుగా చూస్తామన్నారు. వారి వృద్ధికి మద్దతునిచ్చే, వారి లాభా లను కాపాడే, మా ఆసక్తులతో వారి ఆసక్తులను ఏకీకృతం చేసే లోతైన, స్థిరమైన భాగస్వామ్యాలను నిర్మిస్తామన్నారు. ఇది ప్రా కార్మికుల ఆత్మగౌర వానికి తమసంస్థల్లో పెద్దపీట వేస్తున్నట్లు అదానీ నొక్కి చెప్పారు. మా సొంత, కాంట్రాక్టర్ల సిబ్బంది కలిపి దాదాపు నాలుగు లక్షల మంది ఉన్నారు. వీరిలో 85 శాతం మంది మా సైట్లలో క్షేత్రస్థాయిలో పనిచేసేవారే. మా ప్రణాళికలను వాస్తవరూపంలోకి తెచ్చేది వారే. ప్రతి కార్మికుడికి గౌరవం లభించేలా మేము కట్టుబడి ఉన్నాం. పరిశుభ్రమైన జీవన పరిస్థితులు, పరిశుభ్రమైన ఆహారం, వైద్య సహాయం, సురక్షితమైన పని వాతావరణం, సమయానికి సరైన వేతనాలు చెల్లించడం ఇందులో భాగం" అని ఆయన పేర్కొన్నారు.




సంస్థ వృద్ధితో పాటు అదానీ ఫౌండేషన్ కార్యకలాపాలు కూడా తమ లక్ష్యాలకు కేంద్రంగా ఉన్నాయని గౌతమ్ అదానీ తెలిపారు. డాక్టర్ ప్రీతి అదానీ సమర్థ నాయకత్వంలో ఫౌండేషన్ 30వ సంవత్సరంలోకి అడుగు పెడుతోందని, ప్రస్తుతం 22 రాష్ట్రాల్లోని 7,000 గ్రామాల్లో దాదాపు కోటి మందికి సేవలు అందిస్తోందని చెప్పారు.

అహ్మదాబాద్, ముంబైలలో 1000 పడకల మల్టీస్పెషాలిటీ ఆసుపత్రులు, వైద్య కళాశాలలతో కూడిన అదానీ హెల్త్ సిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇక నైపుణ్యాభివృద్ధిలో భాగంగా గ్రామీణ భారతదేశంలో 1.25 లక్షల మంది యువతకు శిక్షణ ఇస్తున్నట్లు, గుజరాత్‌లోని కచ్ ప్రాంతంలో కర్మ ఉత్సవ్ తో స్థానిక ఉపాధిని ప్రోత్సహిస్తున్నట్లు గౌతమ్ అదానీ వివరించారు.

## బ్యాంక్ ఆఫ్ ఇండియా కేసులో లండన్ కోర్టు తీర్పు

# నీరవ్‌మోడీ 100కోట్లు చెల్లించాల్సిందే

**లండన్, జూన్ 24:** భారత్ నుండి పరారైన ప్రముఖ వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీకి లండన్ హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. బ్యాంక్ ఆఫ్ ఇండియా దాఖలు చేసిన కేసులో నీరవ్ మోడీ తన కంపెనీ రుణం కోసం ఇచ్చిన వ్యక్తిగత గ్యారెంటీ కింద 10.7 మిలియన్ డాలర్ల సుమారు రూ.100 కోట్లు కంటే ఎక్కువ మొత్తాన్ని చెల్లించాల్సి ఉందేనని కోర్టు తీర్పునిచ్చింది. లండన్ సర్క్యూట్ కమర్షియల్ కోర్ట్ జడ్జి జస్టిస్ సైమన్ టింక్లర్ తన తీర్పులో అసలు మొత్తం 4.1 మిలియన్ డాలర్లతో పాటు దానికి సంబంధించిన వడ్డీని కూడా నీరవ్ మోదీ నుంచి వసూలు చేయాలని ఆదేశించారు.



ఈ గ్యారెంటీ చెల్లదని, తనకు సరైన డిమాండ్ నోటీసులు రాలేదని నీరవ్ మోడీ చేసిన వాదనలను కోర్టు పూర్తిగా తోసిపుచ్చింది. బ్యాంక్ ఆఫ్ ఇండియా జులై 2012లో దుబాయ్ ఆధారిత ఫైర్‌స్టార్ డైమండ్ ఎఫ్‌జెడ్‌ఈ అనే నీరవ్ మోడీకి చెందిన సంస్థకు భారీ రుణాన్ని మంజూరు చేసింది. ఈ రుణ సదుపాయానికి గాను ఆగస్టు 3, 2013న నీరవ్ మోదీ వ్యక్తిగత పూచీకత్తు ఇచ్చారు. అయితే, 2018 ప్రారంభంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో జరిగిన భారీ కుంభకోణం వెలుగులోకి రావడంతో, బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ రుణాన్ని వెనక్కి తీసుకుంది. మార్చి, ఏప్రిల్ 2018తో పాటు అక్టోబర్ 2025లో కూడా బ్యాంకు పంపిన డిమాండ్ నోటీసులను నీరవ్ మోడీ, అతడి కంపెనీ పట్టించుకోలేదు.

పీఎన్‌బీ కుంభకోణం కారణంగా ఫైర్‌స్టార్ గ్రూప్ కార్యకలాపాలు, నీరవ్ మోడీ అప్పులు తీర్చే సామర్థ్యం పూర్తిగా దెబ్బతిన్నాయని, అందువల్ల రుణాన్ని వెనక్కి తీసుకోవడం సమర్థనీయమేనని కోర్టు అభిప్రాయపడింది. భారతదేశంలో దాదాపు రూ. 13వేల కోట్ల పీఎన్‌బీ రుణ మోసానికి పాల్పడిన కేసులో ప్రధాన నిందితుడైన నీరవ్ మోదీ, మార్చి 2019లో అరెస్ట్ అయినప్పటి నుండి యూకే జైల్లోనే శిక్ష అనుభవిస్తున్నారు. మనీలాండరింగ్, మోసం కేసులను ఎదుర్కొనేందుకు వీలుగా తనను భారతదేశానికి అప్పగించాలన్న నిర్ణయంపై ఆయన ఇంకా చట్టపరమైన పోరాటం చేస్తూనే ఉన్నారు.

# భారత సంతతి సిఇఒకు 7789కోట్ల ప్యాకేజి


**వాషింగ్టన్, జూన్ 24:** అమెరికాకు చెందిన రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ వెల్‌టవర్ సీఈఓగా పనిచేస్తున్న శంఖ్ మిత్రా, ప్రపంచంలోనే అత్యధిక పారితోషికం అందుకుంటున్న ఎగ్జిక్యూటివ్ జాబితాలో రెండో స్థానంలో నిలిచారు. ఆయన 821 మిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.7,789 కోట్లు విలువైన వేతన ప్యాకేజీని అందుకుని చరిత్ర సృష్టించారు. టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ (158.4బిలియన్ డాలర్లు) తర్వాత అత్యధిక వేతనం పొందుతున్న వ్యక్తిగా శంఖ్ మిత్రా రికార్డులకెక్కారు.



శంఖ్ మిత్రా ప్యాకేజీలో 99శాతం స్టాక్ గ్రాంట్ల రూపంలోనే ఉంది. అక్టోబర్‌లో ఆయనకు 789 మిలియన్ డాలర్ల విలువైన స్టాక్స్ కేటాయించారు. ఈ ప్యాకేజీకి కొన్ని కఠినమైన షరతులు ఉన్నాయి. కంపెనీలో ఆయన2031 వరకు కొనసాగితేనే సగం షేర్లను పొందుతారు. మిగిలిన సగం పొందాలంటే, ఐదేళ్ల వ్యవధిలో వెల్‌టవర్ మార్కెట్ విలువ 45శాతం పెరగాలి. అంతేకాకుండా పలు స్టాక్ ఇండెక్స్‌ల కంటే కంపెనీ షేర్ల పనితీరు మెరుగ్గా ఉండాలి. ఆయన నాయకత్వంలో కంపెనీ వృద్ధి సాధిస్తేనే ఈ భారీ మొత్తం ఆయనకు దక్కుతుంది. ఇది ఆయన గత ప్యాకేజీ కంటే 40 శాతం అధికం కావడం గమనార్హం. భారత్‌లోనే పుట్టి పెరిగిన శంఖ్ మిత్రా, జాదవ్ పూర్‌యూనివర్సిటీ నుంచి ఇన్‌స్ట్రుమెంటేషన్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేశారు. ఆ తర్వాత ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లి, కొలంబియా బిజినెస్‌స్కూల్‌లో అప్లైడ్ వ్యాల్యూ ఇన్వెస్టింగ్‌లో ఎంబీఏ పట్టా పొందారు.

కెరీర్‌ను ప్రైస్ వాటర్ హౌస్ కూపర్స్‌లో ప్రారంభించి, ఫిడిలిటీ ఇన్వెస్ట్‌మెంట్స్, సిటాడెల్ ఇన్వెస్ట్‌మెంట్, మిలీనియం పార్ట్‌నర్స్ వంటి ప్రముఖ సంస్థల్లో రియల్ ఎస్టేట్ సెక్యూరిటీస్, పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ విభాగాల్లో కీలక పాత్రలు పోషించారు. 2016లో ఫైనాన్స్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా వెల్‌టవర్‌లో చేరి తన ప్రతిభతో ఉన్నత స్థానాలకు ఎదిగారు. చీఫ్‌ఆపరేటింగ్ ఆఫీసర్, చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్‌గా పనిచేసి, 2020 అక్టోబర్‌లో కంపెనీకి సీఈఓగా నియమితులయ్యారు.

# ట్రెంట్ ఛైర్మన్ పదవికి నోయెల్ టాటా గుడ్‌బై



**ముంబయి, జూన్ 24:** టాటా గ్రూప్‌కు చెందిన రిటైల్ దిగ్గజం ట్రెంట్ ఛైర్మన్‌గా దాదాపు మూడు దశాబ్దాల పాటు సేవలందించిన ప్రముఖ వ్యాపారవేత్త నోయెల్ టాటా తన పదవి నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. కంపెనీ 47వ వార్షిక సర్వసభ్య సమావేశంలో వాటాదారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఛైర్మన్‌గా ఇదే తన చివరి సమావేశమని ఆయన స్పష్టం చేశారు. టాటా గ్రూప్ గవర్నెన్స్ మార్గదర్శకాల ప్రకారం.. నాన్‌ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల పదవీ విరమణ వయసు 70 ఏళ్లుగా నిర్దేశించారు. ఈ ఏడాది నవంబర్‌లో నోయెల్ టాటాకు 70ఏళ్లు నిండనున్న నేపథ్యంలో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ రిటైర్మెంట్ ప్రకటనతో టాటా గ్రూప్ రిటైల్ విభాగంలో ఆయన పోషించిన కీలక పాత్రకు ముగింపు పలికినట్లయింది. నోయెల్ టాటా ప్రస్థానం ట్రెంట్ కంపెనీతో విడదీయరానిది. ఆయన తల్లి సిమోన్ టాటా, ల్యాక్మేను విక్రయించిన తర్వాత ట్రెంట్ కంపెనీని స్థాపించారు. 1998లో నోయెల్ టాటా ఈ కంపెనీ బోర్డులో డైరెక్టర్‌గా చేరారు. ఆమరుసటి ఏడాదే, 1999 జూన్‌లో కంపెనీకి తొలి ఎండీగా బాధ్యతలు స్వీకరించి, దేశంలో రిటైల్ వ్యూహాన్ని మార్చేసిన ఘనతను సొంతం చేసుకున్నారు.

## 300 నగరాలకు అమెజాన్‌నౌ విస్తరణ: ఆండీ జెస్సీ

**ముంబయి:** ఈకామర్స్ దిగ్గజం అమెజాన్ క్విక్‌కామర్స్ విభాగంలో ప్రవేశపెట్టిన అమెజాన్‌నౌ సర్వీస్, దేశంలో అత్యంతవేగంగా అభివృద్ధి చెందుతున్న వ్యాపారంగా నిలిచిందని అమెజాన్ సీఈఓ ఆండీ జెస్సీ వెల్లడించారు. భారత పర్యటనలో ఉన్న ఆండీ జెస్సీ, ముంబైలోని అత్యంత రద్దీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన అమెజాన్ నౌ మైక్రోఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్‌ను సందర్శించారు. భారత్‌లో ఉండటం, ముంబైలోని మైక్రోఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్‌ను సందర్శించడం చాలా బాగుంది. ప్రజలకు తక్షణం అవసరమయ్యే కిరాణా సరుకులు, షాంపూలు, బేబీ ప్రొడక్టులు వంటివి ఆర్డర్ చేసిన నిమిషాల్లోనే ప్యాక్ చేసి డెలివరీ చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ మైక్రోఫుల్‌ఫిల్‌మెంట్ కేంద్రాలను ప్రత్యేకంగా నిత్యావసర వస్తువులను వేగంగా ప్యాక్ చేసి, డెలివరీ చేసేందుకు వీలుగా డిజైన్ చేశారు. ఈ సేవను ఉపయోగించడం ప్రారంభించిన ప్రైమ్ మెంబర్లు, షాపింగ్ ఫ్రీక్వెన్సీని మూడు రెట్లు పెంచారని జెస్సీ గణాంకాలతో వివరించారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.